# కృష్ణాజిల్లా

# "జానపదగేయాలు"

## సాంఘిక - సాంస్కృతిక - పరిశీలన



పరిశోధన: పర్యవేక్షణ:
ఎమ్. ఝాన్సీరాణి. డా॥ ఎస్. శరజ్జ్యోత్స్నారాణి

హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి
తెలుగులో పి.హెచ్.డి
పట్టం కోసం సమర్పించబడిన పరిశోధనా
వ్యాసం

జనవరి 1999

**M.JHANSI RANI**

**Ph.D Student**

**Department of Telugu**

**UNIVERSITY OF HYDERABAD. 046**

**Date :** 28-1-99

**This is to certify that I , JHANSI RANI have carried out the research embodied in the Present thesis for the full Period Prescribed under Ph.D ordinances of the University. My Topic of the Ph.d , programme is "KRISHNA ZILLA JANAPADA GEYALU- SANGHIKA- SAMSKRUTIKA PARISEELANA:.**

**I declare to the best of my Knowledge that no part of this thesis was earlier submitted for the award of research degree of any University/ Institution.**

M. Jhansi Rani

**(M.JHANSI RANI)**

S. Sarat Jyothi Sree Ramaiyya 28/1

**Signature of the Supervisor**

28/1/99

**Head of the Department**

29/1/99

**Dean of the School**

DEAN
SCHOOL OF HUMANITIES

HEAD
तेलगु विभाग
Department of Telugu
हैदराबाद विश्वविद्यालय
University of Hyderabad

# కృతజ్ఞతలు

అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతున్న భగవంతునికి .....

నా అభివృద్ధిని ఆకాంక్షించి ఉన్నత చదువులకు మార్గం చూపిన నా పెద తండ్రి శ్రీ మున్నంగి జయపాల్ గారికి ......

నా పరిశోధనకు పర్యవేక్షకులుగా ఉండి నాలో ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించి పరిశోధనా మార్గాన్ని సుగమం చేసి నన్ను చెల్లిలా ఆదరించిన గురువులు డా॥ యస్ శరజ్జ్యోత్స్నా రాణి గారికి ......

ఎప్పటికప్పుడు తమ అమూల్యమైన సలహాలనిస్తూ ప్రోత్సహించిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి.....

వాత్సల్యంతో పలకరించే ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి, డా॥ సి. ఆనందరామం గారికి, డా॥ పి. రామనరసింహం గారికి డా॥ ముదిగొండ వీరభద్రయ్య గారికి, డా॥ యస్.యస్. రాజు గారికి,

నా అభివృద్ధిని ఆకాంక్షించే ఆచార్య రవ్వా శ్రీహరి గారికి.......

నాకు జన్మనిచ్చి, విద్యాబుద్ధులు నేర్పించిన తల్లితండ్రులకు......

తల్లిలా ఆదరించే నా అత్తగారు శ్రీమతి. కె.ఎ. సుబానమ్మ గారికి, పైనుంచి దీవెనలు కురిపిస్తున్న కీ॥శే॥ శ్రీ. కె.సి. అబ్రహాం గారికి [మామ గారు]

నా అభివృద్ధిని ఆకాంక్షించే శ్రీ. కె.ఎ. సతీష్ కుమార్ ఇన్‌స్పెక్టర్ అబ్కారి శాఖ నెల్లూరు మరియు వారి సహోదరులు, సహోదరిలకు.....

నన్ను అధికంగా ప్రోత్సాహించిన సోదర సమానులైన శ్రీ. ఐ.ప్రకాష్ గారు యం.ఆర్.ఓ బాపులపాడు మండలం కృష్ణాజిల్లా....

క్షేత్ర పర్యటనలో నాకు తోడ్పడిన సహోదరులు రాంబాబు, సుధాకర్, మోహన్ గాంధీ, జాన్ స్టీవెన్, పెద్దమ్మ శ్రీమతి లిల్లీరాజమణి గారికి మరియు సోదరి శ్రీమతి సుభాషిణి రవి గారికి

నా హృదయ పూర్వక కృతజ్ఞతాభి వందనాలు తెలుపుకుంటున్నాను.

యమ్. ఝాన్సీరాణి

# ముందు మాట

ఏ జాతి లోనయినా నాగరికత పుట్టక ముందే "జానపదవాఙ్మయం" పుట్టింది. నాటి రోజులలో మానవ మనో-
-గత భావనల ప్రకటనకూ జానపద గేయాలే దోహదం చేసాయి. జానపదుల లోతైన గుండెల బావులల్లో దాగివుండే తియ్య తియ్యని జలాలు "జానపద గేయాలు" జానపద గేయాలకు లక్షణాలు, నియమాలు లేకపోవడం, అప్రయత్నంగా ఆశువుగా పాడే పాటలు కావడం, మౌఖిక ప్రచారానికి వీలుగా సులువైన పదాలుండటం, ముఖ్యంగా నిత్య జీవిత వ్యవహారంలోని సంఘటనలే వర్ణించుకుంటూ పాటలుండటం వీటి ప్రాముఖ్యానికి తోడ్పడు-
-తున్నాయి.

అజ్ఞాత వ్యక్తులెవరో గాని మహనీయుల జీవితాలను పరిశీలించో తమ చుట్టూ ఉన్నవారి జీవితాలను పరిశీలించో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారాలను ఆలోచించో, గేయాలను సృష్టించి పాడుకున్నారు. తమ కష్టాలను సుఖాలను కూడ గేయ రూపంలో ప్రకటించుకునే వారు. ఆ పాటలు సాధారణంగా అందరి జీవితాలతోటి ముడివడి ఉంటాయి. అన్ని రకాల మనస్తత్త్వాలకు అనుకూలంగా ఉంటాయి. ఆ పాటలలో పాడే పదాలు కూడ నిత్యజీవితంలో వాడుకునే మాటలు.

ఎవరికి వారు తమ కష్టసుఖాలనే వెళ్ళబోసుకుంటున్నామనుకొని ఆ పాటలు పాడుకొంటారు. ఆ నోట - ఈ నోట - నలిగి, నలిగి క్రొత్త అనుభవాలు చేర్చి, లేక కొన్ని క్రొత్త మాటలు చేర్చి ఎవరికి వారే కవులై పాట మొదటి స్వరూపాన్ని మారుస్తుంటారు. అందుకే జానపదగేయాలమరొక ముఖ్య లక్షణం "అజ్ఞాత కర్తృత్వం" ఒక కవి అంటూ లేకపోవడం.

నేను పల్లెలో పుట్టిన కారణంగా జానపద సాహిత్యాన్ని ఐచ్ఛికాంశంగా ఎంచుకొన్నాను. దీనిలో నా పరిశోధనాంశం "కృష్ణాజిల్లా జానపద గేయాలు - సాంఘిక సాంస్కృతిక పరిశీలన" ఈ జానపద గేయాల సేకరించడం చాలా కష్టంతో కూడిన పని. నా క్షేత్ర పర్యటనలో ఎన్నో సమస్యల నెదుర్కొన్నాను. జానపదులు ఈ పాటలను మర్చిపోవటమే కాక, వారికి వచ్చిన పాటలను కూడ పాడటం లేదు.

నా పరిశోధనాంశం కృష్ణాజిల్లా ప్రాంతానికే పరిమితమవటం వలన, కృష్ణాజిల్లాలోని 48 మండలాలలో పర్యటించి సుమారు 600 లకు పైగా గేయాలను సేకరించాను. ఆ గేయాలను ఈ పరిశోధన వ్యాసంలో పొందుపర్చాను.

మా స్వగ్రామమైన గన్నవరంలో కూలిపని చేసుకొని జీవించేవారు ఎక్కువగా ఉన్నారు. వాళ్ళు పాటలు

పాడుతుంటే వింటూ వుండేదాన్ని. ఆ సమయంలో నాకు వారి యొక్క గేయాలను సేకరించాలనే ఆలోచన కలిగింది. ఈ ఆలోచనతోనే "జానపద గేయాలను" పరిశోధనాంశంగా ఎంచుకొన్నాను.

ఈ క్షేత్ర పర్యటనలో పురుషుల కంటె స్త్రీలు ఎక్కువ సమస్యలు ఎదుర్కొవలసి వస్తుంది. నేను క్షేత్ర పర్యటనకు గ్రామాలకు వెళ్ళేముందు నాతో ప్రతిరోజూ ఎవరో ఒకరు నాకు సహాయంగా రావాల్సివచ్చేది. అదీగాక ఆడపిల్లలు ఒంటరిగా తిరగటం వల్ల కొన్ని సమస్యలు ఎదుర్కొవలసి వచ్చేవి. అందువల్ల నేను పాటల సేకరణకు వెళ్ళేముందు నాతో మా నాన్నగారు గాని, తమ్ముళ్ళు గాని ఎవరో ఒకరు నాతో వచ్చేవారు. ఒకొక్కరోజు పాటల సేకరణకు నాకు తోడు రావటానికి ఎవరూ ఉండేవారు కారు. ఆ సమయంలో మా అమ్మగారు నాతో వచ్చేవారు. ఆవిడగారు కూడ నాతోపాటు గ్రామ గ్రామానికి, పల్లె పల్లెకు తిరిగేవారు.

మొదట గన్నవరం మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాలలోని జానపద గేయాలను సేకరించాను. ఆ తర్వాత కంకిపాడు, పెనమలూరు, ఉంగుటూరు, బాపులపాడు నూజివీడు, ఆగిరిపల్లి, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు

జగ్గయ్యపేట, తిరువూరు, విస్సన్నపేట, జి. కొండూరు.
మైలవరం, ఎ. కొండూరు, పెనుగంచిప్రోలు, తోట్లవల్లూరు.
చాట్రాయి, ముసునూరు, చందర్లపాడు, ఉయ్యూరు, పామర్రు,
గుడివాడ, ఘంటసాల, వత్సవాయి. పెడన, అవనిగడ్డ,
ఇబ్రహీం పట్నం, విజయవాడ రూరల్, గంపలగూడెం, రెడ్డిగూడెం
పమిడిముక్కల, మొవ్వ, చల్లపల్లి, నాగాయలంక, కోడూరు,
కైకలూరు, మచిలీపట్నం, గూడూరు పెదపారుపూడి, నందివాడ,
గుడ్లవల్లేరు, బంటుమిల్లి, ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు
మొదలైన మండలాలలో పర్యటించి, గేయాలను సేకరించాను.

పాటల సేకరణకు వెళ్ళినపుడు కొన్ని గ్రామాలలో పాటలు పాడి వినిపించమని అడిగినపుడు వారు సిగ్గుతో పాడే వారు కాదు. ఎక్కువ పరిచయం ఉన్నవారయితే "నీకెందుకు పాటలు" అని ప్రశ్నించేవారు. చదువుకున్న వారయితే పరిశోధన కోసమని, చదువురాని పల్లెప్రజలకు రేడియోలో, టీవీలో వస్తాయని చెప్పేదాన్ని. మరికొంత మంది పల్లెటూరు వాళ్ళు "ఈ పాటలు తీసుకెళితే నీకెంత జీతమిస్తారని" అడిగేవారు. వారికి ఏదో ఒక జవాబు చెప్పి వారిని సమాధానపరచేదాన్ని.

నేను సేకరించిన జానపద గేయాలలో ఎక్కువగా శృంగార, వేడుక, హాస్యగేయాలే చోటుచేసుకున్నాయి.

వ్యవసాయ సంబంధమైన శ్రామిక గేయాలలో నాట్లు, కుప్పు, కోతల మొదలగు పాటల కథలలో, పురాణాలలో కూడ కాని చాలా సుదీర్ఘంగా రసవత్తరంగా సాగుతూ ఎక్కువ చరణాలతో ఉన్నాయి. ఒకొక్కటి పాట నాలుగు, అయిదు పేజీల వరకు ఉంటుంది.

ఈ పాటల సేకరణ వల్ల జానపదుల కష్ట-సుఖాలను తెలుసుకొని వారి మధ్య కొంత సేపు గడిపే అవకాశం దొరికింది. నేను సేకరించిన పాటలలో నా అధ్యాయనానికి అవసర-మయ్యే గేయాలను ఎన్నుకొని నా పరిశోధనా సిద్ధాంత వ్యాసంలో పొందుపర్చాను.

"కృష్ణాజిల్లా జానపద గేయాలు - సాంఘిక సాంస్కృతిక పరిశీలన" అనే ఈ పరిశోధనా వ్యాసాన్ని మొత్తం పది అధ్యాయాలుగా విభజించాను.

ఇందు మొదటి అధ్యాయంలో కృష్ణాజిల్లా చరిత్ర భౌగోళిక పరిస్థితులకు సంబంధించిన వివిధ విషయాలను గూర్చి స్థూలంగా వివరించాను.

రెండో అధ్యాయంలో జానపదం అంటే ఏమిటి? జానపద విజ్ఞానం, జానపద విజ్ఞానంలో జానపద సాహిత్యం యొక్క స్థానం గూర్చి ఈ అధ్యాయంలో చర్చించాను.

మూడో అధ్యాయంలో స్త్రీల పాటలకు

సంబంధించి భక్తి పాటలు, మేలుకొలుపు పాటలు, పూజా పాటలు, మంగళహారతులు, లాలి జోల పాటలుగా విభజన చేసి వివరించడం జరిగింది.

నాలుగో అధ్యాయంలో వేడుక పాటల గురించి తెలియజేసాను. ఈ వేడుక పాటలను సమర్త పాటలు, పెండ్లి పాటలు, నలుగు పాటలు, విడిదింటి పాటలు, హారతి పాటలు శోభనం పాటల వేళ తలుపు దగ్గర పాటలు, అప్పగింతల పాటలు, సీమంతం పాటలు, పండుగ పాటలు, గొబ్బి పాటలు, కోలాట పాటలు, భజన పాటలుగా విభజించి వివరించాను.

ఐదో అధ్యాయంలో శ్రామికులకు సంబంధించిన శ్రామిక గేయాలను గూర్చి వివరించటం జరిగింది. మొదటి విభాగంలో వ్యవసాయ సంబంధమైన శ్రామిక గేయాలను నాగేటి పాటలు, నాట్ల పాటలు, మిరప పొగాకు నాట్ల పాటలు, కలుపు పాటలు, కోతల పాటలు, మంచె పాటలు, బండి పాటలు, విసుర్రాయి పాటలు, దంపుడు పాటలుగా రెండవ విభాగంలో వృత్తి సంబంధమైన శ్రామిక గేయాలను, గాజుల, చాకలి, సాలె, లంబాడి, మాలమాదిగ, ఎరుకల, యానాది, గొండ్ల వారి పాటలుగా, మూడవ విభాగంలో కార్మిక సంబంధమైన శ్రామిక గేయాలను, స్తంభాల, బస్తాల, కంకర, రోడ్డు పాటలుగా విభజించి వర్ణించడం జరిగింది.

ఆరో అధ్యాయంలో బాలగేయాలను పిల్లలకోసం, పెద్దలు పాడే పాటలుగా, పిల్లలు పాడుకొనే పాటలుగా విభజించి వివరించాను.

ఏడో అధ్యాయంలో శృంగార గేయాలను, ప్రేయసీ ప్రియుల శృంగారం, భార్యాభర్తల శృంగారం, ప్రలోభ శృంగారం, వంచక శృంగారం, విటవేశ్య శృంగారం, వదినామరుదుల శృంగారం, వియోగ శృంగార గేయాలుగా విభజించి వివరించాను.

ఎనిమిదో అధ్యాయంలో హాస్యగేయాలను పెళ్ళిపాటల్లో హాస్యం, అత్త-అల్లుళ్ళ మధ్య హాస్యం, భార్యాభర్తల మధ్య హాస్యం, అతిశయోక్తుల వల్ల హాస్యం, ప్రగల్భోక్తుల వల్ల హాస్యం, అశ్లీల పదప్రయోగాల వల్ల హాస్యం, గూఢార్థప్రయోగాల వల్ల హాస్య గేయాలుగా విభజించి వివరించటం జరిగింది.

తొమ్మిదో అధ్యాయంలో ఉపసంహారం తెలియ-జేయబడింది. ఈ ఉపసంహారంలో కృష్ణాజిల్లాలోని జానపదుల అనేక సాంఘిక-సాంస్కృతిక పరిస్థితులను పరిశీలన చేయటం జరిగింది.

పదో అధ్యాయంలో జానపద గేయాలలోని భాషావిశేషాల గురించి వివరించాను.

జానపదగేయాల మీద పరిశోధన నాకు చాలా ఉపయోగపడింది. ఒక పరిశోధకురాలిగా నా ప్రాంతీయ జానపదగేయాలకు కొంతవరకూ సేవ చేయగలిగానన్న తృప్తి నాకు మిగిలింది.

# విషయ సూచిక


| | పుట. సంఖ్య |
|---|---|
| I. కృష్ణాజిల్లా చరిత్ర - భౌగోళిక పరిస్థితులు | 1 - 11 |
| II. జానపద విజ్ఞానం - సాహిత్యం | 12 - 17 |
| III. స్త్రీల పాటలు | 18 - 52 |
| 1. భక్తి పాటలు | 20 - 46 |
| A) మేలుకొలుపు పాటలు | 22 - 25 |
| B. పూజ పాటలు | 26 - 37 |
| C. మంగళ హారతులు | 37 - 46 |
| 2. లాలి జోల పాటలు | 46 - 52 |
| IV. వేడుక పాటలు | 53 - 121 |
| 1. సమర్త పాటలు | 56 - 61 |
| 2. పెండ్లి పాటలు | 61 - 101 |
| A. నలుగు పాటలు | 64 - 77 |
| B. విడిదింటి పాటలు | 77 - 82 |
| C. హారతి పాటలు | 82 - 90 |
| D. శోభనం పాటలు | 90 - 96 |
| E. అప్పగింతల పాటలు | 96 - 99 |
| F. సీమంతం పాటలు | 99 - 101 |

| | పుట సంఖ్య |
|---|---|
| 3. పండుగ పాటలు. | 101 - 121 |
| A. గొబ్బి పాటలు | 104 - 110 |
| B. కోలాట పాటలు | 110 - 117 |
| C. భజన పాటలు | 117 - 121 |
| V. శ్రామిక గేయాలు | 122 - 242 |
| 1. వ్యవసాయ సంబంధమైన శ్రామిక గేయాలు. | 126 - 187 |
| A. నాగేటి పాటలు | 128 - 134 |
| B. నాట్ల పాటలు | 135 - 146 |
| C. మిరప పొగాకు నాట్ల పాటలు | 146 - 150 |
| D. కలుపు పాటలు | 150 - 163 |
| E. కోతల పాటలు | 163 - 179 |
| F. మంచె పాటలు | 179 - 181 |
| G. బండి పాటలు | 181 - 183 |
| H. విసుర్రాయి పాటలు | 183 - 184 |
| I. దంపుడు పాటలు. | 184 - 187 |
| 2. వృత్తి సంబంధమైన శ్రామిక గేయాలు. | 188 - 225 |
| A. గాజుల వారి పాటలు | 188 - 195 |
| B. చాకలి వారి పాటలు | 196 - 198 |
| C. సాలె వారి పాటలు. | 198 - 201 |

| | పుట సంఖ్య |
|---|---|
| D. లంబాడి పాటలు | 201 – 205 |
| E. మాల మాదిగల పాటలు | 205 – 212 |
| F. ఎరుకల వారి పాటలు | 212 – 214 |
| G. యానాది చెంచుల పాటలు | 214 – 222 |
| H. గౌండ్ల వారి పాటలు | 222 – 225 |
| 3. కార్మిక సంబంధమైన శ్రామిక గేయాలు | 228 – 242 |
| A. స్తంభాల పాటలు | 229 – 234 |
| B. బస్తాలు మోసే పాటలు | 234 – 236 |
| C. కంకర పాటలు | 236 – 239 |
| D. రోడ్ల పాటలు. | 239 – 242 |
| VI. బాల గేయాలు | 243 – 285 |
| బాల గేయాలు – వర్గీకరణ | 246 – 285 |
| (a) పిల్లల కోసం పెద్దలు పాడే పాటలు | 247 – 260 |
| (b) పిల్లలు పాడుకునే పాటలు. | 260 – 285 |
| VII. శృంగార గేయాలు | 286 – 327 |
| 1. ప్రేయసీ ప్రియుల శృంగారం. | 287 – 296 |
| 2. భార్యా భర్తల శృంగారం. | 296 – 299 |
| 3. ప్రలోభ శృంగారం. | 299 – 305 |

# కృష్ణా జిల్లా చరిత్ర

## భౌగోళిక పరిస్థితులు


కృష్ణాజిల్లా
ఖమ్మంజిల్లా
పశ్చిమగోదావరి
గుంటూరుజిల్లా
బంగాళాఖాతం
తిరువూరు
గంపలగూడెం
ఎ.కొండూరు
విస్సన్నపేట
చాట్రాయి
రెడ్డిగూడెం
మైలవరం
ముసునూరు
నూజివీడు
ఆగిరిపల్లి
జి.కొండూరు
వత్సవాయి
పెనుగంచిప్రోలు
నందిగామ
వీరులపాడు
కంచికచర్ల
గన్నవరం
బాపులపాడు
ఉంగుటూరు
కంకిపాడు
మండవల్లి
కైకలూరు
కలిదిండి
మోటూరు
ముదినేపల్లి
గుడివాడ
బంటుమిల్లి
గుడ్లవల్లేరు
కృత్తివెన్ను
పామర్రు
మొవ్వ
పెడన
ఘంటసాల
చల్లపల్లి
అవనిగడ్డ
మచిలీపట్నం
కోడూరు
నాగాయలంక

# కృష్ణా జిల్లా పరిచయం:

భారత దేశంలో గంగానది పొడవైంది. దీని తర్వాత గోదావరి రెండవ స్థానాన్ని, కృష్ణానది మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి.

పడమటి కనుమలలోని మహాదేవ పర్వత సానువులలో మహాబలేశ్వర శిఖరం ఉంది. మహాబలేశ్వరుని ముద్దుబిడ్డగా కృష్ణానది జన్మించినది. గోముఖ రూపంలో చెక్కబడిన శిల్పముఖం నుండి సన్నని ధారగా ఈ నదీమతల్లి రూపొందింది. కృష్ణానదీ జలాలలో పునీతమవటం చేత ఈ జిల్లాకు 'కృష్ణాజిల్లా' అనే పేరు వచ్చినది. మూడు రాష్ట్రాల (మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర) ప్రజల నాగరికతా వికాసానికి, సిరిసంపదలకూ, చరిత్రకూ, సాక్షీభూతంగా నిలిచిన ఈ మహానది సంవత్సరంలో ఎక్కువ నెలలు నిండుగా గంభీరంగా ఒడ్డులను వరసుకుంటూ ప్రవహిస్తుంది. చివరకు కృష్ణాజిల్లాలో దివిసీమలో పులిగడ్డ వద్ద రెండు ప్రధాన భాగాలుగా విడిపోయి, తూర్పుగా ప్రవహించిన ఒక పాయ హంసలదీవి వద్ద సముద్ర సంగమం చేస్తుంది.

## జిల్లా విస్తీర్ణం : " 8,727,25 చ.కి.మీ

ఈ జిల్లాకు తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన గోదావరి జిల్లా, దక్షిణాన గుంటూరు, నల్గొండ జిల్లాలు, ఉత్తరాన ఖమ్మం జిల్లా ఎల్లలుగా ఉన్నాయి. ఈ జిల్లాలో మచిలీపట్నం, విజయవాడ, కానూరు, రామవరప్పాడు, నూజివీడు ఉయ్యూరు, తిరువూరు, కైకలూరు, కొండపల్లి, గన్నవరం, అవనిగడ్డ, నందిగామ, చల్లపల్లి, కంకిపాడు, గుడివాడ ముఖ్యమైనవి." [1]

## జనాభా : " 1991 జనాభా లెక్కల ప్రకారం

ఈ జిల్లాలో జనసంఖ్య 36,93,179. పురుషులు: 18,77,646. స్త్రీలు : 18,15,533 ఉన్నారు. అక్షరాస్యులు: 16,94,520. అక్షరాస్యుల శాతం: 46;19. కృష్ణా జిల్లాలో మామూలు వర్షపాతం 916 మి.మీ కాగా 1991 వరకు 1028.1 మి.మీ వర్షం నమోదైనది." [2]

## భూ విస్తీర్ణం :

ఈ జిల్లాలో భూ విస్తీర్ణం: 8,79,694 హెక్టార్లు. అటవీ భూములు: 66,253 హెక్టార్లు. సాగుకు యోగ్యమైన భూమి: 7,06,220 హెక్టార్లు. సాగు చేస్తున్న భూమి: 4,71,960 హెక్టార్లు. సముద్రతీరప్రాంతం 88 కి.మీ

# చారిత్రక వైభవం నుండి జిల్లా ఆవిర్భావం

కృష్ణానదీ జలాలతో పునీతమైన
కృష్ణా జిల్లాకు రాష్ట్రంలోనే ఓ చారిత్రక వైశిష్ట్యముంది.
ఆంధ్ర సామ్రాజ్య మహోజ్వల చరిత్ర కృష్ణానదీ తీరాన
విలసిల్లడంతో దీనికా ప్రాధాన్యం చేకూరింది.[3]
చరిత్రను సింహావలోకనం చేసుకుంటే క్రీస్తుపూర్వం
3వ శతాబ్దంలో అశోకుని మరణానంతరం శాతవాహ
నులు మౌర్య సామ్రాజ్యాన్ని ధిక్కరించి ఆంధ్ర రాజ్యాన్ని
స్థాపించినారు. విజయవాడకు 20 మైళ్ళ దూరంలో
కృష్ణా నది తీరంలో ఉన్న శ్రీకాకుళం గ్రామాన్ని వారు రాజ
ధానిగా చేసుకున్నారు. దాదాపు 450 సం॥రాల పాటు
ఆంధ్ర రాజ్యాన్ని పరిపాలించారు. వారి అనంతరం
ఇక్ష్వాకులు, బృహత్పలాయనులు, శాలంకాయనులు, విష్ణు
కుండినులూ, చాళుక్యులు, చోళుల పతనానంతరం
13 వ శతాబ్ది మొదటి పాదంలో విజయనగర సామ్రా
జ్యం ఏర్పడింది. 15 వ శతాబ్దంలో ఈ సామ్రాజ్యాన్ని
ఏలిన శ్రీకృష్ణదేవరాయలు విజయవాడ శ్రీకాకుళం,
కొండపల్లి లను వశపరచుకున్నాడు.

క్రీస్తు శకం 1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధానంతరం కోస్తా ప్రాంతమంతా గోల్కొండ నవాబుల వశమైంది. ఈస్టిండియా కంపెనీ వారు ఈ నవాబుల అనుమతితో 1611 లో ప్రప్రథమంగా బందరులో ఒక ఫ్యాక్టరీని నిర్మించారు. ఆ తర్వాత ఫ్రెంచి, డచ్చి వారు కూడ ఫ్యాక్టరీల నిర్మాణాన్ని చేపట్టారు. నిజాం ఉల్‌ముల్క్ మరణానంతరం చెలరేగిన వారసత్వ కలహాలను అవకాశంగా తీసుకుని 1776 లో కోస్తా జిల్లాలను బ్రిటీషు వారు ఆక్రమించుకున్నారు.

1859 వ సంవత్సరానికి పూర్వం ఈ జిల్లాను 'మచిలీపట్నం' జిల్లాగా పిలిచేవారు. ఆనాడు దీని విస్తీర్ణం భారత దేశంలో రెండో స్థానంలో ఉండేది. అప్పట్లో గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఈ జిల్లాలో కలిసి ఉండేవి. అనంతరమిది కృష్ణా జిల్లాగా మారింది. పెద్ద జిల్లాగా ఉన్న దీన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 1925, 1959 సంవత్సరాలలో విభజించారు. జిల్లాలో 80 శాతం భూమి సాగులో వుంది. ఈ విషయంలో కృష్ణా జిల్లాదే ప్రథమ స్థానం. నాగార్జున సాగర్

ఎడమ కాల్వ, విజయవాడ లోని ప్రకాశం బ్యారేజి కాల్వలు 81 శాతం పంట భూమికి నీటి సరఫరా చేస్తున్నాయి. విద్యుత్తు, విద్యల విషయంలో జిల్లా ద్వితీయ స్థానం లో ఉంది.

## పట్టణాలు - గ్రామాలు

ఈ జిల్లా లో పట్టణాలు: 20, గ్రామాలు: 1006, గ్రామ పంచాయితీలు: 920 రెవెన్యూ మండలాలు: 50, రెవెన్యూ డివిజనులు: 4 మున్సిపల్ కార్పొరేషన్: 1, మున్సిపాలిటీలు: 5 ఉన్నాయి.

లోక్ సభ నియోజకవర్గాలు: 2 (మచిలీపట్నం, విజయవాడ) శాసన సభ నియోజకవర్గాలు: 17 కలవు.

## ప్రకాశం బ్యారేజి నిర్మాణం:

కృష్ణానదీ తీరాన ఉన్న ప్రధాన నగరం విజయవాడ. కృష్ణానది పై 1852-56 మధ్య కాలంలో విజయవాడ వద్ద ఆనకట్ట నిర్మించారు. సర్ ఆర్థర్ కాటన్ సలహాలు, సూచనలపై "కెప్టెన్ ఓర్" అనే ఇంజనీరు దీని నిర్మాణ బాధ్యతలు చూశాడు. 1954 మార్చి

ఒకటవ తేదీన ఆనకట్ట నిర్మాణానికి ఆనాటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు శంకుస్థాపన గావించారు. 1957 డిసెంబర్ 24వ తేదీన నిర్మాణం పూర్తయింది. దానికి అప్పుడు "ప్రకాశం-బ్యారేజి" అని నామకరణం చేసి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడ నగరానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. బౌద్ధులు, జైనులు, శైవులు, వైష్ణవులు ఈ నగరంలో తమ తమ మతాలను విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. బౌద్ధ శిల్పులు మొగల్రాజపురం కొండల్లో గుహలు తొలిచి ప్రార్థనా మందిరాలు నిర్మిస్తే, జైన శిల్పులు కనకదుర్గ కొండ వద్ద పీఠాలు నిర్మించారు. తదనంతరం వైష్ణవం విస్తరించింది. కనకదుర్గ కొండకు 'ఇంద్రకీలాద్రి' అనే పేరు పెట్టారు. ఈ కనకదుర్గ కొండను వేలాది మంది భక్తులు నిత్యం దర్శిస్తుంటారు.

## పుష్కరాలు :

బృహస్పతి కన్యారాశిలో ప్రవేశించినప్పుడు కృష్ణానదికి పుష్కరాలు జరుగుతాయి.

1992 సెప్టెంబర్ 11న కృష్ణానదికి పుష్కరాలు జరిగాయి. పుష్కరాల సమయంలో వేలాది మంది భక్తులు కృష్ణానదిలో పుణ్య స్నానాలు చేస్తారు. సుప్రసిద్ధమైన కోహినూర్ వజ్రం లభించినది కృష్ణా తీరంలోనే.

## ప్రముఖులు:

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు, డా॥ పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు, పింగళి వెంకయ్య, విశ్వనాథ సత్యనారాయణ, అయ్యదేవర కాళేశ్వరరావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రభృతులు కృష్ణా జిల్లాకు చెందిన కొందరు ప్రముఖులు.

విజయవాడకు 16 కి.మీ. దూరంలో గల ఇబ్రహీంపట్నం వద్ద 14 ఏళ్ళ క్రితం నెలకొల్పిన థర్మల్ విద్యుత్ కేంద్రం అటు విద్యుదుత్పాదనలోను ఇటు నిర్వహణలోను మొత్తం దేశంలోని అన్ని థర్మల్ కేంద్రాల కన్నా అగ్రగామిగా వుంది. ప్రస్తుతం ఈ కేంద్రంలో 840 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతుంది.

విజయవాడ నగరానికి సమీపం లోని "కొండపల్లి" గ్రామం చరిత్ర ప్రసిద్ధి గాంచినది. అక్కడ తయారయ్యే బొమ్మలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. కొండపల్లి కోటకు కూడ ఎంతో చరిత్ర ఉంది. కూచిపూడి అనేది కృష్ణా జిల్లా లోని ఒక గ్రామం. కృష్ణా జిల్లాలో ఒక గ్రామం పేరిట ఏర్పడిన కూచిపూడి నాట్య ప్రక్రియ నేడు రాష్ట్ర స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలను పొందుతుంది. సిద్ధేంద్ర యోగి మొదటగా ఈ నాట్యకళను కూచిపూడి అగ్రహారంలో అభ్యసింప చేశాడు. బందరు కలంకారి అద్దకం చాలా ఆకర్షణ ఉన్న పరిశ్రమ.

## చలన చిత్ర పరిశ్రమ:

తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, కృష్ణా జిల్లాకు అవినాభావ సంబంధం వుంది. వెండితెర వెలుగుల పుట్టినిల్లుగా భాసించింది కృష్ణా జిల్లా. యస్.వి. రంగారావు. యన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి లాంటి నటనాగ్రేసరులూ, దర్శక మేధావి గూడవల్లి రామబ్రహ్మం గారు, గానగంధర్వ

ఘంటసాల వెంకటేశ్వరరావు ఆది ఆరులు ఈ జిల్లా వారే!

## వ్యవసాయం :

వ్యవసాయ పరంగా జిల్లాలో వరి ప్రధానమైన పంట. ఖరీఫ్, రబీ కలిపి పాటూ 10 లక్షల ఎకరాలకు పైగా వరి పండుతుంది. వరితో పాటు జొన్న, మొక్కజొన్న వంటి ఆహార ధాన్యాలు కొద్ది ప్రాంతాలలో పండుతాయి. డెల్టా ప్రాంతంలో రబీ సీజన్లో మినుము, పెసర పండుతాయి. వేరుశనగ, చెరకు, మిర్చి, ప్రత్తి, పొగాకు, కూరగాయలు లాంటి పంటలు $1\frac{1}{2}$ లక్షల ఎకరాలలో పండుతాయి. ఈ జిల్లా దేశంలోనే మామిడి కాయల ఉత్పత్తికి ప్రధానమైన కేంద్రంగా ఉన్నది.

## విద్యారంగం :

విద్యారంగంలో ఈ జిల్లా ద్వితీయ స్థానంలో ఉంది. అక్షరాస్యత శాతం: 46:19 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు: 2,673, ఉన్నత పాఠశాలలు: 185, వైద్య కళాశాలలు: 1, ఇంజనీరింగ్ కళాశాలలు: 2, హోమియో కళాశాల: 1, ఆయుర్వేద కళాశాల: 1 ఐ.టి.ఐలు 22 జూనియర్ కాలేజీలు: 45, డిగ్రీ కాలేజీలు: 136, సహకార బ్యాంకులు: 54 ఉన్నాయి.

## వైద్యరంగం:

వైద్య పరంగా అల్లోపతి ఆసుపత్రులు: 16, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: 55, ప్రభుత్వ ఆసుపత్రుల డిస్పెన్సరీలు: 28 ఉన్నాయి.

## పుణ్యక్షేత్రాలు:

మొవ్వ. వేదాద్రి. ముక్త్యాల, విజయవాడ కనకదుర్గ దేవాలయం, ఇటారు, ఘంటసాల, శ్రీకాకుళం, హంసలదీవి, మోపిదేవి, చిలకలపూడి, పెదకళ్లేపల్లి మొదలైనవి ఈ జిల్లాలోని ముఖ్యమైన పుణ్యక్షేత్రాలు.

## దర్శనీయ స్థలాలు:

మోచిపూడి, కొల్లేరు సరస్సు, విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్, ఇంద్రకీలాద్రి పర్వతం, గుణదల మేరీమాత ఆలయం, కొండపల్లి ఖిల్లా, మొగల్రాజపురం గుహలు, పురాతన జుమ్మా మసీదు, గాంధీ పర్వతం, విక్టోరియా మ్యూజియం, మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ మొదలైనవి కృష్ణా జిల్లాలోని దర్శనీయ స్థలాలు.

# ఆధారగ్రంథసూచికలు


1. ఆంధ్ర ప్రదేశ్ దర్శిని : జెటా న్యూస్ ఫీచర్స్ ప్రచురణ హైదరాబాదు. 1989. పేజి : 268

2. ఆంధ్ర ప్రదేశ్ దర్శిని : జెటా న్యూస్ ఫీచర్స్ ప్రచురణ హైదరాబాదు. 1991. పేజి : 272.

3. ఈనాడు (దినపత్రిక) కృష్ణాజిల్లా ప్రత్యేక అనుబంధం ఫిబ్రవరి 27, 1993.

# జానపద విజ్ఞానం
# సాహిత్యం

# జనపదం - నిర్వచనం:

జానపదం అంటే పల్లె లేదా చిన్నగ్రామం. జానపదంలో ఉండేవారు జానపదులు. జానపదులకు సంబంధించింది జానపదం. అది వస్తురూపంలో, భావరూపంలో, ప్రదర్శన రూపంలో ఉండవచ్చు. మొత్తం మీద జానపదత్వం ఉన్నది జానపదమవుతుంది.

ఈ పదం అమరకోశంలోను, వ్యాసమహర్షి విరచిత భారతంలోనూ ఇదే అర్థంలో కనిపిస్తుంది. పల్లెటూళ్ళు, గ్రామీణులు ఎక్కడవుంటే అక్కడ జానపదత్వం ఉంటుంది. "జానపదులను ఆధునిక దృక్పథంలో నిర్వచిస్తే సమాన సంప్రదాయాలు కల్గిన అటవికులైన, గిరిజనులైనా, గ్రామీణులైన, నగరవాసులైన జానపదులే"1

జనపదాలు నగరాలకు చుట్టూ ప్రక్కలా ఉంటాయి. సుదూర ప్రాంతాలలోనూ ఉంటాయి. పరిపాలన వ్యవస్థకు నగరం కేంద్రం. సాధారణంగా నగరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. గ్రామం వ్యవసాయిక జీవనానికి పునాదిగా నిలుస్తుంది.

జానపదత్వం అనగా డా॥ రావి ప్రేమలత గారు ఈ విధంగా నిర్వచించారు. "ఆయా దేశకాల పరిస్థితులకు సమంజసమని భావించే లోకుల జానపదముల యందు

1. ఆర్.వి.యస్.సుందరం; ఆంధ్రుల జానపదవిజ్ఞానం : పుట: 3

భావించి స్థిరపడిన వాగ్రూపమైన సంప్రదాయిక విజ్ఞానం"[2] అని నిర్వచించుట సముచితమంగా భావించారు.

## జానపద విజ్ఞానం:

పల్లెల్లో, ప్రకృతులలో, పరిసరాలలో, కళలలో, ప్రదర్శన కళలో, సాహిత్యంలో, ఆచారాల్లో, విశ్వాసాల్లో, సంప్రదాయాల్లో, మతంలో, కులంలో, వర్గంలో, సంస్కృతులలో, ధర్మంలో దాగిన జనపదాన్ని మనం సరిగా గుర్తించగలుగుతున్నాం. ఈవిధంగా గుర్తించినదంతా "జానపద విజ్ఞాన"మౌతుంది.

జానపదులంటే అనాగరికులని, మోటువారని, మూర్ఖులని అభిప్రాయ పడేవారు. ఇప్పుడాభిప్రాయం మారిపోయింది. అక్షర జ్ఞానం లేని వారైనా వారి అనుభవ సారాన్ని ఈ కాలంలో జానపద విజ్ఞానంగా అధ్యయనం చేయటం జరుగుతుంది. ముఖ్యంగా జానపదులు ప్రదర్శన కళల్ని పోషించి పరిరక్షించటం జరుగుతుంది.

అయితే ఇది గతకాలానికి చెందిందే కాదని ఇది వర్తమానానికి కూడ ప్రతిధ్వని అంటారు. రిచర్డ్. యం. డార్సన్ (Richard M Dorson) Folk Lore and Folk Life అనే

2. రావి. ప్రేమలత: తెలుగు జానపద సాహిత్యము-పురాగాథలు: పేజి:97.

గ్రంథ ఉపోద్ఘాతంలో "Folk Lore is an echo of the past, but at the same time it is also the vigorous voice of the present"[3] అంటే జానపద విజ్ఞానం నిత్య చైతన్య స్థితిలో వుంటుందన్న మాట. ఆధునిక జీవనానికి కూడ జానపద విజ్ఞానం ప్రేరణను స్ఫూర్తిని ఇస్తుందన్న మాట.

జానపద విజ్ఞానానికి ఇంగ్లంలో "FOLK LORE" అనే పదం సమానార్థకం. ఈ FOLK LORE అనే పదాన్ని W.J. THOMS అనే పండితుడు 1846 వ సం॥లో రూపొందించాడు. "జానపదులకు చెందిన ఆచారాలు, నమ్మకాలు, కథాగేయాలు, సామెతలు మొదలైన విజ్ఞానమే "ఫోక్‌లోర్" అని థామ్స్ నిర్వచించాడు"[4]

ఈ జానపద విజ్ఞానాన్ని Richard M Dorson, Folk Lore and Folk Life అనే గ్రంథంలో వాగ్రూపాలు (verbal Folk lore) వాగ్రూపేతరాలుగా (Non-verbal Folk lore) విభజించాడు. వీనిని మరింత సూక్ష్మంగా విభజించినట్లయితే

1. మౌఖిక సాహిత్యం (Oral Literature)
2. సాంఘిక జానపదాచారాలు (social folk customs)
3. వస్తు సంస్కృతి (Material culture)
4. జానపద ప్రదర్శన కళలు (Folk arts) అనే

నాలుగు విభాగాలు ఏర్పడతాయి. మొదటి దానిలో గేయాలు,

3. Richard M Dorson: Folk Lore and Folk Life: page: 17.
4. ఆచార్య బి. రామరాజు: తెలుగు జానపదగేయ సాహిత్యం: పుట: 9.

సామెతలు, పొడుపు కథలు, భాష మొదలైనవి ఉంటే రెండవ దాంట్లో పండుగలు, వినోదాలు, వైద్యం, మతం మొదలైనవి చేరతాయి. మూడవ దాంట్లో దుస్తులు, చేతిపనులు, వేషభూషణాలు, చిత్రకళ వంటావార్పు మొదలైనవి ఉంటాయి. నాల్గవ దానిలో సంగీతం, నాట్యం రూపకాలు చేరినాయి. జానపద విజ్ఞానం ప్రధానంగా వాచిక ప్రచారంలోనే సాగింది.

## జానపద సాహిత్యం:

ఈ జానపద విజ్ఞానంలో జానపద సాహిత్యం ఒక ప్రధాన విభాగం. ఆచార్య బిరుదురాజు రామరాజు, ఆచార్య నాయని కృష్ణకుమారి, ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు, ఆచార్య ఆర్.వి.యస్. సుందరం ప్రభృతులు ప్రధానంగా తెలుగు సాహిత్యాన్ని దృష్టిలో పెట్టుకుని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి విభజించటం జరిగింది. నాయని కృష్ణకుమారి గారి విభజన అందరి మన్ననలను పొందినది. 1. గేయశాఖ 2. వచన శాఖ 3. దృశ్యశాఖ.

ఈ గేయ శాఖలో కథారహిత గేయాలు, కథాసహిత గేయాలు వస్తాయి. వీటిని ఇంకా సూక్ష్మంగా కృష్ణకుమారిగారు విభజించారు. కథాసహిత గేయాలు మూడు రకాలుగా ఉంటాయి. శ్రామిక గేయాలు, పారమార్థిక గేయాలు, కౌటుంబిక గేయాలు

మొదలైనవి. కథారహిత శ్రామిక గేయాలలో హాస్య శృంగారాలు చోటు చేసుకుంటాయి. కథాసహిత గేయాలలో శ్రామిక గేయాలు స్త్రీల పాటలు, వృత్తి సంబంధి గేయాలు ప్రధానంగా కన్పిస్తాయి.

జానపద సాహిత్యంలో గేయసాహిత్యానికి ప్రముఖస్థానముంది. అందుకే "జానపదులు తమ హృదయాలలో ఉన్నటు వంటి ఆనందాన్ని, దుఃఖాన్ని, ఆవేశాన్ని పైకి పాటల రూపంలో వెళ్ళబుచ్చుకుంటే గాని వాళ్ళ హృదయాలలో ఉన్నటువంటి భారం తీరదు"[5] అని ఎల్లోరా గారు చెప్పిన మాటలు గమనించదగ్గవి.

పనిసమయంలో కలిగే అలసట తొలగడం కోసం నోట పలికిన శబ్దాలతో ఆలోచనల అర్థయుక్తమైన పదాలై గేయంగా రూపొందింది. ఇతర భాషలలోని జానపదగేయాల లాగా తెలుగు జానపద గేయాలు కూడా విలక్షణమైన సాహిత్య సాంస్కృతిక విలువలు సంతరించుకున్నాయి. ప్రజల నోటినుండి అప్రయత్నంగా వెలువడిన ఈ గేయాలలో చక్కటి శిల్పం కన్పిస్తుంది. ఈ గేయ సంపదను భద్రపరచి విశ్లేషించి, పరిశీలించడం ఎంతైనా అవసరం. ఈ జాతీయ కవిత ప్రజలకు అత్యంత సన్నిహితం కావడం చేత తెలుగులోని శిష్ట సాహిత్యం కంటే జానపద గేయాలే తెలుగువారి సంస్కృతికి ఉత్తమ దర్పణంగా ఉన్నాయి.

5. ఎల్లోరా, మధుర కవితలు; పుట: 19.

వాస్తవానికి జానపద గేయాలు శక్తిని, చైతన్య స్ఫూర్తిని, తెలుగు ప్రజల జీవన స్రవంతి నుంచే పరిగ్రహించాయి. అందువల్ల మతపరమైన ఉద్యమాలు, వీరకృత్యాలు, మహాపురుషుల గాథలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, విశ్వాసాలు, వివిధ సాధనాలు, ప్రణయ వియోగాలు, సౌందర్యం, సంపద, విషాద వృత్తాంతాలు, ఒక్కమాటలో చెప్పాలంటే "తెలుగు ప్రజల జీవితం యావత్తూ జానపదగేయాలలో మధుర మంజుల స్వరాలలో ప్రతిధ్వనిస్తుంది." తెలుగువారి పైనండిన జీవితంలో కవితా సౌరభం గుబాళిస్తుంది. మనోల్లాసానికి, ఆనందానికి మాత్రమే కాక ఈ గేయాలను పడవ నడిపేవారు, కుప్పనూర్చేవారు, పొలందున్నేవారు బరువులు మోసేవారు, కాయకష్టం చేసే ఇతర ప్రజలు శ్రమపోగొట్టుకునే నిమిత్తం పాడుకుంటూరు. వీటిలో సరళమైన భావాలు, ఇతివృత్తం వుంటాయి. ఇందలి కవితను ఆస్వాదించేందుకు కేవలం మేధస్సు కంటే మృదు హృదయం అవసరం.

# శ్రీలపాటలు

# స్త్రీల పాటలు

గృహ జీవనంలో స్త్రీకి పురుషునికంటే ఎక్కువ ప్రాధాన్యత వున్నది. కాబట్టి సంసార విషయాలకు సంబంధించి కవితకు ఆలంబనం స్త్రీలే. వీటిని స్త్రీల పాటలు అనవచ్చు. భారత స్త్రీకి మాతృత్వం అతి పవిత్రమైనది. గొడ్రాలిని సమాజం కూడ చిన్నచూపు చూస్తుంది. ఇట్టి ఇతివృత్తాలలో ఉత్తమమైన కవితలు వెలువడ్డాయి. వీటిలో వాస్తవికత పాలు ఎక్కువ. శిశు జననం పురస్కరించుకొని అనేక రకాల పాటలు పాడతారు. తల్లి తన కుమారుణ్ణి, రామునిగానో, కృష్ణుడుగానో, తన కుమార్తెను సీతగానో, రుక్మిణిగానో, గౌరిగానో తలచుకొని, ఈ పాటలు పాడుతూ ఆనంద తన్మయత్వం చెందుతుంది.

స్త్రీల పాటల యందలి కవిత్వం మధురాతి మధురంగా ఉంటుంది. వారు పాడిన ప్రతిపాట కూడా రసజ్ఞతా భావాన్ని వ్యక్తం చేస్తుంది. ఊహలకు అవకాశం లేని ఈ సుందరమైన స్త్రీల పాటలలో తెలుగువారి యొక్క జీవన విధానం స్పష్టంగా మనకు ప్రతిబింబిస్తుంది.

స్త్రీ జీవితంలో వివాహం అతిముఖ్యమైన ఘట్టం. పెళ్లికి సంబంధించిన వివిధ ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు లాంఛనాలు, పరిహాసాలు వర్ణిస్తూ, ఎక్కువ

జానపద గేయాలు ఉద్భవించాయి. ఇవి పెండ్లి పాటలు, ఇవి కట్నములతో ప్రారంభమై అప్పగింతలతో ముగుస్తాయి. కట్నం పాటలు, నలుగు పాటలు, అలుక పాటలు, తలుపు దగ్గర పాటలు, బంతుల పాటలు, వధూవరుల పాటలు, అప్పగింతల పాటలు వంటివన్నీ పెండ్లి పాటలే. ప్రేమ వ్యవహారాలు అధికంగా సాగుతున్న ఈ రోజుల్లో ఈ పాటలు క్రమగతిలో మరుగున పడుతున్నాయి. ఈ పాటలన్నిటిలో జానపదుల సాంఘిక సాంస్కృతిక జీవనం పూర్తిగా ఆవిష్కృతమవుతుంది.

ఆంధ్ర సాహిత్య ప్రపంచంలో జానపదానికి ఒక సార్థకతను తీసుకొచ్చినటువంటి ఆచార్య. బిరుదురాజు రామరాజుగారు, ఎల్లోరా గారు, డా॥ జి. యస్. మోహన్ గారు, హరి ఆదిశేషువు గారు, నేదునూరి గంగాధరం గారు, చింతపల్లి వసుంధరా రెడ్డి గారు, ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి ప్రభృతులు స్త్రీల పాటలలో స్త్రీలకు సంఘంలో ఉన్నటువంటి స్థానాన్ని వివరించడంతో పాటు, జానపద సాహిత్యానికి ఒక విశిష్టతను చేకూర్చారు.

# భక్తి పాటలు:

భగవంతుని యందు ప్రేమ కలిగి నిర్మల మనస్సుతో నిరంతరం ధ్యానించుటయే భక్తి అనబడుతుంది. భగవంతుని దర్శనానికి గాని, భగవంతునిలో ఐక్యానికి గాని భక్తియే ప్రధాన కారణం. నిర్మలమైన మనస్సుతో మనసారా భగవంతుని ఆరాధిస్తే ముక్తి కలుగుతుంది. ఆ ముక్తిని పొందుటకు ప్రధాన సాధనం భక్తి.

ప్రకృతిలో ప్రతిప్రాణి సుఖపడాలని కోరుకుంటుంది. అందుకోసం అన్వేషణలు ఆరాటపడుతుంది. మనిషి కూడా పుట్టినప్పటినుంచి సుఖసంతోషాలకు నిర్విరామంగా కృషి చేస్తుంటాడు.

భగవంతుని పూజించటం వల్ల అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని, దుఃఖములు తొలగుతాయని, సంతాన ప్రాప్తి కలుగుతుందని మన స్త్రీల నమ్మకం. తాము కోరుకున్న దేవతకు పూజచేయటం వల్ల తమకు ఏకీడూ రాదనే దృఢమైన నమ్మకం మన జానపద స్త్రీలది. వారి అమాయక హృదయాలలో ఈ దృఢమైన నమ్మకం నాటుకొని ఉండటం వల్ల ఆ విశ్వాసంతోనే మేలుకొలుపు పాటలు, పూజపాటలు, మంగళ హారతి పాటలు అంటూ పరమాత్మని అనుగ్రహం కొరకు స్త్రీలు పాటలు పాడుతారు.

సామాన్య మానవుడికి పారమార్థిక స్పృహ లేక పోయినా అతనికి సంక్రమించిన కొన్ని విశ్వాసాల వల్ల దైవారాధన పాటిస్తాడు. దైవ చింతనకు, దైవారాధనకు దోహద ప్రాయమైనవి "భక్తి పాటలు".

ఆధ్యాత్మిక చింతన ఏదేని భిన్న పద్ధతులలో సాగుతుంది. వాటిలో విగ్రహారాధన ఒకటి. విగ్రహమూర్తిని భగవంతునికి ప్రతిరూపంగా భావిస్తారు. వాటిని అర్చిస్తారు. ఉపాసిస్తారు. మానవులు ముఖ్యంగా విగ్రహ పూజ మాత్రమే కాదు వీరు వృక్ష, పశుపక్ష్యాదులను కూడా పూజిస్తారు. కృష్ణాజిల్లాలో పలుచోట్ల "వేపచెట్టుకు" పూజ చేయటం కనిపిస్తుంది. భగవంతుణ్ణి ఒక మానవునిగా భావించుకొని అతనికి చేయదగిన ఉపచారాలన్నీ చేస్తారు. ముఖ్యంగా ఆలయాల్లో భగవంతునికి సుప్రభాతం లేక మేలుకొలుపు పాటలు వినిపిస్తుంటారు

కృష్ణాజిల్లాలో సేకరించిన "భక్తిపాటలలో" ముఖ్యంగా గుర్తించదగినవి: 1. మేలుకొలుపు పాటలు, 2. పూజపాటలు 3. నోములు, వ్రతాల పాటలు, 4. మంగళ హారతుల పాటలు. వీటి పరిశీలన యీ అధ్యాయంలోని ముఖ్యవిషయం.

మేలు కొలుపు పాటను గమనిద్దాం:

"మేలుకో శ్రీరామా మేలుకో రఘురామ మేలుకో
మేలుకో నాసామి[1] మేలుకో ॥మేలుకో॥
చాలునింక నిద్ర నీలమేఘశ్యామవర్ణ మేలుకో
దీనుల రక్షింప దీక్ష[2] వహించిన దేవదేవ ॥మేలుకో॥
నిద్రమేలుకో పూనికతో నిన్ను పూజించువారల
పోషింపరావలె వేగమేలుకో స్వామి ॥మేలుకో॥
ఘోరమైన సంసార బాధల కడతేరలేరు జనులు
దారిచూపి వారి దరి చేర్చుతున్న ఎవ్వరు దిక్కు సామి॥
ఎంత వేడుతున్నా సుంతయిన కృప[3] జూప వింతపరాకేల
వెలుగ పిట్టలు మేలుకు బోలు పాటలు పాడేరు
మేటి దొరవని మేలుకొలిపెద ఈపాటి నిద్రచాలు ॥మే॥
మేలుకో శ్రీరామా మేలుకో రఘురామ మేలుకో
మేలుకో నాసామి మేలుకో ॥మేలుకో॥

1. స్వామి, 2. రక్ష, 3. కృప.

[పాడినవారు: కొలుసు లక్ష్మి, వయస్సు: 30 సం॥లు, వెలగతేరు, జి. కొండూరు మండలం]

పై మేలుకొలుపు పాట కృష్ణాజిల్లాలో అధిక ప్రచారంలో వుంది. జానపదులకు రామభక్తి అధికం. జానపద స్త్రీ

తాను నమ్మిన శ్రీరామ చంద్రుణ్ణి పూజించటం కోసమని మేలుకో శ్రీరామ .. నిన్ను నమ్మినవారిని పోషింపవలెనని, ఈ సంసార బాధలు భరించలేకున్నాను దారిచూపించమని శ్రీరామచంద్రమూర్తిని వేడుకొనుచూ మేలుకొలుపు పాటను పాడుతుంది.

మరొక మేలుకొలుపు పాటను గమనిద్దాం:

"మేలుకో దీన రక్ష్యక[1] మేలుకోనవే
మేలుకోనవే సాధుపోసన[2] మేలుకోనవే
మేలుకోనవే దారకాపురి[3] రమణా మేలుకోనవే
మేలు కొనరా కిష్టా[4] కొక్కొరోకోయని కోడికూసెను
మేలుకో కొలను తుమ్మెదలెల్ల ముసిరెను మేలుకో
మేలుకో చుక్కలన్నియుం తెల్లవారెను మేలుకో
మేలుకో సొక్కెగ కలువలుసా మేలుకో
మేలుకో మొక్కువలో చెలరేగె పక్షులు[5] మేలుకో

1. రక్షక, 2. పోషణ, 3. ద్వారక, 4. కృష్ణా, 5. పక్షులు.

[పాడినవారు: నాంచారమ్మ, వయస్సు: 42 సం॥లు, హైలవరం]

పై పాటలో ఒక స్త్రీ. శ్రీకృష్ణుని మేలుకొలుపుతూ పాడుకొంటుంది. దీనులను రక్షించేవాడా, సాధువులను పోషించేవాడా, కోడికూసింది, తుమ్మెదలు చెలరేగాయి, చుక్కలన్నియు పోయినవి, కలువపూలు వడబారినవని, తెల్లవారెను మేలుకోమని పాడుకొంటుంది.

మరొక పాటను గమనిద్దాం:

[శివుని మేలుకొలుపుతూ పాడేపాట]

" మేలు కొనరా చంద్రశేఖరా
మేలు కొనరా ఇంద్రవందిత
మేలు కొనరా ఫాలలోచన
నీలకంఠ పాపహర మేలుకొనరా
కోళ్ళు కూసెను అలక తీరెను
మేలు కొనరా తెల్లవారెను
తెలివి తరిగెను దీపములకు
మేలుకొనరా వెళ్ళి చుక్కలు
కాంతి తగ్గెను చందురునకు
హృదయ పర్వతమందు
సూరుడుదయము నొందెను "

1. చంద్రునికి

[పాడినవారు: ఎ. గౌతమి, వయస్సు: 33 సం॥లు, వెలగలేరు, జి. కొండూరు మండలం]

పై పాటలో శివుని మేలు కొలుపుతూ పాడే పాట. తలపై భాగాన చంద్రుని ధరించుట వలన చంద్రశేఖరుడని, నుదుటి మీద కన్ను ఉండుట వలన ఫాలలోచనుడని, గరళము మ్రింగుటవలన నీలకంఠుడని శివుని వివిధ పేర్లతో పిలుచుచూ మేలుకొలుపు పాడుచుంటారు.

స్త్రీ దేవతకు సంబంధించిన మేలుకొలుపు పాటను గమనిద్దాం:

"మేలుకో ఆకాశగంగ
మేలుకో శివకాశిగంగ
మేలుకో శంఖురాణి
మేలుకోవమ్మ గంగ
మేలుకో వెలసి శివకాశియందు
గంగోతరి[1] నుంచి వత్తి[2] వమ్మ
ఋషుమారాల మేలుకో
భగీరథుడు నిన్ను తెచ్చెను
పరి పరి విధముల నిను పార్థించి[3]
పొద్దు తెల్లవారునమ్మ
మేలుకో పూలనావమ్మ
పల్లి తెచ్చి మోక్ష్యమియ్యవమ్మా[4]"

1. గంగోత్రి, 2. వచ్చి, 3. ప్రార్థించి 4. మోక్షము.

[పాడినవారు: దాసరి. నారాయణమ్మ, వయస్సు: 46 సం॥లు
పెనుగంచిప్రోలు మండలం]

పై పాటలో గంగాదేవిని మేలుకొలుపుతూ పాడిన పాట. మోక్షాన్ని ప్రసాదించవలసిందిగా గంగాదేవిని కోరుతూ పాడిన పాట ఇది.

# పూజ పాటలు:

దేవుడొక్కడే అయినా ప్రజలు బహురూపాలుగా భావించుకొని అనేక రూపాలలో పలురకాలుగా ఆరాధిస్తారు. "ఏకం సద్విప్రా బహుధా వదంతి" అన్న వైదికోక్తి దీనికి ప్రమాణం.

దైవారాధనకు సంబంధించిన ఆచారాల్లో "పూజ" ఒకటి. పత్ర పుష్పాదులను భగవంతునికి అర్పించుటను "పూజ" అని పేర్కొంటారు. వ్యక్తుల అభిరుచినిబట్టి ఎవరికి నచ్చిన దేవతామూర్తిని వాళ్ళు పూజిస్తారు. రాముడు, కృష్ణుడు ఈశ్వరుడు, వేంకటేశ్వరుడు మొదలైన పురుష దైవాలను, దుర్గమ్మ సరస్వతి, లక్ష్మి, పార్వతి, కాళి, గంగమ్మ మొదలైన స్త్రీ దేవతలను పూజిస్తారు. తులసి, రావి, వేప మొదలైన చెట్లను; నాగులు గోవులు మొదలైన జంతువులను కూడా దైవాలుగా భావించి పూజించే ఆచారం ఉంది. శాస్త్రోక్త విధులు, మంత్రాలు తెలియని జనపదులు తమకు తోచిన విధంగా పూజ చేస్తారు.

కృష్ణాజిల్లాలో స్త్రీలు పాడుకునే పూజపాటలను పరిశీలిద్దాం:

" ఒక పత్రి వేసి దేవారాధన చేస్తే[1]
వైకుంఠము నీదేలే నీ సాంబమూర్తి

రెండు వత్తులు వేసి దీపారాధన చేస్తే
కైలాసం చూపించవయ్యా ఓ సాంబమూర్తి
మూడు వత్తులు వేసి దీపారాధన చేస్తే
ముక్తి ఫలము[2] ఇవ్వవయ్యా ఓ సాంబమూర్తి
నాలుగు వత్తులు వేసి దీపారాధన చేస్తే
నవధాన్యములు ఇవ్వవయ్యా ఓ సాంబమూర్తి
ఐదు వత్తులు వేసి దీపారాధన చేస్తే
ఐదవ తనము ఇవ్వవయ్యా ఓ సాంబమూర్తి"

1. చేస్తే , 2. ఫలము.

[పాడిన వారు: పొన్నం. వెంకట లక్ష్మి, వయస్సు: 30 సం॥లు
కంభంపాడు, ఎ. కొండూరు మండలం]

పై పాట కృష్ణా జిల్లాలో దీపారాధన వత్తి పాటగా పిలువబడుతుంది. ఒక ప్రమిదలో నూనెపోసి, దానిలో తయారు చేసిన వత్తిని ఆ నూనెలో ఉంచి వెలిగించి పూజచేయుటాన్ని "దీపారాధన" అంటారు. పై పాటలో ఒక వత్తితో దీపారాధన చేస్తే వైకుంఠము, రెండు వత్తులు వేసి దీపారాధన చేస్తే కైలాసము చూపించమని, మూడు వత్తులు వేసి దీపారాధన చేస్తే ముక్తి ఫలము ఇమ్మని, నాలుగు వత్తులు వేసి దీపారాధన చేస్తే నవధాన్యాలను ఇమ్మని, ఐదు వత్తులు వేసి దీపారాధన చేస్తే ఐదవతనము

ఇమ్మని శివుని ప్రార్థిస్తున్నారు. స్త్రీ జీవితంలో విధవత్వమనేది చాలా దుఃఖమైనది.

మరొక భక్తిపాటను గమనిద్దాం:

" చక్కని వాడవయ్యా వెంకటేశ
నీ మోము ఒకసారి చూపవయ్యా
శ్రీనివాసా ఏడుకొండల వాడా వెంకటేశ
ఘల్లు ఘల్లున రావయ్యా శ్రీనివాసా
శంఖు చక్రములతో వెంకటేశా
శాంతించి రావయ్యా శ్రీనివాసా
నీలాల కన్నులవయ్యా వెంకటేశ
నీలాలు చూపవయ్యా శ్రీనివాసా
వజ్రకాసుల వాడా వెంకటేశా
వరములు ఇయ్యవయ్యా శ్రీనివాసా
పిలిచేడు ఊకలు వెంకటేశ
ప్రేమతో గైకొనుము శ్రీనివాసా
అడుగడుగు దండాలు వెంకటేశ
ఆపదలు తీర్చవయ్యా శ్రీనివాసా
చీకటి కోనలో వెంకటేశ
చిరిదులు లేకుండ చూడు శ్రీనివాసా

తన్ను తండ్రివయ్యా వెంకటేశ

తనువిప్పు చూపవయ్యా శ్రీనివాసా

[పాడినవారు: మునెమ్మ, వయసు: 43 సం॥లు మైలవరం]

పైపాట శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజ చేస్తూ పాడేది

పాట. మనసును భగవంతునివైపు మరల్చడానికి మొట్టమొదటి సాధనం భక్తి. భగవంతుని పట్లగాని, మరేదైనా వస్తువుపట్లగాని నిరంతరాయంగా కనబరిచే అభిమానం, ప్రేమ భక్తి అని చెప్పుకోవచ్చు. ఇలాంటి భక్తిని ప్రబోధించే గేయాలు జానపదులు పాడుకొంటారు. వాళ్ళకు భగవత్తత్త్వాన్ని గురించి సమగ్రమైన అవగాహన లేకపోయినా, భగవంతునికి చేరువై అతని కృప కలిగితే అన్ని కష్టాలు తొలగుతాయని, అన్ని సౌభాగ్యాలు కలుగుతాయని అచంచల విశ్వాసం. ఈ విశ్వాసమే వాళ్ళ భక్తికి ప్రాతిపదిక.

శ్రీరామ పూజకు సంబంధించిన ఒక పాటను గమనిస్తాం:

“ పూవులు నేగోసి పూజ చేదామంటే
రామా! పూవల్ల పురుగెంగిలే
ఎంగి తెంగిలని ఎట్లా పట్టురు జనులు
రామా! జగమెల్ల ఎవరెంగిలో ॥ఎంగి॥
ఆకులూ నేగోసి తలగవేద్దామంటే
రామా! ఆకెల్ల మేకెంగిలే ॥ఎంగి॥

ఇళ్లలకి వెలుగు వెట్టి[1] పూజచేస్తామంటే
రామా! యిల్లంతా ఈగెంగలే ॥ఎంగ॥
సెంబు[2] తీసుకొని పాలు పిండబోతే
రామా! పొదుగెల్ల దూడెంగలే ॥ఎంగ॥
కడవ ఎత్తుకోని చెరువు నీళ్లకు బోతే
రామా! చెరువెల్ల చేపెంగలే ॥ఎంగ॥

1. పెట్టి 2. చెంబు

[పాడినవారు: కొకొని. పద్మావతమ్మ, వయస్సు: 43 సం॥లు
ఇబ్రహీంపట్నం మండలం]

జానపదులకు రామభక్తి అధికం. పై పాటలో ఒక జానపద స్త్రీ తాను నమ్మిన శ్రీరామచంద్రుణ్ణి పూజించడం కోసం పూజా ద్రవ్యాలను సమకూర్చుకోవాలను కొంటుంది. తాను ఏవస్తువుతో పూజించాలను కొన్నా అది మలినమైనట్లు తలచి ఆవేదన చెందుతుంది.

# నాగ పూజ

పశువుల్ని, పాముల్ని పూజించే ఆచారం అనాదిగా వున్నట్లు తెలుస్తుంది. పాముల్ని పూజిస్తే సర్వబాధలూ తొలగి పోతుందని, సస్యాభివృద్ధి జరుగుతుందని ఒక విశ్వాసం. పూర్వ జన్మలో నాగుల పట్ల చేసిన అపచారం వల్ల నాగదోషం ఏర్పడి పిల్లలు కలగరని ఒక నమ్మకం కూడా జానపదుల్లో ఉంది. అందువల్ల నాగప్రతిమల్ని

అర్పిస్తే అనపత్య దోషం తొలగిపోతుందని ఒక ప్రగాఢ నమ్మకం. ఈ అభిప్రాయాన్నే తిరుమల రామచంద్రగారు ఈ విధంగా వ్యక్త పరిచారు. "పాములు పంటల్ని అభివృద్ధి పరచునను నమ్మకము కలదు. నీళ్ళు భూమిలో నుండడం వల్ల పాములు ఆగ్రహిస్తే నీటిని పైకి ఉబకకుండా చేయగలవనే నమ్మకం పూర్వం వ్యాపించి వుండేది. కనుక పాములు పంటలకు అధిదేవతలని నమ్మేవారు."[1]

నాగపూజకు సంవత్సరంలో రెండు రోజులు ముఖ్యమైనవి. ఒకటి శ్రావణ శుద్ధపంచమి. దీన్నే "నాగపంచమి" అంటారు. రెండవది కార్తీక శుద్ధ చవితి. దీన్నే "నాగుల చవితి" అంటారు. కృష్ణా జిల్లాలో అధిక సంఖ్యాకులు "నాగుల చవితినే" ఎక్కువగా పాటిస్తారు. చవితి నాడు స్త్రీలు ఉదయాన్నే లేచి స్నానాదికాలు పూర్తి చేసుకొని పుట్ట దగ్గరికే, నాగ ప్రతిమలున్న చోటికో వెళ్తారు. పాలు, పండ్లు, గ్రుడ్లు, పువ్వులు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, కర్పూరం, అగరొత్తులు, వత్తులు, తమలపాకులు, జొన్నపేలపిండి, నానబెట్టిన బియ్యం, అరిసెలు మొదలైనవి తీసుకొని స్త్రీలు గుంపులు గుంపులుగా చేరి చేలలోఉన్న పుట్టదగ్గరికే వెళ్ళి, ఆపుట్టపైవున్న రంధ్రం ద్వారా గ్రుడ్లు, పండ్లు లోనికి వేస్తారు. పాలను ఒక చిన్న పళ్ళెంతో పైన పెట్టి ఆస్త్రీలంతా గుమిగూడి పుట్టపై పూలు, పసుపు కుంకుమలతో పూజచేసి పాటలు పాడుతుంటారు. వీరు పాడే

1. తిరుమల రామచంద్ర; తెలుగు పండుగలు, పుట: 14

పాటలన్నీ కూడా నాగుపామును అనేక విధాలుగా వర్ణిస్తూ పాడుతుంటారు. ఆపాటల శబ్దానికి పుట్టలో ఉన్నపాము పైకి వచ్చి ఆపాలను త్రాగి, పండ్లు తింటుందని మన స్త్రీల నమ్మకం. నాగుల చవితి రోజున స్త్రీలు పాడుకునే ఒక పాటను గమనిద్దాం:

"నల్లమచ్చల నాగరాజా
దివ్య సుందరి నాగరాజా
పైకి రావయ్యా నాగరాజా
ఆపుట్ట ఈ పుట్టకీ నాగరాజా
పుట్టచుట్టు మొగ్గెట్టి[1] నాగరాజా
పుట్టపైన మల్లెలు జల్లి నాగరాజా
మల్లెల వాసనకు నాగరాజా
నువ్వు కోలాట మాడబోకు నాగరాజా
పువ్వూ పళ్ళూ తెచ్చి నాగరాజా
నీపుట్టపై పోసినాము నాగరాజా
పాలూ గుడ్లూ తెచ్చి నాగరాజా
నీపుట్టలో పోసాము నాగరాజా
పసుపు కుంకుమలు తెచ్చి నాగరాజా
నీపుట్టపై చల్లినాము నాగరాజా
పుట్టలో ఉన్నావా నాగరాజా

బాములంతా కలిసి నాగరాజా

బావినీళ్ళు తెళతే నాగరాజా

బావిలో ఉన్నావా నాగరాజా

బాలనాగుపై నాగరాజా

భక్తులంతా కలసి నాగరాజా

నీళ్ళు రేవు తెళతె నాగరాజా

నీళ్ళలో ఉన్నావా నాగరాజా"

1. ముగ్గుపెట్టి.

[పాడినవారు: పయిడి ముత్యాల. ఆదెమ్మ, వయస్సు: 53 సంగలు కేసర, కంచికచర్ల మండలం]

మన సంప్రదాయాలలో నాగపూజ ప్రధానమైనది. నాగుల చవితికి స్త్రీలంతా ఉదయాన్నే లేచి స్నానం చేసి,మడి వస్త్రాలను ధరించి, పాలు, పండ్లు, పువ్వులు, కుంకుమ, గుడ్లు ప్రముదలు, వస్తువులు అన్నీ ఒక పళ్ళెంలో తీసికొని గుంపులు, గుంపులుగా పాము పుట్ట దగ్గరకు వెళ్ళి, ఆపుట్టపై పసుపు కుంకుమలు చల్లి, పువ్వులతో పూజ చేస్తారు. ఆపుట్టపై ఉన్న రంధ్రం ద్వారా గుడ్లు, పండ్లు వేస్తారు. పాలు ఒక చిన్న పళ్ళెంలో పోసి పుట్ట దగ్గర పెట్టి ఆస్త్రీలంతా గుమిగూడి పాటలు పాడుతుంటారు. ఆపాటల శబ్దానికి పుట్టలో ఉన్నపాము పైకి వచ్చి ఆపాలను త్రాగి పండ్లు తింటుందని

జానపద స్త్రీల నమ్మకం. దీనికి సంబంధించిందే మరొక పాటను గమనిద్దాం:

"అది కొండ యిది కొండ నాగమల్లెదారిలో
నల్లానడుమ నల్లకొండ నాగమల్లెదారిలో
ఆనల్లా కొండలో నాగులయ్య నాగమల్లెదారిలో
వాడు నామాలు గల్లవాడే నాగమల్లెదారిలో
వాడు ఎక్కడ నుంచి యొచ్చాడేవు నాగమల్లెదారిలో
పుట్ట తాకి కొచ్చినాడే నాగమల్లెదారిలో
వాడు పుట్టామీద సుట్టూ తిరిగే నాగమల్లెదారిలో
వాడు పుట్టకేమో పూజ చేసే నాగమల్లెదారిలో
నామాలు బొట్కా నూలు పోగే నాగమల్లెదారిలో
వాడు పుట్టకైనా సుట్టినాడే నాగమల్లెదారిలో
వాడు పసుపు కుంకామ తెచ్చి నాగమల్లెదారిలో
వాడు పుట్టాపైనా సల్లినాడే నాగమల్లెదారిలో
వాడు కాయ కర్పూరం తెచ్చి నాగమల్లెదారిలో
వాడు కాయనైనా కొట్టినాడే నాగమల్లెదారిలో
వాడు చేసే పూజలాకు నాగమల్లెదారిలో
యీ పాము లాగే యాటలకు నాగమల్లెదారిలో
అదీ. పామంటే పాముకాదు నాగమల్లెదారిలో
అది ఎండి జిరగలి నాగుపాము నాగమల్లెదారిలో"

[పాడినవారు: రేమణమ్మ; వయస్సు: 29 సం॥లు, ఆకిరిపల్లి మండలం]

స్త్రీలే కాకుండా పాముల్ని పట్టే యానాదులు కూడా పుట్టకు పూజ చేస్తారు. పాముల్ని పట్టేటప్పుడు అవి కాటు వేయకుండా వుండేందుకు యీ పూజ ఉపకరిస్తుందని వాళ్ళ నమ్మకం. దీనిని బట్టి చూస్తే నాగుపాముకి ఎంతటి ప్రాధాన్యత నిస్తారో పై పాటవల్ల వారి యొక్క భక్తి శ్రద్ధలు మనకు స్పష్టమవుతున్నాయి.

## తులసి పూజ:

ప్రాచీన మానవుడు ప్రాథమిక దశనుంచే వృక్షాలని ఆరాధిస్తునే వున్నాడు. రావి, మర్రి, తులసి, మారేడు, వేప మొదలైన చెట్లను పూజించే ఆచారం నేటికీ ఉంది. రావిచెట్టు విష్ణు అంశమనీ, తులసి లక్ష్మి అంశమని తెలుగు వారి విశ్వాసం.

తులసి మహాత్మ్యమును తెలిపే కథ శివపురాణంలో ఉంది. ఇది జానపదుల్లో కూడా ప్రచారంలో వుంది. లక్ష్మి అంశలో బృంద, విష్ణు అంశలో జలంధరుడు జన్మిస్తారు. వీళ్ళిద్దరికీ వివాహమవుతుంది. జలంధరుడు దేవతల నందరినీ జయించి అన్ని లోకాలకూ భీతి కలిగిస్తాడు. విష్ణువు అతని బారినుంచి లోకాలను రక్షించేందుకు అతనితో యుద్ధం చేస్తాడు. బృంద పాతివ్రత్య మహాత్మ్యం జలంధరుని కాపాడుతూ వుంటుంది. విష్ణువు అది తెలుసుకొని జలంధరుడు రూపంలో బృందను సమీపించి ఆమె పాతివ్రత్యాన్ని భంగం చేస్తాడు. జలంధరుడు విష్ణువు చేతిలో మరణిస్తాడు. ఆ బృందయే "తులసి"గా

విష్ణుమూర్తిని వివాహం చేసుకుంటుంది. ఇది తులసి మహాత్మ్యం. పతివ్రతలకు ఆదర్శప్రాయం కాబట్టే బృందను ఆదర్శంగా పెట్టుకొని తులసిపూజ చేయడం స్త్రీలు విధిగా భావిస్తారు. లక్ష్మి అంశ అయిన తులసి కన్నెలకు మంచి భర్తలను, ముత్తైదువలకు సంపదలను, వితంతువులకు కైవల్యాన్ని ప్రసాదిస్తుందని కూడా ప్రబల విశ్వాసం.

సాధారణంగా తెలుగువారి ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కకు ప్రత్యేకంగా ఏర్పరిచిన నిర్మాణం వుంటుంది. దీన్ని తులసికోట లేదా బృందావనం అంటారు. ఈ పూజ సందర్భంలో జానపద స్త్రీలు పాటలు కూడా పాడతారు. అలాంటి పాటను గమనిద్దాం:

" నేల కన్నెరిసెట్టు శ్రీతులసి సెట్టు
ప్రాతకాలము[1] లేచి గోమయము[2] దెచ్చి
తులసి చెంటా అలికి ముగ్గులిడితేను
మూడు లోకాలికీ మూర్తి బొందేరు
నిత్యంబు సెంబులతో నీరుపోయా
వైగ్రములో[3] శ్రీతులసి విరులైపోరా
శ్రీగ్రములో శ్రీతులసి సిగురులై వేసు
వెగ్రములో శ్రీతులసి అనలు కొనలేసు
మోక్షములో[4] శ్రీతులసి మొగ్గలే బుట్టు
పున్నములో శ్రీతులసి పువ్వులే బుట్టు

విరియలో 5 శ్రేమలసి వెంరతే యేసు
ధనవంలో శ్రేమలసి కాయలేగాదు
సొంపులో శ్రేమలసి దొరకే బారు
భక్తిలో శ్రేమలసి పండులేపండు
ముక్తైదు శ్రేమలసి ఏమి వరియిచ్చు
కోటి సంపదలిచ్చు కొదువ లేకుండ"

1. ప్రాతఃకాలము, 2. ఆవృతిగ, 3. వేగంగా 4. మోక్షములో
5. ప్రేమలో.

[పాడినవారు: అరివేణి. కన్నమ్మ, వయస్సు: 54 సం॥లు, మర్లపాలెం, గన్నవరం మండలం]

స్త్రీలు భక్తి ప్రపత్తులతో పై విధంగా పూజా పురస్కారములను గావించటంలో అంతరార్థం మోక్షాన్ని అభిలషించుటయే అని మనకు తెలిస్తోంది.

## మంగళ హారతులు:

మంగళ హారతులు భక్తిగేయాల్లో ఒక ప్రత్యేకశాఖ. నిత్య పూజాధికముల నందు, భజనలయందు, శుభకార్యములందు మంగళ హారతులకు అత్యంత ప్రచారం ఉంది. ఈ కార్యక్రమముల అనంతరం భగవంతుని స్తుతిస్తూ మంగళ హారతిని ఇవ్వడం సంప్రదాయం. ఈ సమయంలో కర్పూరాన్ని హారతిగా ఇస్తూ భగవంతుని

గుణగణాలను స్తుతిస్తారు. స్త్రీలు నిత్యం పూజ చేస్తున్నప్పుడు మంగళ హారతులను పాడతారు. మంగళ హారతులు ఇంపుయింపుగా పౌరాణిక ప్రతిపత్తి కలవి. ఈ పాటలు భగవంతునియందు భక్తి భావాన్ని కలిగిస్తాయి. ఈ పాటలు దేవతలందరి మీదనే కాకుండ కృష్ణుని మీద, సీతారాముల మీద, లక్ష్మీదేవి మీద శ్రావణ మంగళ వారాలలో వేడుకగా పాడిన పాటలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటిని గమనిస్తాం:

శ్రీలక్ష్మి హారతమ్మా ... మా ఇంటనుండవమ్మా
మహలక్ష్మి హారతమ్మా "శ్రీలక్ష్మి"
సవతిలేని భాగ్యంబు రక్షించెను
అందెలతో పసుపు పసిడి కళలో
పాదము లుంచెద నమ్మా "శ్రీలక్ష్మి"
తులసి దళము ల తోగ
చెలువ గులాబి పూల
కళకళలాడె పసుపు, కుంకుమ
పూజను గొనుమా "శ్రీలక్ష్మి"
కనుల కాటుకలద్ది
నొసట తిలకము దిద్ది
మనసున తలపులు తలచి
నిను పూజించెదమమ్మా "శ్రీలక్ష్మి"

[పాడినవారు: కొలుసు. వెంకటలక్ష్మి, వయస్సు: 28 సం॥లు, నిడమానూరు]

పై పాటయందు లక్ష్మీదేవి అలంకరణ సమస్త సుందరముగా వర్ణింపబడినది. దీనికి సంబంధించిన మరొక పాటను పరిశీలిద్దాం:

"హారతీ యీరేల యివ్వరే అంబకు
మంగళ హారతి యీరేల ఇవ్వరే
గాన [1] చిన్నలకెల్ల ప్రబలములైనట్టి
పదియూరు పన్నెల వేలయా బంగారు తల్లికి ॥హారతీ॥
పాదులకు పూజసేయరే మా తల్లికిప్పుడు
పారిజాత హారమివ్వరే జాజిమల్లెపు హారములు
మొలనూలు గజ్జెల ఘనసు అందెల రవల
పాపట్లు బొట్లు ముంగెర
సమముగ ధరియించు తల్లికి ॥హారతీ॥
లక్ష్మ [2] విష్ణుల ఖ్యాతి గుర్తురే చెలువార
యీరు పన్నెండు పక్షములవాళ్ళరే
రక్షితంబు [3] గాను నీవే దాక్షిణంబుగాను
హారతులను రాక్షస సంహారిణి కిప్పుడు ॥హారతీ॥
ముచ్చటలర పాడుకొనుచు హారతి
వారిజాక్షి కూరపాటి వారి నగరమునందు
వెలసి కోరినట్లు పూజలిడుచు
శారదాంబ కొలికిప్పుడు ॥హారతీ॥

1. జ్ఞాన 2. లక్ష్మి 3. రక్షితంబు
(పాడినవారు: శ్రీ కొలి. శాంతకుమారి, వయస్సు: 25 సం॥లు, రామవరప్పాడు)

పై పాటలో ఒక భక్తురాలు సరస్వతీదేవికి హారతి ఇస్తూ, ఆ దేవి తెలివికి అలంకరణను తెలియజేస్తూ తనకు శుభం కలగాలని ఆశిస్తూ, వేడుకొంటూ ప్రార్థించింది.

మరొక పాటను గమనిద్దాం:

" కర్పూర హారతు లివ్వరే నేర్పుతో మన గోపాలునకు
దర్పకుని కన్నయ్యనకు ఓ సర్వలారా యాదుకుల సార్వభౌమునకు
కర్పూర హారతు లివ్వరే నేర్పుతో మన గోపాలునకు
నందగోప సుందరునకు నవనీతదధి చోరునకు మందహాస ధీరునకు
ఇందువదనలారా మీరు గోవిందునకు కెందు ముఖులు
కర్పూర హారతు లివ్వరే నేర్పుతో మన గోపాలునకు
నారదాది మునీశ్వరుల సముదాయ వందితునకు మేరునగ
సమధీరునకు వారిజాక్షులారా మీరు వారధిహరునకు
కర్పూర హారతు లివ్వరే నేర్పుతో మనగోపాలునకు
వెలదులారా సత్యపురి వెలసిన గోపాల బాలునకు
మందర గిరిధరునకు చంద్రముఖులారా
మీరు శేషశయన వాసున కిప్పుడు
కర్పూర హారతు లివ్వరే నేర్పుతో మనగోపాలునకు

[పాడినవారు: లక్ష్మీబాయి, వయసు: 36 సం॥లు, ఇబ్రహీంపట్నం మండలం]

అని పాడుతూ చిన్నికృష్ణుడైన గోపాలునకు కర్పూర హారతి ఇవ్వండి అంటూ శ్రీయాదవుల సార్వభౌముడైన కృష్ణ పరమాత్మునకు

కర్పూర హారతి ఇవ్వండి అంటూ కృష్ణుని రూపాన్ని మనోహరంగా వర్ణిస్తూ పాడిన పాట. అదే విధంగా రామునిపై పాడిన మంగళహారతి పాటను గమనిద్దాం:

"వరాల చంద్రికి మంగళం
మా విద్యాల చంద్రికి మంగళం
వీరాన కరివరు మొరాలకించిన
ముక్తాల మురారి చంద్రికి మంగళం
గోదారి తీరంబున చారు సుందర భద్రశైలంబున
మరి సీతా మనోహరుడై నట్టి
శ్రీరామ చంద్రునకు మంగళం"

[పాడిన వారు: నీలమ్మ, వయస్సు: 47 సం॥లు, పునాదిపాడు, కంకిపాడు మండలం]

పై పాటను స్త్రీలంతా రాముణ్ణి భక్తి భావంతో స్తుతిస్తూ, వర్ణిస్తూ, భద్రాచలంలో సీతా మనోహరుడై వెలసినాడని పొగడుతూ పాడిన పాట ఇది. ఇదే విధంగా రామునిపై పాడిన మరొక మంగళహారతి పాటను గమనిద్దాం:

"ధీరునకు వనధిగంభీరునకు
దుష్టసంహారునకు ఘనమణిహారునకు
జయమంగళం నిత్యశుభమంగళం

మంగళము రామునకు మహిత శుభరామునకు

మంగళం సీతా సమేతునకు

జయమంగళం నిత్యశుభ మంగళం "

[పాడినవారు: ప్రతిపాటి సుశీల, వయస్సు: 33 సం||లు నందిగామ,
నందిగామ మండలం]

సీతా సమేతుడైన రామచంద్రమూర్తి చూపిన ఘనకార్యాలన్నీ, మరియు ధైర్యసాహసాల గురించి పై మంగళ హారతి పాటలో కీర్తించారు.

అదేరీతిగా సీతనుద్దేశించి పాడిన మంగళహారతి పాటను పరిశీలిద్దాం:

" మంగళం సీతాకుమారి లోకమాతకూ మంగళం
ఇందిరా ధరపుత్రికి జయమంగళం నిత్యశుభమంగళం
తులసి వనములోన వేదవతిపై బుట్టె
వల్లె వరముగా గొని తపము చేసె
రావణుడు కోరెనని రమణి దేహము విడిచె
లంకలో పుట్టినా రమణి కిపుడు
జయమంగళం నిత్యశుభమంగళం
పద్మములో బుట్టి పంక్తికంఠుని సమయించి
వచ్చి వచ్చి మిథిలాలోనా జనకునింటా
పెరిగి హరివిల్లు మెట్టినా అల్లావాకిపుడు

జయమంగళం ... నిత్యశుభమంగళం

తాటకినిగోల్చి యామౌని యాగముగాచి

రాతి నాతిగను జేసిన యబ్బురమును మెప్పించి

పెండ్లాడి పరశురాముని భంగపరపించివచ్చిన

భావూకిపుడు జయమంగళం నిత్యశుభమంగళం

కైకేవరమూ వలన కానలకూ యావాలిని చంపించి

తారగూర్చి కిష్కింధ[1] సుగ్రీవు పట్టమ్ముకట్టించి

నిలిపినా నీరజాక్షునికిదుసు

జయమంగళం ... నిత్యశుభమంగళం

1. కిష్కింధ

[పాడినవారు: లాం. జానకి, వయస్సు: 39 సం॥లు, పామర్రు, పామర్రు మండలం]

అంటూ సీతపుట్టుక దగ్గరనుండి వివిధ ఘట్టాలను వర్ణిస్తూ శుభం కలగాలని కోరుతుంటూ స్త్రీలు పాడిన పాట ఇది.

అదే విధంగా శ్రీవెంకటేశ్వర స్వామిపై పాడిన మంగళ హారతి పాటను పరిశీలిద్దాం:

"జయ మంగళము నిత్యశుభ మంగళము

మంగళము మంగళము మంగపతికి

మంగళము కాళహస్తి ముద్దునకు

మంగళము మన్మధుని తండ్రికి

మంగళము అలివేలు మంగపతికి ॥జయ॥

గిరికి మంగళం గిరి నారసింహులకు

పానకాలయ్యలకు పరమాత్మునకును

మల్లొచ్చిగిరి యాద మహిమలతో నిలుకొన్న

మంగళము శ్రీవెంకటేశ్వరులకు ॥ మంగ ॥

ఎండనక వానకే కావేటి రంగనకు

తుంగభద్ర నదీలు దూరము

కావేటి ఎండలకు తిరుపతి కొండలకూ

మంగళము -- శ్రీవెంకటేశ్వరులకు ॥ మంగ ॥

నగనగ మెరిసేటి పగడపు నగరులో

పగలు కాని చంద్రాల జ్యోతి వెలగ

ముదముతో యుగము తీగయిట్టి

ముందే వరల పెళ్ళిల పైరాలకు ॥ మంగ ॥"

[పాడినవారు: అలివేలు, వయస్సు: 26 సం॥లు విజయవాడ]

పై పాటలో శ్రీవెంకటేశ్వరస్వామికి మారటి పడుటూ భక్తి భావంతో స్తుతిస్తూ, వర్ణిస్తూ, తిరుపతి కొండపై వెలసినాడని పొగడుతూ పాడిన పాట. ఇదే విధంగా కృష్ణుని పై పాడిన మరొక మంగళ హారతి పాటను గమనిద్దాం:

“ తెల్లవారగ లేచి -- చల్ల చాయు చూడగాను

పిల్లలు గూడి తల్లి బిల్లి గాడవం చు

నెల్ల ఇనుములు చూడగా వారిళ్ళఖారబడి

చల్లబానలు కొల్లగొట్టి వెదజల్లుచు మల్లెలటి

శ్రీకృష్ణ స్వామికి జయమంగళం -- నిత్యశుభమంగళం

నేటుగానే బాలలతో ఆటలాడుదామాయని

సూటిగా పగలతో పాలకడలి యేలగను

వేడుక మీరగాను మంచిపాట పాడుదామాయని

సూటిగాను చేసి చెక్కిలి బూరవను చుగోటువేసెను

శ్రీకృష్ణ స్వామికి జయమంగళం -- నిత్యశుభమంగళం

పాలు పెరుగు వెన్న నెయ్యిన కొల్లలాడుచునూ

గోపస్త్రీలతోను గూడి సరసాలను జేసి రంజిల్ల

శ్రీమహాలక్ష్మిలోకజయ జాములను వలసీ

మేలు పలుకుల చేత భక్తులపాలన సేయుచుండె

శ్రీనందు నింటిలోన నందిల బాలుడయిన గోపనందుని

మందహాసమును వరింపగాను గొల్లసుందరాంగుల

పొందనమరె నందు మంతురుడు పిలచె

శ్రీకృష్ణ స్వామికి జయ మంగళం -- నిత్యశుభమంగళం"

[పాడినవారు: విజయలక్ష్మి, వయస్సు: 39 సం॥లు, ఉయ్యూరు,
ఉయ్యూరు మండలం]

పై పాటలో శ్రీకృష్ణుని చిన్ననాటి చేష్టలు వర్ణిస్తూ
పాడిన మంగళ హారతి పాట ఇది. చిలిపి కృష్ణుడు ఉదయాన్నే లేచి

ప్రతి వారింటికి వెళ్ళి పాలు, పెరుగు, వెన్న, నెయ్యి అనే అలవాటు ఉంది. కాబట్టి ఆయనకు జయం కలగాలని, కృష్ణుని చేష్టలను మనోహరంగా వర్ణించారు.

స్త్రీల జీవన ప్రవంతిలో అంతర్భాగంగా ఉన్న భక్తి అనేక విధములుగా పాటలుగా మారి లోకంలో ప్రచారం పొందాయి. స్త్రీలు ఏపని చేస్తున్నా కూడా భగవంతుని స్మరిస్తూ, కీర్తిస్తూ, స్తుతిస్తూ పాటలు పాడుతుంటారు. అందువల్లనే ఈ స్త్రీల పాటలకున్న ప్రచారము మరి ఏ ఇతర పాటలకు లేదని చెప్పవచ్చును.

## లాలి జోల పాటలు:

లాలి అంటే లాలించడం. జోల అంటే జోకొట్టడం లేదా నిద్రపుచ్చడం. ఏడుస్తున్న బిడ్డను తల్లి తన రెండు కాళ్ళపైన లేదా రెండు చేతులపైన పడుకోబెట్టుకొని ఊపుతూ జో... హాయి... అంటూ లాలిస్తుంది. అప్పటికీ ఏడుపు మానకపోతే చుట్టు ప్రక్కల కనిపించే కోడిని, కుక్కని చూపిస్తూ లాలిస్తుంది.

బిడ్డను ఉయ్యాల్లో పడుకోబెట్టి ఉయ్యాలను ఊపుతూ పాడే పాటలు కాబట్టి వీటిని "ఉయ్యాల పాటలు" అని కూడా అంటారు. ఈ పాటల ఎత్తుగడలో "లాలి" లేదా "జోజో" అనే పదాలు వుంటాయి. అందుకే వీటిని లాలిపాటలు, జోలపాటలుగా కూడా వ్యవహరిస్తారు.

స్త్రీలు సంతానానికిచ్చే ప్రాధాన్యత సిరిసంపదలకు కూడా ఇవ్వరు. స్త్రీ సంతానవతి కావటం అనేది స్త్రీజీవితంలో ఒక మధుర ఘట్టం. సంతానం లేని స్త్రీ భగవంతుని అనుగ్రహం వల్ల సంతానం కలుగునని నమ్మకంతో అనేక నోములను, వ్రతాలను చేస్తుంది.

ఈ లాలి, జోల పాటలు పాడుతున్నప్పుడు తల్లి తమ బిడ్డను రాముడిగనో, కృష్ణుడిగనో భావించి ఆనందంతో పిల్లలను ఊయాల నందుంచి ఊపుతూ పాడతారు. లాలి పాటకు సంబంధించిన ఒక పాటను పరిశీలిద్దాం:

"రామా లాలీ మేఘ శ్యామా లాలీ
తామరస నయన దశరథ తనయా లాలీ
శ్రీరామ లోకనాయక శేషశయనా లాలీ
చిన్ని ముద్దుల నాయన చిన్నికృష్ణమ్మ లాలీ
నాయన్న నీకు ప్రసన్న మిచ్చేదను లాలీ
రామా లాలీ మేఘ శ్యామా లాలీ
వెన్న పాలు నెయ్యిన ఉగ్గు బాలుడా లాలీ
నీవు అన్నగ సేవించవయ్యా అయ్యనాగానుండు
రామా లాలీ మేఘ శ్యామా లాలీ"

[పాడినవారు: లక్ష్మమ్మ, వయస్సు: 46సం॥లు, కొత్తూరు, విజయవాడ రూరల్ మండలం]

పై పాటలో తన బిడ్డను రామునిగనో, కృష్ణునిగనో ఊహించు కుంటూ పాడుతున్న పాట. "రామాలాలి మేఘశ్యామా లాలి" అంటూ చిన్ని కృష్ణా రారా.. నీకు పాలు ఇచ్చెదను, వెన్న,వెంటన్, ఉగ్గుపాలగా పెడతానని పాడుతున్న పాట. నిజానికి తన కుమారుడు రాముడు, కృష్ణుడు కానేకాడు. కాని వారిలాగా తన బిడ్డ కూడా ఉండా లని ఆతల్లి కోరికే.

మరొక లాలి పాటను గమనిద్దాం:

"లాలి లాలమ్మలాలీ... లాలమ్మ లాలి
ఏడవకు నాపాప ఏడ్రి నాపాప
ఏడిస్తే నిన్నెవరు ఎత్తేటివారు లేరు
ఎత్తేటి వారెవ్వరూ లేరు నా అయ్యన్
సూసేటి వారెవ్వరూ లేరు
పాలిచ్చు మేయమ్మ పట్టణమెళ్ళింది
ఉగ్గెట్టు మేయమ్మ ఊరికెళ్ళింది
నీళ్ళోసే మాయమ్మ నీళ్ళకెళ్ళింది
నిద్దరో నాపాప నువ్వు నిద్దరోవమ్మ
లాలి లాలమ్మలాలీ -- లాలమ్మలాలీ"

[పాడినవారు: యశోదరాణి, వయస్సు: 44 సం॥లు, మైలవరం, మైలవరం మండలం]

పై పాటను గమనించినట్లైతే ఒక తల్లి బయటకు వెళుతూ తన బిడ్డను ప్రక్క ఇంటివారికి అప్పజెప్పుతూ ఒకవేళ పాప ఏడిస్తే ఓదార్చండని చెప్పి వెళ్ళిన కొంత సేపటికి పాప నిద్రలేచి ఏడుస్తుంటే ప్రక్కఇంటి వారు వచ్చి ఓదార్చుతూ ఆపాపను ఊరడిస్తూ నువ్వేడ్వకేవమ్మ అంటూ, నువ్వేడ్వకపోతే నిన్నెవరు ఎత్తుకునే వారుంటరు అంటూ ఉగ్గపెడుతున్న తల్లికూడా ఊరికెళ్ళిందని ఆప్రక్క ఇంటి ఇల్లాలు పాడిన పాట ఇది.

ఆదేవిధంగా మరొక పాటను పరిశీలిద్దాం:

" లాలి లాలి లాలమ్మ లాలి
యావినీ కొండనా అమ్మ సీలమ్మ
యమునక్కా మాడేనే యమ్మ సీలమ్మ
లాలి లాలి లాలమ్మ లాలి
గుండు దిగల్లోనే లొట్లెగావింబా
ఉప్పులన్నా నెత్తేనే లొట్లెనే ఏసా
ఎవలంచు బాకేనే ఎల్రి సీలమ్మ
ఏడిస్తే నిన్నెవరు ఎత్తేటి వారు
పినతండ్రి లచ్చుమయ్యా నవచ్చేయాడవకు
వచ్చే యాడవకయ్యా తెచ్చేయాడవకు
లాలి లాలి లాలమ్మ లాలి

ఏలేలి ఉంగరాలు ఏడుంగరాలు

సిటికెనేలి ఉంగరాలు - చిమ్ముంగరాలు

బొట్లేలు ఉంగరాలు - బొమ్మంచు సీరా

పుట్టు బొడ్డులు తెచ్చు పులిగోళ్లు దెచ్చు

పాలతావిరి దెచ్చు పాలూక దెచ్చు

ఉగ్గు తావిరి దెచ్చు ఉయ్యాల దెచ్చు

లాలీ లాలీ లాలమ్మ లాలీ "

[పాడినవారు: బొడవరపు. నారాయణమ్మ, వయసు: 52 సం॥లు
తిరువూరు, తిరువూరు మండలం]

పై పాటలో ముద్దులు మూటగట్టే బిడ్డ నవ్వుతో నవరత్నాలు రాలకపోయినా తల్లికి బాలకృష్ణుడు గుర్తొస్తాడు. అదే బిడ్డ ఏడిస్తే అరణ్యంలో తాతల ఉయ్యాల్లో రోదించే లవకుశలు గుర్తొస్తారు. ఏడుస్తున్న బిడ్డను ఇక తల్లి ఉయ్యాల్లో పడుకోబెట్టి సముదాయించిన తీరు పై పాటలో కరుణ రసాత్మకంగా చిత్రించబడింది.

జోలపాటలు జానపదుల్లే కాదు, శిష్టరచయితల్ని సయితం ఆకర్షించిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి.

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరుని పరంగా కొన్ని జోలపాటల్ని రచించాడు. ఉదాహరణకు -

" ఇతి అచ్యుతానంద జోజో ముకుందా

రావె పరమానంద రామగోవిందా

నందు నిండును శ్రీ నయము మీరంగా

చంద్రవదనలు నీకు సేవ చేయంగా

- - - - - - - - - - -

- - - - - - - - - - -

అంగనా దాక్షిణ్యతన్మయున్న బాల

శృంగార రచనగా చెప్ప నీ జోల

సంగతిగ సతుల సంపదల నీవేల

మంగళము తిరుపట్ల మదనగోపాల"[1]

అని చిన్నంగా పోతన తన భాగవతంలో కృష్ణుని పరంగా జోల పాటను కందపద్యంలో ఇచ్చాడు.

"జోజో కమల దళేక్షణ

జోజో మృగరాజమధ్య జోజో కృష్ణా

జోజో పల్లవ కరపద,

జోజో పూర్ణేందువదన జోజోయనుచున్"[2]

కందంలో బహు అందంగా ఇచ్చిన జోలపాటయిది. అన్నమయ్య రచించిన 'జో అచ్యుతానంద జోజో ముకుంద' అనే జోలపాట ఎంత ప్రసిద్ధిగాంచిందో పోతన భాగవతంలోని పై పద్యం అంత ప్రాచుర్యం పొందింది.

---

1. అన్నమాచార్య చరిత్ర, పీఠిక, పుట. 61
2. పోతన శ్రీమద్భాగవతము, పూర్వభాగం, 10-190.

లాలి జోలపాటలు పసిపిల్లలనుద్దేశించి పాడినవి కనుక ఈ పాటలు సార్వజనీనమైనవి. సాధారణంగా ఈ పాటలు పనిగట్టుకొని రచింపబడినవి కావు. ఈ పాటలకు కర్త తల్లి హృదయమే. తల్లి హృదయంలోని మధుర భావములే పాటల రూపంలో వెలువడి ఉండవచ్చు. ఈ లాలి జోల పాటలు మన ఆచార వ్యవహారములను ఎక్కువగా ప్రతిబింబిస్తూ ఉంటాయి. ఈ లాలి జోల పాటల గురించి ఇంతా విపులంగా బాలగేయాలలో చర్చించటం జరిగింది.

# వేడుక

## ♫ పాటలు ♫

# వేడుక పాటలు

జానపదుల జీవనం శ్రమజీవనం. రెక్కాడితే కాని డొక్కాడని కష్టజీవులు జానపదులు. దాదాపు సంవత్సరమంతా పనిపాటలతోనే గడుపుతారు. పనిపాటుల్లోని శ్రమను మర్చిపోవడానికి, ఉల్లాసంతో మళ్ళీ ఉత్తేజాన్ని పుంజుకోడానికి వేడుకలు వినోదాలు కల్పించుకున్నారు. కేళి వేడుక, వినోదం ఇంచుమించు సమానార్థకాలుగా వ్యవహరించబడుతున్నాయి. సూక్ష్మంగా పరిశీలిస్తే వేడుకకు, వినోదానికి కొంత తేడా కన్పిస్తుంది. "సంతోషాన్ని, ఉత్తేజాన్ని కలిగించేందుకు ఉద్దేశించబడి తరతరాలుగా ఆచారంలో ఉంటూ సంస్కృతిలో ఒక భాగంగా స్థిరపడిన కొన్ని కార్యక్రమాల్ని 'వేడుక'లనవచ్చు. ఉదాహరణకు పెళ్ళిళ్ళు, పండుగలు, ఉత్సవాలు ఇలాంటి వేడుకల్లో తాత్కాలిక ప్రయోజనాన్ని ఉద్దేశించి తాత్కాలిక ఆనందం కోసం తాత్కాలికంగా ఏర్పరుచుకున్న కార్యక్రమాలు వినోదాలు. ఉదాహరణకు జాతర్లలో వేసే వేషాలు, తిరునాళ్ళలో చేసే భజనలు, కోలాటాలు, పండుగ సమయాల్లో పాటించే గొబ్బి, జకిణి మొదలైనవి.

విశ్రాంతి సమయాల్లో జానపదుల హృదయాలకు ఆహ్లాదాన్ని, మనోవికాసాన్ని, శారీరకోల్లాసాన్ని కలిగించే ప్రతి వినోదమూ వేడుక గానే పరిగణించవచ్చు.

శ్రామిక జీవుల శ్రమను మర్చిపోవడానికి ఉద్దేశించబడినవైతే వేడుక పాటలు మానవుని మనోవికాసానికి, ఆనందానికి ఉద్దీపకాలుగా ఉపయోగపడతాయి.

# వేడుక పాటలు పుట్టుక - వ్యాప్తి

మానవుని ప్రాథమిక దశలోనే వేడుక పాటలు పుట్టాయని చెప్పవచ్చు. ఆనందం పరాకాష్ఠనందు కొన్నప్పుడు హృదయం ఉప్పొంగి అతని అనుభూతులు రాగ లయాత్మకంగా పదంగానో, పాదంగానో, గీతం గానో వెలువడుతుంది. సాహిత్యావిర్భావానికి ముందే ఇలాంటి పాటలు ఉన్నాయనడానికి దాఖలాలున్నాయి. తమ కాలంలో ప్రచారంలో ఉన్న అనేక రకాల పనుల గురించి ఆంధ్రకవులు తమ గ్రంథాల్లో ప్రస్తావించారు.

నన్నయ ఆదిపర్వంలో 'నాగి గీతాలు'[1] ప్రస్తావించాడు. నన్నెచోడుడు కుమారసంభవంలో 'ఊయలపాటల గౌజ గీతాలు'[2] పేర్కొన్నాడు. పాల్కురికి సోమనాథుడు "తుమ్మెద పదములు వెన్నెల పదములు, గొబ్బి పదములు"[3], "ఆనంద గీతములు, శంకర గీతములు"[4] కూడా పేర్కొన్నాడు.

---

1. ఆంధ్ర మహాభారతము, ఆదిపర్వము, 8-131
2. కుమార సంభవము, 6-45
3. పండితారాధ్య చరిత్ర, వాదప్రకరణము, పుట - 513.
4. పండితారాధ్య చరిత్ర, మహిమప్రకరణము, పుట - 176

అలాగే అన్నమయ్య సంకీర్తనాలక్షణములలో ఏలలు, గొబ్బిళ్ళు వంటి వాటి లక్షణాలు నిర్దేశించాడు. పెద్దన 'పెళ్ళిపాటల్ని'[5] ధూర్జటి 'బాలల పాటల్ని'[6] పేర్కొన్నారు. అదే విధంగా 'దామర్ల అన భూపాలుడు 'జాజర పాటలు, 'ధవళాలు', 'పెండ్లిపాటలు'[7] పాలవేకరి కదిరీపతి నాయకుడు 'శోభనాలు'[8]. నందికేశుడు 'కోలాట' పాటలు[9] ప్రస్తావించారు.

కృష్ణా జిల్లాలో పలురకాలైన వేడుక పాటలు ప్రచారంలో ఉన్నాయి.




---

5. మనుచరిత్ర, 5-71
6. శ్రీ కాళహస్తి మాహాత్మ్యము. 3-33
7. బహుళాశ్వ చరిత్ర. 4-7. 87
8. శుక సప్తతి, 1-523, 2-172. 4-137, 4-372.
9. భరతార్ణవము, అధ్యాయం -7

పండుగ పాటలు

- గొబ్బి పాటలు
- కోలాట పాటలు
- భజన పాటలు.

# I. సమర్త పాటలు:

ఆడపిల్ల మొట్టమొదట ముట్టుకావడాన్ని సమర్త అయ్యింది అంటారు. సమర్త అనే పదానికి అర్థం స్త్రీ ప్రథమ ఋతువు అనే భావంలో కూడా వాడుతుంటారు. ఆ విధంగా ఋతుమతి అయిన బాలికను రజస్వల అని, పుష్పవతి అని వయసు కొచ్చిందని, ఎదిగిందని, బుద్ధి తెలిసిందని, ఋతుమతి అయ్యిందని పలురకాలుగా వ్యవహరిస్తారు.

మన దేశంలో బాలిక సాధారణంగా తమ పన్నెండవ ఏట లేదా పదమూడవ ఏట రజస్వల అవుతారు. మన సంప్రదాయం ప్రకారం రజస్వల అయిన బాలికను ఐదురోజులు గాని, ఏడు రోజులు గాని, తొమ్మిది రోజులు గాని పచ్చికొబ్బరి ఆకుల చాపమీద ఒక ప్రత్యేక గదిలో ఉంచుతారు. ఎందుకంటే ఆమె ఆకాలంలో ఇతరులను తాకరాదు అనే ఆచారం మన సంప్రదాయంలో ఉండటం వల్ల ఆమె ఇంట్లో ప్రతి రోజూ అలికే

విధంగా ఆ రోజులలో తిరగ కూడదు. ఈ విధంగా రజస్వల అయిన అమ్మాయికి ఎండుకొబ్బరి, నెయ్యి, తీపి వస్తువులు ఆహారంగా ఇస్తుంటారు. చివరి రోజు ఆమెకు తలంటి స్నానం చేయిస్తారు. దీన్ని మంగళస్నానం అంటారు. ముత్తైదువులు ఆ తర్వాత ఆ అమ్మాయిని ఇంటి ముంగిట పీట మీద కూర్చోబెట్టి పసుపు తో నలుగు పెట్టి మేళతాళాలతో ఆటోపంగా ఇంట్లోకి చేర్చు కుంటారు. ఈ సందర్భంగా పాడే పాటలే సమర్త పాటలు. దీనికి సంబంధించిన ఒక పాటను గమనిద్దాం.

'జనకూరింటు - సీత్ప జనకూరింటు
జనియించా[1] సీత - జనియించరో సీత
ముక్కు మీద మొటిమ - అదేమి మొటెమో
సద్దెన్న సరిచాలు - సమర్తాల మొటెము
సమర్తాలాడితేను - తల్లితో సెప్పవ నతల్లి బంగమా
నూరిండ్లు మొదలా వెల్తూరు - నూరుముద్దల నలుగు
అక్క గారూ వెల్తూరు - అరాకర నలుగు
వదిన గారూ వెల్తూరు - వరసల నలుగు
సెల్లెండ్లు వెల్తూరు - సెలివిండ్లతో నలుగు
మేన మామ వెల్తూరు - మేళంతో నలుగు

---

1. జన్మించుట.

కన్నతల్లి దెచ్చేను - కలిమితో నలుగు

పినతల్లి దెచ్చేను - ప్రియునితో నలుగు

[పాడినవారు: రావిచర్ల సువార్త, వయస్సు: 48 సంవత్సరాలు;
బండిపాలెం, జగ్గయ్యపేట మండలం.]

పై పాటలో ముఖాన మొటిమలు లేచింది అని చెప్పడం ఆడపిల్లకు వయసు వచ్చిందని చెప్పడానికి చక్కని సూచన. సమర్తాడిన సుకుమారిని సీతగా భావించి జానపదులు ఎన్ని రకాలుగా నలుగు పెడతారో పై సమర్త పాటలో చూడవచ్చు. సమర్త పాటల్ని చాల వరకు పెండ్లి సమయాల్లో నలుగు పెట్టేటప్పుడు కూడ పాడతారు. అదే విధంగా మరొక సమర్త పాటను గమనిద్దాం.

ఆదివారం నాడు అమావాస్య నాడు
చక్కని సీతమ్మ సమర్తాడింది.
శుక్రారం నాడు చక్కని నాడు
చక్కని సీతమ్మ సమర్తాడింది.
ఎక్కరండి తాటిచెట్టు కొట్టండి మొవ్వ
అల్లండి చిరుచాప అరుగులపైన
ముంతలో దెచ్చారు ముద్దపసుపు

ముచ్చటగ తెచ్చారు పేరంటాళ్ళు
చీకటిలో ఆయాకు చేరేసినారు
మంచులో ఆయాకు ముడదాకినారు
ఎండలో ఆయాకు ఎండేసినారు'

[పాడిన వారు : నల్లమోతు భాగ్యమ్మ ; వయస్సు : 38 సంవత్సరాలు బులుసుపాడు, జగ్గయ్యపేట మండలం.]

పై పాటలో బాలిక పుష్పవతి అవగానే తల్లి కూతుర్ని ఒక గదిలో కూర్చోబెట్టి పేరంటాళ్ళందర్ని పిలుస్తుంది. ఆ పేరంటాళ్ళందరూ పసుపునీళ్ళు తీసుకు వచ్చి ఆ బాలికపై చల్లుతూ సీత వలె ఆమెను ఊహించుకొని పాట పాడుతారు. ఆ పాటలో ఆదివారం అమావాస్య రోజున పెద్దమనిషి అయ్యిందని, ఆరోజు మేనమామ ఒక తాటాకును తీసుకొని రాగా ఆ తాటాకును అల్లి ఆ చాపపై కూర్చుండబెడుతూ పేరంటాళ్ళు పాడిన పాట ఇది.

కొన్ని సమర్త పాటలు, ఇప్పుడు పెళ్ళిళ్ళలో పాడే నలుగు పాటల పాటలుగా మారిపోయాయి. అలాంటి మరొక సమర్త పాటను పరిశీలిద్దాం.

నలుగేడరమ్మా నాతి రుక్మిణికి
నాతి రుక్మిణికి చెలియ రుక్మిణికి

అగురూటి ఆకుల చిగురూటి వక్కలు
నలి నాట్య దేవికి పుడుముడు పూలివ్వరే ॥నలుగు॥
మల్లెలు మొల్లలు మరువ దవనము
నలి నాట్య జడకు మల్లెపూలు ముడువరే ॥నలుగు॥
పాలాను పండ్లాను పడతి కివ్వరే
పద్మాక్షి పాదాలకు పసుపు పూయరే ॥నలుగు॥

[పాడిన వారు : పొట్టిపాటి స్వరూపరాణి ; వయస్సు : 37 సంవత్సరాలు
పోలం పల్లె , వత్సవాయి మండలం.]

పై పాటలో పల్లెల్లో ఎవరైనా ఆడపిల్ల రజస్వల అయిందంటే ఆ ఊరి కన్నె పిల్లలందరికీ సంబరమే. రకరకాల పూలు , చిగురు టాకులు , మేలైన ఆకులు ఆమెకు సమర్పిస్తూ అప్పుడే దంచిన పసుపుతో నలుగు పెడుతూ ఈ పాటలను పాడుతారు. మరొక సమర్త పాటను గమనిద్దాం.

పట్టి పసుపు పూసుకొని - పసి బాల సమర్తాడింది.
పిలువరమ్మా పేరంటాళ్ళను - ప్రేమ తోడునూ
చేలోన పండినాయి - చాలమ్మ రాజనాలు
చెరిగి చెరిగి దంచారమ్మ - చెలియ లందరూ
పట్టి పసుపు పూసుకొని - పసి బాల సమర్తాడింది.

పిలువరమ్మా పేరంటాళ్ళను - ప్రేమ తోడునూ
మడిలోన పండినాయి - మా నెడుమ్మ పసుపూకొమ్ములు
మలిచి మలిచి దంచారమ్మా - మగువలందరు
పచ్చిపసుపు పూసుకోని - పసిబాల సమర్తాయింది.
పిలువరమ్మా పేరంటాళ్ళను - ప్రేమ తోడును'

[పాడినవారు : చిట్టూరి బాయిమ్మ ; వయస్సు 30 సంవత్సరాలు
చందర్లపాడు మండలం]

పల్లెల్లో ఎవరైనా ఆడపిల్ల రజస్వల అయిందంటే పేరంటాళ్ళను పిలిచి, ఆ బాలికకు పసుపు, గంధము రాసి పాటలు పాడుతారు. ఆ విధంగానే పై పాటలో కూడ పేరంటాళ్ళందరూ వచ్చి పచ్చిపసుపు దంచి రజస్వల అయిన ఆడపిల్లకు పూయడం కన్పిస్తోంది.

## II. పెండ్లి పాటలు

పెళ్ళి అనేది కుటుంబవ్యవస్థకు తొలి మెట్టు. స్త్రీ పురుషులిద్దరినీ ఒక త్రాటిపై నిలిపి వారిద్దరూ కలిసి జీవించడానికి సహకరించేది వివాహం. అందు చేతనే పెళ్ళంటే నూరేళ్ళ పంట అంటారు.

వివాహాలు స్వర్గంలోనే నిర్ణయించబడతాయి అనే ఆర్ష సామెతను పరిశీలించి చూస్తే "Marriage is perhapes the only institution which has under gone a rapid change. The stability of the human race depends upon marriage. But the innovation that is being introduced seem to be undermine its very fabric. The present day marriage practices lead one to believe that the institute is becoming an welcome affair."[1]

వివాహం మొదట వరనిశ్చయంలో ప్రారంభమవుతుంది. తమ కుమార్తెకు తగిన ఈడూ, జోడూ తమ సంప్రదాయానికి సాటిరాగల కుటుంబం నుండి వధువు పక్షం వారు పెండ్లికుమారుని జోడు కుదుర్చుకోవడానికి చేసే ప్రయత్నంలో వివాహ సంబంధం ప్రారంభమౌతుంది. వరుని విషయంలో స్థిరచరాస్తులను చూస్తారు. వధువు విషయంలో ఆమె అందచందాలు చూసి

---

1. Marriage and Dowry in India - P.T. Nair, P-V

ఇంకా ఆ కన్య కుటుంబం యొక్క సంప్రదాయం, పనిపాటలలో ఆమెకు గల శ్రద్ధ ఇవన్నీ కూడ పరిగణన లోనికి తీసుకొనిచూస్తారు. కొందరు జాతకాలు కూడ చూస్తుంటారు. ఇదంతా మన ఆచారసంప్ర-దాయం.

"Marriage in considered a union by a man with a women for enhancing the economic viability in primitive societies."

జానపదుల జీవితంలో వ్యవసాయం ముఖ్యం. తరువాతది పాడి, కాడి, కుదురు, కవ్వము. ఈ మూడూ ఎప్పుడూ ఉంటుండే ఇంటికి వెదకి సంబంధాలు స్థిరపరుచుకునే వారు.

జానపద సాహిత్యంలో వివాహమనేది ముఖ్యంగా పల్లెటూరులో నలుగురు ఒక చోట చేరడానికి, జీవితంలో ఉండే నిరంతర శ్రమను కొంతసేపైనా మర్చిపోయి ఒకళ్ళకొకరు కలుసుకొని ఆనందంగా గడపడానికి సహాయపడుతుంది. ఈ పెళ్ళి పాటలను నాగరిక దృష్టితో చూస్తే అందులో ఉండేవి మోటు సరసాలుగా కన్పిస్తాయి.

---

1. Marriage and Dowry in India; P-T Nair; P-VI

ఈ పాటలన్నీ హాస్యపు విరజల్లులతో అందరినీ మురిపిస్తాయి.

జానపదుల పెళ్ళిళ్ళలో ప్రతి ఘట్టంలోనూ పాడే పాటలున్నాయి. ముఖ్యంగా నలుగు పెట్టేటప్పుడు, విడిదింటికి పంపేటప్పుడు, తాళి కట్టేటప్పుడు, హారతి ఇచ్చేటప్పుడు, చెండ్లాటప్పుడు, భోజనాలు చేసేటప్పుడు, వధూవరులను పడకటింటికి పంపేటప్పుడు, అప్పగింతలప్పుడు పాటలు పాడుతారు.

# నలుగు పాటలు

మెత్తగా నూరిన పసుపుతోను, గంధంతోను కాబోయే దంపతుల శరీరాలకు పూయడమే నలుగు. ఈ నలుగు పెట్టే సమయంలో వాకిట్లో ముగ్గుపెట్టి, ఆ ముగ్గులో పీటలు వేసి వధువును గాని, వరుడిని కాని కూర్చోబెట్టి పేరంటాళ్ళందరూ కూడి అక్షింతలు వేసి పసుపు, గంధం వారి మొకల శరీరాలకు పూస్తారు. ఈ సన్నివేశం మగవాళ్ళ జీవితంలో ఒకేసారి వస్తుంది. ఆడవాళ్ళకైతే సమర్తాడినపుడు, పెళ్ళపుడు సీమంతమపుడు నలుగు పెడుతారు. కాబట్టి జానపదుల్లో దీనికి యెనలేని ప్రాధాన్యం కల్పిస్తోంది.

నలుగు పెట్టడం అంటే నవ్వుల జల్లులు కురిసినట్లే. పెళ్ళి కూతురికి కాని, పెళ్ళి కొడుకుకి కాని

నలుగు పెట్టేటప్పుడు వాళ్ళ అక్క చెల్లెళ్ళు, వరుసైన వాళ్ళు పరస్పరం చేసుకొనే ఎగతాళులు పెళ్ళి పందిళ్ళలో ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి. దీనికి సంబంధించిన నలుగు పాటలను గమనిద్దాం.

నలుగూకి రావా స్వామీ నందకుమారా ॥ 2 సార్లు ॥
వేగంబు లేదు వేగి రావా - వేణుగోపాలా ॥ 2 సార్లు ॥
అత్తరి పన్నీరు నీకు అమరి ఉన్నవి.
వేగంబు లేదు వేగి రావా వేణుగోపాలా
పువ్వులు బుక్కాయి మీకు అమరి ఉన్నవి.
వేగంబు లేదు వేగిరావా వేణుగోపాలా
నలుగూకి రావా స్వామి నందకుమారా
వేగంబు లేదు వేగి రావా వేణుగోపాలా
కస్తూరి గంధంబు మీకు అమరి ఉన్నవి
వేగంబు లేదు వేగిరావా వేణుగోపాలా ॥ నలుగూకి ॥

పాడిన వారు : సెల మూరు మనోరమ ; వయస్సు : 46 సంవత్సరాలు కంచికచర్ల మండలం]

సాధారణంగా జానపద స్త్రీలు పెళ్ళికొడుకును శ్రీ కృష్ణుని లేదా, రాముని లేదా పోల్చి పాటలు పాడుతారు. పై పాటలో

పెండ్లి కుమారుని శ్రీకృష్ణునిగా భావిస్తూ నలుగుకి రమ్మని ఆహ్వానిస్తున్నారు. పచ్చి పసుపు, వివిధ రకాల పూవుల నుంచి తీసిన అత్తరులు వీటన్నింటికి కలిపి నలుగును తయారు చేసి వరుని మేనికి నలుగు రాసే వారని పై పాట వలన తెలుస్తోంది.

ఈ నలుగు పాటలు పెళ్ళికూతురు -నుద్దేశించి పాడేవి, పెళ్ళికొడుకు నుద్దేశించి పాడేవి అని రెండు రకాలుగా ఉంటాయి. మొదటగా పెళ్ళికుమారునికి నలుగు పెట్టేటప్పుడు పాడే పాటల్ని పరిశీలిద్దాం.

నలుగూ రావయ్య నాదు పాననాదుడా[1]
వేగమే రావయ్య వేను గోపాలా[2] ॥నలుగు॥
మల్లె పూలు తెచ్చి మాల కట్టించరాదా
భామలో నా సకి[3] బంతందు కోరాదా
చామంతి పూలు తెచ్చి సెండు కట్టించరాదా
చెలియలో నా సకి సెండందు కోరాదా
ఇప్పుడే నా సకి కొప్పందు కోరాదా ॥నలుగు॥
దవళ మర్వమూ తెచ్చి దండ కట్టించరాదా
దన్నుదా నా సకి దండందు కోరాదా ॥నలుగు॥

1. ప్రాణనాథుడా 2. వేణు గోపాలా 3. సఖి.

[పాడినవారు : అద్దంకి సాయమ్మ ; వయస్సు : 49 సంవత్సరాలు
పెదపారిపూడి , పెదపారిపూడి మండలం.]

పై పాటను గమనించినట్లైతే పెండ్లి కొడుకును నలుగుకి రమ్మని పిలుస్తూ జానపద స్త్రీలు మల్లెపూలతో, బంతిపూలతో చామంతి పూలతో , దవనము , మరువంతో దండలు కట్టించి ఉంచాము. నలుగు పెట్టించుకొని వాళ్ళు తయారు చేసిన దండలు స్వీకరించమని పాడిన పాట అది. దీనికి సంబంధించినదే మరొక పాట -

నలుగూకి రావయ్యా నందకుమారా
పసుపూకి రావయ్యా పెళ్ళికుమారా
1. మేనత్త దీవెనలు ఎంతో మేలు
మేనత్త ఏసింది మేళెముతో నలుగు "నలుగూ"
2. పెద్దాడిన దీవెనలు ఎంతో మేలు
పెద్దాడిన ఏసింది మేళెముతో నలుగు "నలుగూ"
3. పెద్దమ్మ దీవెనలు ఎంతో మేలు
పెద్దమ్మ ఏసింది మేళెముతో నలుగు
4. చిన్నమ్మ దీవెనలు ఎంతో మేలు

పిన్నమ్మ ఏసింది మేళెవములో నలుగు "నలుగూ"

[పాడినవారు: ఆరి వీధి సమాధానము ; వయస్సు: 52 సంవత్సరాలు గంపల గూడెం.]

సాధారణంగా వరునికి గాని వధువుకి గాని నలుగు పెట్టేటప్పుడు మొదటగా ముత్తైదువులతో నలుగు పెట్టిస్తారు. ముత్తైదువులు నలుగు పెట్టుట వలన శుభము కలుగుతుందని జానపదుల నమ్మకం. కృష్ణా జిల్లా లోని కొన్ని గ్రామాలలో పెండ్లి కుమారునికి గాని, పెళ్ళి కుమార్తెకు గాని వారి యొక్క బంధువులు ఒకొక్కరు తీసుకెళ్ళి నలుగు పెట్టి స్నానం చేయించి కొత్త బట్టలు పెట్టి పంపించే ఆచారం ఉన్నది. అదే విధంగా పై పాటలో మేనత్త, పెద్దమ్మ, పిన్నమ్మ, పెద్దాడిన మొదలైన వారు ప్రేమతో నలుగు పెట్టారని తెలుస్తోంది. మరొక పాటను గమనిద్దాం.

ఒక్కతే చెలి ఒక్కతే
వక్కలు దెప్పించి అందరికీ ఇప్పించి
నాలాటి బాలకృష్ణుని రమ్మనరో నలుగుకి

1. సున్నమే చెలి సున్నమే
సున్నము సున్నము వనమంచి సున్నము
సున్నము దెప్పించి అందరికి ఇప్పించె
రమ్మనరే నలుగుకి నాలోటి బాలకృష్ణుని

2. ఆకులే చెలి ఆకులే
ఆకులు ఆకులు వనమంచి ఆకులు
ఆకులు దెప్పించి అందరికి ఇప్పించి
నాలోటి బాలకృష్ణుని ... రమ్మనరే నలుగుకి

3. గంధమే చెలి గంధమే
గంధము గంధము వనమంచి గంధము
గంధము దెప్పించి అందరికి యిప్పించి
నాలోటి బాలకృష్ణుని ... రమ్మనరే నలుగుకి

4. కుంకమే చెలి కుంకమే
కుంకము కుంకము వనమంచి కుంకము
కుంకము దెప్పించి అందరికి యిప్పించి
నాలోటి బాలకృష్ణుని — రమ్మనరే నలుగుకి

1. గంధము.

[పాడినవారు : కోలా సుజానమ్మ ; వయస్సు : 58 సంవత్సరాలు
అరువ్వూరు మండలం]

పై పాటను గమనించినట్లైతే నలుగు సమయంలో నలుగు పెట్టడానికి వచ్చిన ఆడపడుచులకు పసుపు, గంధము రాసి, బొట్టు పెట్టి, ఆకులు, వక్కలు, పండ్లు ఇచ్చి పంపిస్తారని తెలుస్తోంది. నలుగు పెట్టడానికి వచ్చిన ముత్తైదు-వులు పసుపు, గంధమును ఒకరి మీద ఒకరు చిమ్ముకుంటూ ఎగతాళి చేసుకుంటారు. ఈ ఎగతాళులు పెళ్ళి పందిళ్ళలో ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి. మరొక పాటను పరిశీలిద్దాం.

నలుగాడరమ్మ నవనాదులారా
నలుగాడరే మంచి నాల్గ జాములకే
పచ్చి పసుపూ దెచ్చి పళ్ళేన బోసి
ఆ బాల నలుగూకి పిలవ వొచ్చిరిగా
ఆ చేట నలుగుకి పిలవ వొచ్చిరిగా
దొంతి పీటలు దెచ్చి దరణి' పై వేసి
ఆ బాల నలుగుకి పిలవ వొచ్చిరిగా
ఆ చేట నలుగుకి పిలవ వొచ్చిరిగా

ఆ చేటి నలుగుకి పిలవ వొచ్చిరిగా

పువ్వుల బుకాలయి తెచ్చి వుంచారు.

ఆ బాల నలుగుకి పిలవ వొచ్చిరిగా"

1. భూమి.

[పాడిన వారు : కోలా సుజానమ్మ ; వయస్సు : 58 సంవత్సరాలు

అరుఘ్గారు మండలం]

పేరంటాళ్ళను నలుగు పెట్టదానికి రమ్మని పిలుస్తూ పాడే పాట ఇది.

పెళ్ళి కూతురికి నలుగు పెట్టేటప్పుడు పాడే పాటలను పరిశీలిద్దాం.

ఇడుపు నా వినాలు

ఇదుపు నా వినాలు

తలుపు నా దారాలు

మలంగిటి ముత్యాలు

సుద్దాల వాకిళ్ళు

సుకాలు మెరవంగ

సూరి లాటేకులు

నీ కట్నేలయిగానే
మంగళం మంగళం
పెళ పెళ రేగజ్జి
రెవ రెవ రైకెళ్ళు
రైక లాడిరి
చేప దేశం బాయె
సీతనే పెళ్ళాడె
సిగ్గు లేకుండా
చెప్పు సీతమ్మా
మంగళం మంగళం వారికి
జయ మంగళం మంగళం
సీత పుట్టింటోరు
సీత కేమిచ్చారు
సిగ్గు లేకుండాను
చెప్పు సీతా ...
కమ్మలు చేజుల
కూర్పున్న ముత్యాలు

కురుపేట రైగాని

మంగళం మంగళం వారికి

జయా మంగళం మంగళం

[పాడిన వారు : కొలవెంటి చంద్రలీల, వయస్సు : 36 సంవత్సరాలు
తిప్పన గుంట, బాపుల పాడు మండలం]

నేటి సమాజంలో వరకట్నంతో పాటు పెళ్ళి కూతురికి నగా, నట్రా కూడా వధువు తల్లిదండ్రులే సమర్పించుకోవలసి ఉంది. వధువుకు నలుగు పెడుతూ వధువును సీతగా భావించి సీత పుట్టింటి వారు ఏమేమి పెడుతున్నారని ప్రశ్నిస్తున్నట్టు పై పాటను బట్టి తెలుస్తోంది. పెండ్లి కుమార్తె నలుగుకి సంబంధించిన మరొక పాటను గమనిద్దాం.

బామా నలుగూకే రావమ్మా

బామా నలుగూకి రావమ్మా

నలుగేసి నీవళ్ళు పగడా జేసెదమమ్మా

మరి పగడు జేసెద మమ్మా

నలుగూకి రావమ్మ సీతమ్మ నాతల్లి

నలిచి నలుగాడురే నాతోళ్ళందరు

నలుగాడు రమ్మా నవనాదులారా'

[పాడిన వారు : ఎరుకలమ్మ ; వయస్సు : 60 సంవత్సరాలు

విస్సన్న పేట మండలం.]

పై పాటలో నలుగు పెట్టుకోవడం వలన చర్మం ప్రకాశవంతంగాను, అందంగాను ఉంటుందని వారి ఉద్దేశం. ఈ సందర్భంలోనే గాబోలు ఈ క్రింది సామెత పుట్టింది. " విరూపు కాని, విరూపు కాని వియ్యపు రాలింటికి పోతే పలుగురాళ్ళతో నలుగు పెట్టింది"[1]

వధువు, వరుడు ఇద్దరికి ముహూర్తానికి ముందుగా నలుగు పెడతారు. వారిద్దరికి సంబంధించిన నలుగు పాటలను పరిశీలిద్దాం.

'పచ్చా పచ్చాని పందిళ్ళలోన
ఆవు పేడ దెచ్చి యుండంగా అలికి
ఆవు పేడ దెచ్చి యుందంగాయలికి
ముత్యాల ముగ్గుల్లో మూడారస బెట్టి

---

1. తెలుగు సామెతలు - మూడవ కూర్పు ; తెలుగు సాహిత్య అకాడమి ప్రచురణ.

ముత్యాల ముగ్గుల్లో మూడారస తేసి
పవిదాల' ముగ్గుల్లో పదివరసా తేసి
పవిదాల ముగ్గుల్లో పదివరసా తేసి
జంట పీటలు రెండు దాయంగా వేసి
నలుగూ పీటలు రెండూ ప్రేమతో వేసి
అందరి కన్నా పెద్దోడే తాతా జాంబుడు
తాతా జాంబుడొచ్చి యచ్చింత తేసి
అందరి కన్నా పెద్దదే యకర యరుంధతి
యకర అరుంధతి వచ్చి యచ్చింత తేసి
నాగేంద్ర లోకాన నాగ లోకాన
నాగకన్నక లొచ్చి యచ్చింత తేసి
దేవేంద్ర లోకాన దేవ లోకానా
దేవకన్నక లొచ్చి యచ్చింత తేసి

1. పగడాలు 2. అక్షింతలు.

[పాడిన వారు : చోడవరపు నాగమ్మ ; వయస్సు : 45 సంవత్సరాలు
కంకిపాడు , కంకిపాడు మండలం]

పచ్చని పెళ్ళిపందిట్లో ఆవుపేడతో
అలికి ముగ్గులు పెట్టారని, ఆ ముగ్గుల్లో ముత్యాలు మూడు వరుసలు పగడాలు పది వరసలు వేసి వధూవరులను పీటలమీద కూర్చోబెట్టి ప్రేమతో నలుగు పెట్టుకున్నట్లుగా పై పాట ద్వారా తెలుస్తోంది. జాంబవంతుడు, అరుంధతి, నాగకన్యకలు, దేవకన్యకలు మొదలైన వారు వచ్చి అక్షింతలు వేసినట్లుగా ఊహించుకొని పాట పాడు తుంటారు. ఆ సమయంలో ఈ విధంగా పాడడం వలన దేవతలందరూ దీవిస్తారని జానపదుల నమ్మకం. అదే విధంగా ఈ పెళ్ళికి వచ్చిన పేరంటాళ్ళంతా వధూవరులను పందిట్లో కూర్చోబెట్టి పాడిన పాటను పరిశీలిద్దాం.

'పచ్చాని పందిట్లో... పలకాల పీటాలేసి
సీతా శ్రీరాముల వారు... వచ్చి కూర్చున్నారట
రామా రాఘువ జయ మంగళం సీతా
రామా విదశరద తన్య లోకాపి లాలా వదిన
రామా రాఘువ జయ మంగళం.
సీతమ్మ సేతుల్లో' ... పసుపు పల్లాలోయంట
సీతా శ్రీరాముల వారికి నలుగూలేమో నలిశారట

రామా రాఘవ జయ మంగళం

రామా వి దశరథ తనయ లోకాపి లీలా వదిన

రామా రాఘవ జయ మంగళం.

1. చేలకుల 2. పళ్ళెము

[పాడిన వారు: సొంగా జయమ్మ ; వయస్సు : 35 సంవత్సరాలు

పోరంకి , పెనమలూరు మండలం.]

అంటూ పేరంటాళ్ళంతా వధువు, వరుడు ఆ పెళ్ళి పందిరి లోని ఆ పీటల మీద సీత, శ్రీరాములుగా భావించుకుంటూ పాడిన పాట ఇది.

ఈ విధంగా జానపద స్త్రీలు ప్రతి పెళ్ళి పందిరి లోనూ పాడుతుంటారు. వారు పాడిన ప్రతి పాటా చాలా ఆసక్తి కరంగా ఉంటుంది. ప్రధానంగా హాస్యం చోటు చేసుకొని ఉంటుంది. ఈ పాటల ద్వారా జానపదుల యొక్క ఆచార సంప్రదాయాలు తెలుస్తాయి.

## విడిదింటి పాటలు:

పెళ్ళి కూతుర్ని, పెళ్ళి కుమారుడ్ని పుట్టింటి నుండి నేరుగా విడిదింటికి తీసుకెళ్ళే సమయంలో కూడా

పాటలు పాడుతారు. పెళ్ళి కూతుర్ని పుట్టింటి నుంచి విడిదింటికి తీసుకెళ్ళే ఆచారం కొన్ని కులాలలోనే ఉంది. కొన్ని కులాలలో పెండ్లి కుమారుణ్ణి పుట్టింటి నుండి విడిదింటికి తీసుకెళతారు. ఈ విధంగా పుట్టింటి నుండి విడిదింటికి తీసుకెళ్ళే సమయంలో పాడే పాటను గమనిద్దాం.

"మూడు వేలు ఇత్తానయ్యా
ముద్దుటుంగరం పెడతానయ్య
రావయ్య పెళ్ళికొడుకా విడిది లోనికి
లేసి రావయ్య పెళ్ళికొడుకా విడిది లోనికి
మూడు వేలు నాకొద్దు ముద్దుటుంగరం నాకొద్దు
రానండి మామగారూ విడిదిలోనికి
లేసి రానండి మామగారూ విడిది లోనికి
నాలుగు వేలు ఇత్తానయ్యా నల్లాపిల్లా నిత్తానయ్యా
రావయ్య పెళ్ళి కొడుకా విడిది లోనికి
లేసి రావయ్య పెళ్ళికొడుకా విడిది లోనికి
నాలుగు వేలు నా కొద్దు నల్లాపిల్లా నాకొద్దు
రానండి మామగారు విడిది లోనికి

అయిదు వేలు ఇత్తానయ్యా వజ్రపుంగరం పెడతానయ్యా
రావయ్యా పెళ్లి కొడుకా విడిది లోనికి
అయిదు వేలు నాకు వద్దు వజ్రపుంగరం నాకు వద్దు
రానండి మామగారూ విడిది లోనికి
ఆరు వేలు ఇత్తానయ్యా ఆవుదూడ నిత్తానయ్యా
రావయ్యా పెళ్లి కొడుకా విడిది లోనికి
ఆరు వేలు నాకూ వద్దు ఆవుదూడ నాకూ వద్దు
రానండి మామగారూ విడిది లోనికి
పది వేలు ఇత్తానయ్యా లచ్చిమి[1] కాంతానిత్తానయ్యా
రావయ్యా పెళ్లి కొడుకా విడిది లోనికి
వేసి రావయ్యా పెళ్లి కొడుకా విడిది లోనికి
పది వేలు కావాలండి లచ్చిమి కాంతం కావాలండి
వత్తానండి[2] మామగారూ విడిది లోనికి

1. లక్ష్మి 2. వస్తానండి

[పాడిన వారు : పోడిమెళ్ళ గ్రేసమ్మ ; వయస్సు : 36 సంవత్సరాలు
రేమల్లె, బాపుల పాడు మండలం]

పై పాటలో పెండ్లి కుమారుని మామగారు మూడు వేల ముద్దుటుంగరం, నాలుగు వేల, ఐదువేల వాచ్చి వుంగరం పెడతానన్నా విడిదింటి లోనికి రానంటాడు. చివరికి పదివేల ఇచ్చి లక్ష్మీ కాంతాన్ని ఇస్తానంటే అప్పుడు పెళ్ళికొడుకు విడిదింటి లోనికి వస్తానంటాడు. దీనికి బట్టి వరకట్నం, అందమైన అమ్మాయి కూడా కావాలని ఆ పెళ్ళి కొడుకు ఉద్దేశం. నేటి సమాజంలో వరకట్నంతో పాటు పెళ్ళి కూతురికి నగా.నట్రా కూడా వధువు తల్లిదండ్రులు సమర్పించు కోవలసి ఉంది. దీనికి సంబంధించినదే మరొక పాట.

"కోమ లాంగై కోటలోలంటో
కొత్త వింత జరిగిందంట
ఏమి వింతమ్మా ఇది
కాదు సొంతమా
విడిది దిగిన పెళ్ళారింటో
విత్తళ్ళేమొ వడ్డించమంటె
విత్తళ్ళు లేక పెళ్ళికొడుకన్న
అటు ఇటు తిరిగాడంట

ఏమి వింతమా ఇది
కాదు సొంతమా
యాంకుల గాని పెళ్ళిరింటో
యన్నం² ఏమో వడ్డించమంటే
యన్నం లేక పెళ్ళి కొడుకన్న
అటు ఇటు తిరిగా జంట
ఏమి వింతమా ఇది
కాదు సొంతమా
నేర్పు గాని పెళ్ళి రింటో
నేతి చుక్కేమో వడ్డించ మంటే
నేతి చుక్క లేక పెళ్ళి కొడుకు తమ్ముడు
నేల చూపులు చూశాడంట
ఏమి వింతమా ఇది
కాదు సొంతమా
చేత గాని పెళ్ళి రింటో
చారు ఏమో వడ్డించమంటే
చారు లేక పెళ్ళి కొడుకేమో

చెర చెర లాడాలంటే

ఏమి వింతమా ఇది

కాదు సొంతమా

1. విస్తరాకు   2. అన్నం.

[పాడిన వారు : బొర్రా అనూరాధ , వయస్సు : 38 సంవత్సరాలు

పామర్రు.]

విడిదింటిలో దిగిన పెళ్ళి వారికి విందు భోజనాలలో ఆహార పదార్థాలు లేవని పెళ్ళి కూతురు తరుపు వాళ్ళ వంకలు పెడుతున్నారని పై పాట ద్వార తెలుస్తోంది.

## హారతి పాటలు:

మంగళ వాయిద్యాలు మోగుతుండగా పురోహితుడు వేదమంత్రాలు వల్లిస్తుండగా పెళ్ళి కొడుకు పెళ్ళి కూతురి మెడలో మంగళ సూత్రాన్ని మూడుముళ్ళూ వేస్తాడు. అందరూ ఆణిముత్యాల అక్షింతలు నవదంపతుల మీద చల్లుతారు. తాళి గట్టిన తర్వాత వధూవరులు దండలు మార్చుకుంటారు. వివాహానంతరం వధూవరులకు ఒక పళ్ళెంలో పసుపు సున్నంలో కలిపిన రంగు నీళ్ళలో కర్పూరం వెలిగించి దిష్టి తీసి శుభం కలగాలని

దీవిస్తారు. దీన్ని హారతి పట్టడం అని వ్యవహరిస్తారు. ఈ సమయంలో పాడే పాటలకు హారతి పాటలు లేదా మంగళ హారతి పాటలు అని వ్యవహారం. హారతి పట్టేటప్పుడు పెళ్ళికూతురి తరపు వాళ్ళు పెళ్ళి కొడుకు పైనా, పెళ్ళి కొడుకు తరుపు వాళ్ళు పెళ్ళి కూతురి పైనా పాటలు పాడుతారు. ఈ విధంగా హారతి పట్టేటప్పుడు పాడే పాటను గమనిద్దాం.

"సీతమ్మ యిదిగో హారతి
సీతమ్మ యిదిగో హారతి
అత్త మామలున్న చోట
అణగి మణగి తిరుగు తల్లీ
బావ మరుదులు ఉన్న చోట
భయంగా తిరుగు తల్లీ
సీతమ్మ యిదుగో హారతి
ఆడుబిడ్డలు వున్న చోట
ఆటలాడుకు తల్లీ
తోడి కోడళ్ళు యున్నమాట
తోసెయ్యి బోకు తల్లీ

సీతమ్మ యిదిగో హారతి
పదిమంది ఉన్నచోట
ఘనురాన నవ్వకమ్మా
పిరికైన సరేలకైన
అత్త పెట్టిందే చాలు తల్లీ
సీతమ్మ యిదిగో హారతి

[పాడినవారు : ప్రత్తిపాటి సుజాత , వయస్సు: 42 సంవత్సరాలు
నెహ్రూనగర్ , నందిగామ మండలం]

తల్లిదండ్రులు తమ కూతురికి పెళ్ళి చేశామని ఒక వైపు ఆనందిస్తూనే మరొక వైపు తమకు దూరంగా వెళ్ళిపోతుందన్న ఆవేదనకు లోనౌతారు. ఆ సమయంలో ఆనందమూ, ఆవేదనా రెండూ ఏకమై ఉంటాయి. పై విషయంలో హారతి పడుతూ వధువుకి బుద్ధులు చెప్పడమే ప్రధాన విషయంగా గోచరిస్తోంది. పెళ్ళి కొడుకు తరపు వారు పెళ్ళి కూతురిని ఎగతాళి చేస్తూ పాడిన హారతి పాటను ఈ క్రింది గేయంలో పరిశీలిద్దాం.

"వస్తుంది మా వదిన - వాలగ రెబ్బల్లె

గెడ మీద కోళత్లె - గందపు చెక్కత్లె
పుల్ల తేరుకుంట - నార చొల్పుకుంట
బురుగు తేయకుంట - ఉండ చుట్టుకుంట
ఆ సంక నాక పిల్ల - ఈ సంక నాక పిల్ల
కడుపులో నాక పిల్ల - కదలాడగా
ఆరు చేట్ల అన్నము - మూడు చేట్ల ముద్దపప్పు
చాలిక మా వదిన - చట్టి నాకింది
మంగళం ... మంగళం ... వారికి
జయా మంగళం ... మంగళం...
అక్కడ వేసిన బట్ట - ఇక్కడ వేసిన బట్ట
గోడ కేసిన బట్టా - పేడ బట్టా
వస్తోడు' అల్లాడు - పన్నకాయ బట్ట
పెళ్ళి కూతురి ముఖము - పేడ బట్టా
మంగళం... మంగళం .. వారికి
జయా ... మంగళం ... మంగళం
కాళ్ళ మంగళగిరి ... లామలజొన్నలగడ్డ
పకల లాంటి కొండ ... పైన నీరు కొండ

దానమ్మ పుట్టిల్లు ధరణి కొండ
అందుల్లో చేరింది -- మేపాల మంది కొండ
బెజవాడ దాటాక ... గుంటూరు జిల్లాల
పేరైన మంగళగిరి ... పేట మాడపూడూ
మంగళం ... మంగళం -- వారికి
జయా -- మంగళం --- మంగళం

1. వచ్చంగి

[పాడిన వారు : పండిటి ఈరమ్మ ; వయస్సు : 48 సంవత్సరాలు ముదునూరు.]

పై గేయాన్ని గమనించినట్లైతే పెళ్ళి కొడుకు తరుపు వారు పెళ్ళి కూతురి యొక్క అందచందాల్ని వర్ణిస్తూ హేళన పడుతూ పాడిన పాట ఇది.

పెళ్ళి కూతుర్ని ఉద్దేశించి పాడితే వెంటనే పెళ్ళి కొడుకును హేళన చేస్తూ పెళ్ళి కూతురి వర్గం వారు పాడిన పాటను క్రింద గేయంలో గమనించవచ్చు.

'అత్తారింటికి కొత్తల్లుడొచ్చాడు
కొత్త సున్నము - బెట్టి వత్తురామా

కొత్త సున్నం బెట్టి వత్తనియ్యక పోతే
గన్నేరు పువ్వు బెట్టి గదుము రామా
గన్నేరు పువ్వు బెట్టి గదమ నియ్యక పోతే
నల్ల గుల్ల బెట్టి - వత్తుదామా
నల్ల గుల్ల బెట్టి - వత్తనియ్యక పోతే
ఆవ చిప్ప బెట్టి - అదుము దామా
ఆవ చిప్ప బెట్టి అదమ నియ్యక పోతే
పన్నేరు కాయలో - పాముదామా
పన్నేరు కాయలో పాము నియ్యక పోతే
దురద గుంట మండలో దులిపి పెడదామా
మంగళం -- మంగళం -- వారికి
జయా ... మంగళం ... మంగళం

[పాడిన వారు : శాస్త్రి దయామణి , వయస్సు : 33 సంవత్సరాలు
విసన్న పేట మండలం.]

పై గేయంలో పెళ్ళికూతురి వర్గం వారిలో వరుసైన వాళ్ళు పెళ్ళికుమారుని ఆట పట్టించిన విధమును చూడవచ్చు.

వధూవరులకు హారతి పట్టిన అనంతరం వారిని ఒక వేదికపై కూర్చుండబెట్టి పూలచెండ్లిచ్చి ఒకరి మీద ఒకర్ని విసురుకోమంటారు. ఈ సమయంలో పాడే పాటలనే చెండ్లాట పాటలని, బంతులాట పాటలని వ్యవహరిస్తారు. క్రింద చెండ్లాట పాట నొకదాన్ని పరిశీలిద్దాం.

"పచ్చాని పందిట్లో ... పసరమొగ్గల పేట
ఎత్తైన రాములవారు ఎక్కికూర్చున్నారట
రామా రాఘవ జయ మంగళం
మన రాముడు పెండ్లి కొడుకాయెను
మన జానకమ్మ పెళ్ళి కూతురాయెను
జీలకర్ర మెంతులు దెచ్చి
సీతా దోసిట్లో బోసి
సీతా శ్రీరాములవారు - సిరిబంతులాడారట
రామా రాఘవ జయమంగళం
వాకిళ్ళ ఊడిపించి - వజ్రాలె జల్లించి
సీతా శ్రీరాములవారు - శ్రీ జలక మాడారంట
రామా రాఘవ జయ మంగళం

పందిళ్ళు ఊడిపించి పగడాలె ఒల్లించి

సీతా శ్రీరాముల వారు - సిరిబంతి లాడారంట

రామా రాఘవ జయ మంగళం

చుట్టాలు వచ్చారంట - కట్నాలు తెచ్చారంట

తెచ్చి మా సీత కేమో - కట్నాలె చదివించి నారంట

రామా రాఘవ జయమంగళం

సీతా శ్రీరాముల వారు సిరిబంతి లాడారంట

మేనమామ లొచ్చారంట - మెట్లు పిళ్ళెల్లు తెచ్చారట

తెచ్చి మన సీత కేమో - సిరికాళ్ళ పెట్టారంట

రామారాఘవ జయ మంగళం'

[పాడిన వారు : పాతిమేర లారుపతమ్మ ; వయసు : 29 సంవత్సరాలు ఉయ్యూరు.]

పై పెండ్లాట పాటలో వధూవరులను సీతా శ్రీరాములుగా భావించి వారు పచ్చని పందిట్లో సిరిబంతు లాడుతున్నట్లుగా, జలకాలాడుతున్నట్లుగా, బంధువులు వచ్చి కట్న కానుకలు ఇస్తున్నట్లుగా, మేన మామలు వచ్చి మెట్లు పెడుతున్న ట్లుగా వర్ణించడం కన్పిస్తోంది. జానపదుల్లో పెండ్లికుమార్తెకు

మెట్లు పెట్టి, చెప్పులు తొడుగడం ఆచారంగా భావిస్తారు. పెండ్లాట తంతు పూర్తయిన తర్వాత వధూవరులు వసంతాలాడుకుంటారు. ఈ వసంతాలాడుకోవడం కూడా పూర్తయిన తర్వాత వధూవరులకు స్నాన పానాలు చేయించి శోభనానికి సిద్ధం చేస్తారు.

## తలుపు దగ్గర పాటలు లేక శోభనం పాటలు :

నవదంపతుల్ని ఒంటరిగా కలపడానికి పడకటింటికి పంపే ఏర్పాట్లు చేస్తారు. దీన్నే శోభనమని తొలి రాత్రి అని అంటారు. వారి సంసార వృక్షానికి ఆనాడే అంకురార్పణ జరుగుతుంది. తొలిరేయి అనుభవాలు ప్రతి మనిషికి సుమధుర స్వప్నాలు. ఆ రాత్రి పెళ్లి కూతుర్ని బాగా అలంకరించి ముత్తైదువులు శోభనపు గది దగ్గరకు తీసుకెళతారు. ఆ సమయంలో స్త్రీలు తలుపు దగ్గర నిలబడి పాటలు పాడుతారు. వీటికే తలుపు దగ్గర పాటలంటారు. శోభన సమయంలో పాడే పాటలు కాబట్టి వీటిని శోభనపు పాటలని కూడా వ్యవహరిస్తారు. తలుపు దగ్గర పాటల్ని డా. బి.ఎస్. మోహన్ గారు 'వాకిలి కట్టే పాటలు'

వాకిలి తీసే పాటుగా పేర్కొన్నారు.[1] తలుపు దగ్గర పాడే పాటను గమనిద్దాం.

పచ్చాని పచ్చాని పందిట్లో
పచ్చాని పందిట్లో పట్టె మంచాలు
ఆ పట్టె మంచాలు ఆనాటి వేళ
చీకటి వేళ వేశారు చింతాకు వేళ
వెన్నెల్లో వేశారు వేపాకు వేళ
ఆ పట్టె మంచాన ఎవరు పండేరు
సీతమ్మ శ్రీరాములు కలిసి పండేరు
కలిసి పండారమ్మ ఆ పట్టె మంచం మీద

[పాడినవారు: ఆరి విథి మనోరమ ; వయస్సు : 52 సంవత్సరాలు
తాడి గడప , పెనమలూరు మండలము.]

అంటూ పై పాటలో ఆ పేరంటాళ్ళంతా ఆ గదిలో వేసిన మంచం గురించి వర్ణిస్తూ, మరియు ఆ మంచాన్ని ఏ సమయంలో వేశారు (అష్టమం)

---

1. స్త్రీల పాటలు - అనంతపురం మండలం ; పుట - 135.

అది, ఆ మంచం మీద సీత, శ్రీరాముడు వలె భావిస్తున్న వధూవరులిద్దరూ పడుకున్నారని ఆ స్త్రీలంతా పాడిన పాట ఇది. తలుపు దగ్గర పాడిన మరొక పాటను గమనిద్దాం.

"చిటపట చినుకులు దుప్పటి తడవగా
తలుపు తియ్యవేమోయీ బావా
తలుపు తీయవేమోయీ బావా
ఆ కడ గదిలో రుకిమిణి ఉన్నది
అట్టు తెరిచి రావోయి కిష్టా
కాముడు శిట్టి కండువ గప్పితి
కాటుక కరుగేమోయీ కిష్టా
కాటుక కురులని కలవరపోయేవు
వసంత కరువులోయియా బావా
వసంత కరువులోయియా బావా
చెలువ ఓ నీచేతి చందహారము[1]
ఎవరికిచ్చినావోయి కిష్టా
గొల్లది ఒకసారి పెండ్లికి పోతేను
ఎరువు నిచ్చినానోయి బావా

1. చంద్రహారము.

పాడినవారు : కేలవపాముల బసవమ్మ ; వయస్సు: 49 సంవత్సరాలు
భూషణం గూళ్ళ , గుడివాడ మండలం]

తలుపు దగ్గర పాడే ఈ పాటలో
పెళ్ళి కూతుర్ని , పెళ్ళి కొడుకుని గోపికా కృష్ణులుగా భావించి వాళ్ళిద్దరి మధ్య సాగిన సంభాషణను ఇలా వ్యక్తం చేస్తూ పాడుతున్నారు. మరొక పాటను పరిశీలిద్దాం.

'పెద్ద కొత్తగ దండ వేసైన నా మెడకి
నాడి కొత్తగ లేగ నయకు దండా
అష్టమయ్యల దండ నేనేసుకుంటేను
అవతారమెత్తిన నా చిన్నికృష్ణునకు
జయ మంగళం నిత్య శుభమంగళం

కడువ కొల్లె రెల్లె కంది మల్లయపల్లి
కోరెన్ను ఉండేరు గుడివాడకి
రంగైన గుడిగంట రవణి ఉయ్యూరుకి
కవిలేశ్వ పురము గంగానమ్మకీ
జయ మంగళం ... నిత్య శుభమంగళం
ఆవు నిస్తేవి పేర ... దూడ నిస్తేవు పేర

అలనాటి సామ్రాజ్ఞి తేవు పేర
తీరైన నా మెడకు తీగ చుట్టితేను
తల్లిదండ్రుల నేను తలచుకుందూ
జయ మంగళం .... నిత్య శుభమంగళం
తాడంకి మంటాడ దగుల గురజాడ
పాతట్టు పామర్రు ... పాత కురుమద్దాల
చెప్పు దెబ్బల మారి ... బాయపురమూ
బియ్యము బట్టింది ... వివరంబు జెప్పింది.
మర్యాద చేసింది మా కేసర పల్లి
జయ మంగళం ... నిత్య శుభమంగళం.
చుట్టూ పాలి గోడ .... నడి మధ్య జామ లేటు
పన్నెండు శాలల పట్టు శాలే
మాయకర చేయుటే పువ్వుల బాణావు
చిత్ర పటాలన్ని .. చిళ్ళ కొల్లాయె
జయ మంగళం .. నిత్య శుభమంగళం.
అవ కాడ కోనేరు ... ఇవ కాడ కోనేరు
నడు మధ్య కోనేరు ... నాగు వేరూ

నగుచేటి కాదా నచ్చితం[1] గడికాదా

తెల్ల తామర పువ్వు తేరు కదిలిందో

జయ మంగళం - నిత్య శుభమంగళం

పుట్టలోని దాక కొమ్మ పూత కాచిన కొమ్మ

నరికి వేసిన కొమ్మ నంది కొమ్మా

అందులో ఒక కొమ్మ ఆరతులివ్వగా[2]

పండెనే సీతా శ్రీరాముల వారూ

జయ మంగళం ... నిత్య శుభమంగళం

1. నక్షత్రం 2. హారతి.

[పాడిన వారు : బదువుల రోజమ్మ ; వయసు : 48 సంవత్సరాలు
గిలకల దిండి, మచిలీ పట్నం మండలం]

పై పాటలో పేర్కొన్న ఊళ్ళ పేర్లన్నీ కృష్ణా జిల్లాలోని గ్రామాల పేర్లు. ఈ గ్రామాల పేర్లన్నింటిని కలిపి పేరంటాళ్ళు తలుపు దగ్గర పాటగా పాడుతారు. మరియు పెండ్లి కుమార్తెకు నచ్చిన నగానట్రా వస్తువుల గురించి తెలియ జేయబడింది. జానపదులు పురాణ వ్యక్తుల్ని తమ లాగే భావించి వారి పట్ల తమ కున్న అభిమానాలను

వ్యక్తం చేస్తుంటారనడానికి పై గేయాలే తార్కాణం.

## అప్పగింతల పాటలు:

పెళ్లి పాటలెన్ని వేడుక పాటలైనా అప్పగింతల పాటలు మాత్రం వాటికి అపశ్రుతులుగా తోస్తాయి. తెలుగు కుటుంబాల్లో వివాహానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. పెండ్లి సంప్రదాయంలో చివరి ఘట్టమైన అప్పగింతల సన్నివేశంలో మాత్రం అందరి కళ్ళు అశ్రుపూరితాలవుతాయి.

అల్లారు ముద్దుగా, అపురూపంగా పెంచిన ఆడబిడ్డను పెళ్లి చేసి అత్తగారింటికి పంపేటప్పుడు తల్లిదండ్రులకే కాక ఆత్మీయులకు ఇరుగు పొరుగు వాళ్ళకు కూడ బాధ కలగడం సహజం.

జానపద గేయాల్లో ఈ అప్పగింతల పాటలకు ఓ ప్రత్యేక స్థానముంది. అప్పగింతల పాటల్లో కరుణ రసం చిప్పిల్లుతుంది. తల్లిదండ్రులు తమ కూతురికి పెళ్లి చేశామని ఒక వైపు ఆనందిస్తూనే, మరో వైపు తమకు దూరంగా వెళ్ళి పోతుందన్న ఆవేదనకు లోనవుతారు. నిజానికి అప్పగింతల్లో ఆనందమూ, ఆవేదనా రెండూ ఏకమై ఉంటాయి.

అప్పగింతల పాటల్లో వధువు కు బుద్ధులు చెప్పడమే ప్రధాన విషయంగా గోచరిస్తుంది. దీనికి సంబంధించినదే ఒక పాటను క్రింది కేయులలో గమనించవచ్చు.

"అమ్మ రావె యత్త వారి ఇంటికి పంపించు జననీ
అమ్మ రావె యత్త వారి ఇంటికి పంపించు జననీ
నాను పట్టిన నాగరాలు సొంపుగా నిలబెట్టవమ్మ
రాల గిలలు అన్న గుండె రాణివై మాయుండువమ్మ
అమ్మ రావె యత్త వారి ఇంటికి పంపించు జననీ
యత్త మామల్లందరిలో యిండంగా తిరుగమ్మా
యెవ్వరేమి యన్న గాని యెదురాడకు సీతమ్మ
అమ్మ రావె యత్త వారి ఇంటికి పంపించు జననీ
బావ మరుదుల్లో నీవు బాలల్లే తిరుగమ్మ
ఎవ్వరేమి యన్న గాని ఎదురాడకు సీతమ్మ
యమ్మ రావె యత్త వారి యింటికి పంపించు జననీ
తోటి కోడళ్ళ లో నీవు తోడుగా తిరుగమ్మ
తోటి కోడళ్ళే మున్నా గాని ఎదురాడకు సీతమ్మ
అమ్మ రావె యత్త వారి ఇంటికి పంపించు జననీ"

[పాడినవారు : తెన్నేల దుర్గమ్మ ; వయస్సు : 53 సంవత్సరాలు
వైనలూరు మండలం]

పై పాటలో తల్లి తన కుమార్తెను సీతగా భావిస్తూ తన బిడ్డకు బుద్ధులు చెప్పుటంతో పాటు అత్తవారింటిలోని సభ్యులతో ఏవిధంగా మెలగాలో చెప్పబడింది.

ఇలాంటిదే మరోగేయం.

"అమ్మ రమ్మ వేడుక లోనె - యత్త వారిళ్ళకు పోమ్మ
అమ్మ ఎన్నటికైనా గాని - నాదు ఒల్లే నిల్పుమమ్మ
అమ్మ రమ్మ వేడుక లోనె - యత్త వారిళ్ళకు పోమ్మ
ఆన లోనె అత్త చూసిన - దోసిడె దప్పిన బాలు
ఇల రన్ననయు ముట్పనమ్మ - ఇనుయలో నీకు బాల తప్పు
అమ్మ రమ్మ వేడుక లోనె - యత్త వారిళ్ళకు పోమ్మ
ఇరుగమ్మ తో పొరుగమ్మతో - నీవు యింటి గుట్టులే చెప్పొద్దమ్మా
సీరలు నగలా నీ బరలాని సీటికి మాటికి అడగొద్దమ్మా
ఊడు లోనె నీదు కురులు - విప్పి ముడవకమ్మ నీవు
అమ్మ రమ్మ వేడుక లోనె - యత్త వారిళ్ళకు పోమ్మ
అమ్మ మెన్నటికైన గాని - నాదు పిల్లే నిల్పుమమ్మ

[పాడిన వారు : చాట్ల నాగరత్నం, వయస్సు : 54 సంవత్సరాలు
అవని గడ్డ.]

ఆ తల్లి తన కూతురికి ఏవిధంగా బుద్ధులు చెపుతుందో పై గేయంలో చూడవచ్చు. మొత్తం మీద ఈ అప్పగింతల పాటల్లో హితోక్తులే ఎక్కువగా కన్పిస్తాయి.

## సీమంతం పాటలు:

సీమంతమంటే గర్భిణీ స్త్రీకి చేసే ఒకానొక వేడుక విశేషం. ఇది తెలుగు వాళ్ళ ఇళ్ళల్లో వస్తున్న ఒకానొక ఆచారం. స్త్రీ గర్భవతిగా నున్నప్పుడు ఏడో నెల్లో గాని, తొమ్మిదో నెల్లో గాని ఆమెను తల్లిదండ్రులు పుట్టింటికి తీసుకు పోతారు. మంచి రోజు చూసి సీమంతం చేయ నిశ్చయించి ముఖ్యమైన బంధువులకు తెలియ చేస్తారు. దగ్గర బంధుత్వం కలవాళ్ళు ఆమెకు రకరకాల పిండి వంటలు తెచ్చి పెడతారు. క్రొత్త చీర, రవిక కట్టి బెట్టి, పూలతో జడను కుట్టి బాగ అలంకరించి పసుపు తో గాని గంధం తో గాని నలుగు పెడుతూ ముత్తైదువులు పాటలు పాడుతారు.

దీనికి సంబంధించినదే ఒక పాటను గమనిద్దాం.

సీతమ్మ సీమంతమూ ... హరహరా సీతమ్మ సీమంతము

అద్దాన అడవిలో ... అటు వరుగా శాలలో

సీతమ్మ సీమంతమూ ... హరహరా సీతమ్మ సీమంతమూ

ఒకరోజాయె ... రెండవ రోజాయె

మూడో వంతాయెనె ... సీతకు మూడో వంతాయెనె

మూడోవ వంతాయెనె ... నాల్గవ రోజాయె

అయిదో వంతాయెనే ... సీతకు అయిదో వంతాయెనె

అయిదో వంతాయెనె ... ఆరోవ రోజాయెనె

ఏడో వంతాయెనె ... సీతకు ఏడో వంతాయెనె

ఏడో వంతాయెనె ... ఎనిమిదవ రోజాయె

తొమ్మిదో వంతాయెనె ... సీతకు తొమ్మిదో వంతాయెనె

సీతమ్మ సీమంతమూ ... హరహరా సీతమ్మ సీమంతము

[పాడిన వారు : నందేటి శివమ్మ ; వయస్సు : 39 సంవత్సరాలు

పాట్లపాడు , గన్నవరం మండలం]

పై పాటలో గర్భవతిగా ఉన్న

స్త్రీ 9 నెలలు ఏవిధంగా నిండుతాయో తెలియజేస్తూ పేరంటాళ్ళు

- పాడిన పాట ఇది. గర్భవతిగా ఉన్న స్త్రీకి తొమ్మిదో నెలలో గాని పదో నెలలో గాని పుట్టే బిడ్డ యొక్క నెలలను తెలియజేసే అంశం ఇది.

## పండుగ పాటలు:

జానపదులు శ్రమజీవులు. మంచి ఆహారానికి, వినోదానికి నోచుకోని వాళ్ళు. మరియు విశ్రాంతి ఎరుగని వాళ్ళు. సంవత్సరంలో కొన్ని రోజులైనా మంచి ఆహారం తిని ఆనందంగా కాలక్షేపం చేయడానికి వాళ్ళ పాలిట వరాలుగా పండుగలొచ్చాయి. ఉగాది నుండి శివరాత్రి దాకా ఆంధ్రులు రకరకాల పండుగలు చేసుకుంటారు.

జానపదుల ఆటపాటల పండుగగా 'అట్లతద్ది' ని పేర్కొంటారు. అష్టవిధ భోగాల్లో గానే ఉయ్యాల ఊగడాన్ని ఒక గొప్ప భోగంగా భావిస్తారు. పింగళి సూరన తన కళాపూర్ణోదయంలో చెలికత్తెలతో ఉయ్యాలవూగే కలభాషిణి సౌందర్యాన్ని నారద, మణికంధరుల చేత చెప్పిస్తారు. ఈ పండుగ అశ్వయుజ మాసంలో అక్టోబరు నెలలో వస్తుంది. అష్టాదశ వర్ణాలకూ 'అట్లతద్దే' అనే నానుడి ఈ పండుగ మూలన

వచ్చిందే. ఈ పండుగ గురించి దేవుల పల్లి కృష్ణశాస్త్రి గారు ఖండవల్లి బాలేందు శేఖరం గారు, తిరుమల రామచంద్ర గారు గంగిసెట్టి లక్ష్మీనారాయణ గారు, వేటూరి ప్రభాకర శాస్త్రి గారు, నేదునూరి గంగాధరం గారు వివిధ వ్యాసాల్లో పేర్కొన్నారు. ఊళ్ళో పదిమంది కలిసి ఉయ్యాల వూగడం, గోరింటాకు పెట్టుకొని ఆటలాడటం పాటలు పాడటం ఈ పండుగ లక్షణం.

"అట్ల తద్దోయ్ ఆరట్లోయ్
ముద్ద పప్పోయ్ మూడట్లోయ్
ఉసిరి చెట్టు కింద పాము తేలే
రండోయ్ చెలులారా
బాలకృష్ణుని చూద్దాం
కాళింది మడుగులో ఫణిరాజు తలపై
నృత్యం చేస్తున్నాడు తధిమిక తోం
తధిమిక తోం చూదాం రారండోయ్"

అంటూ చిన్ని కృష్ణుడి లీలల్ని గుర్తు చేసుకుంటారు. జానపదుల కళారూపంగా దీనికి గల ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. సంగీతం, సాహిత్యం, వినోదం

విజ్ఞానం, ఆరోగ్యం, సంప్రదాయం వీటన్నింటిని తనలో ఇముడ్చుకున్న ఈ అట్లతద్ది పండుగ మన సంస్కృతిని వివరించే వాహిక. దీనికి సంబంధించినదే మరొక పాట.

"నీలాటి రేవులోన గౌరమ్మ
తద్ది పేరంటాళ్ళందరు గౌరమ్మ
అట్లతద్ది నోము నోచారు గౌరమ్మ
నువ్వెకడికి వెళ్ళావే గౌరమ్మ
గజ గజ మేడతే గౌరమ్మ
గాజుల తంబాన్ని గౌరమ్మ
నీలాటి రేవులోన గౌరమ్మ"

1. స్తంభము

[పాడిన వారు : కొప్పుల [illegible] ; వయస్సు : 26 సంవత్సరాలు
అట్లు వచ్చారు.]

[illegible] పాటలో అట్లతద్ది రోజున అగ్ర-
-కులాల వాళ్ళు గౌరిదేవి[illegible] జిస్తారు. సాయంకాలం దాకా ఉపవాసం ఉండి [illegible]ం చేసుకొని ముత్తైదువులకు అట్లు వాయనంగా [illegible]చ్చి [illegible]ఖరు భోజనం చేస్తారు.

ఆ గౌరీదేవి తల్లికి నోములు నోస్తూ వ్రతాలు ఆచరిస్తే మేలు కలుగుతుందని వారి నమ్మకం.

పండుగల సమయాలలో గొబ్బిపాటలు గంగ పాటలు, కోలాట పాటలు, భజన పాటలు పాడుతుంటారు.

## గొబ్బి పాటలు:

'గర్భ' శబ్ద భవము గొబ్బి యని ఆచార్య తూమాటి దోణప్ప గారి అభిప్రాయం.[1] కొంతమంది స్త్రీలు వలయా కారంగా నిలబడి అందరూ ఒకేసారి లయబద్ధంగా చేతులు తడుతూ ఎడమ వైపు కొకసారి, కుడివైపు కొకసారి వంగి చేస్తూ పాటలు పాడుతారు. వీటినే గొబ్బి పాటలంటారు.

ఒక పేడ ముద్దనో లేక పసుపు ముద్దనో తీసుకొని దానికి చెవులు, ముక్కు, నోరు ఏర్పాటు చేసి పసుపు కుంకుమ పెట్టి అలంకరిస్తారు. దీని చుట్టూ తంగేడు, గరుడ వంటి పువ్వులను చల్లి దీపం పెడతారు. దీన్నే 'గొబ్బెమ్మ' అంటారు.

---

1. జానపద కళాసంపద, 2వ భాగం - గొబ్బిపాటలు.

సాధారణంగా గొబ్బి పాటల్లో పాదం మొదట గాని చివర గాని 'గొబ్బియళ్లో, చందమామ ఉయ్యాలో, తందాన వంటి పదాలే పునరావృత్తం అవుతుంటాయి. దీనికి సంబంధించిన గొబ్బి పాటలను పరిశీలిద్దాం.

"గొబ్బి తట్టుదాము మనము గొబ్బి తట్టుదాము
గొబ్బి చుట్టు బాలికలు గుంపుగా కూడి
అందముగా ఆవు పేడతో ఐదు గొబ్బెమ్మలు చేసి
వందనము చేయుదము బాలికలందరు కూడి
గొబ్బి తట్టుదాము మనము గొబ్బి తట్టుదాము
గొబ్బి చుట్టు బాలికలు గుంపుగా కూడి
బంతిపూలు తెచ్చి మనము బహు వేడుక తోనూ
గొబ్బిని పూజించి గొబ్బి తట్టుదామూ
గొబ్బి తట్టుదాము మనము గొబ్బి తట్టుదాము
గొబ్బి చుట్టు బాలికలు గుంపుగా కూడి"

[పాడిన వారు : సబ్బె విజయలక్ష్మి ; వయస్సు : 29 సంవత్సరాలు గంపలగూడెం]

గొబ్బి జానపద స్త్రీలకు ఇష్టమైన నృత్యాత్మక కళ. గొబ్బి తట్టడానికి వయోభేదం లేదు. పై పాటలో అక్కపేటలో ఐదు గొబ్బెమ్మలు చేసి బాలికలందరూ వాటి చుట్టూ తిరుగుతూ పాడిన పాట. మరొక గొబ్బి పాటను గమనిద్దాం.

'గొబ్బి తల్లికి దండాలు
మా గొబ్బి లక్ష్మికి బోనాలు " 2 సార్లు
బంతి పూలల్లో బంగారు గొబ్బెమ్మ
గోగుపూలల్లో పగడాల గొబ్బెమ్మ
గన్నేరు పూలల్లో రతనాల గొబ్బెమ్మ
ముంగిట ముగ్గుల్లో ముత్యాల గొబ్బెమ్మ
గొబ్బి తల్లికి దండాలు
మా గొబ్బి లక్ష్మికి బోనాలు
వేకువ గొబ్బెమ్మ వెలుగూ నియ్యవే
సంజె గొబ్బెమ్మ సిరులా నియ్యవే
తల్లి గొబ్బెమ్మ తనయులా నియ్యవే
చిన్ని గొబ్బెమ్మ పాడి నియ్యవే

[పాడినవారు : దాసరి సుబ్బులక్ష్మి ; వయస్సు : 19 సంవత్సరాలు
సోమవరం, చట్రాయి మండలం]

గొబ్బెమ్మను తయారు చేసి బంతిపూలు, గోగుపూలు, గన్నేరు పువ్వులు చల్లుతారు. పై పాటలో బంతిపూలల్లో బంగారు గొబ్బెమ్మని, గన్నేరు పూలల్లో పగడాల గొబ్బెమ్మని, వేకువ గొబ్బెమ్మా వెలిగిమ్మని, సందె గొబ్బెమ్మా సిరులనియ్యమని, తల్లి గొబ్బెమ్మా తనయులనియ్యమని పాడుతూ ఆ గొబ్బి లక్ష్మిని సిరిసంపదలు కోరుకుంటున్నారు. దీనికి సంబంధించినదే మరొక పాటను గమనిద్దాం.

"ఆది మూలము గణపతి దేవుడే
పార్వతి తనయుడే వేడుక తీనా
గొబ్బియళ్లో గొబ్బియళ్లో గొబ్బియళ్లో
గొబ్బియళ్లో గొబ్బిగొబ్బున చెలియ
లందరు గొబ్బి పాటలు పాడరే
పార్వతి హృదయా పాహిమహేశ్వర
హరహర శంకర శివ మహాదేవుడు
గొబ్బియళ్లో గొబ్బియళ్లో గొబ్బియళ్లో

గొబ్బియల్లో గొబ్బు గొబ్బున చెలియ
నందరు గొబ్బి పాటలు పాడరే
ఎదురున చిలక వేణుగోపాలా
రాధా లోన మాధవ దేవకు
గొబ్బియల్లో గొబ్బియల్లో గొబ్బియల్లో
గొబ్బియల్లో గొబ్బు గొబ్బున చెలియ
నందరు గొబ్బి పాటలు పాడరే
పుడమి మీద వెలసిన తల్లి
శ్రీ తులసమ్మకు భక్తి తోనా
గొబ్బియల్లో గొబ్బియల్లో గొబ్బియల్లో
గొబ్బియల్లో గొబ్బు గొబ్బున చెలియ
నందరు గొబ్బి పాటలు పాడరే"

[పాడిన వారు: గరివిండ పల్లి మల్లేశ్వరి; వయస్సు: 23 సంవత్సరాలు
కేసర పల్లి, గన్నవరం మండలం]

పై పాటలో గొబ్బెమ్మను గణపతి దేవుడుగా, శివుడిగా, వేణు గోపాలుడుగా, తులసమ్మగా భావిస్తూ పాడిన గొబ్బి పాట ఇది.

మరొక గొబ్బి పాటను పరిశీలిద్దాం.

గొబ్బియల్లో సఖియా వినవే
చిన్ని కృష్ణుని సోదరి వినవే
కృష్ణుని చరితము గానరే
అష్టమి నాడు గోపుల లోనా
గోగణమును మేపుచూ కృష్ణుడు
మురళీ గానము చేసెనే
గొబ్బియల్లో సఖియా వినవే
చిన్ని కృష్ణుని సోదరి వినవే
కృష్ణుని చరితము గానరే
దరిద్రుడైన కుచేలునకు
దర్శన మొసగిన మాధవ దేవుడు
ఆయన కోర్కెలు తీర్చెనే
గొబ్బియల్లో సఖియా వినవే
చిన్ని కృష్ణుని సోదరి వినవే
కృష్ణుని చరితము గానరే
కోరిన సఖులని పొందాలని

పరిపాలించిన సమయామందు

భారత జననికి నిజము గాచెనె

యమునా తీరము వెన్నెల లోన

ఆటలాడుచు ముదముతో కృష్ణుడు

మురళి గానము చేసేనే

గొబ్బియల్లో సఖియా వినవే

చిన్ని కృష్ణుని సోదరి వినవే

కృష్ణుని చరితము గానరే'

[పాడినవారు : పొన్నం లక్ష్మీదేవి ; వయస్సు : 37 సంవత్సరాలు
మర్లపాలెం , చందర్లపాడు మండలం]

పై గొబ్బి పాట శ్రీ కృష్ణుని చరిత్ర తెలియ జేస్తూ పాడింది.

## కోలాట పాటలు

చిన్న చిన్న కోలలు చేత బట్టుకొని వలయాకారంగా నిలబడి ఆడిపాడే అద్భుతమైన జానపద కళ కోలాటం. కష్టపడి ఎప్పుడో ఇప్పుడో కొంత విశ్రాంతి లభిస్తే పండుగ పబ్బాల సందర్భంగా సంతోషంగా ఆడుతూ

- పాడుతూ గడుపుతుంటారు. ఇది చేతి కోలలతో ఆడే ఆట కాబట్టి దీన్ని 'కోలాటం' అంటారు. ఈ కోలాటాన్ని పాల్కురికి సోమనాథుడు 'కోలాట గాడియు'[1] గా పేర్కొన్నాడు.

జానపదులు వెన్నెల రాత్రుల్లో ఊరి మధ్యలో గాని, విశాల ప్రదేశంలో గాని కాళ్ళకు గజ్జెలు కట్టుకొని కోలలు చేత పట్టి తాళ లయాత్మకంగా పాటలు పాడుతూ నర్తన చేస్తుంటారు. ఈ కోలాటంలో వీరం, శృంగారం హాస్యం, మొదలైన రసాలు కలిసి వివిధ గతులు, ధృతులు, రాగ, తాళాల మార్పులతో కోలాటం సాగుతుంది.

కోలాటంలో సూత్రధారుడు లాంటి ఒక వ్యక్తి ఉంటాడు. కోలాటం చేసే వాళ్ళు జతలుగా లేక సరిసంఖ్యలో ఉండి వలయాకారంగా తిరుగుతూ నర్తన చేస్తారు. ఏ పాట పాడినా చివర 'శైయ్యక తద్దిమితా' అన్న పల్లవి తోనే నిలుపుతారు. దీనికి సంబంధించిన పాటలను గమనిద్దాం.

'పార్వతి నందన గణనాథా
దాసుల బ్రోవగ దిగిరావా 112 సార్లు

1. బసవపురాణం 1056-1057 పదం పాటలు.

ఆ... దాసుల బ్రోవగ దిగిరావా

మును ముందుగా నిను మొక్కెగదా నిను

బ్రోవుమయా మము పార్వతి తనయా

పార్వతి నందన గణనాథా

దాసుల బ్రోవగ దిగిరావా

గజముఖ వరద గణపతి దేవ

పని నెరవేర్పుము - విఘ్న వినాయకా

పార్వతి నందన గణనాథా

దాసుల బ్రోవగ దిగిరావా

మూషిక వాహన ముందుగ వత్తు

శివపార్వతులకు ప్రేమకుమారా

పార్వతి నందన గణనాథా

దాసుల బ్రోవగ దిగిరావా

జై శ్రీ మద్రమారమణ గోవిందో హరి

జై శ్రీరామ చంద్ర మూర్తికి

[పాడిన వారు : పైడిపాల సుబ్బారావు ; వయస్సు : 45 సంవత్సరాలు

బొట్ల ఆవాము, వయస్సు 25 సంవత్సరాలు, సోమవరం, చటార్లు -

మండలం

భక్తి, శృంగార హాస్యాది రసాలతో కాకుండా సామాజిక అంశాలతో కూడిన కోలాటం పాటలెన్నో ప్రచారంలో ఉన్నాయి. పై పాట విఘ్నేశ్వరుని ప్రార్థనతో ప్రారంభించ బడింది. దీనికి సంబంధించినదే మరొక పాటను గమనిద్దాం.

"గోపాల బాల కృష్ణా - గోవింద బాల కృష్ణా
గోవింద బాల కృష్ణా - గోపాల బాల కృష్ణా
నందకుమారా రారా - నవనీత చోర రారా
నవనీత చోర రారా - నవ మోహనాంగి రారా
నవ మోహనాంగి రారా - వేణీ విలోల రారా
వేణీ విలోల రారా - వెన్నెల దొంగ రారా
వెన్నెల దొంగ రారా - యశోద బాలా రారా
గోపాల బాల కృష్ణా - గోవింద బాల కృష్ణా
గోవింద బాల కృష్ణా - గోపాల బాల కృష్ణా"

[పాడిన వారు : పైటి పాల సుబ్బారావు ; వయస్సు : 45 సంవత్సరాలు
సోమవరం, చట్రాయి మండలం]

పై పాట శ్రీ కృష్ణుని యొక్క లీలలను-

వర్ణిస్తూ పాడిన కోలాటం పాట. ఈ పాటలో తమ కోలలకు గజ్జెలు పొదిగిన కోలలు చప్పుళ్ళు గజ్జెల చప్పుళ్ళు మేళవించడం వలన శ్రావ్యంగాను ఇంపుగాను ఉంటాయి. మరొక కోలాట పాటను పరిశీలిద్దాం.

దిగుదిగు నాగో... నాగన్న
దివ్వ సుందరి నాగో.. నాగన్న
ఇల్లలికి ముగ్గెట్టి.. నాగన్న
మల్లెలు విరజిమ్మి.. నాగన్న
మల్లెల వాసనకి ... నాగన్న
కోలాటమాడి బాల.. నాగన్న
దిగుదిగు నాగో _ నాగన్న
బాలలంతా కలిసి _ నాగన్న
బావి నీళ్ళ కెళితె .. నాగన్న
బావిలో ఉన్నావా ... నాగన్న
బాల నాగువై ... నాగన్న
పిల్లలంతా కలిసి ... నాగన్న
పుట్ట వేర బోతె .. నాగన్న

పుట్టలోని ఉన్నావ... నాగన్న

పిల్ల నాగువై ... నాగన్న

డిగు డిగు నాగో... నాగన్న

చిన్న సుందరి నాగో... నాగన్న

కోడె కాడు కలిసి ... నాగన్న

కొండ గట్టు వెళితె ... నాగన్న

అది కొండ ఇది కొండ ... నాగన్న

నట్టా నాగుల కొండ ... నాగన్న

కొండలోని ఉన్నావా ... నాగన్న

కోడె నాగువై నాగన్న

డిగు డిగు నాగో ... నాగన్న

చిన్న సుదరి నాగో... నాగన్న

మొగలి తోటన ... నాగన్న

నువ్వాడు చుంటేను ... నాగన్న

నీ యాట చూసితిమి ... నాగన్న

నీ పూజ చేసేము ... నాగన్న

నీ పాడు చుండోనూ... నాగన్న

నీ యాట చూసితిమి .. నాగన్న
నీ పూజ చేసేము ... నాగన్న
ముద్దు ముద్దు రేపల్లె .. నాగన్న
నా ముద్దు రేపల్లె .. నాగన్న
చిగు చిగు నాగో .. నాగన్న
చిన్న సుందరి నాగో .. నాగన్న
జై శ్రీ మద్రమారమణ గోవిందో హరి
జై శ్రీ రామ చంద్ర మూర్తికి
జై వీర హనుమానుకు '

[పాడిన వారు : కాసని సుబ్బారావు ; వయస్సు : 43 సంవత్సరాలు
రమణక్క పేట , ముసునూరు మండలం]

మన దేశంలో అతి ప్రాచీన కాలం నుంచి వస్తున్న సంప్రదాయాలలో నాగపూజ ప్రధానమైంది. పై పాట నాగులచవితి రోజున పాడుటయే కాకుండా కోలాటము చేసే వారు కూడా నాగరాజును పూజిస్తూ . ఆరాధిస్తూ, పాడుతూ చేతులలో ఉన్న కోలల చప్పుడులో అడుగు వేస్తుంటారు.

భక్తి, శృంగారం, హాస్యాది గేయాలే కాకుండా సామాజిక అంశాలను కూడిన కోలాట-పాటలెన్నో ప్రచారంలో ఉన్నాయి.

## భజన పాటలు:

భజన అంటే దేవుని భజనే. భజనలో భగవంతుడిని పలురకాలుగా సేవిస్తారు. వాటిలో ఆయన కీర్తిని గానం చేయడం ఒకటి. అందులోని ఇతివృత్తాన్ని బట్టి, ఆడే పద్ధతిని బట్టి, ధరించే ఆహార్యాదులను బట్టి అది వైవిధ్య భరితంగా కనిపిస్తుంది.

జానపదుల సమిష్టి నృత్యాలలో చిఱుతలకెంతో ప్రాధాన్యముంది. ఇది కేవలం పురుషుల ఆటనే. చిఱుతలు చేతుల్లో పట్టుకొనే పరికరాలు. రెండు చెక్కలు ఒక చేతిలో పట్టుకొని చేసే కదలికల కారణంగా వచ్చే చప్పుడు ఆటకూ, పాటకూ అనుగుణంగా ఉంటుంది. చెక్క మధ్య భాగంలో ఉండే ఇనుప రేకుల్నే 'చిఱుత' అంటారు. చిఱుత పై భాగంలోనూ క్రింద భాగంలోనూ తల రూపంలో చిన్న భాగాలుంటాయి. ఆ కారణంగా కూడా ఈ చెక్కలు చిఱుతలని-పిలవబడతాయి.

ప్రారంభంలో చెక్కభజనలో

ఇవి. రాయలసీమ ప్రాంతంలోని చెక్కభజన, కోస్తా జిల్లాలలోని పండరి భజన, తెలంగాణా జిల్లాలలోని రాం భజన మొదలైనవన్నీ చెక్కలతో చేసేవే. చెక్క భజనలో కేవలం కీర్తనలే ఉంటాయి. దాదాపు 15 వరకు చిఱుతల గ్రంథాల్ని అందించిన శ్రీ చర్వాల-భాగయ్య వాటిని చిఱుతల నాట్య ప్రబంధాలనే పిలిచారు.

దీనికి సంబంధించిన ఒక పాటను గమనిద్దాం.

'శ్రీ మద్రమా రమణ గోవిందో హరి
జై... శ్రీ రామ చంద్ర మూర్తికి
జై... సీతా మాతకు
జై... వీర హనుమానుకు.. జై... జై
మోహన శ్రీ నిలయా... దయామయా "3 సార్లు"
ప్రజలను బ్రోవ ... ప్రభు కృప నీవే "3 సార్లు"
ప్రణాను రంజిత ... పరమ దయాళ
పేదల బ్రోవగ ... పరమా దేవా
మోహన శ్రీ నిలయా ... దయామయా
జై శ్రీ మద్రమారమణ గోవిందో హరి

జై ... శ్రీరామ చంద్రమూర్తికి .. జై .. జై

జై ... సీతా మాతకు .. జై ... జై

జై ... వీర హనుమానుకు .. జై .. జై

[పాడిన వారు : పైటి పాల సుబ్బారావు, వయస్సు : 45 సంవత్సరాలు
సోమవరం, చాట్రాయి మండలం]

భగవంతుని స్తుతిస్తూ పాడుకొనే పాటలు భజన పాటలు. గ్రామాల్లోని ఆలయాల్లో రాత్రి పూట జానపదులు భజన కార్యక్రమాల్ని నిర్వహిస్తుంటారు. ఇవి ప్రబోధాత్మకంగా కూడ ఉంటాయి. పై పాటను గమనించినట్లైతే అన్ని చరణాల్లో ప్రారంభమిలాగే ఉన్నా ఇతివృత్తం మాత్రం పురాగాథలకు చెందిందే. ఈ భజన పాటల్లో ఎక్కువగా రామాయణ, భారత, భాగవత అంశాలకు సంబంధించిన పాటలే ఎక్కువగా ఉంటాయి. మరొక భజన పాటను పరిశీలిద్దాం.

'కాళింది మడుగు లోపల

వాడుగాని కృష్ణుడు

ఆడిగాని .. పాడిగాని

అల్లుడుగో... అటు సూర్యుడు
పొన్నగమున ... శిరమున
తన వంటి పాదమును విడిపి
ఏ రీతిగా తాండవ మాడుచున్నాడో
వాడుడుగో ... వాడుడుగో .. కృష్ణుడు
అడిగో ... వాడడిగో
అలనాడు ... ద్రౌపతి
సభలోన .. మొరపెట్టా
వలువ లొసంగి ... బాధ తీర్చిన
వాడుడుగో ... కృష్ణుడు
మున్నుగ చంద్రుని మొరపెట్టుకొనగా
చక్రమును పంపి భక్తులను రక్షించేటోడు
వాడుడుగో... వాడుడుగో ... కృష్ణుడు
నల్ల నల్లని వాడు – నామంబు కలవాడు "2 సార్లు"
స్మరణ చేసే భక్తులను .. తప్పక రక్షించేటోడు
వాడుడుగో .. వాడుడుగో – కృష్ణుడు

[పాడిన వారు : దార్ల చంద్రరావు ; ఈడుపుగల్లు , పెనమలూరు
మండలం; వయస్సు : 35 సంవత్సరాలు]

భజన చేయని వాళ్ళని అధిక్షేపించడం భజన చేయమని ప్రబోధించడం మొదలైన అంశాలన్నీ ఉన్న జానపద భజన పాట ఇది. జానపదుల స్వచ్ఛమైన మనస్సుకు, భక్తి తత్పరతకు పై గేయం చక్కని దర్పణం.

ఈ విధంగా వైవాహికాచార-వ్యవహారములే కాక వేడుకలు, విందు వినోదాలతో కూడిన ఈ వేడుక పాటలు మనసును రంజింప చేస్తాయి. కావుననే జానపదులు పెండ్లివేడుకల యందు ఉత్సాహంతో పాల్గొని ఆయా వేడుకలకు సంబంధించిన పాటలను పాడుచు పరిహాసములతో ఉల్లాసంగా కాలాన్ని గడుపుతారు.

# శ్రామిక గేయాలు

# శ్రామిక గేయాలు

నేను ఎం.ఫిల్ లో "కృష్ణా జిల్లా శ్రామిక గేయాలు" అనే సిద్ధాంత పరిశోధన గ్రంథాన్ని కేంద్రీయ విశ్వ విద్యాలయానికి సమర్పించటం జరిగింది. ఆ కారణం చేత ఈ అధ్యాయంలో శ్రామిక గేయాల గురించి క్లుప్తంగా వివరించటం జరిగింది.

## శ్రామిక గేయాల ఆవిర్భావం:

వ్యవసాయం మీద ఆధారపడి జీవించటానికి ముందు అంటే ఆదిమానవుడిగా ఆహారం నిమిత్తం అడవుల మీద ఆధార పడ్డాడు. ఈ అడవి మీద ఆధారపడ్డ మానవుడు వేటనే తన వృత్తిగా స్వీకరించినాడు. అదే ఆదిమానవుని పరిశ్రమ. అతనే పారిశ్రామికుడు. పరుగెత్తే మృగం, బాణం దెబ్బకు పడిపోయిన మృగం, వికృతంగా అరిచే మృగం, చనిపోయిన మృగం, సల సల కాగే మృగం మాంసం, తన శ్రమ ఫలాన్ని ఆనందంతో తినే మనిషి. ఇవన్నీ ఆలోచిస్తే ఏయే దశలో ఏయే ధ్వనులు రావడానికి ఆస్కారం ఉందో తెలుస్తుంది. ఆయా ధ్వనులు ఏయే అర్థాలకు సంకేతాలో అర్థం అవుతుంది. ఆ ధ్వనులు, ఆ సంకేతాలు లయాత్మకంగా ఉంటాయి. అర్థవంతంగా ఉంటాయి. అవే పాటలుగా పరిణమిస్తాయి. పాట యొక్క ప్రాథమిక దశ ఇది. ప్రధానంగా శ్రామిక గీతం

ప్రాథమిక దశయింది.

ఆ తరువాత మనిషి భూమి ఫలసాయం మీద ఆధారపడ్డాడు. ఆ ఫలసాయానికి పరిశ్రమ తప్పలేదు. శ్రమాపనోదం నిమిత్తం పాట పుట్టుక తప్పలేదు. వృత్తికారులైనా, కళకారులైనా పనివెంబడే పాటను పట్టు- -కొచ్చారు. ఆ పాట పాడేటప్పుడు పరిశ్రమ ఏదో విధంగా తేలిక ఉంటుంది. అందువల్ల ఇవి శ్రామిక గేయాలయ్యాయి.

ఆచార్య డా॥ బి. రామరాజు గారు వీనిని "శ్రామిక గేయాలని"[1] వ్యవహరించారు. డా॥ నాయని కృష్ణకుమారి గారు "శ్రామిక గేయాలని"[2] పేర్కొన్నారు. శ్రీ ఎల్లోరా గారు వీని నే పేరుతో పిలవక "పొలం పాటలు, శ్రామిక సారస్వతం, రోకలి పాటలుగా, పడవ పదాలుగా"[3] పిలిచారు.

మానవుడు తన జీవితావసరాల కోసం శ్రమించటం మొదలుపెట్టాడు. ఎవరైతే తన జీవనావసరాల కోసం శ్రమిస్తాడో అతడే శ్రామికుడు. అప్పుడే శ్రమ విలువ పెరిగి శ్రమ విభజన ప్రారంభమైంది. ఈ శ్రమ విభజన జరిగి వృత్తులుగా ఏర్పడటం మొదలైంది.

---

1. తెలుగు జానపద గేయ సాహిత్యం. బి. రామరాజు.
2. జానపద వాఙ్మయము. నాయని కృష్ణకుమారి.
3. మధుర కవితలు. ఎల్లోరా.


శ్రామిక గేయాలు
వ్యవసాయ సంబంధి గేయాలు
వృత్తి సంబంధి గేయాలు
పరిశ్రమల గేయాలు
బయట పాటలు
ఇంట్లో పాటలు
నాగేటి పాటలు
నాట్ల పాటలు
కలుపు పాటలు
కోతల పాటలు
బండి పాటలు
మంచె పాటలు
విసురురాయి పాటలు
దంపుడు పాటలు
నేత వృత్తి
గౌడ వృత్తి
ఎరుకలి
చాకలి
యానాది
మాల మాదిగ
స్తంభాల పాటలు
కంకర పాటలు
రోడ్ల పాటలు
బస్తాల పాటలు

వ్యవసాయ సంబంధి గేయాల్లో నాగలి, నాట్లు, కోత కలుపు, బండి, ఏతం, మోట, బంతి, మొదలైన పాటలెన్నో వస్తాయి. గృహ సంబంధమైన గేయాలలో దంపుడు పాటలు, విసురాయి పాటలు, కదురు పాటలు, కవ్వం పాటలు వస్తాయి. వృత్తి పరం జానపద సాహిత్యంలో ఒకప్పుడు భిక్షుకార్థంలో ప్రయోగించారు. ఈ నాటికి భిక్షుక గాయకులను వృత్తిగాయకులని కొందరు పిలుస్తారు. అయితే వృత్తి పరం వ్యవసాయవృత్తి నేతవృత్తి, గౌడవృత్తి అనే పదాలలో "పని" అనే అర్థంలో ప్రయోగింపబడుతుంది. పరిశ్రమ గీతాలుగా విభజించుకొన్న వాటిలో ఆధునిక కాలంలో విస్తరించిన ఫ్యాక్టరీల [చిన్నవి-పెద్దవి] సంస్థలలో అంతర్భాగంగ సాగుతున్నవన్నీ వస్తాయి. కరెంటు పాటలు కంకర పాటలు, స్తంభాల పాటలు, రోడ్ల పాటలు, బోజెల పాటలు మొదలైనవి. పరిశ్రమల గీతాల క్రిందకు చేరతాయి.

జానపద సాహిత్యంలో శ్రామిక గేయాలకొక విశిష్ట స్థానముంది. శ్రమను మరువడానికి రకరకాలైన పాటలు జానపదులు ఒక విధమైన ఉల్లాసం కోసం పాడుకొంటారు. శ్రమించేటప్పుడు పాడే పాటలన్నీ శ్రామిక గేయాలుగా చెప్పవచ్చు. ఈ శ్రామిక గేయాల ద్వారా శ్రామికుల అనేక జీవితంలోని ఒడుదుడుకులు, దారిద్ర్యం, జీవన విధానం, సాంఘిక పరిస్థితులు

మొదలైనవి తెలుస్తాయి. వ్యవసాయ సంబంధమైన శ్రామిక గేయాల గురించి తెలుసుకుందాం.

## వ్యవసాయ సంబంధమైన శ్రామిక గేయాలు

మన దేశంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూంటారు. పట్టణాల కంటె గ్రామాలు, ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువ భాగం గ్రామాల నుండే వస్తుంటాయి. గ్రామాలలోని ప్రజలు వ్యవసాయ సంబంధమైన పనులతో ఎక్కువ సమయం కేటాయిస్తూంటారు. గ్రామ ప్రజల నోళ్లల్లోనే శ్రామిక గేయాలు కాపురముంటాయి.

"వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారిని మూడు తరగతులుగా గోపు లింగారెడ్డి గారు విభజించారు"[1]. పెట్టుబడి దారులు, పెద్ద భూస్వాములు మొదటి తరగతికి చెందుతారు. భూమిలో ఎక్కువ భాగం వీరి ఆధీనంలోనే ఉంటుంది. వీరు వ్యవసాయానికి సంబంధించిన పనులు చేయరు. వీరు తమ దగ్గరున్న భూమిని కౌలుకు ఇవ్వటం కాని, భూమిని సాగుచేసుకోవటానికి పెట్టుబడి పెడుతూవుంటారు. రెండవ తరగతికి చెందినవారి దగ్గర తమ కుటుంబ అవసరాలకు మాత్రమే సరిపడా భూమి ఉంటుంది. ఆ భూమిని వీరు తమ కుటుంబ

1. తెలంగాణా శ్రామిక గేయాలు : గోపు లింగారెడ్డి : పేజి : 34

సభ్యులతో కాని లేదా పాలేర్లతో కాని సాగు చేస్తూవుంటారు. వీరిని మధ్య తరగతికి చెందిన రైతులుగా భావిస్తారు. వీరు ఎక్కువగా శ్రామిక గేయాలు పాడరు.

మూడవ తరగతికి చెందిన వారు వ్యవసాయ కూలీలు. వీరు భూస్వాముల దగ్గర, మధ్య తరగతి రైతుల దగ్గర పాలేర్లు లేక జీతగాళ్ళుగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తారు. ఈ తరగతికి చెందిన స్త్రీలు కూడ కూలి పనిచేస్తారు. వీరు ఎక్కువగా కష్టపడి పనిచేస్తూ ఉంటారు. కాబట్టి తమ శ్రమను మర్చిపోవటానికి పాటలు పాడుతుంటారు. పనిచేస్తూ పాడే పాటలన్నీ శ్రామిక గేయాలే.

మొదటి పంటలు సంక్రాంతి నాటికి ఇంటికి వస్తాయి. అప్పటి నుంచి ఉగాది వరకు పొలాలు బీడుగా ఉంటాయి. రైతులు సహజంగా ఉగాది నుండి వ్యవసాయం పనులు ప్రారంభిస్తారు. అప్పటి నుండి పొలాలు బీడుగా ఉన్నందున ఆ భూమిలో పెరిగిన ముళ్ళపొదలను, గడ్డిదుబ్బులను నరికి, చేలల్లోకి ఎరువు తోలుతారు. ఈ ఎరువును చేలలో కుప్పలుగా పోసి గుంటుకల సహాయంతో భూమిని చదును చేసి తొలకరి వర్షం కోసం ఎదురుచూస్తారు. సాధారణంగా వర్షాలు రోహిణి, మృగశిర కార్తెలతో తొలకరి ప్రారంభమవుతుంది. వర్షానికి ముందుగానే విత్తనాల్ని సిద్ధం

చేసుకొంటారు. వర్షాలు పడిన తర్వాత రైతులు నాగళ్లతో పొలం దున్నటం మొదలు పెడతారు. నాగలి దున్నేటప్పుడు తాము పడుతున్న శ్రమను మర్చిపోవటానికి పాటలు పాడతారు. ఇవి నాగేటి పాటలు, నాట్లు పాటలు.

## A. నాగేటి పాటలు:

కొంతమంది రైతులు రెండు మూడు నాగళ్ళు కడతారు. ఎన్ని నాగళ్ళు ఎక్కువగా కడితే వారంత పెద్ద రైతులుగా భావిస్తారు. నాగలితో దుక్కి దున్నటం లేదా తొలకరి జల్లుతోనే ప్రారంభమౌతుంది. పొలం దున్నుతూ పాడిన పాటను గమనిద్దాం.

" దుక్కిలు దున్నేరే జావ
దుక్కిలు దున్నేరే జావ
రేపే రెన్నెళ్ళ కింద
మాపే మావిళ్ళ కింద
పగటే పర్వాం కింద
రాత్రి విరజాజిల్లరా
రాజోల జొన్నల్లరా
వారు మంచిన కన్నె పిల్లలు
దుక్కిలు దున్నేరే || దుక్కిలు ||
విత్తులు నాటేరే జావ

విత్తుల నాటారే
కోసే కొన్నెళ్ళ కింద
మాసే మావిళ్ళ కింద
పగటే పత్నాల కింద
రాత్రి విరజాజెల్లర
రాజాల జొన్నెల్లరా
కొరుమంచిన కన్నెపిల్లలు
విత్తుల నాటారే జావ
విత్తుల నాటారే జాక ॥ముక్తాయి॥

తీగల పాతారే జావ
తీగల పాతారే
కోసే కొన్నెళ్ళ కింద
మాసే మావిళ్ళ కింద
పగటే పత్నాల కింద
రాత్రి విరజాజెల్లరా
రాజాల జొన్నెల్లరా
కొరు మంచిన కన్నెపిల్లలు
తీగల పాతారే జావ

తొగలు పాలకే జాన ||రుశేలు||

పూతలు పూసేరే జాన
పూతలు పూసేరే
రేపే రెన్నెళ్ళ కింద
మాపే మావిళ్ళ కింద
పగలే పచ్చల కింద
రాత్రి విరజాజిల్లరా
రాతిరి జొన్నల్లరా
కాయమంచిన కన్నెపిల్లలు
పూతలు పూసేరే జాన
పూతలు పూసేరే ||రుశేలు||

కాయలు కాసేరే జాన
కాయలు కాసారే
రేపే రెన్నెళ్ళ కింద
మాపే మావిళ్ళ కింద
పగలే పచ్చల కింద
రాత్రి విరజాజిల్లరా

రాజాలి జొన్నల్లారా
కాయమంచిన కన్నెపిల్లల
కాయల కాసారే జొన
కాయల కాసారే ॥ దుకిలు॥

[పాడినవారు: పేరు: అరిపిరి చిట్టిబాబు వయస్సు: 30 సం॥
గన్నవరం]

పై పాటలో రెండు నెలల క్రింద పగల కన్నె-
-పిల్లల పాటలో దుకిలు ఉన్నారు. దుకిలు ఉన్న తరువాత
విత్తనాలు నాటారు. ఈ నాటిన విత్తనాలు తీగలుగా పాకాయి.
ఈ తీగల నుండి పూత వచ్చింది. పూత కాయగా మారింతనే
సంతోషములో పాడిన పాట.

దుకి సంబంధించినదే మరొక పాటను పరిశీలిద్దాం.

" ఎద్దంటె ఎద్దు కాదు ఓరినాను నీకు
ఏరు దాపరించు వాడి ఓరినాను ॥2 సార్లు॥
మైలవరం సంతలోన ఓరన్నలా నాకు
మాయచేసి అమ్మినారు ఓరన్నలా ॥ఎద్దంటె॥

తేయింబగల ఉన్నదంటె ఓరన్నలా నీకు
తేరి చెప్పెదారికతేదా ఓరన్నలా — "2 సార్లు"

చేను చేను తిరిగినాను ఓరిమామ నేను
చెనగ కంప తెచ్చినాను ఓరిమామ ॥ఎద్దంటే॥

కంకిపాడు సంతలోన ఓరిమామ నేను
కాణీకి కొన్నారా ఓరిమామ
నువ్వు కాణీకి కొన్నారా ఓరిమామ
నువ్వు కాణీకి కొన్నరారా ఓరిమామా.

[పాడినవారు: కొలకలూరి బసవమ్మ వయస్సు: 40 సం॥
మైలవరం ]

ఎద్దులను, దున్నపోతులను నాగలి కట్టి పొలం దున్నటానికి ఉపయోగిస్తుంటారు. ఎవరూ కొనని ఎద్దును మైలవరం సంతలో కొన్నాననీ, మామగారు వారి కోడలికి తెలియచేస్తున్నాడు. ఈ ఎద్దు సరిగా పనిచేయటం లేదని తిన్ని కంకిపాడు సంతలో "కాణీ"కి కొన్నరమ్మని కోడలు మామగారికి సలహా ఇవ్వటం అనే భావం పై పాటలో వ్యక్తం-వౌతుంది.

మరొక పాటను గమనిద్దాం.

"కొన్నా దున్నపోతన్నా జున్ను కొన్ని పాలేవో లేదన్నా

అన్నా దున్నపోతన్నా జున్ని కాన్నా పాలకు లేదన్నా
సలుగురు నాలుగు పాళ్ళ వేసి
దున్నని కాన్నాలో రన్నా ||అన్నా||

మూడు జానల నాగలి కట్టితే
ముందుకు లాగిందా దున్న ||అన్నా||

నాలుగు జానల నాగలి కట్టితే
నాలికె తెరచిందా దున్న ||అన్నా||

దబేల్ డబేల్ మని దెబ్బకొట్టితే
దెబ్బకు లాగిందా దున్న ||అన్నా||

ఎహే ఎహేయని అదలించితే
ఏటికి లాగిందా దున్న ||అన్నాదున్నా||

[పాడినవారు: బండెల దేవరాయుడు వయస్సు: 47 సం॥లు
మాశికేడు]

ఎద్దులను, దున్నపోతులను నాగలి కట్టి
పొలం దున్నటానికి ఉపయోగిస్తారు. ఎవరూ కానని

దున్నపోతుని నలుగురు కలిసి నాలుగు పాలికలు వేసి కొన్నారు. ఈ నలుగురు అన్నదమ్ములై ఉంటారు. సహజంగా రెండు దున్న-పోతులతో నాగలి కడతారు. అయితే ఇంతకు ముందు వారి దగ్గర ఒక దున్నపోతు ఉండి ఉంటుంది. రెండవ దానికి ఎవరూ కొనరని ఈ దున్నపోతును కొన్నారు. ఈ కొన్న దున్నపోతును నాగలి కట్టి మూడు జానల దున్న సరికి ముందుకు లాగింది. నాలుగు జానల వరకు దున్న నాలిక తెరిచింది. రైతుల దగ్గర నాగలి దున్నేటప్పుడు ఎద్దులను అదిలించటానికి "ముల్లుగర్ర" ఉంటుంది. ఈ ముల్లు కర్రతో ఎద్దులను అదిలించటం వల్ల కర్రకున్న ముల్లు గుచ్చుకొని ఎద్దుల నాగలిని ముందుకు చురుగ్గా లాగుతుంటాయి. ఈ కర్రతోనే దబేల్ మని ఒక దెబ్బ కొట్టగానే చేను గట్టును లాగింది. చేను గట్టుకు లాగిన దున్నను అదిలించటం వల్ల నీళ్ళ కోసం ఏటవైపుకు లాగింది అనే భావం పై పాటలో వ్యక్తమవుతుంది.

కృష్ణాజిల్లాలో కృష్ణానది ప్రవహించటం వల్ల పంట పొలాలకు పుష్కలంగా నీరు లభ్యమవుతుంది. ఈ కారణం చేత ఇక్కడ నీటి కొరత ఉండదు. ఏతం, మోట ద్వారా నీరు తోడి పొలాలకు పారించవలసిన అవసరం ఉండదు. అందువలన ఏతం, మోట పాటలు అంతగా ప్రచారంలో లేవు.

## B. నాట్ల పాటలు :

తొలకరి వర్షం కురిసిన తర్వాత రైతులు పొలం దున్ని, చేనుకు ఒక మూలన వరి విత్తనాల చల్లుతారు. ఈ విత్తనాలు చల్లిన ప్రదేశం వరకు చతురస్రాకారంగా గాని దీర్ఘచతురస్రాకారంగా గాని గట్టు పెడతారు. ఈ చల్లిన విత్తనాలు నెలరోజులకు పెరిగి నారుగా మారుతుంది. దానికి "నారుమడి" అంటారు. నాట్లు వేయుటకు ముందుగా రైతులు నారుమడిని సిద్ధం చేసుకొంటారు. చేనుకు నిండుగా నీరుపెట్టి దమ్ము చేస్తారు. చేనును దమ్ము చేయుటం వల్ల నాటు వేయటానికి మెత్తగా ఉంటుంది. నారును పీకి కట్టలు కట్టి దమ్ము చేసిన చేలోకి చేరవేస్తారు. ఈ విధంగా చేలోకి చేరవేసిన నారును గుబులు గుబులుగా తీసికొని స్త్రీలు నాటు వేసుకొంటూ ఒకే వరుసలో ముందుకు జరుగుతూ పాటలు పాడుతూవుంటారు. పాటలు పాడుకుంటూ నాటు వేయుటం వల్ల తమ అలసటను మర్చిపోతుంటారు. పనులు ముందుకు సాగుతూ ఉంటాయి. నాట్లు వేసేటప్పుడు పాడే పాటల్ని పెద్దగా ఏదో ఒక కథను ఆధారం చేసికొని ఉంటాయి. ఒక స్త్రీ గొంతెత్తి ఒక చరణం పాడగా మిగిలిన వారు దానిని అందుకొంటూ పాడతారు.

నాట్ల పాటలలో ఉయ్యాలో, రవణ అంటాన,

చందమామయ్యా, నాగమల్లె దాటిలో మొ॥ పదాల తీరుగా జోల పదాలుగా వస్తుంటాయి. ఈ విధంగా నాట్లు వేస్తు పాడే పాటను గమనిద్దాం.

4 ఊరికి ఉత్తరాన వెన్నెల
ఉంగరాల బావులె వెన్నెల
ఉంగరాల బావికి 〃
నీళ్ళకు నే వెళితే 〃
కప్పవచ్చి పెట్టెట 〃
మరిది మారకండ్యా 〃
కేనొచ్చి జామాయె వెన్నెల
కడవ తెస్తె ఎత్తు 〃
కడవ ఎత్తేమంటె 〃
గాజుల చేపట్టె 〃
రేకల మంజోయా 〃
పిళ్ళ[1] కిచ్చె నారు 〃
గాజుల మంచము 〃
గళ్ళన వాళ్ళింట 〃
దండేన దుమాలు 〃
కట్టు గట్టు అమృతో 〃

దంచెల్లిన రాముడు ఎన్నెల

ఎళ్ళ కొబ్బ నాడు ॥

ఎవరమ్మ ఇంట్లోను ॥

ఎవరమ్మ ఇంట్లోను ॥

ఏమంటరో కారుకా ॥

నేనే ఉంటాను ॥

నీ నాయి ఉంటగా ॥

మీ కోటకేడే ॥

తెలవారంగ చెప్పాని ॥

పండియన్ని కయోన ॥

ఏమి టకే మాటే ॥

ఎందుకు పండిన్నావు ॥

రెప్పుడు శ్రీ బాల ॥

భర్తకు చెప్పసాగె ॥

ఆ రెడ్డి ఉత్తరాన ॥

ఉంగరాల బావో ॥

ఉంగరాల బావికి ॥

నీళ్ళకు నేనెళితే ॥

కష్టమ్ము టెల్లేదం ॥

మరిడి మారకంమ్మో వెన్నెల

నేనొచ్చి జామాయె ,,

కడవ కాస్త ఎత్తు ,,

కడవ ఎత్తు మాటె ,,

గాజుల చే పట్టె ,,

పాపము పాపమురా ,,

పాపకారి మరిడా ,,

పాపము మనవెళ్ళ ,,

పనస తోట లోపలనా ,,

దోషము దోషము రా ,,

దోషకారి మరిడా ,,

1. ఇల్లి

[పాడినవారు: బంద్రపల్లి జీవమ్మ వయస్సు: 45 సం॥
పోలవరప్పాడు, ఆగిరిపల్లి మండలం]

పై పాటను పరిశీలించి నట్లయితే ఒక వెన్నెల ఊరికి ఉత్తరాన ఉంగరాల బావి దగ్గరకు నీళ్ళకు వెళుతూంది. నీళ్ళతో కడవ నింపుకొని ఎవరైనా కడవ ఎత్తు-తారేమోనని చూస్తుఉండగా ఇంతలోనే కళ్ళముందు వాళ్ళ మరిడి మారకంమ్మ వెళ్ళటం చూస్తుంది. ఆమె ఏమని

పిలచి కేడక ఎత్తమని చెప్పింది. అయితే తను కేడక ఎత్తలేక గాజులు పట్టుకొంటాను (చెయ్యి). ఆమె ఇంటికొచ్చి తలకు గుడ్డ కట్టుకొని పడుకుని ఉంటగా దండెల్లిన రాముడు [భర్త] తిరిగొచ్చి ఎందుకు పడుకున్నావని ఆమెను అడుగుతాడు. అప్పుడు ఆమె జరిగిన సంగతిని వివరంగా భర్తకు తెలియజేస్తుంది.

నాట్లపాటకు సంబంధించినదే మరొక పాటను గమనిద్దాం:

" శ్రీరామా రామా — రామ చంద్రా
ఊరికి ఉత్తరాన ఊరెళ్ళ మర్రి — శ్రీరామారామ చంద్రా
ఊరెళ్ళ మర్రి కింద కోనల్లపుట్ట — శ్రీరామారామ చంద్రా
కోనల్ల పుట్టలో కోడెనాగన్న "
గూడు చేసి పెట్టె గూటెడె గుడ్లు "
మల్లొన్ని పెట్టెనే మూటెడు గుడ్లు "
చేలోని పెట్టెనే చాటెడు గుడ్లు "
మేఘాల చాటుకే మొంట్ల బోయొచ్చెనాగు "
గొల్లకాడ బుడ్డలు ఎందరుంటరునే "
పిసికి[1] గుడ్లని పిగల బాదిచాడె "
కాకి గుడ్లని తేమల బాదిచాడె "
మేసేటం నాగన్న మెడకెత్తి చూసె "

గంపంత పరిగెతో గాంధ్రించుకొంటూ - వైరామారామ చంద

చేటంత పరిగెతో చెల్లపుకూంటూ ''

ఉరికొచ్చి బుర్రోళ్ళు ఉక్కంక పుంట ''

లేరిమినె బుర్రోళ్ళు లేరిపోంకకుంటా ''

సూర్యన్ని చంద్రన్ని రచ్చ చేయంగ ''

రచ్చ బర్య బాటు దాగె బుర్రోడు ''

దాసెయ్యా సూరయ్యా దాసెయ్య వయ్యా ''

దాసెయ్యా మేమంతా దాసుకారులమా ''

పటరాయ్యా చంద్రయ్యా పటరాయడయ్యా ''

పటరాయ్యా మేమంతా పాపకారులమో ''

బుర్రోడు చేసిన నేరముమిటో ''

ఏదాడి కొకసారి చంద్రగేణంబు[2] ''

చంద్రగాణము నాకు కాటంకవయ్యా ''

ఏడాది కొకసారి సూర్యగాణంబు[3] ''

సూర్యగాణము నాకు కాటంకవయ్యా ''

1. పిచ్చుక 2. చంద్రగ్రహణము 3. సూర్యగ్రహణము.

[పాడినవారు: నిదమర్తి వరమ్మ వయస్సు : 43 సం॥ లు
ఆమూరు; గన్నవరం మండలం]

అంటూ ఒకరు పరమేత్తి పాటగా ముగిస్తా రు

అందుకుని ఆ చరణాన్ని పాడుతుంటారు. ఊడల కల మర్రిచెట్టు కింద పుట్టవుందని ఆ పుట్టలో కోడెనాగు ఉన్నదని, ఆ కోడెనాగు గూడు చేసి గూటికి గుడ్లు మడిలో మడికి గుడ్లు, చేలో చేటికి గుడ్లు పెట్టి మేఘాల చాటున మేత కెళ్ళింది. ఆ సమయంలో గొల్ల కాసే బుడ్డోడు ఆ గుడ్లను చూసి పిచ్చి గుడ్లనుకొని పిడల బొంగరాడు. గుడ్లను పగలగొట్టె సమయంలో నాగుపాము చూసి గుండంత పడగలో గాండ్రించుకొంటూ, చేటంత పడగలో చెల్లుడు కూటూ బుడ్డోళ్ళ తరుము కొంటూ వచ్చుచుండే సమయంలో సూర్యుడు చంద్రుడు ఒప్పుకొనుగా వారిలో బుడ్డోళ్ళ పడ దాయప్పు మంటుంది. నాగుపాము. ఒప్పుడు వారు సం॥ రమునకు ఒకసారి చంద్రగ్రహణం, సూర్యగ్రహణము వస్తుంది, ఆ సమయంలో ఆ బుడ్డోళ్ళ కాటు వెయ్యమని సలహా ఇస్తారు. ఆ విధంగా పై పాటను పాడుకుంటూ నాట్లు వేస్తారు. దీనికి సంబంధించినదే మరొక పాటను గమనిద్దాం.

" ఓ రామ రామో రఘు రామ రామో
ఓ రామ రామో రఘు రామ రామో
గొల్లవారి ఓగు కాడలవాగు — ఓ రామరామో

ఒంటి పేరు నాయింటి పేరు — ఓ రామ రామా

ఒంటి పేరు నాగుల వారు — ,,

ఒక్కనాటి అగ కోడలమ్మ — ,,

అగ కోడలమ్మ రంగమ్మ బాల ,,

పట్టు చీర రంగమ్మ బాల ,,

బొంత చేతికో బాలుండు యుండా ,,

బొక్కల చేక రంగమ్మ బాల ,,

చేయి ఒంటి బాలుందు యుండా ,,

ఒకనాటి ఒకెల మంద ,,

అప్పటమ్మ రంగమ్మ బాల ,,

సీతాలకే అనునత కేకో ,,

నామలాకి అనాపద్యతిమో ,,

మెట్టుమండి రంగమ్మ బాల ,,

ఎందుకైనా సంతాన బాలుకో ,,

కలగనేరు అగ చెల్లికేకో ,,

అప్పటమ్మ రంగమ్మ బాల ,,

నాల్గవాటి కోడలమ్మ ,,

నాకనారు వారాట పడవా ,,

అప్పటమ్మ రంగమ్మ బాల ,,

కుడితప్పి కన్నీరులమ్మ - ఓ రామా రామా
కుంబవర్ష్మ తాగరుత్తుంగా "
ఎడమ తప్పి కన్నీరులమ్మ "
వేరులత్మా తీవాసూగా "
పక్ష్మి, పక్ష్మి రమాతిల్ల యేమో "
పడికిద్దర తోబాండ్లు తుంగా "
పెద్ద తారుపాలి పెర వంకవేగా "
చిన్ని తారుపాలి చిన వంకపేగా "
ఏరుదాటి మని ఏరుదాటి "
ఎక్కిలకెల్ల మాలిళ్ళ దాటా "
సబున[1] మంటు తానాప్పునాల "
ఓరమన్న మాకే రంగన్న బాల "
ముత్యైనా నాగుళ్ళకన్న "
పెరు వన్న కుంకాల తోడి "
కాకనోరు వారెడ పచ్చవగా "
ఓ సారి మాకే రంగన్న బాలా "
ముత్యైనా నాగుళ్ళ కాత్రి "
పెద్ద తారపాలి పెర వంకవేగా "
నూటవెయిల రాగ పసుపు తోటి "

పెరుకన్నా కుంకాల బొటూ – ఓ రామా రామా
పొందువెన్న ఓగా పసుపుపంతన్న "
బామరాకే నా ఎదుటకే రా "
కేపుబాల నాకు పుట్టుకేనా "
పేరువైనా మరి ఏటబాల "
పుట్టుతేనం రంగమ్మ బాలా "
మొగబాల నీకు పుట్టించితేనా "
మొగమాను కొట్టించి నానా "
గజ స్తంభాలు ఎకించు బాలా "
పోపులంకా తా నిప్పులంకా "
చెల్లుమని ఆ కొట్టించినానా "
ఎల్లిపోంబో ఓగా సామి[2] వారు "
చెరకి పోయె రంగమ్మ బాలా "
ఓరబాల మనసు కలికితేనా "
ఎల్లిపోనా రంగమ్మ బాలా "
ఓపుడమ్మా రంగమ్మ ఎల్లా "
ఓరచ్చులల్లి మరి రాయలలమా "
ఎల్లి ఎల్లి ఓగా ఎల్లి రాకా "
గండభేరుండ ఓగా పచ్చులమా[3] "

పచ్చలవన్నె యేగ పచ్చలవన్నె - ఓ రామా రామా
పెట్టె నిండా యేగ పిల్లలుండా ''
మేతలకూ తానెళ్ళి పోయె ''
చూసినాడు రంగన్న బావ ''
పై యొంత మఱి పారజూసె ''
పోతానంటా సిరిసాము రాజా ''
ఎక్కటెంత యేగ పచ్చలెంత ''
తొయ్యారెంత యేగ పిల్లలెంతా ''
పోతానంటా సిరిసాము రాజా ''
ఎక్కినాడు వాకింట మీదా ''
పిల్లలని తొక్కిసినాడు ''
యప్పటేమన్న రంగన్న బావ ''
ఎగమారి తానెత్తె నాడు ''
దిగమారి తాదించినాడు ''
మద్దుగారే రంగన్న బావ ''

1. స్వర్ణము 2. స్వామి 3. పక్షుల.

(పాడినవారు: కొటమాలి నర్సమ్మ, కేసరపల్లి గ్రామము
గన్నవరం మండలం)

గృహ జీవనంలో స్త్రీకి పురుషుని కంటె ఎక్కువ ప్రాధాన్యత ఉన్నది. పై పాటలో రంగమ్మబాల కాకాని వారి ఆడపడుచు మరియు కొల్లవారి కోడలు. రంగమ్మ బాలకు సంతానం లేనందున ఆమె చాలా బాధపడుచుండగా వెంకటేశ్వర స్వామి ఆమెకు స్వప్నమందు కనిపించి, పసుపు కుంకాలతో తనకొరకు గుడికి రమ్మని చెప్పుతాడు. అప్పుడు రంగమ్మబాల వెళుతుండగా మధ్యలో గండభేరుండ పక్షుల పిల్లలు కనిపించినాయి. ఆ పక్షి పిల్లలను చూసి రంగమ్మబాల ప్రాణనాథునితో తీసి ఇవ్వమని అడిగింది. ప్రాణనాథుడు ఇంటిమీది కెక్కి ఆ పక్షి పిల్లలను తీసి ఇవ్వగా వాటిని చూసి రంగమ్మబాల ముద్దులాడింది. దీని బట్టి పిల్లలు లేని తల్లి సంతానం కొరకు ఎంత తపన చెందుతుందో అర్థమవుతుంది.

నాట్లు వేసేటప్పుడు పొద్దున్నుంచి సాయంకాలము వరకు విశ్రాంతి లేకుండా పొలంలో వంచిన నడుం ఎత్తకుండా ఆడ కూలీలు నాట్లు వేస్తారు. శ్రమను మరచి వేగంగా పని జరగడానికి పై పాటలు పాడుకుంటారు.

## మిరప, పొగాకు నాట్లపాటలు:

మిరప, పొగాకు మెట్ట పంటలు. మిరప మరియు పొగాకు మొక్కలను కూడ మొదట మడులుగా

కట్టి నారును పోస్తారు. పొగాకు నారుకు ఎక్కువగా నీరు అవసరం ఉంటుంది. ఈ మిరప, పొగాకు నాట్లు వేసేటప్పుడు స్త్రీ, పురుషులు ఇద్దరూ ఉంటారు. పురుషులు పాళ్లో మొక్క నాటటానికి అనువుగా నీరు పోస్తుంటే స్త్రీలు నీరు పోసిన చోట మొక్కలు నాటుతూ వుంటారు. స్త్రీ పురుషులు జంటల జంటలుగా కలసి ఈ నాట్లు వేస్తుంటారు. మిరప, పొగాకు నాట్లు కృష్ణాజిల్లాలో ఎక్కువగా కనిపిస్తు ఉంటాయి. మిరప పొగాకు నాట్లకు సంబంధించిన కొన్ని పాటలను గమనిద్దాం.

" గొల్లపల్లి గొల్లోడు మొక్కేసినాడు మల్లెలమ్మో
వెన్నమ్మో కారమ్మో విరజాజి మరుమల్లె మొగ్గలమ్మో

మొక్కలకు ముంతెడు నీళ్ళు పోసినాడు మల్లెలమ్మో
వెన్నమ్మో కారమ్మో విరజాజి మరుమల్లె మొగ్గలమ్మో

నీరు బోసిన మొక్క ఒయ్యనను కొచ్చింది మల్లెలమ్మో
వెన్నమ్మో కారమ్మో విరజాజి మరుమల్లె మొగ్గలమ్మో

కాయ కాసిన చెట్టు పండు పండింది మల్లెలమ్మో
వెన్నమ్మో, కారమ్మో విరజాజి మరుమల్లె మొగ్గలమ్మో

పండిన పండు చినరాముల కిచ్చాము మల్లెలమ్మో
రేపనమ్మో కాదమ్మో విరజాజి మరుమల్లె మొగ్గలమ్మో

[పాడిన వారు: వెలటూరుపుగడ సుందరరావు వయస్సు 52 సం॥లు
వెల్లిపాడు ఉంగుటూరు మండలం]

పై పాట పొగాకు, మిరప పాదులు చేస్తూ మొక్కల్ని నాటుతూ పాడే పాట. గొల్లపల్లి గొల్లలు మొక్క పెట్టి ముంతెడు నీళ్ళు పోయడం ద్వారా ఆ మొక్క పెరిగి కాపు కాచ్చింది కాయ కాసింది. కాసిన కాయ పండగా మారిన తరువాత చినరాములకి ఇచ్చారు.

దీనికి సంబంధించినదే మరొక పాటను పరిశీలిద్దాం.

" నిరుడూ ఈ రోజుల్లో పొగాకు ఏశావంట్రా
పొగాకు ఏశావంట్రా లోటేమో ఎత్తేవంట్రా
రెబ్బో దారగారు.. తెలుసుదారగారు.. చనిపోయినారా
నీముండ నవాబు బిడ్డ చాలా దుఃఖపొవ్వయింది
చాలా దుఃఖపొవ్వయింది ఏమిచెప్పి వెళ్ళేవయ్యో
రెబ్బో దారగారు.. తెలుసుదారగారు.. చనిపోయినారా
నిరుడు ఈ రోజుల్లో మిరపతోట ఏశావయ్యో
మిరపతోట ఏశావయ్యో లోటేమో ఎత్తేవయ్యో
రెబ్బో దారగారు ... తెలుసుదారగారు .. చనిపోయినారు.

నిరుడు ఈ రోజుల్లో చెరకు తోట ఏశావయ్యో
చెరకు తోట ఏశావయ్యో లోటేమొ ఎత్తావయ్యో
అయ్యో బావగారు.. తెలుసు బావగారు.. చనిపోయినారా.
నీ ముందే నవాబు బిడ్డ చాలా దుఃఖపోవుతుంది
చాలా దుఃఖపోవుతుంది ఏమి చెప్పి వెళ్ళావయ్యో
అయ్యో బావగారు.. తెలుసు బావగారు.. చనిపోయినారా.
నిరుడు ఈ రోజుల్లో అరటి తోట ఏశావయ్యో
అరటి తోట ఏశావయ్యో లోటేమొ ఎత్తావయ్యో
అయ్యో బావగారు.. తెలుసు బావగారు.. చనిపోయినారా
నీ ముందే నవాబు బిడ్డ చాలా దుఃఖపోవుతుంది
చాలా దుఃఖపోవుతుంది ఏమి చెప్పి వెళ్ళావయ్యో.

[పాడినవారు: సవారగూడెప్ప మరియమ్మ వయస్సు: 24సం॥ లక్ష్మీపాడు]

పై పాటను గమనించినట్లయితే భూస్వాములకు పల్లెలలో అక్రమ సంబంధాలుంటాయని, అదే విధంగా తెలుసు బావగారికి కూడా అక్రమ సంబంధం ఉండేదని అతను చనిపోయిన తరువాత ఆమె బాధపడుతుందని తెలుస్తుంది. పోయిన సంవత్సరం మిరప తోట, పొగతోట, చెరకు తోట అరటితోట వేసి లోటు ఎత్తాడని పాడుకుంటూ నాట్లు వేస్తారు.

మరొక పాటను పరిశీలిద్దాం

"ఓ యత్త గున్నాలింపుల్లా.. రెండెళ్ళ సందున చిక్కుళ్ళను ఏద్దామత్తో
" చిక్కుళ్ళన్ని ఏసి మనం చిల్లమన్న చేద్దామత్తో
ఓ యత్త గున్నాలింపుల్లా.. రెండెళ్ళ సందున పత్తన్న పెడదామత్తో
" పత్తన్న ఏసి మనం పట్టాలన్న కొందామత్తో
" రెండెళ్ళ సందున బీరలన్న పెడదామత్తో
" బీరలన్న ఏసి మనం బెండెలన్న కొందామత్తో
" రెండెళ్ళ సందున కాకరలన్న ఏద్దామత్తో
" కాకరలన్న ఏసి మనం కడియాలన్న కొందామత్తో

[పాడినవారు: కాటం కిష్టమ్మ, వయస్సు : 28 సం||లు
తోటరావులపాడు. చందర్లపాడు మండలం].

ఈ విధంగా సాగుతుంటుంది పాట. రెండెళ్ళ సందున చిక్కుళ్ళ, ప్రత్తి, బీర, కాకర వేసి వచ్చిన డబ్బుతో పట్టాలు, బెండెల, కడియాలు, కొండమణి వారు కొంటు వుంటారు.

## కలుపు పాటలు:

నాట్లయిన కొన్ని రోజులకు వరి మధ్యలో తుంగ మరియు ఇతర పిచ్చిమొక్కలు పెరుగుతుంటాయి. ఈ కలుపుమొక్కలను ఏరి వేయక పోయినట్లయితే వరి పెరుగుదలకు నష్టం కలుగుతుంది. అందువల్ల వరి మొక్కలనుండి కలుపు మొక్కలను ఏరి గట్లపై పడేస్తుంటారు.

కుచ్చు తీసేటప్పుడు కూడ పాటలు పాడతారు. సాధారణంగా నాట్లు, కుచ్చు, కోతల పాటలన్నీ ఒకే విధంగా ఉంటాయి. దీనికి సంబంధించినది ఒక పాటను గమనిద్దాం.

"ఏమి ఎరుగని బాల జోలాయె కన్నా చందమామయ్యా
జోలాయె కన్నెకు ఏటా కెళ్ళింది చందమామయ్యా
ఏటికెళ్ళిన చూపు పొడిచె సూర్యుడు ,,
సూర్యుడా నీ యింట సుఖము కలిగితే ,,
ఏడు కొబ్బరి కాయల ఎగరేసి కొడత ,,
పాతిక కొబ్బరి కాయల పువ్వుహారమిత్తు ,,
రెండు కొబ్బరి కాయల ఆహారమిత్తు ,,
కప్పకెదకెళ్లంగ కిరాటమూల ,,
పుట్టకెదకు బోవంగ పులిగరిచెనాల ,,
ఇసుకలో కెళ్ళంగ కుసుమగిరి పుట్ట ,,
తన తల్లిదండ్రులకు తెలవంపులాను ,,
ఎండెకి చేయించె ఎండె మండపము ,,
పొద్దెకి చేయించె పగలి మండపము ,,
మండపము లోపల బావిన్ని పెట్టి ,,
మండపము నిలచె మరి అనువుచేసె ,,
ఏటిలో మండపము ఒడిగేసినాడు ,,

మావూరి బెస్తోరు[1] బహుమంచివారు చందమామయ్యో
ఒకట వల వేసాడు రొయ్యా తీసాడె ,,
రెండోవల వేసాడు పకెక తీసాడె ,,
మూడోవల వేసాడు మండపము దొరికె ,,
ధనము పెట్టెయగా శిశపాడె ,,
మండపము పిలిచె మరి వరుల చేసా ,,
మండపము లోపల బాలక్ష్మి చూసె ,,
పరుగు పరుగున వచ్చె పరుగున్న వచ్చె ,,
కనిపెంచని బిడ్డ మనకు దొరికాడు ,,
ఎకిరె ఎకిరికే పురటి మంచములు ,,
పెప్పకే పెప్పవే చెవ్వాల్లు కూడి ,,
వెండి పళ్ళెము లోన వెన్నారగించా ,,
పసిడి పళ్ళెము లోన పాలారగించా ,,
తెగవరా బాలుండ పాలుతాగుదువుగాని ,,
చెస్తవారి పాలు నా కొద్దు తాతా ,,
వెండిగాగుల లోటు వేడినీళ్ళు పట్టు ,,
పసిడిగాగుల లోటు చన్నీళ్ళు పట్టు ,,
తెగవరా బనవారి నీళ్ళు పోసుకొందువు ,,
చెస్తవారి నీళ్ళు నా కొద్దు తాతో ,,

ఏమిరా చినవాడా ఎగ్గుతెంచితివా చందమామయ్యా

నీ తల్లిదండ్రెవరో మాతో చెప్పమని ,,

జోలారు గన్నెమ మా తల్లిగారు ,,

పొడిసొచ్చే సూర్యుండు మా నాన్నగారు ,,

చుకట్లో తిరిగేటి మా నాయనమ్మ ,,

1. బెస్తవారు.

[పాడినవారు: కొలుకలూరి చిట్టెమ్మ వయస్సు 53 సం॥లు
మైలవరం]

పై పాటను గమనించినట్లయితే జోలారు కన్నె సూర్యుని వలన కుమారుని కని తన తలిదండ్రులకు తలవొంపులు వస్తాయని ఆ బిడ్డను ఒక మందసములో పెట్టి ఏటిలో వదిలింది. అదే సమయంలో బెస్తవారి తాత ఏటిలో ఒక వల వేసి తాంయ్యా తీసాడు. రెండవ వల వేసి పక్కె [చిన్న చేప పిల్ల] తీసాడు. మూడో వలకి బాలుడున్న మందసము తీసాడు. మందసము సీలు వదులు చేసి చూసే- సరికి లోపల బాలుడు ఉన్నాడు. ఆ బాలున్ని చూసి పరుగు పరుగున ఇంటికొచ్చి కనిపించని బిడ్డ మనకు దొరికాడు. కావున నువ్వు వెంటనే పురిటి మంచమెక్కమని భార్యతో చెప్పుతాడు. వెండి పళ్ళెములో వెన్న, పసిడి పళ్ళెములోన

పాటపాడి చెప్పేవారి తోటి బాలల్ని వేరుగా బాలలు పాట పాడుతున్నగాని అని అనగానే బాలలు వెంటనే చెప్పేవారి పాట పేళ్ళు, నా కొడ్కు అని బదులు పలుకుతారు. ఏమిరా ఎగ్గ-తెంచుతున్నావు అసలు నీ తల్లిదండ్రి ఎవరు చెప్పుమని చెప్పేవారి పాట అడుగుతారు. జోలారు కన్నా నా తల్లియని, సూర్యుడు నా తండ్రియని బాలలు జవాబు చెప్పుతారు.
దీనికి సంబంధించినదే మరొక పాటను పరిశీలిద్దాం.

పల్లెమంచం వీర్నర వెన్నయల్లో
పండిన్ని మాకు "
మాయన్న లొచ్చారు "
మామలింపు తారా "
ఇప్పుడేమి పండుగలు "
మాకు కొచ్చారమ్మ "
కార్తీక లగ్గాలు "
కడగొట్టన్ని పెళ్ళి "
అట్టయితే నే నెరుగ "
మీ యత్త నడుగు "
కుర్చీపట్టు పీట "
కూర్చున్ని త్రియ్యా "

మా యన్న లొచ్చారు వెన్నెలయల్లో
మామ లంపులారా "
ఇపుడేమి పండుగలు "
ఎందుకొచ్చారె మొన్న "
కారతీక లగ్నాలు "
కేడగొట్టన్ని పెళ్ళి "
రెట్టయితే నేనెరుగ "
మీ బావ నడుగు "
భారతంబు చదివేటి "
ఓ బావగారు "
మా యన్న లొచ్చారు "
మామ లంపులారా "
ఇపుడేమి పండుగలు "
ఎందుకొచ్చారమ్మా "
కారతీక లగ్నాలు "
కేడగొట్టన్ని పెళ్ళి "
రెట్టయితే నేనెరుగ "
విగ రేకు నడుగు "
తోటకూర కోసేటి "

ఓ తోట కోడలా చెల్లెయల్లో

మా యన్న లొచ్చారు

మము లంపుతారా

ఇప్పుడేమి పండుగలు

ఎందుకొచ్చారన్నా

కార్తీక లగ్నాలు

కడగాప్పన్ని పెళ్ళి

చెప్పయితే నేనెరుగ

మీ మరిది నడుగు

ఒయక్కల్కి కాసేట

ఓ మరిదిగారు

మా యన్నలొచ్చారు

మాకూ లంపుతారా

ఇప్పుడేమి పండుగలు

ఎందుకొచ్చారన్నా

కార్తీక లగ్నాలు

కడగాప్పన్ని పెళ్ళి

చెప్పయితే నేనెరుగ

మా భర్త నడుగు

మోటార్లు తోకేటం వెళ్లయల్లో
ఓ భర్తగారు "
మా యన్నలొచ్చారు "
మమ్ములంపుతారా "
ఇప్పుడేమి పంపుగలు "
ఎందుకొచ్చారమ్మా "
కారతీక లగ్గాలు "
కేటగాట్టన్ని పెళ్ళి "
ఇప్పుడ నువ్వెళ్ళోయి "
ఎప్పుడొత్తావమ్మా "
నా చేతి గాజులు "
పగిలిన నాడు "
నా కాళ్ళ మెట్టెలు "
తీసిన నాడు "
నా మెడలో మంగళసూత్రం "
తెంపిన నాడు "

[పాడినవారు: బండ్లపల్లి జీవమ్మ వయస్సు: 45 సం॥లు
పోతవరప్పాడు ఆగిరిపల్లి మండలం]

పండుగలకు శుభకార్యాలకు ఆడపడుచులను పుట్టింటి వారు ఇంటికి తీసికొనిరావటం ఆనవాయితీ, ఆ విధంగానే పై సమయంలో ఈ ఆడపడుచును అన్నయ్యలు తీసుకెళ్ళటానికి మెట్టినింటికి వచ్చారు. కార్తీక మాసంలో చివరి అన్నయ్య పెళ్ళి నిశ్చయించారు. అందుకే చెల్లిని తీసుకొని వెళ్ళటానికి అన్నయ్యలు వచ్చారు. అన్నలను చూసిన ఆ ఇంటి కోడలు మామగారిని మా అన్నయ్యలు వచ్చారు. పుట్టింటికి పంపించండని అడుగుతుంది. పండుగలేమి లేవుగదా ఇప్పుడెందుకు వచ్చారని మామగారు ప్రశ్నిస్తారు. కార్తీక మాసంలో మా చిన్నన్నయ్య పెళ్ళి అందుకే నన్ను తీసుకొని వెళదామని అన్నయ్యలు వచ్చారని చెప్తుంది. అయితే మామగారు అత్తగారిని అడగమంటారు. అత్తగారు బావగారిని బావగారు తోటికోడలిని, తోటికోడలు మరిదిని, మరిది భర్తగారిని అడగమంటారు. చివరకు భర్తగారు మరలా ఎప్పుడొస్తావని అడిగినప్పుడు నా చేతిగాజులు, పగిలినప్పుడు, నా కాలిమెట్టెలు తీసినప్పుడు, నా మెడలో మంగళసూత్రం తెంపిన నాడు వస్తానంటుంది. ఈ విధంగా సుదీర్ఘంగా సాగుతూ వుంటాయి కలుపు పాటలు, శ్రామికులు తమశ్రమను మర్చిపోవటానికి ఈ విధంగా పాటలు పాడతారు

దీనికి సంబంధించినదే మరొక పాటను పరిశీలిద్దాం.

" బొరణాలు కాకి పెట్టా సిరిసిరి మువ్వ
వాడు కోడి పెట్టను కొన్నాడే ॥
వాడు వండలా ఓ రాణి ॥
వాడు కోడినే తెచ్చాడే ॥
వాడు వాకిట్లోకి తీసుకెళ్ళి ॥
వాడు గొంతైనా కోసాడా ॥
వాడు దాని బొచ్చంతా పీకాడే ॥
వాడు దాన్ని నాలకి కాల్చాడే ॥
వాడు దాన్ని చక్కగా కడిగాడే ॥
దాన్ని చిన్ని చిన్ని కత్తులతో ॥
వాడు చిన్నంగ కోశాడే ॥
వాడు పెద్ద పెద్ద కత్తులతో ॥
వాడు పెద్దంగా కోశాడే ॥
వాడు గుంటూరు గుండ్రే పట్టు ॥
వాడు మంగళగిరి మసాలా ॥
వాడు ఉండూరు ఉల్లిగడ్డ ॥
వాడు కారంచేడు కారము ॥
వాడు ఉప్పువాడా ఉప్పేసె ॥

వాడు సుబ్బరంగా పండాడే సిరిసిరిమువ్వా

ఉంతలా ఓ రాణీ ''

అమ్మ దేశమెళ్ళ వచ్చాకే ''

నేను దేశమెళ్ళ పోతున్నా ''

నేను రంగమెళ్ళ పోతున్నా ''

వాసి ఇంటకాడ జాగర్త ''

వాళ్ళంతలా ఓ రాణీ ''

వాడు రంగమెళ్ళ నాటంట ''

ఉంతలా ఓ రాణీ ''

వాడు పాడు సబ్బునాదేమా ''

వాడు కలమెళ్ళ పోయాడు ''

వాడు వదలి పోయినాడు ''

వాడు రంగమెళ్ళ నాదాని ''

ఓ... గబగబా లేచింది ''

మరి బజారి కొచ్చింది ''

గుమ్మడి కాయల గుజ్జుగాదె ''

వాడు వంకాయల వన్నెకాదె ''

వాడు నంగనాచి సుబ్బడే ''

వాడు ముగ్గురను పిలుచునాడు ''

వారు సక్కంగ వచ్చారె సిరిసిరిమువ్వ
ఓ... మాట ఇస్తానన్రే "
ఓ.... నాలుగోడ కూర్చొని "
ఆరె... కూరంటా తిన్నారె "
ఆరె... సారాయి కల్లంటా "
వారు... సక్కంగా తాగరే "
ఓరు చేతి పారేసిన "
ఓ... బొమికలన్ని కిందేసా "
ఓరు తినిపోయి నాకేసెగ "
ఓ ఎముకలన్ని తోసిండా "
వాయి చట్టిలోని కేసింది "
మళ్ళి ఉప్పుకారం కలిపింది "
ఆరె పోయ్యి మీద పెట్టింది "
ఓ... వంటలో ఓ రాణి "
వాడు దేశం వెళ్ళనాడమ్మ "
అయ్యో తిరిగైనా వచ్చినాడే "
ఓ.... వంటలో ఓ రాణి "
ఆరె ... కూరంటా తిన్నావా "
అయ్యో.... సరిపోయిందా లేదా "

దాన్ని తరిమి తరిమి కొసాడే సిరిసిరిమువ్వ
ఆ... నోళ్ళబారు లాగాడా ,,
ఆడ నేటుగా ఉన్నాడే ,,
అయ్యా కళ్ళారా చూసింది ,,
మొగవాళ్ళని చూసింది ,,
వాడు సచ్చినాడను కాని ,,
ఇంతపని చేసింది ,,

1. విస్తరాకు

[పాడినవారు: కాదాతి అంకవేలమ్మ, వయస్సు : 59 సం॥లు
కేసరపల్లి]

పై పాటలో ఎండ్రకాయ కాళ్ళు పెట్టి ఒకరు కోడిపెట్టను కాని, దాని బొచ్చు పీకి, కాల్చి, చిన్నచిన్న ముక్కలుగా చేసారు. ఆ ముక్కల్ని గుంటూరు గుండ్రసట్టిలో వేసి దానికి మంగళగిరి మసాలా, ఉంగూరు ఉల్లిగడ్డ కారంచెడు కారం, ఉప్పుటూరు ఉప్పు కలిపి వండారు. వండిన తర్వాత వారు వేసుకెళ్ళినారు. ఇంతలో ఆరి భార్య వాడు వదలిపోయాడని గబగబా వేచి గుమ్మడి కాయల గుజ్జుగాల్ని, వంకాయల వన్నెకాల్ని సంగమూలు సుబ్బుల్ని పియ్యము కాల్చి వారికి మూడు విస్తరాకుల వేసి కాకికూర వడ్డించింది మరలా ఆడది వాళ్ళ

చెక్కి పారేసిన బొమికల్ని ఒక చిప్పలో వేసి మళ్ళీ ఉప్పు, కారం కలిపి పొయ్యి మీద పెట్టింది. ఇంతలో దేశమెళ్ళిన భర్త తిరిగొచ్చి నీ కూర చూసి కూరంతా తిన్నావని భార్యని తరిమి తరిమి కోసాడు. ఈ పాటలో "సిరిసిరి ముక్కా" అనే ఊతపదాల వారి యొక్క పల్లెపటు-త్వానికి నిదర్శనాలు. శ్రామిక స్త్రీలకు ఎటువంటి కథనైనా పాటల రూపంలో పాడే శక్తి వారికుంది.

## కోతల పాటలు :

కలుపు తీసిన కొంత కాలానికి వరిచేను ఈని కంకిపట్టి కోతకు వస్తుంది. ఈ కోతల సమయంలో గ్రామాలలో హడావిడి ఎక్కువగా ఉంటుంది. ఇతర గ్రామాల నుండి కోతల సమయంలో వరి ఎక్కువగా పండే గ్రామాలకు శ్రామిక కూలీలు తరలి వస్తుంటారు. వరి కోతలు పూర్తయ్యే వరకు వుండి తగినంత సొమ్మును సమకూర్చుకొని మరలా తమ గ్రామాలకు వెళ్ళిపోతుంటారు. వీరిని కృష్ణా జిల్లా ప్రాంతంలో "కొత్త కూలీలు" లేక "కొత్తకూలోళ్ళు" అని పిలుస్తారు.

ఇదే సమయంలో కూలీలు తమ కొడవళ్ళకు కక్కు పెట్టిస్తుంటారు. కోతను కొడవళ్ళతో కోస్తారు.

ఈ కొడవలి వంకర లోపలి అర్థచంద్రాకారంలో వుంటది పట్టుకోవటానికి అనువుగా ఒక పిడి బిగించబడి ఉంటుంది. వరి కోతలలో స్త్రీ పురుషులిద్దరూ పనిచేస్తుంటారు. కోతకు ముందు రోజున వరిచేనును ఇద్దరు మనుషుల కోయటానికి వీలుగా పనలుగా చెప్పుకుంటూ వెళతారు. ఒకొక్క పాయను ఇద్దరు ఆడవాళ్ళు గాని, ఒక స్త్రీ ఒక పురుషుడు గాని కోత కోస్తారు. కోత సమయంలో పాయలు తొందరగా సాగటానికి పాటలు పాడుతుంటారు. కోతలకు సంబంధించిన ఒక పాటను గమనిద్దాం:

" కొంగున ముడి పెట్టవే చెల్లెమ్మ
కొడవళ్ళు చేపట్టవే చెల్లెమ్మ || 2 సార్లు ||
పసిపాప లేడ్చిన పాలియ్యనివ్వాడు
నడుము లెత్తకుండా కోతకొయ్యమంటాడు
ఉరిమురిమి చూస్తాడు ఊరిదొరగాడు || కొంగు ||

ఆలుమగలు గూడి సినిమా చూడబోతే
రక్షక భటులంటూ భక్షక భటులొచ్చి
కాకి బట్టలోళ్ళు కనికరమే లేనోళ్ళు
నీ భర్తనూ చంపిరా చెల్లెమ్మ

నీ మానమే దోచిరా చెల్లెమ్మా
కొంగున ముడిపెట్టవే చెల్లెమ్మా
కొడవళ్ళు చేపట్టవే చెల్లెమ్మా.

గంజి నీళ్ళతోనే కడుపు నింపుకోని
కుంచి మెలిక కట్టి కూలి చెయ్యబోతే
చినిగిన బట్టల్లో చూసి నీ అందాన్ని
బలిసిన దొరకొడుకులే చెల్లెమ్మా
బతుకు బండలు చేసిరా చెల్లెమ్మా
కొంగున ముడిపెట్టవే చెల్లెమ్మా
కొడవళ్ళు చేపట్టవే చెల్లెమ్మా

[పాడిన వారు: బండెల విజయలక్ష్మి వయస్సు: 46 సం॥లు
అనుమంచిపల్లి, జగ్గయ్యపేట మండలం]

పై పాటలో కూలీలు కొడవళ్ళు ఎత్తుకొని కోతకు బయలుదేరే పద్ధతి, కూలీల వ్యవస్థ, వారి పట్ల యజమానుల జులుం వ్యక్తమవుతుంది.

మరొక కోత పాటలో వారికిచ్చే కూలీ చెప్పబడింది.

" కొడవలి కక్కేసుకోని కోతకి పోదాదే పిల్లా
కూలోళ్లకు[1] కూడెత్తుకొని కోతకి పోదాదే పిల్లా

1. కూలి వాళ్ళకు.

వయసొచ్చిన కుర్రాళ్ళకి ఐదు రూపాయల కూలి పిల్లా
ఇద్దరి బిడ్డల తండ్రికి రెండు రూపాయలకూలి పిల్లా
పాటు లాగే పిల్లోళ్ళకి పావలా కూలే పిల్లా
ముసలోళ్ళకు ముతకోళ్ళకు మూడు రూపాయలే పిల్లా
కొడవలి కకేలుసుకోని కోతకు పోరాదే పిల్లా

[పాడినవారు : కాటూరి బాబురావు, వయస్సు : 47 సం॥లు
ముదినేపల్లి]

పై గేయంలో కష్టపడే వారి వయసుకు తగినట్టుగా కూలి నిర్ణయింపబడిన విషయం గమనించదగింది. పల్లెల్లో మగవాళ్ళకు ఇచ్చే కూలి తక్కువ. ఆడవాళ్ళకన్నా పిల్లలకిచ్చే కూలి ఇంకా తక్కువ. ఈ స్థితిలో గ్రామంలో ఇప్పటికీ ఉంది. కోతలకు సంబంధించినదే మరొక పాటను గమనిద్దాం.

పేదరాశి పెద్దమ్మ ఉయ్యాలో
ఎందరే కొడుకులు ఉయ్యాలో
పేదరాశి పెద్దమ్మకు "
ఆరుగురే కొడుకులు "
ఆరుగురు కొడుకులకు "
కలిగినోళ్ళ తెచ్చి "
పెళ్ళిళ్ళు చేసింది "

కడగొట్ట రామన్నకు ఉయ్యాలో
పేదఇంట తెచ్చి ॥
పెళ్ళిన చేసింది ॥
పెళ్ళైన ఆరునెల్లకు ॥
గండి కాలు వచ్చింది ॥
గండెంత రామన్న ॥
జొన్న చేనే కాజు ॥
వారింట వుండలా ॥
పొన్న చెట్టేకాడు ॥
రమ్మ రావోయమ్మ ॥
నన్ను కన్న నా తల్లి ॥
నేను దండి వెళ్తేను ॥
కొడుక్ని చూడవమ్మ ॥
సరియేను వన్నెది ॥
సంతోషమున్నది ॥
దండెంతో రామన్న ॥
మరి ఏమి చెబుతావె ॥
చేరవు చేరగంగ ॥
చేరలియ్యను తల్లి ॥

రైకతే చిరగంగ ఉంయ్యాలో
రైకతియ్యే తల్లి "
ఆకలే వెయ్యలుంటె "
యిన్నము ను బెట్టమ్మా "
సరింకేను వన్నది "
సంతోషమన్నది "
ఇన్ని మాటలు జెప్పి "
దండెంతో రామన్న "
నను కన్న నా తల్లి "
కోడలు లచ్చిమి "
జాగర్త యన్నడు "
కోడలు లచ్చిమి "
భద్రముని జెప్పాడు "
సరియేను వన్నది "
సంతోష మన్నది "
ఓసేసే లచ్చమా "
ఓసినా లచ్చిమా "
నే దండు వెళుతున్నా "
భద్రము వన్నదే "

గోడు గోడు లచ్చుమి ఉయ్యాలో

కోటూర జిమ్మింది ''

వలవలా లచ్చుమి ''

వలపోస్తు చున్నదే ''

ఇప్పుడు రామన్న ''

మరి ఏమి చేశాడు ''

పల్లకిలో రామన్న ''

మల్లైన వచ్చాడె ''

లచ్చుమి పైనాడు ''

బుజ్జగిచ్చినాడు ''

మాయమ్మ వుండగ ''

నీకేమి కొదువమ్మ ''

ఇన్ని మాటలు జెప్పి ''

దండెల్ల రామన్న ''

ఇప్పుడు పైనాను ''

మరింకేమి జేసింది ''

ఓ నేనే లచ్చుమా ''

ఓసినా లచ్చుమా ''

కొత్త చీర విడిచి ''

పాలచీర కట్టి ఉయ్యాలో

కొత్త జొకెట్టు విడిచి ॥

పాత జొకెట్టు తొడిగె ॥

మెడలోని నగలే ॥

ఆనగలు తియ్యకున్న ॥

కళ్ళ కాటుక తీసి ॥

వగ్గవ్వ కియ్యాతె ॥

నోసట కుంకమ తీసి ॥

వగ బొకెంత కెయ్యాకె ॥

ఓసేసే లచ్చుమా ॥

ఓసి నా లచ్చిమా ॥

ఏడు వాళ్ల పేర ॥

ఉట్టాగె ఉన్నది ॥

పదివాళ్ళకాడ ॥

బాగు చెయ్యమన్నది ॥

ఉప్పుడు లచ్చిమి ॥

మరి ఏమి చేసింది ॥

నాకు రాముడు లేడు ॥

నేనేమి చేద్దురా ॥

నాకు దేముడు లేడు ఉయ్యాలో

నేనేమి చేద్దురా "

ఓ బ్రహ్మదేవుడా "

గోదు గోదున లచ్చిమి "

గాటార జిమ్మింది "

కొత్త చీరల విడిచి "

పాత చీరలు కట్టింది "

కొత్త జాకెట్టు విడిచి "

పాత జాకెట్టు తొడిగె "

అప్పుడు లచ్చిమి "

మరి ఏమి చేసింది "

దండెన్న రామన్నను "

మలయుంచు దలచింది "

ఏడు రాళ్ల పేడ "

తోసి గాట్టేసింది "

లొకటండి యాపేట "

లోట కదల కుండానే "

చేసింది యాకంటు "

చెకపే ఒక్లైను "

బొల్లించి యమావంటు ఉయ్యాలో
తమరారి దొరనె ,,
రెట్టించి శివవంటు ,,
ఇన్ని పనులు చేసి ,,
మరి ఏమి చేసింది ,,
అత్త దగ్గర కెళ్ళి ,,
మరియేమి యంటలో ,,
అత్తరా నా యత్త ,,
నను గన్న నా యత్త ,,
ఆకలవుతుంది ,,
యన్నమును పెట్టత్త ,,
నీకు పెట్టె యన్నము ,,
తొళ్ళాన్ని పెత్తేను ,,
ఆ గాస్లు పైతేను ,,
ఆ యన్నము తిని ,,
కడుపు నిండా నీళ్ళు ,,
యూ గాస్లు తాగెనా ,,
గోడు గోడున లచ్చిమి ,,
గోటార జేస్తుంది ,,

ఆకలి అవుతుంది ఉయ్యాలో

అన్నమె తేదాయె ॥

నేనేమి చేస్తురా ॥

ఓ బ్రహ్మ దేవుడా ॥

వలవలా ఏడ్చిరి ॥

వలపోస్తు చున్నాదె ॥

ఆరుగురు తోడికోడళ్ళు ॥

పాశాలు అన్నారు ॥

పరమాన్నం అన్నారు ॥

అత్తరు నూనెలు రాసి ॥

నున్నంగ తలదువ్వి ॥

జెవ్వరి జడలు వేసిరి ॥

లచ్చిమి కైతేను ॥

యన్నమె తేదాయె ॥

దంచెల్లిన రామన్నను ॥

మదియందు తలసింది ॥

పేదరాలు పెద్దమ్మ ॥

మరియేమి చేసింది ॥

మూడు పుట్ల ఉప్పు ॥

రోకలే చేయించి ఉంచాలో

మూడు పుట్ల జొన్నలు ॥

రోటిలో పోసింది ॥

ఒనేసే లచ్చిమి ॥

జొన్నలె తొకాటల ॥

తొకులే కడగాల ॥

యన్నములు వండాల ॥

పన్నెండు మందికే ॥

యన్నములు తీసికొని ॥

నీవైన వెళ్ళాలా ॥

ఇన్ని పను చేసి ॥

లచ్చిమికి చెప్పింది ॥

అప్పుడు లచ్చిమి ॥

మరి ఏమి చేసింది ॥

దంచెల్లిన రమన్నకు ॥

మఠియందు దలాచింది ॥

దరిమేను రోకలి ॥

అరచేత పట్టింది ॥

అరచేత రోకలి ॥

మోకాలు పట్టింది ఉయ్యాలో

మోకాల రోకలి ''

ముడుకుపై కెత్తింది ''

ముడుకుపై రోకలి ''

నెత్తిపై కెత్తింది ''

గడిమ పోటేసింది ''

జొన్నలె తాకింది ''

తాకులె కడిగింది ''

అన్నముకె వండింది ''

ఇన్ని పనుల చేసి ''

అత్త ఓ యత్త ''

నను కన్న నా యత్త ''

ఆకలవు తుంది ''

అన్నముల పెట్టత్తే ''

నీకు పెట్టెటన్నము ''

కోళ్ళకే వేస్తెను ''

ఆ కోళ్ళు తిని ''

నిక్కిన తాగునె ''

గోడుగోడున ఏడ్చి ''

గోపెట్టు చున్నాదే ఉయ్యాలో

వల వల లచ్చిమి "

వలపోక్క చున్నాడె "

ఆరుగురి బాలలకు "

ఆ యన్నము తీసుకోని "

ఆరుగురి తోడికోళ్ళకూ "

ఆ యన్నము తీసికొని "

ఈ గంప తీసుకోని "

నేనైనా వెళ్ళాలా "

తమ్ముని ఎవకాక "

తొమ్మిదావడలమ్మ "

ఇన్ని పనులే "

లచ్చిమికి జెప్పెనె "

ఎప్పుడు లచ్చిమి "

మరి ఏమి చేసింది "

గంపకాడకె "

లచ్చిమి వెళ్ళిందె "

ఎవ్వరా వప్పు "

ఎందరికన్న పెద్దప్ప "

ఈశ గంపనైతేను ఉంయ్యాలో

కాస్తన్న ఎత్తప్ప ,,

నీకు గంప ఎత్తేను ,,

నీకు కూలి వాళ్ళమా ,,

నీ పాలి వాళ్ళమా ,,

ఆరుగురి బావకే ,,

చెడగాన పడగాన ,,

ఆరుగురు బొడ్డెకోళ్ళు ,,

పన్నెండు మందిగా ,,

లచ్చిమిని కొట్టారు ,,

గోడు గాదును తన్ని ,,

గో పెట్టుచున్నదే ,,

వల వల లచ్చిమి ,,

వలపెట్టుచున్నదే ,,

ఒక్కడు లచ్చిమి ,,

మరి ఏమి చేసింది ,,

దుం దెల్లిన రామన్నను ,,

మతియముందు దలచింది ,,

ఒరచేత గంపని ,,

నెత్తిపై నెత్తింది ఉయ్యాలో

లచ్చిమి వెళుతుంటే ,,

కొంతే దూరానె ,,

లచ్చిమి వెళితేను ,,

ఎదురు దెబ్బ తగిలి ,,

యన్నెమె చెదరెను ,,

ఆ గంప తోసుకాని ,,

చేను కాడ కెళ్లి ,,

అప్పరామాయప్ప ,,

అందరి కన్న పెద్దప్ప ,,

ఈ గంప నైకేను ,,

కొస్తన్న దింపప్ప ,,

నాకు గంప దింప ,,

నీ కూలి వాళ్లమా ,,

నీ పాలి వాళ్లమా ,,

ఆరుగురు బావలె ,,

ఆరు దెబ్బ వేసిరా ,,

ఆరుగురు తోడి కోడళ్లు ,,

యారు దెబ్బ వేసిరి ,,

చెడగాన పడగాన ఉండగ్నాలా

కొడలూనె ఉన్నారు ,,

దండముల దండముల ,,

మీకు దండలున్నా ,,

వలవల లచ్చుమ ,,

వల హోమ్ చుట్టున్నక్షే ,,

[పాడినవారు: బేతపూడి నాగమ్మ వయస్సు: 51 సం॥ల పెదన]

పై పాటలో అత్తగారు, బావగార్ల, తోడికోడళ్ళ అనుకర క్రూరత్వం తెలియజేయబడుతుంది.

## మంచె పాటలు:

ఒకవైపు పొలాల్లో నాట్లు, కలుపులు అయిపోతూ ఉంటాయి. మరొకవైపు జొన్నచేల కోత కోస్తుంటాయి. జొన్నచేల కోత కాస్తుండగా రైతులకు భయంగా ఉంటుంది. పశువుల, పక్షుల, దొంగల బారి నుండి రక్షించటానికి జొన్న చేలో కాపలా కాస్తుంటారు. కాపలా దారులు జొన్న చేనుకు మధ్యలో "మంచె" ను నిర్మించుకుంటారు నాలుగు ప్రక్కలా నాలుగు గుంజలు పాతి వాటిపైన మరొక నాలుగు కర్రల [చిన్నవి] ఉంచి దానిపైన ఎండు గడ్డి వేస్తారు.

జొన్న చేలు చాలా ఎత్తుగా పెరుగుతుంటాయి. అందువలన ఈ మంచెలను నిర్మిస్తారు. చేను కాపలాదారుడు "ఒడిసెల" సహాయంతో పక్షులను తరుముతుంటాడు. కొంత మంది డబ్బాలను కొట్టి పక్షులను తోలుతూ పాటలు పాడుతుంటారు. మంచెకు సంబంధించిన ఒక పాటను గమనిద్దాం.

" తే తే ... గోరింకలాలో ....
లేచి పోరాదమ్మా గోరింకలాలో
తే.... తే... గోరింకలాలో
లేచి పోరాదమ్మా గోరింకలాలో
తూరుపు రాజ్యాన గోరింకలాలో
తూమెళ్ళ పండిందమ్మా గోరింకలాలో
తే... తే... గోరింకలాలో
పడమటి రాజ్యాన గోరింకలాలో
పత్తి పండిందమ్మా గోరింకలాలో
తే....తే... గోరింకలాలో
లేచి పోరాదమ్మా గోరింకలాలో
ఉత్తర రాజ్యాన గోరింకలాలో
ఉల్లి పండిందమ్మా గోరింకలాలో
తే.... తే... గోరింకలాలో

లేచి పోరాదమ్మ గోరింకలాలో
దచ్చిన[1] రాజ్జాన గోరింకలాలో
దుంప పండిందమ్మ గోరింకలాలో
లే... లే... గోరింకలాలో
లేచి పోరాదమ్మ గోరింకలాలో

1. దక్షిణం [దిక్కు]

[పాడినవారు: తిరివీధి జగన్నాథం. వయస్సు: 60 సం॥లు
కేసరపల్లి గన్నవరం మండలం]

జొన్నచేల దగ్గర మంచెలు వేసుకొని రాత్రి, పగలు కాపలా ఉంటారు. పై పాటలో కాపలాదారుడు గోరింకల్ని తోలుతూ తూరుపు రాజ్జాన తమ్మ పండిందని, పడమట రాజ్జాన పత్తి పండిందని, ఉత్తర రాజ్జాన ఉల్లి పండిందని, దక్షిణం రాజ్జాన దుంప పండిందని పాడుతూ పక్షులను తోలుతుంటారు.

## బండి పాటలు:

కోతకోసిన తర్వాత పనలుగా ఉన్న వరిని కట్టలుగా కడతారు. వరిని కట్టలుగా కట్టటాన్ని కృష్ణాజిల్లా ప్రాంతంలో "కట్టేత" అంటారు. ఈ కట్టేతను ఎక్కువగా పురుషులే కడుతుంటారు. కట్టలను చేలో ఒక మూలన

కళ్ళం చేసి కుప్పగా పేరుస్తారు. కొన్ని రోజులయ్యేన తర్వాత ఆ కుప్పల్ని వేరుచేసి ఒక బల్లపైనగాని బండి చక్రంపైనగాని బలంగా కొట్టి ధాన్యాన్ని రాలుస్తారు. దీనినే "కుప్పకొట్టటం" అంటారు. కుప్పకొట్టిన తర్వాత ధాన్యాన్ని బస్తాలతో నింపిగాని లేక బండి జల్లలో పోసిగాని ఇంటికి తరలిస్తారు. ధాన్యాన్ని తోలడానికి సాధారణంగా ఎద్దులు, లేక దున్నపోతులు బండ్లను ఉపయోగిస్తుంటారు. ఈ విధంగా బండ్లు తోలుతూ పాడిన పాట గమనిద్దాం:

"ఎకిరించో మామ బండెకిరించు
ఎర్రగుండె పిల్లను ఎకిరించర మామ
కాళ్ళబొందుల పిల్లని ఎకిరించర మామ
ఎకిరించో మామ బండెకిరించు
జాకెటేసె పిల్లను ఎకిరించర మామ
లంగాకేసె పిల్లను ఎకిరించర మామ
ఓణీయేసే పిల్లని ఎకిరించర మామ
చెంపపిన్నుల పిల్లని ఎకిరించర మామ
ఎకిరించో మామ బండెకిరించు"

[పాడినవారు: నిడమర్తి నాగేశ్వరరావు, వయస్సు: 25సం॥లు
దావాజిగూడెం, గన్నవరం మండలం.]

కొంతమంది బాడుగ బండ్లు నడుపుతుంటారు.

బాడుగ బండి నడిపేవారు పాడే పాట ఇది. మంచి యవ్వనంలో వున్న అమ్మాయిని బండి ఎక్కించుకుని ఈ పాట యొక్క అర్థం. ఈ బండ్లు తోలేవారు యువకులై ఉంటారు. అందువల్ల ఒకికేసే పిల్లని, చెంపపిన్నుల పిల్లని, ఎర్రగుండే పిల్లని, జాకెటేసే పిల్లని ఎక్కించుకుని అంటున్నారు. ఇవన్నీ యవ్వనంలో ఉన్న ఆడపిల్లల యొక్క లక్షణాలు.

స్త్రీలు ఇంటిలో పాడే పాటలు:

## విసుర్రాయి పాటలు:

విసురాయి అంటే రెండు వెడల్పయిన గుండ్రని రాళ్ళు ఉంటాయి. ఈ రెండు రాళ్ళలో క్రిందరాయి నిశ్చలంగా ఉంటుంది. పై రాయి మాత్రమే తిరుగుతుంది. నిశ్చలంగా ఉండే క్రింది రాయికి మధ్యన ఇనుప కట్టె నిలబెట్టి ఉంటుంది. దానిని "బొడ్డు" అంటారు. పై రాయికి మధ్యన ఒక రంధ్రం ఉంటుంది. ఈ రంధ్రం బొడ్డు నాధారంగ చేసుకొని తిరగటానికి మరియు విసిరే ధాన్యాన్ని ఈ రంధ్రం గుండా పోయటానికి ఉపయోగపడుతుంది. పై రాయిని తిప్పటానికి వీలుగా ఆ రాయికి పైన మరొక పిడిని అమర్చుతారు. దీనినే "విసురాయి" అంటారు.

ఇద్దరు లేక ముగ్గురు కలసి జొన్నలు, సజ్జలు, రాగులు, కందులు పెసలు, మినుములు మొదలైనవి. ఈ విసురాయిలో విసురుతూ పాటలు పాడుతుంటారు. ఒక పాటను గమనిద్దాం.

" రాగూలు విసరంగ
రాగూలు విసరంగ
రగుదూలు గప్పంగ
రగుదూలు గప్పంగ
పండంటి నా మొగుడు
పరుల పాలాయె
ఒంటి నేనుండలేను
ఒంటి నేనుండరా
మలసంద మామా"

పై [విసురాయి] పాటలో పరుల పాలయిన పతిని [భర్తను] గురించి ఒక ఇల్లాలు ఇలా వాపోతుంది

## దంపుడు పాటలు:

శ్రామికులు పగలంతా కష్టపడి కూలిపని చేసి సాయంత్రానికి ఇల్లు చేరుకొని వడ్లు లేక జొన్నలు దంచుకొని అన్నం వండుకొంటారు. వీరు ఏ పూట కాపూట వండుకుంటారు. పూర్వకాలంలో ప్రతి ఒకరు వడ్లు దంచుకొనే వారు.

ఇప్పుడు కూడ కృష్ణాజిల్లా లోని కొన్ని ప్రదేశాలలో వడ్లు దంచుకొని అన్నం వండుకొంటున్నారు. వీరికింకా వడ్లు ఆడించే మరలు అందుబాటులో లేవు.

చతురస్రాకారంగా గాని, గుండ్రంగా గాని ఉన్న రాయికి మధ్యలో దంచటానికి వీలుగా చిన్న రంధ్రం చేయ-బడుతుంది. ఈ విధంగా తొలచబడిన రాయిని "రోలు" అంటారు. ఒక లావు కర్రకు ఒక వైపున ఇనుప పన్ను అమర్చ-బడి ఉంటుంది. దీనిని "రోకలి" అంటారు.

రోలు చుట్టూ ఇద్దరు, ముగ్గురు స్త్రీలు చేరి రోకండ్లు పట్టుకొని ధాన్యాన్ని దంచుతారు. ఇద్దరు దంచితే "రెండు రోకళ్ళ పోటు" అని ముగ్గురు దంచితే "మూడు రోకళ్ళ పోటు" అని అంటుంటారు. దంచేటప్పుడు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు త్వర త్వరగా జరుగుతాయి. రోకలి పైకి లేపినప్పుడు "హాస్" అని రోకలి రోటిలోనికి దింపేటప్పుడు "సువ్వి" అని శబ్దాలు చేస్తుంటారు. దంచేటప్పుడు శ్రమను మర్చిపోవటానికి పాటలు పాడు-తుంటారు.

వడ్లు దంచు నల్లనాగ గురిగింజ గుమ్మడి
దంచను పోరా దంచు కోరా "
లాత్ రాజి లంత చూడు "

చూడమ్మో తంతాడంట గురిగింజ సమ్మాలి

ఏంటిరబ్బా తంతావంట 〃

చెప్పిన పని చెయ్యరత్తా 〃

చెప్పిన పని చేసోటి బిడ్డా 〃

వక్కల తోట నల్ల నాగ 〃

తోటను పోరా తోటకు కాడా 〃

బాత్ రౌడి తంతా చూడు 〃

చూడమ్మో తంతాడంట 〃

ఏంటిరబ్బా తంతావంట 〃

చెప్పిన పని చెయ్యరత్తా 〃

చెప్పిన పని చేసోటి బిడ్డా 〃

వక్కల చెరుగు నల్లనాగ 〃

చెరగను పోరా చెరగూ కాడా 〃

తాత్ రౌడి తంతా చూడు 〃

చూడమ్మో తంతాడంట 〃

ఏంటిరబ్బా తంతావంట 〃

చెప్పిన పని చెయ్యరత్తా 〃

చెప్పిన పని చేసోటి బిడ్డా 〃

అన్నం వండు నల్లనాగ 〃

వండుము పోరా వండుకోరా గుడికింది సున్నాది
తాత్ రాది తంతా చూడు ,,
చూడమ్మా తంతాడంట ,,
ఏంటిరబ్బా తంతానంట ,,
చెప్పిన పని చెయ్యాదత్త ,,
చెప్పిన పని చేసోట బిడ్డ ,,

[పాడిన వారు: ప్రత్తిపాటి సుందర రావు, వయస్సు: 38 సం॥ల
నందిగామ.]

పై గేయంలో కొంతమంది తల్లిచాటు బిడ్డ-లుంటారు. వివాహము జరిగిన తర్వాత కూడ తల్లిని విడిచి పెట్టి ఉండలేరు. పై గేయంలో వివరించిన దంపుడు పాటలో భార్యా-భర్తల కోపులాట కన్పిస్తుంది. నల్లనాగి అనే ఆవిడను భర్త వడ్లు దంచమంటున్నాడు. ఆవిడ దంచననే సరికి భర్తకు కోపం వచ్చి తంతానంటాడు. భర్త తంతాననగానే వెళ్ళి తల్లితో చెప్పు-తుంది. తల్లి అల్లుడిని ఎందుకు తంతానంటున్నావని అడుగుతుంది. చెప్పిన పని చెయ్యదు. అందుకని తంతానని చెప్తాడు. భర్త చెప్పినట్టు చేసుకోబిడ్డ అని తల్లి కూతురుకు హితవు చెప్తూ పాడిన పాటయిది.

# వృత్తి సంబంధమైన శ్రామిక గేయాలు:

"ఆదిమ సమాజంలో కులంగాని, మతంగాని, వర్ణంగాని లేక అందరూ సమాన భావంతో జీవించేవారు. శ్రమ విభజన ఎప్పుడు జరిగిందో అప్పుడే వర్ణవ్యవస్థ మొదలయింది" [1] వారు చేసే పనిని బట్టి ఆయా ప్రజలకు కులాల పేర్లు, వృత్తుల పేర్లు నిర్ధారించబడ్డాయి. ఇవే కుల వృత్తులుగా ఏర్పడ్డాయి - అని చెప్పవచ్చు. ఎవరి వృత్తి వారు చేసుకొంటూ, ఇతరులకు అవసరమైన వస్తువులను తయారుచేసి మిగిలిన వారికి అందిస్తున్నారు. ఈ విధంగా శ్రామికులు వృత్తి పని చేస్తూ శ్రమను మర్చిపోవటానికి పాటలు పాడుకొంటూ వుంటారు.

## గాజుల వారి పాటలు:

వీరిని "బలిజ తెగ" వారంటారు వీరి ప్రధాన వృత్తి గాజులమ్ముకోవటం. గాజులను పురుషులే ఎక్కువగా అమ్ముతూ వుంటారు. వీరు ఒక గాజుల మలారాన్ని భుజాన వేసుకొని, నల్లటి గొంగళిని కూడ వేసుకొని బయలుదేరి ఉదయం మొదలుకొని సాయంకాలం వరకు పల్లెపల్లెకు తిరిగి పడుచులకు, ముత్తైదువులకు గాజులు తొడిగి జీవిస్తుంటారు.

కృష్ణా జిల్లాలో ప్రచారంలో వున్న ఒక గేయంలో గాజులమ్ముకునే వారి దైనందిన జీవితం

క్రింది విధంగా వర్ణించబడింది.

ఆడ కొత్త చెఱువా గట్టంతా గాజులో ఉన్నయ్యా

వాడు పొద్దు పొద్దున్నే లేచి 〃 〃

వాడు అవతల ఇవతల ఊడిసి 〃 〃

వాడు ఎలి పెంట్లో బోశాడు 〃 〃

వాడు ఒలికల రాయెక్కి 〃 〃

వాడు పలకర్ర విరిశాడు 〃 〃

వాడు ముంతాడు నీళ్ళల్లో 〃 〃

వాడు మడి మెల్లా తోమాడు 〃 〃

వాడు నాలికల గీశాడు 〃 〃

వాడు శారాడు నాలల్లో 〃 〃

వాడు చేతులే కడిగాడు 〃 〃

వాడు ముంతాడు నీలల్లో 〃 〃

వాడు ముఖ ముఖము కడిగాడు 〃 〃

వాడు పెట్టె వద్ద కెళ్ళాడు 〃 〃

వాడు రూపాయి తీశాడు 〃 〃

వాడు ఈదులోకి వచ్చాడు 〃 〃

వాడు టీ టిఫిన్ చేశాడు 〃 〃

వాడు ఇంటి వద్దకొచ్చాడు 〃 〃

వాడు గట్టుమీద పొయ్యెట్టి గాజులో ఉన్నయ్యా
వాడు గాజుల పాకం తీశాడు " "
వాడు ఈదులోకి వెళ్ళాడు " "
వాడు గాజులాని కోకొసె " "
రావయ్యా రావయ్యా " "
గాజులైతే బాగున్నాయి డబ్బుల్లేవు " "
ఆడు ప్రేమకే ఏశాడమ్మ ప్రేమనగరం గాజులు
ఆడు అందంకే ఏశాడమ్మ అడవిరాముడు గాజులు
ఆడు ముచ్చటకే ఏశాడమ్మ చిరంజీవి గాజులు" 2

గాజుల సెట్టి యొక్క దినచర్యను వర్ణిస్తూ, అతడు తెచ్చే గాజులకు ముచ్చటపడుతూ పాడిన పాట. ఆడపడుచులు గాజుల్‌సెట్టి"ని అన్నయ్య అని సంభోదిస్తుంటారు. ఆ గట్టు దగ్గర అవతల ఇవతల శుభ్రపరిచి, చెత్తను ఎలిమెంట్లో (పెంటకుప్ప) పోశాడు. అతడు ఒలికిల రాయొక్క మలవర్ర విరిచి పళ్ళు తోముకున్నాడు. ఒక ముంత నీళ్ళు తీసుకొని ముఖం, మడమల (కాళ్ళయొక్క వెనుక భాగం) వరకు కడుక్కున్నాడు. నాలిక గీసుకున్నాడు. డబ్బుదాచిపెట్టే పెట్టె వద్దకు వెళ్ళి, ఒక రూపాయి తీసుకొని వీధిలోకెళ్ళి, టిఫిన్ తిన్నాడు. తర్వాత ఇంటికొచ్చి గట్టు దగ్గరకు వెళ్ళి గట్టుమీద పొయ్యిపెట్టి)

గాజుల పాకం తీశాడు. గాజుల పాకంలో గాజులు తయారు చేసుకొని గాజుల సెట్టి అమ్మటానికి వీధిలోకి బయలు దేరాడు. వీధిలో గాజులని కేక పెట్టేసరికి ఒక పడుచు పిలిచింది. గాజులు చూసింది గాజులైతే బాగున్నాయిగాని డబ్బులేవు అంది. ఆడపడుచుకు ప్రేమతో ప్రేమనగర్ గాజులు, అందానికి అడవిరాముడు గాజులు. ముచ్చటకి చిరంజీవి గాజులు తొడిగాడు.

గాజుల సెట్టి గాజులను తయారు చేయుటంలో ఎటువంటి శ్రమను పడతాడో ఈ క్రింది పాటలో వర్ణించబడింది.

ఎర్రగొండ కెళ్ళాడే గాజులసెట్టి
ఎర్రమట్టి తెచ్చాడే " "
నల్లగొండ కెళ్ళాడే " "
నల్లమట్టి తెచ్చాడే " "
తెల్లగొండ కెళ్ళాడే " "
తెల్లమట్టి తెచ్చాడే " "
ఆ మట్టి ఈ మట్టి " "
ముంది పడతొక్కాడే " "
గాజుల పాకం తీశాడే " "
గాజులైన చేశాడే " "
మలవారము వేశాడే " "

అద్దములో నీడ చూసి గాజుల సెట్టి
అందముగా నున్నాను " "
తూరుపు వీధి వెళ్ళాడె " "
గాజులాని కేకేసె " "
పడమటి వీధి వెళ్ళాడె " "
గాజులాని కేకేసె " "
ఉత్తరపు వీధి వెళ్ళాడె " "
గాజులాని కేకేసె " "
ఆకేక ఎవరిదిరో " "
గలపాల గవిరయ్యాడే " "
మాయింటికి రావయ్యా " "
మనోహరము దించాడె " "
గాజులైన ఏసాడె " "
చెయ్యైన ఇచ్చిందే గలభల గౌరమ్మ
గాజులైన ఏసాడె గాజుల సెట్టి
వంగి దండము పెట్టిందే గలభల గౌరమ్మ
డబ్బులైన ఇయ్యమ్మా " "
మాపిటికి రావయ్యా గాజుల సెట్టి

మా పిటకి మా ఇంట్లోను గాజులసెట్టి
భోజనము చేస్తాను ,,
మా పిటకి వచ్చాడు ,,
ఇద్దరూ కలిసారు ,,
ఇంటికైన వచ్చారే ,,

గాజుల సెట్టి ఎర్రగొండకెళ్ళి ఎర్రమట్టిని, నల్లగొండకెళ్ళి నల్లమట్టిని తీసుకొచ్చి ఈ రెంటిని కలిపి తొక్కాడు. గాజుల పాకము తీసి, గాజులు తయారు చేసుకొని మలాహారము వేసుకొని ఒకసారి అద్దములో చూసుకొని బయలుదేరినాడు. తూర్పు, దక్షిణం, ఉత్తరం వీధులకి వెళ్ళి గాజులని కేకపెట్టాడు. అతని కేక విని గలభల గౌరమ్మ పిలిచింది. ఆవిడ పిలవగానే గాజులసెట్టి మలాహారము దించి గాజులు తొడిగాడు. గాజులు తొడిగించుకున్న తర్వాత తోచి దండం పెట్టే ఆచారముంది. అదేవిధంగా గౌరమ్మ గాజులు తొడిగిన తర్వాత వంగి దండం పెట్టింది. దండం పెట్టిన తర్వాత ఉబ్బుతియ్యమని గాజులసెట్టి అడిగినసరికి మా పిటకి (సాయంత్రం) భోజనం తయారు చేస్తాను రమ్మని చెప్పింది ఆవిడ కోరినట్లుగానే సెట్టి ఆరోజు రాత్రికి వచ్చాడు ఇద్దరూ కలిసారు.

గాజుల్లో రకాలను తెలియజేసే మరోపాటను గమనిద్దాం:

గాజులా గాజులా గాజులో ఏముంటావ్
గాజులో రకరకాలున్నాయి కొత్తగాజులె
ఇప్పుడొస్తున్నాయి కైలాస గాజులు
బాంబుగాజులు మంచి బాలామణి ప్లేటు
న చెంత్రు రామలక్ష్మి గాజులు
రోజా సుందర మంచి రాళ్ల గాజులు
అమ్మాయి చినవమ్మ అందమైన పేర్లు
జపాను కటింగు చంద్రవంకీయులు
ఆకుల ఫిరోజ వంకాయ రంగులు
కన్ను చెదిరిపోవ్వ కాపికావరులను
పేరు చెందిన పెల్లక్ గాజులు
మంచి కోరి తెచ్చిన చాంటారాలు
అల్లుయితే నాచేతి కారు రూపాయలు ధర వేల్ల
గాజులు రెండు చేతుల నిండా మెండుగా
తొడుగాలి ఆడవారలు చూసి ఆశ్చర్యపోవాలి
చూడగ మదిలో సోద్యంబు పుట్టాలి
ఈడు వారలు చూసి మెచ్చాలి
ఇవి వివి రంగులను కోవాలి

గొప్పగొప్పోరికీ కోరి తొడిగిన వాడ
ఇప్పుడే తెలియాలి నీ మెప్పు నంతయ్యా
అడ్డజీలుందేమో అడ్డు మొస్తుందేమో
అడ్డజీల నాకు కివంతైనా లేదు
లేకుంటే ఇంకేమి ఏ కష్టమూ లేదు
అబ్బబ్బ ఇది ఏమిటబ్బాయి
గోరు బదిమీ నొక్కబోకబ్బాయి
గోరు నొక్కలేదు కొద్దిగా నోర్చుకో
కదిలినట్టైతే గాజులే పగులును
రంగైన గాజులు రమణైన గాజులు" 4

ఈ పాటలో గాజుల రకాలు తెలియజేయబడుతున్నాయి. కైలాసగాజులు, బాలామణి ప్లేటు గాజులు, నచెంత్ర గాజులు, రామలక్ష్మి గాజులు, చంద్రవంకలాయులు, మంచి రాళ్ల గాజులు మొదలైనవి గాజులలో రకాలు. ఈ విధంగా గాజుల రకాలను చెప్పుకొంటూ గాజులతను గాజులమ్ముతున్నాడు. ఆ గాజుల రకాలు విని ఒక పడుచు పిలిచి ఆరురూపాయలిచ్చి ఆడవారు మెచ్చే విధంగా రెండు చేతుల నిండుగా గాజులు తొడగమంటుంది. గాజులు తొడిగే అతను ఆమె కోరినట్లు తొడిగాడు.

# చాకలి వాళ్ళ పాటలు:

గుడ్డలు ఉతకటం వీరి వృత్తి. వీరిని 'చాకలి' అని అంటారు. సాధారణంగా ప్రతి పల్లెలోనూ చాకలి వాళ్ళుంటారు. ప్రతి ఇంటి నుండి మాసిన గుడ్డల్ని తీసుకెళ్ళి ఉతికి ఆరబెట్టిన తర్వాత మరలా గుర్తుపెట్టుకొని తిరిగి తీసుకెళ్ళి ఎవరి గుడ్డలు వాళ్ళకిస్తారు. అందుకే "చదివినోడికన్న చాకలోడు మేలు" అనే సామెత జానపదుల్లో ఎక్కువగా ప్రచారంలో ఉంది.

వారికి బట్టలు మోయటానికి గాడిదలుంటాయి. గాడిదలు లేనివారు కృష్ణాజిల్లా ప్రాంతంలో గుడ్డలన్నిటిని మూట గట్టి తలకు తగిలించుకొని మోసుకొస్తారు. గుడ్డలుతికే ప్రదేశాన్ని "చాకిరేవు" అంటారు. చాకిరేవులో గుడ్డలుతికేటప్పుడు శ్రమను మర్చిపోటానికి పాటలు పాడుకుంటారు. ఈవిధంగా బట్టలుతుకుతూ పాడిన ఒక పాటను గమనిద్దాం:

చాకలి పాప బట్టలుతకంగా
చీరలుతకంగా
ఎలమింటి రాజు కొడుకు
ఎంటపడ్డాడుగా ---- ఎంటపడ్డాడుగా
నిలువె చాకలిదాన

నిలువ మన్నాడుగా .... నిలవి మన్నాడుగా
వెలమింటి రాజు కొడుకా
నేను చాకలి దాన్నిగ ... నేను చాకలి దాన్నిగ
కులము చాకలిదైతే
సజాము చాకలిదా .... సజము చాకలిదా
రత్నాలన్నా ఇత్తాను గాని
రాతే నా ల్లోనిగా ..... నాల్లోనిగా
నీ రత్నాలు మా మగవారికి
రొమ్మిన్న మోటుదునా ॥ 2 సా ॥
పగడాలన్న ఇత్తాను గాని
రావె నాల్లోనిగా .... నాల్లోనిగా
నీ పగడాలు మా మగవారికి
పలు వరుసను మోటుదువా
ఇలు వరుసను మోటుదువా
అన్ని సొమ్ములు మాలికి పెడితె
కాలన్న మోటుదువా
అరి కాలన్న మోటుదువా ॥ 5

ఈ పాట లో చాకలి పాప బట్టలు ఉతు
కూ ఉండగా ఎలమ కులానికి చెందిన రాజు కొడుకు వెంట

పడ్డాడు రాజు కొడుకు వెంట పడగానే కొంచెం తొందరగా నడిచి వెళ్తుంటుంది. అందుకే "నిలువే చాకలి దాన నిలువ మంటున్నాడు" అయితే ఆ అమ్మాయి నేను చాకలి దాన్నని చెప్తుంది. దానికి రాజు కొడుకు కులానికి మాత్రమే చాకలి దానివి గాని, సఖానికి కాదుగా అని బదులు పలుకుతాడు. రత్నాలు పగడాలు ఆశ చూపి తనతో రమ్మని అడుగుతాడు. అయినా రావటానికి ఆ అమ్మాయి ఇష్టపడదు. అవన్నీ తన మగవారితో పోలుస్తుంది.

## సాలె వాళ్ళ పాటలు:

బట్టలు నేయటం వీరి వృత్తి. కృష్ణా జిల్లా ప్రాంతంలో వీరిని "పద్మసాలీలు" అంటారు. నూలును సరిచేసి మగ్గం పై ఉంచి చీరలు, ధోవతులు మొదలైనవి నేస్తారు. రాట్నం త్రిప్పి నూలు వడకటం, కండెలు పట్టడం వంటి తేలికైన పనులను స్త్రీలు కూడ చేస్తారు. ప్రస్తుతం స్త్రీలు కూడ మగ్గాలపై బట్టలు నేస్తున్నారు. వీరిని "చేనేత కార్మికుల"ని పిలుస్తారు. వీరు మగ్గంలో బట్టలు నేసేటప్పుడు పాటలు పాడుతుంటారు. అలా పాడుకునే పాటల్లో ఒక పాటను గమనిద్దాం:

" మా ఊరి సాలియన్న

మగ్గం పెట్టి నెయ్యరా
మడుపు చీరలు నెయ్యరా
పైట చెంగూన రెండు
పావురాలు నెయ్యరా
మా వూరి సాలియన్న
మగ్గం పెట్టి నెయ్యరా
మడుపు చీరలు నెయ్యరా
కెట్టూ చెంగున రెండు
గువ్వ పిల్ల నెయ్యరా
మా వూరి సాలియన్న
మగ్గం పెట్టి నెయ్యరా
మడుపు చీరలు నెయ్యరా
కుచ్చె చెంగూన రెండు
నెమలి పిల్ల నెయ్యరా
మా వూరి సాలియన్న
మగ్గం పెట్టి నెయ్యరా
మడుపు చీరలు నెయ్యరా. 6

ఒక యువతి వాళ్ళ ఊరి సాలియన్నతో త
నకోసం ఒక మడుపు చీర నెయ్యమని చెపుతుంది.

ఆ చీరకు పైట చెంగున రెండు పావురాలను, కట్టు చెంగున గవ్వపిల్లల్ని, కుచ్చీల దగ్గర నెమలి పిల్లని వేయమని చెపుతుంది. సాలెవాళ్ళు అందమైన రంగులలో బట్టలను నేస్తూ ఉంటారు. అందుకే ఆపడుచు తనకిష్టమైన రీతిలో చీర నేయమని సాలెయన్నకు వివరిస్తూ పాడినదే పై పాట.

దీనికి సంబంధించిందే మరొక పాటను గమనిద్దాం:

నా సాలోడు నేసిన సన్నగిలకల సీర వల్లె రాజసమ్మాడి
కట్టు చెంగుల మీద కాకి పిల్ల నేసాడు "
నడుము యంచుల మీద నాగపాము నేసాడు "
పైట చెంగుల మీద పావురాళ్ల నేసాడు "
ఆ చీర కట్టుకొని వొంగి వొంగి వెళుతుంటే "
ముల్లు విరిగినది ముల్లు దియ్యు సమ్మడి "
ముల్లు దియ్యి రాజ ముల్లు దియ్యి రాజ .
నీకు ముల్లు దీస్తె నాకేమిస్తావే "
మక్కాయినిస్తాగాని ముల్లు దీయి సమ్మాడి "
నీలాంటి అక్కాయి నాకు లేదంటే "
మా చెల్లెల్నిస్తాగాని ముల్లు దియ్యి "
నీలాంటి చెల్లెలు నాకు లేదంటే "
మా వదినను ఇస్తాగాని ముల్లుదియ్యి "

మీలాంటి వదిన మాకు లేవంటే వల్లరాజనవ్వాడె
నేసైనా వస్త్రాగాని ముల్లు దియ్యిరాజ ॥ 7

సాలివాడు తనకిష్టమైన సన్నగిలకల చీర నేశాడు. ఆచీర మీద కట్టు చెంగూన రెండు కాకిపిల్లల్ని నేశాడు నడుమ యంచుల మీద నాసపాము నేశాడు. పైటచెంసల మీద పావురాల్ని నేశాడు. అలాంటి చీర కట్టుకొని బయలు దేరిన యువతికి ముల్లు గుచ్చుతుంది. తనకు ఎదురైన రాజు అనే వ్యక్తిని ముల్లు తీయమని అడుగుతుంది. అతడు ముల్లు తీస్తే ఏమిస్తావంటాడు. చెల్లిని, అక్కను, వదినను ఇస్తానంటుంది. వాళ్ళందరూ నాకున్నారంటాడు. నేనైనా వస్తాను ముల్లు తియ్యమనే సందర్భములో పాడినది పైపాట.

## లంబాడి వారి పాటలు:

కృష్ణా జిల్లా ప్రాంతంలో లంబాడి వారు అంతగా లేరు. ఉన్న కొద్దిమంది మాత్రం చాలా దూరంగా మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు. వీరిలో కొంతమంది పాలేర్లుగా, మరికొంతమంది స్వయంగానూ వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. వీరియొక్క వేషభాషలు ప్రత్యేకంగా ఉంటాయి.

స్త్రీలు శరీరం నిండా నగలు ధరిస్తారు. తల వెంట్రుకలను చిన్న చిన్న జడలుగా అల్లి, వాటికి చివరన

ఝుంకాలు లాంటి వెండి ఆభరణాలు ధరిస్తారు. మోచేతుల వరకూ ఎముకలతో చేసిన గాజులు వేసుకొంటారు. రెండు, మూడు రకాల బట్టలతో కుట్టిన రైక, లంగా ధరించి ఓణిని తలపై నుంచి కొంగు వేసుకొంటారు. రైకలకు వెనుక వైపున వదిలి వేయబడి వుంటుంది. లంగాలు, పరికిణీలపై అద్దాలు, నాణాలు కుట్టుకుంటారు. కాళ్ళకు కడియాలు ధరిస్తారు. లంబాడి భాషకు లిపి లేదు. అస్పష్టమైన తెలుగు మాట్లాడుతుంటారు. వీరు నివసించే గూడెల్ని "తండా" అంటారు. వారు శ్రమను మర్చిపోవడానికి పాడుకున్న పాటల్లో ప్రముఖమైన పాటను గమనిద్దాం:

"లంబాడి లంబాడి లంబాడన్నో
లంబాడోళ్ళ రామదాసు లంబాడన్న
పాడుగుడిసెలకైన లంబాడన్నో లంబాడన్న
ఒక్కడివే గటికుడివో లంబాడన్నో
లంబాడి లంబాడి లంబాడన్నో
ఏడుగురి పెళ్ళాలకి లంబాడన్నో లంబాడన్న
ఒక్కడివే మొగుడువో లంబాడన్న
లంబాడి లంబాడి లంబాడన్నో
రెడ్డోరి కోడైన లంబాడన్నో లంబాడన్న.

రాములమ్మున్నది లంబాడన్న
తేత తేత పుట్టింది లంబాడన్నో లంబాడన్న
త్రివిడను నచ్చ్యతే లంబాడన్నో
నీ వశం చేసుకో లంబాడన్నో లంబాడన్న
లంబాడి లంబాడి లంబాడన్నో
లంబాడోళ్ళ రామదాసు లంబాడన్న
రామ్ములమ్మ సీతను లంబాడన్నో లంబాడన్న
రామదాసు లాగాడెం లంబాడన్న
లంబాడి లంబాడి లంబాడన్నో
లంబాడోళ్ళ రామదాసు లంబాడన్న " 8

లంబాడి వాళ్ళలో రామదాసు బాలా బలవంతుడు. ఏడు గుడిసెలకు ఇతడు ఒక్కడే ఘటికుడు. ఏడుగురు భార్యలకు కూడ ఇతడు ఒక్కడే భర్త. రెడ్డి వారి బిడ్డయైన రాములమ్మ బాలా అందంగా ఉంటుందని త్రివిడను వశం చేసుకోమని చెప్పారు. అతడు రాములమ్మను వశం చేసుకోవటానికి ప్రయత్నిస్తాడు.

మరొక పాటను గమనిద్దాం:

" లంబాడీల వారి పల్లెంట వేగారమె
విన్నారమాయెనె నాతోడి

భీయూ భీంలా బాంధ లేవ
బిసకు.గున్నావె
బయ్యాళ్ళ లో మాడుగట్టుకొని
ఊగు బున్నావే అరె... అరె ॥ భీయా ॥
వటి పాలలా గట్టి పెరుగలా
లొట్టి ముంతలా ముంతకల్లులా
బత్త బత్త గున్నావో
మత్తెక్కుస్తున్నావె
చిత్తారు పాయలాగె
నను చంపు తినమాకె ... ॥లంబాడిల॥
విప్పసారానో తాగిపిస్తానో
అప్పుచేసి నీ నల్ల
కొప్పు లవగ తెస్తానె ॥ లంబాడిల ॥
బెట్టు మానవె సొట్టుదాచకె
చెట్టు పట్టాగా బిందు తెయ్యావె
పట్టుకుంటె జారకుండు
కట్టుకుంటె ఊడకుండు
లాంఛి కట్టి బొట్టు పెట్టి
నిన్నేలుకుంటానో ॥ 9
॥ లంబాడిల ॥

ఒక జంట పాడుకున్న పాట. వయసులో ఉన్న యువతిని చూసి గట్టి పెరుగులా సన్నావు, నిన్ను చూస్తుంటే మత్తెక్కుతున్నదని అప్పు చేసైనా నగ తెస్తానని ఆ యువకుడు అంటున్నాడు. బెట్టు మాని చెట్టపట్టాలుగా అనలో కలిసి చిందులెయ్యమని పట్టుకుంటే జారకుండా తాళిబొట్టు కట్టి వివాహం చేసుకొని ఏలుకుంటానంటూ పాడుతున్న సందర్భంలోనిది పై పాట.

## మాల మాదిగవారి పాటలు:

" జానపద గాథల్లో విరివిగా స్పృశింపబడ్డ వర్ణం మాదిగ వర్ణం. వీళ్ళు తమను తాము జాంబవ దాసులని చెప్పుకుంటారు వీరి మత గ్రంథం 'జాంబపురాణం' జాంబవంతుడు వారి కులపురుషుడు. ఆయన వారసులే మాదిగ వాళ్ళు. సంప్రదాయ సాహిత్యంలో స్థానం సంపాదించిన అరుంధతి వీరి యింటి బిడ్డ. జమదగ్ని అర్ధాంగియగు రేణుక వీరి యిలవేల్పు". 10

మాల మాదిగలు హరిజనులుగా పిలువబడుతున్నారు. నాగలి కట్టే తాళ్ళను, మోటకు ఏతంకు అవసరమయ్యే 'తాండం' 'దండెడ' లను మాదిగ వారు

తయారు చేస్తారు. తాటి చెట్టు యొక్క పచ్చి మట్టలను నరికి, వాటిని ఎండ బెట్టి, వాటి నుండి నారను తీసి తాళ్ళను అల్లుతారు. చర్మానికి సంబంధించిన పనులన్నీ వీరు చేస్తారు. చెప్పులు కుడతారు. ఇది వీరి ప్రత్యేకమైన వృత్తి. ఈ వృత్తి చేస్తున్నప్పుడు వీరు శ్రమను మరిచి పోవటానికి అనేక పాటలు పాడుకుంటారు.

మాల వారికి ప్రత్యేక వృత్తి లేదు. వీరిలో ఎక్కువ మంది కూలీలుగా కార్మికులుగా తమ జీవనాన్ని సాగిస్తుంటారు. వీరు నివసించే ప్రాంతాలు "హరిజన వాడలు" గా పిలువబడుతున్నాయి.

పచ్చి చర్మాన్ని చెప్పులుగా తయారు చేస్తున్న సందర్భంలో వారు పాడిన పాట ఈ క్రింది విధంగా ఉంది.

" ఎద్దును పొడిచాడే వాడు తోలు వలిచాడే తీగో రట్టుమల్లె తీగె
తోలు వలిచాడే వాడు సున్నం వేశాడే " "
సున్నం వేశాడే వాడు అట్లు కోశాడే " "
అట్లు కోశాడే వాడు చెప్పులు కుట్టాడే " "
చెప్పులు కుట్టాడే వాడు పాటికల మీదనే " "
పాటి తల మీదనే వాడు బావ్మనేశాడే

న వాటిని పాడి చేసి ఈ చర్మానికి దట్టంగా పట్టించి మరలా ఒక వారం రోజుల వరకు అట్లానే ఉంచుతారు. ఈవిధంగా ఒక నెలరోజులలోపు పచ్చి చర్మం చెప్పులు కుట్టేటోటగా తయారవ్వుతుంది. లెదర్ గా తయారైన చర్మాన్ని అట్టలు కోస్తారు) ఈ సున్నంలో వేసినదానిని బాగుచేసి అట్టలుగా కత్తిరిస్తారు. ఈ అట్టలుగా కత్తిరించిన వాటిని చెప్పులుగా కుడతారు పాటికల మీద చెప్పు కుట్టి, బొమ్మను వేసి చాలా అందంగా తయారు చేస్తాడు. ఇతడు తయారు చేసిన చెప్పులను చూసి ఇష్టపడి ఒక పడుచు ఆ చెప్పులను కొనుక్కోవాలని బేరము చేయబోయింది. కాని ఆ మాదిగతను చెప్పుల బేరము చేయనివ్వలేదు. కొంటవుంది ఆడువారితో ఎక్కువ సేపు మాట్లాడటానికి ఇష్టపడరు. సమాధానం చెప్పరు. ఆ అమ్మాయి అతనిని మరల అడిగింది. అతను సమాధానం చెప్పలేదు. మా అమ్మాయినిస్తేను చెప్పుల బేరము చెప్పమంటుంది. మీ యమ్మాయింటమ్మాయి మాకు ఉందంటాడు. చెల్లెలు నిస్తానంటుంది. నీ చెల్లెళ్ళంటి చెల్లెళ్ళు నాకూ ఉన్నారని సమాధానం చెపుతాడు. అదే విధంగా అక్కను, మరదలిని, వదినని ఇస్తానంటుంది. ఎంతమందినిస్తానన్న బేరము చెప్పడు చివరకు నేనన్న వస్తాను చెప్పుల బేరము చెప్పమంటుంది.

ఇవాళ వస్తానన గానే అతడు పక్కన నవ్వి పేరేము చెప్తాడు.

ఉన్నత వర్ణానికి (కులం) చెందిన ఒక మున
సబుగారమ్మాయి మాల కులానికి చెందిన యువకుని వివా
హం మాడి అను పడుతున్న బాధ గురించి ఈ క్రింది పాటలో
వివరిస్తుంది.

నే మునసబు గారి ముద్దుకూతురిని మాలోలక్కలారో
నే కరణం గారి కన్నకోడలిని మా అక్కలారో
ఆడు తిన్న అన్నం ని తినమంటాడే మాలోలక్కలారో
ఆడు ఎంత చూత్తనే వాంతులొత్తానాయి మా అక్కలారో
నే టెర్లిన్ చీరలు కట్టిన దాన్ని మాలోలక్కలారో
నాకు నేత చీరలే ప్రాప్తమాయెనే మా అక్కలారో
నేను నవారి మంచం మీద పండి యున్న దాన్ని మాలోలక్కలారో
నాకు నులక మంచమే ప్రాప్తమాయెనే మా అక్కలారో
నేను పరమాన్నం తిన్నదాన్ని మాలోలక్కలారో
నాకు పచ్చడన్నం ప్రాప్తమాయెనే మా అక్కలారో" 12

మునసబుగారి కూతురు మాలకులానికి
చెందిన యువకుడిని వివాహము చేసుకొంది. మాలవారు
చాలా తక్కువ నంజుకుని 'గటక' తాగుతారు వివాహము చే
సుకున్న తరువాత అతడు ఏమి తినమంటే దానినే తినాలి.

వాడు తిన్న అన్నం తినమంటాడని వాడివైపు చూస్తే నోట వాంతి వస్తుందని ఆమె మాలకులానికి చెందిన ఆడవాళ్లకు వినిపిస్తుంది. మునసబుగారి కూతురంటే ఎక్కువ ఖరీదు కల చీరలు నగలు ధరించి వుంటుంది. టెర్లిన్ చీరలు కట్టిన దాన్ని నాకు నేల చీరలతో ప్రాప్తమాయెనేయని, నవారు మంచం మీద పడుకున్న దాన్ని. నులక మంచమే ప్రాప్తమాయెనని బాధపడుతుంది. సహజంగా ఎక్కువ కులస్త్రులు తక్కువ కులస్త్రలను వివాహం చేసుకోవటం వల్ల ఎలాంటి సమస్యలు వస్తుంటాయో ఈ పాట ద్వారా తెలుస్తుంది.

మరొక పాటను గమనిద్దాం.

మాదిగోళ్ళ చిన్నది పదును మీదున్నది
చాటి కేసి రమ్మంటే కన్నేసి పదమని "మాదిగో"
ఇంటి వారు చూస్తారని ఇంటెనకల నుండ వెళ్ళితే
ఇరుగు పొరుగు వారు చూసి పాపాల పెట్టారె
తిరిగి తిరిగి తిరగలేక అలసిపోయి ఆ జంట
మల్లయ్య కుంట కాడ మంచినీళ్ళకి వెళితే
కుంట కాడ నల్లయ్య నిక్కినిక్కి చూడగ "మాదిగో"
ఆ తెల వయసు జంటకే సిగ్గమె అనిపించె
మాదిగోళ్ళ చిన్నది పదును మీదున్నది

ఇల్లు వదిలాము ఈదులోకి వచ్చాము
అచ్చటు ముచ్చటు తీర్చుకుందాము
ముచ్చటగా మూడు ముళ్ళు వేసేస్తా . మాదిగ. 13

ఆట పిల్లలు యుక్త వయస్సుకు రాగానే పదును మీదున్నదంటారు. మాదిగ కులానికి చెందిన యుక్త వయస్సు యువతి పదును మీదుంది. ఆమెను చూసి ఒక యువకుడు చిటికేసి పిలిచాడు వీరిద్దరికి ఇంతకు ముందే పరిచయముండి ఉంటుంది అందుకే అతడు చిటికేసి పిలవగానే కన్నులో పదమని సైగ చేసింది. వయస్సులో ఉన్నవారు ధైర్యంగా మాట్లాడుకోవటానికి భయపడి సైగలు చేసుకొంటారు. ఆ విధంగానే వీరిద్దరూ సైగ చేసుకొని ఇంటి వారు చూడకుండ ఇంటి వెనక వైపు నుండి వెళుతుంటే ఇరుగు పొరుగు వారు చూశారు. ఆ జంట చాలా ప్రదేశాలు తిరిగి ఇక తిరగలేక దాహం కోసం మల్లయ్య కుంట (చిన్న నీటి చెరువు) దగ్గరకు వచ్చారు. వారు వచ్చేసరికి కుంట దగ్గర నల్లయ్య వీరిని నిక్కినిక్కి చూస్తున్నాడు. సాధారణంగా పెళ్ళి కాని జంటలు కనిపిస్తే ఆ సమాజం లోని వారందరు ఈ విధంగానే చూస్తారు. అతను చూడగనే వారిద్దరికి సిగ్గనిపించింది. ఈ బాధలన్నీ భరించలేక వారిద్దరూ చివరకు వివాహం చేసుకోటాన్ని

సిద్ధపడ్డారు. ఈ పాట ద్వారా వీరువ్వరు తిరిగి తిరిగి వివాహము చేసుకున్నట్లుగా తెలుస్తుంది.

## ఎరుకల వాళ్ళ పాటలు:

ఊరికి దూరంగా గుడిసెల్ని వేసుకొని వీరు అతి నికృష్టమైన జీవితాన్ని గడుపుతుంటారు. ఈతాకులను మధ్యలో ఉంచే ఈనెలతో తట్టలు, బుట్టలు అల్లుతారు. ఇది వీరి వృత్తి. పందుల్ని పెంచుతారు. పందులే వీరి సంపద. వీరు వంటి నిండా బట్టలు వేసుకోరు కొంతమంది స్త్రీలు ఎరుక (సోది) చెప్తుతారు. ఒక ఎరుకల స్త్రీ పాడిన పాట ఈ క్రింది విధంగా ఉంది.

ఎరుకలింటి కల్లో ---- హా
బుట్టకు నేను బోతె .... హా
బుట్టలో ఉందత్రా ---- హా
నాల్గకాళ్ళ తేలా ---- హా
నడుమేలు కుట్టింది ... హా
నరాని తెక్కుంది ... హా
చరుకుక్కు మంటుంది .... హా
మెరుకుక్కు మంటుంది .... హా
అక్క చేతి మందూ .... హా

అసలే పడదాయె .... హా
మామ చేతి మందు .... హా
మొదలె పడదాయె ... హా
బావ చేతి మందూ .... హా
బాధలే కలిగాయీ ...... హా
చేరు బియ్యమల్లో ---- హా
గిద్దెడ్డార కందిపప్పు — — హా
కమ్మగ వండల్లో ... హా
హామ్మె ... అయ్యా ——— 14

ఒక ఇంటి కోడలు బుట్టకోసం ఎరుకలి వారింటి కెళ్ళింది. బుట్టలో నాల్గ కాళ్ళ తేలుండి (తేలు) ఆవిడ మధ్య వేలును కుట్టింది. ఆ విషయాన్ని అత్తగారికి వివరిస్తుంది ఆ కోడలు. తేలు కుట్టగానే నరాని కెక్కిందని చెప్పగానే అత్తగారు మందిచ్చారు. అత్త చేతి మందు పని చేయలేదు. మామ గారి మందు, బావగారి మందు కూడ పని చేయలేదని చెప్పే సందర్భంలో పాడినది పైపాట.

ఎరుకలి స్త్రీ పాడిన మరొక పాటను గమనిద్దాం:

"ఓ ఎరికిల వెల్లి ఓ మాయల మల్లి
మందు బెట్టావు పోరా ఎరికిల వెల్లి

మాయ చేసావు పోరా ఎరికెల వెల్లి
ఓ శుక్రవారం నాడు చుక్క బొడిచిన కాడ
మొక్క మొలిచిన కాడ ముగ్గురు కూచున్న కాడ
జాస చేసావు పోరా ఎరికిల వెల్లి
మాయ జేసావు పోరా ఎరికిల వెల్లి
ఓ డబులు ఇంజను కాడా
జోడు విషనూ కాడ
జాస చేసావు పోరా ఎరికిల వెల్లి
ఓ ఎరికిల వెల్లి ఓ మాయల మల్లి
మందు బెట్టావు పోరా ఎరికిల వెల్లి
మాయ చేసావు పోరా ఎరికిల వెల్లి .

ఒక ఎరుక స్త్రీ తన ప్రియుడు మాయ మాటలు చెప్పి వశం చేసుకోవడానికి ప్రయత్నించిన సందర్భంలో పాడినది పై పాట.

## యానాది పాటలు:

గిరిజనులు సామాన్యంగా అడవుల్లో, కొండకోనల్లో ప్రకృతి మాత ఒడిలో ఆధునిక నాగరిక జీవనానికి అల్లంత దూరంలో నివసిస్తూ ఉంటారు. యానాదులను ప్రధానంగా 'మంచి యానాదులు' 'చల్లా యానాదులు' గా విభ

జిస్తారు. ఈ రెండు తెగలకు ప్రత్యేక లక్షణాలున్నాయి మంచి యానాదులను 'రైతుయానాదులు, రెడ్డియానాదులు' అని కూడ అంటారు. వీరు వ్యవసాయాన్ని జీవనాధారంగా చేసుకొని వీలయినంత వరకు పరిశుభ్రంగా జీవిస్తారు. మిగతా సమాజంలో వీరికి తిరస్కారం అంతగా ఉండదు. చల్లా యానాదుల జీవన విధానం ఇందుకు భిన్నంగా ఉంటుంది.

పెళ్ళిళ్ళు పేరంటాలలో మిగిలిపోయి, పులిసి పోయిన ఆహారాన్ని వీరు తెచ్చుకొని తింటారు. ఇలా పులిసిపోయిన 'చద్ది' అన్నం తింటారు కనుకనే వీళ్ళు 'చల్లా యానాదులు'గా పరిగణనలోకి వచ్చివుంటారు. ఈ చల్లా యానాదులనే 'కప్పల యానాదులని' కూడ అంటారు. ఎందుకంటే కప్పల్ని పట్టుకొని తినడం, అమ్మడం కూడ వీళ్ళ జీవన విధానంలో ఒక భాగం. వీళ్ళనే అడవి యానాదులు అనటం కూడ కద్దు. మంచి యానాదులుగా పిలవబడేవారు ఈ చల్లా యానాదులలో కలవరు. ఈ చల్లా యానాదుల్ని కొన్ని చోట్ల 'గరప' యానాదులు' చెట్ల యానాదులు అని కూడ పిలుస్తుంటారు. చెరువు గట్ల మీద, కాల్వ గట్ల మీద వెదురు బొంగులు వంచుకొని తాటాకు గుడిసెలు వేసుకొని ఉంటారు. స్థిరమైన కుటుంబ వ్యవస్థ లేకుండ, స్పష్టమైన జీవన విధానం లేక అనాగరికంగా అపరి

సుఖంగా వుంటాయి ఈ యానాదుల జీవితాలు.

చెంచులు - యానాదుల మధ్య తేడా:

"మైదానాలలో మనకు కనిపించే చెంచులు-యానాదులకు కొన్ని పోలికలున్నాయి, కొన్ని తేడాలున్నాయి. ఈ రెండు తెగలు 'సంచార' జీవన విధానాన్నే అనుసరిస్తారు. వెదురు బొంగులు విరుచుకొని చిన్న చిన్న గుడిసెలు వేసుకొంటారు. ఋతువులు మారినప్పుడల్లా తమ ఆహార అవసరాల కోసం తగిన ప్రాంతాలకు వలసపోతూ వుంటారు. పెళ్ళిచేసుకోవడం విడిపోవడం రెండు తెగలలోనూ సామాన్యమైన విషయం. రెండు తెగలూ ఇంకా ఆహార సేకరణ కోసం ఊరూరా తిరిగే స్థాయిలోనే వున్నారు. వ్యవసాయం చేయడం ఇద్దరికీ సరిపడని వృత్తి. వారి ఇంటి పేర్లలో కూడ కొన్ని సామ్యాలుంటాయి." 16

అయితే చెంచులు విల్లంబులు ధరించి వేటాడటమే ఇప్పటికి ప్రధాన వృత్తిగా భావిస్తుంటే యానాదులు మాత్రం విల్లంబులు ధరించరు, తమకంటూ కొంత భూమిని ఉండాలని, తాము నివసించే అడవిలోని ఫలసాయం తమకే దక్కాలని చెంచులు ఆశిస్తారు. యానాదులలో అసలు అటువంటి భావనే ఉండదు. సామాజికంగా ఎదగాలనే కోరిక యానాదుల్లో మచ్చుకైనా కనిపించదు.

రైతు యీనాదులు వ్యవసాయం చేస్తూ శ్రమను మర్చిపోవ
టానికి పాడుకునే పాటలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

చెంచులు చెంచులు నందానో
అడవి చెంచులమయ్యా "
అడవి చెంచులమయ్యా "
పూరి చెంచుల మయ్యా "
చెట్టు చెట్టుకు అరిగే "
పుట్ట పుట్టకు అరిగే "
అడవి చెంచుల మయ్యా "
పల్లె పల్లెకు అరిగె "
చెట్టు చెట్టుకు అరిగె "
ఊరు ఊరు అరిగె "
ఊరి చెంచుల మయ్యా "
పల్లె చెంచులమయ్యా "
సాహేబు సత్తిబాబు మూడారో "
గంగ ఒడ్డుకు వారు వెళ్ళారో "
గంగలో సిరిగంగ లాడరో "
చక్రాని చక్రాని "
మేలు చక్రాని గాని "

218-A

ఏటి బిడ్డకు వారు వెక్కొరో

వారిద్దరు ఒకరికో ఒకరు

నువ్వైతె చక్రనే నందానో

నేను చక్రని గాని "

ఏటి బిడ్డకు వారు "

ఎక్కి వారైతేను "

నిలువు బద్దా బొమ్మో "

నీడలె చూస్తారె "

సూర్యుడో మెచ్చంగ "

చుక్క బొట్టు బెట్టారె "

పరిహాసుడు మెచ్చంగ "

పచ్చబొట్టు బెట్టారె "

నేను చక్రని గాని "

నువ్వైతె చక్రనె "

ఆకసుడు మెచ్చంగ "

ఆకు బొట్టు పెట్టారె "

పట్టు చీరాలమ్మ "

ధరించి చెంచూల "

యప్పుడో చెంచూల "

సాతేల మైతేను నందానో

ఏమాని పలుకుద్ది "

మా యన్న లొత్తారు "

నూ పారిపోవయ్య "

మా యన్న లొత్తారు "

నీ ప్రాణాలు తీత్తారు "

నిన్నైన పొడుత్తారు "

ముక్కలై ముక్కలై "

నెత్తురు వత్తుంటి "

నేనైన చూడలేను "

పారిపో సత్తిబాబు "

మా యన్న లొత్తారు "

అడివి చెంచుల మయ్య "

ఊరి చెంచుల మయ్య "

మా యన్న లొత్తేను "

మాకేమి భయమున్నె "

మేమైతే నమ్మ "

మా యొక్క అన్ననైన "

ఒక్క దెబ్బకు మేము "

పొడిచైన వెళలాము నందానో.

నిన్నెత్తు కెళలాము    "    17

ఈ పాట చెంచుల యొక్క స్థితిని తెలుపుతుంది. అడవి చెంచులని, పూరి చెంచులని, వారు చెట్టు చెట్టుకు, పుట్ట పుట్టకు తిరుగుతారని తెలుస్తోంది. చెంచు తెగలో ఆచార సంప్రదాయాలు చాలా కట్టుదిట్టంగా ఉంటాయి. వారిలో ఎవరైనా ఒక జంట తప్పుచేస్తే వారిని తమ తెగనుండి వెలివేయటం లేదా వారికి జరిమానా విధించటం జరుగుతుంది. సావేలు, సక్రిబాబు అనే చెంచు వారు ఏటి దగ్గరకు వెళ్ళి దానిలో స్నానమాడారు. బహుశా వీరు యవ్వనస్తులై ఉంటారు. వీరు స్నానమాడిన తర్వాత వారిలో వారు ఎవరు ఎక్కువ అందంగా ఉన్నారు అని వాదులాడుకున్నారు. నిలువుటద్దం ముందు నిలబడి నీడలు చూశారు. సూర్యుడు మెచ్చుకొనే విధంగ చుక్కబొట్టు పెట్టుకొన్నారు పరిహాసుడు మెచ్చె విధంగ పచ్చబొట్టు పెట్టుకున్నారు. చెంచిత పట్టుచీర కట్టుకుంది. ఈ విధంగా సరదాగా కొంతసేపు గడిపిన తర్వాత సావేలు మా అన్నయ్యలొస్తారు ఇక నువ్వెళ్ళు అంటుంది. లేకపోతే వారు నీ ప్రాణాలు తీస్తారంటుంది. మీ అన్నయ్యలు వస్తే నాకు భయం లేదు. వాళ్ళను

చంపి నిన్ను ఎత్తుకెళతానని సత్తిబాబు చెప్పుతాడు. ప్రేమించుకున్నవారికి తెగింపు ఉంటుందని పై పాట ద్వారా తెలుస్తుంది

ఎరుకలస్త్రీ పాడిన మరొక పాటను గమనిద్దాం:

పొద్దు బాలా పోయె పోవారె పల్లెలకు
దారి తొలగరా ఫల్లుడా నేస్త్రా
గోరి గోరి మంట చీకటా
లక్క మేడలిస్తా ఈ పాలిటడవిలో
వుండి చూడవె చెంచిలా నీవు
గోరిగోరి మంట చీకటా
ఈల విళ్ళు వారు మా చెంచు వారు
లక్క మేడలబ్బునా సామీ
గోరిగోరి మంట చీకటా
పట్టె మంచాలిస్తా ఈ పాలిటడవిలో
ఉండి చూడవె చెంచిలా నీవు
గోరిగోరి మంట చీకటా
వేల బాపలి వారు మా చెంచువారు
పట్టె మంచ మబ్బునా సామీ
గోరిగోరి మంట చీకటా

సన్న బియ్యాలట్టా ఈ పాంటడవిలో
ఉండి చూడవె చెంచిలా నీవ్వా
గోరిగోరి మంట చీకటా
ముతక బియ్యం తినే మా చెంచువారము
సన్న బియ్యాలబ్బునా సామీ
గోరిగోరి మంట చీకటా
చిటుకు చీరా లట్టా ఈ పాంటడవిలో
ఉండి చూడవె చెంచిలా నీవ్వా
గోరిగోరి మంట చీకటా
ముతక చీరలు కట్టేమా చెంచువారము
సిటుకు సీరలబ్బునా సామీ
గోరిగోరి మంట చీకటా " 18

ఒక చెంచిత అడవిలో
కట్టెలను కొట్టి వాటిని తీసుకొని వస్తుంటే ఒక తొప్పు చెంచితకు అడ్డు నిలుస్తాడు చెంచిత చీకటి పడుతుంది దారి లాలగ మంటుంది. చెంచితను వశం చేసుకోవటానికి ఎన్నో ఆశలు చూపుతుంటాడు తనతో వస్తే లక్కమేడలు కట్టిస్తానంటాడు ఈత ఆకులతో కట్టుకున్న ఇళ్ళు మావి ఈత ఇళ్ళలో ఉండగా వారికి లక్కమేడలు అబ్బుతా వాటిలో మేము ఉండ

టానికి అగమని సమాధానం చెబుతుంది.

పట్టె మంచాలిస్తానంటే, ఈత చాపల మీద పడుకొనే వారికి పట్టె మంచాలు అబ్బవంటుంది. సన్నబియ్యం ఇస్తానంటే ముతక బియ్యం తినేవారము, మాకు సన్న బియ్యాలబ్బవంటుంది. ఇలాగ ఎంత తిని చూపినా ఈ చెంచిత లొంగదు. ఈ విషయం పైపాట ద్వారా చెంచెత స్త్రీలు కట్టుబాట్లని అధిగమించని మనస్తత్వం కలవారని తెలుస్తోంది.

## గౌండ్ల వారి పాటలు:

గౌండ్ల వారి ప్రధాన వృత్తి కల్లుగీసి అమ్మటం. తాటి చెట్ల నుండి, ఈత చెట్ల నుండి కల్లుగీస్తారు. కృష్ణా జిల్లా ప్రాంతంలో వీరు నివసించే వీధులు ప్రత్యేకంగా ఉంటాయి. ఈ వీధులను "గవళ్ళగూడెం" అని అంటారు. ప్రతిరోజూ ఉదయం కల్లుగీస్తుంటారు. తాటి చెట్టు మట్టలకు కుండలను తగిలిస్తారు. చెట్టు నుండి వచ్చే కల్లు ఈ కుండలలోకి జారుతుంది ఈ విధంగా కడవలో పడిన కల్లును గౌండ్లవారు ఉదయమే వచ్చి నడుముకు కట్టిన తాడు ఆధారంతో తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి, దాన్ని వేరొక కుండలో నింపి దానిని నడుముకు కట్టుకొని కిందకి దిగి కావలసిన వారికి కల్లుపోస్తారు.

మగవారు కల్లుగీసి తీసుకొస్తే ఆడవారు ఇంటి దగ్గర అమ్ముతుంటారు. శ్రామికులు పగలంతా కష్టపడి పనిచేయుటం వల్ల వీరు ఎక్కువగా మద్యాన్ని సేవిస్తుంటారు. కల్లు తక్కువ ధరకు లభిస్తుంది కాబట్టి వీరు కల్లును ఎక్కువగా తాగుతారు.

కల్లు తాగటానికి వచ్చిన ఒక శ్రామికుని పాట:

ఏమి చినదానా ఈడు సక్కని దానా
కల్లులో గంజాయి కలగలిపినావా

కల్లు ముంతతోడు కాటమయ్య తోడు
కల్లులో గంజాయి కలగలపనేదు

ఏమి చినదానా ఈడు సక్కని దానా
కల్లులో గంజాయి కలగలిపినావా

వంగతోట తోడు సంకబిడ్డ తోడు
కల్లులో గంజాయి కలగలపనేదు.

ఏమి చిన్నోడా యమాసోకు కాడ
కాసు లేని పని కాదు చిన్నోడ

రారొ చిన్నోడ పోర చిన్నోడ
రమణి ముచ్చుల దండ తేర చిన్నోడ

రాగి చెట్టెక్కేవు రాగాలు తీసేవు
రైకకు పైకము తేర చిన్నోడ . ఏమి॥

కల్లు తాగింది మత్తుగా నున్నది
కొత్త పాలెం కాడ కోమటిది . ఏమి॥

సారాయి తాగింది సరసము లాడింది
చౌటు పల్లి కాడ సాకలది

ఏమి చినదానా ఈడు చక్కని దాన
కల్లులో గంజాయి కలగలిపినావు . ఏమి॥ 19

ఒక ప్రియుడు పగలంతా శ్రమపడి, ఇంటికి వచ్చాడు ప్రియురాలు ఇచ్చిన కల్లు తాగటం మొదలు పెట్టి, అలని ప్రియురాలు కల్లులో గంజాయి కలిపిందని వాదు లాడు తున్న సందర్భంలోది పై పాట.

ఈ వృత్తి సంబంధమైన శ్రామిక గేయాల్లో ఎక్కువగా శృంగార గేయాలు చోటు చేసుకొన్నాయి. వాటిలో కొన్ని గేయాలను పేర్కొన్నాను.

వ్యవసాయదారుడు ఒక్కడి వల్లనే వ్యవసాయం సాగదు. అతనికి అనేక ఇతర వృత్తుల వారు సహాయ పడితేనే గాని పంటలు పండవు. వ్యవసాయ సంబంధమైన పనులు చేసేటప్పుడు రైతులు, రైతు కూలీలు ఏ విధంగా పాటలు పాడుకుంటారో అదే విధంగా కొన్ని ఇతర వృత్తుల వారు కూడా తమ తమ పనులు చేస్తూ పాటలు పాడుకొనే విధానాన్ని గమనించాను. ఇక కార్మిక సంబంధమైన శ్రామిక గేయాల గురించి తరువాత అధ్యాయంలో తెలుసుకుందాం.

# అధస్సూచికలు

1. మస్తాన్‌రావు.జి. : ప్రకాశం జిల్లా పనిపాటలు. పరిశీలన ఎం.ఫిల్ (అముద్రిత సిద్ధాంతవ్యాసం) కేంద్రీయ విశ్వవిద్యాలయము, హైదరాబాద్. 1989

పాడినవారు :

2. తోట. పిచ్చమ్మ. వయస్సు : 25 సం॥లు వెల్లిపాడు. ఉంగుటూరు మండలం
3. కోట కటాక్షమ్మ, వయస్సు: 48 సం॥లు తోటరావులపాడు, చందర్లపాడు మండలం
4. పల్లిపోగు సుజాత. వయస్సు 35 సం॥లు పల్లగిరి నందిగామ మండలం
5. వెంట్రప్రగడ. సుందరరావు. వయస్సు: 45 సం॥లు వెల్లిపాడు. ఉంగుటూరు మండలం
6. కనగాల రోజామణి, వయస్సు: 48 సం॥లు పామర్రు
7. మట్టికొయ్య సూర్యకాంతం: వయస్సు: 38 సం. ముసునూరు
8. బాట్ల నాగరత్నం. వయస్సు 42 సం॥లు గారపాడు
9. నల్లమోతు. శివయ్య, వయస్సు 19 సం॥లు ముత్తగూడెం ఆరుష్మూరు మండలం
10. జానపదగేయాలు - సాంఘికచరిత్ర : బి. రామరాజు మరియు నాయని కృష్ణకుమారి (సం): ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. కళాభవన్. హైదరాబాద్, పేజీ : ౬౦

11. ఆరివీది పెంటయ్య; వయస్సు: 51 సం॥లు గన్నవరం కృష్ణాజిల్లా

12. నల్లమోలు బసవయ్య. వయస్సు: 35 సం॥లు దావాడి గూడెం.

13. ఆరివీది. గర్యేను. వయస్సు; 19 సం॥లు

14. రాచేటి. యానాదమ్మ. వయస్సు 42 సం॥లు తెంపెల్లి

15. శాలం కనకమ్మ, వయస్సు 38 సం॥లు బాపులపాడు

16. ఆంధ్రప్రదేశ్ (సంచిక) ఫిబ్రవరి '93 పేజి: 21

17. ఉల్లికల్ల కెంపురాజు వయస్సు 19 సం॥లు వీర్లపాడు

18. ఉల్లికల్ల బాఖని వయస్సు 19 సం॥లు వీర్లపాడు

19. కోట యేసురత్నం, వయస్సు 42 సం॥లు కోటరావులపాడు.

# కార్మిక సంబంధమైన శ్రామిక గేయాలు

కర్మాగారాల్లోను, పరిశ్రమల్లోను స్తంభాలు వేసేటప్పుడు, రోడ్లు వేసేటప్పుడు కార్మికులు పాడుకొనే పాటలే కార్మిక గేయాలు.

మానవ సమాజంలో వ్యవసాయానికి పరిశ్రమలకు చాలా ప్రాధాన్యత ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం మన దేశంలో పరిశ్రమలు వెలసినా స్వాతంత్ర్యానంతరమే పారిశ్రామిక రంగంలో మనం పురోగమించ గలుగుతున్నాము. మన పంచవర్ష ప్రణాళికలలో మూడు పరిశ్రమలకు ప్రాధాన్యత కల్పించుచున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు.

గ్రామాల కంటే పట్టణాలలోనే ఎక్కువగా పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. పట్టణాలలో పరిశ్రమలు వెలసిన తర్వాత పల్లెల నుంచి పట్టణాలకు కార్మికులు వలస వెళ్ళి స్థిర నివాసం ఏర్పాటు చేసుకొంటున్నారు. పల్లెల్లో దొరికే కూలి చాలక పల్లెల కంటే మంచి జీవితం గడపటానికి కార్మికులు పట్టణాలకు వలస పోతుంటారు. కర్మాగారాల్లోను, మిల్లుల్లోనూ బరువు బస్తాలు మోసేటప్పుడు కార్మికులు శ్రమనివారణ కోసం పాటలు పాడు కొంటారు.

కృష్ణా జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చెందవలసినంతగా అభివృద్ధి చెందలేదు. ఈ జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలు, సిమెంటు ఫ్యాక్టరీలున్నాయి, థర్మల్ పవర్ స్టేషన్లున్నాయి. వీటికంటే ఈ జిల్లాలో ప్రస్తుతం చిన్నతరహా పరిశ్రమలే ప్రధాన పాత్ర వహిస్తున్నాయి.

రోడ్లు వేసేటప్పుడు, స్తంబాలు మోసేటప్పుడు, పెద్దపెద్ద వంతెనల్ని కట్టేటప్పుడు, ఇటుకలు మోసేటప్పుడు, కంకర కొట్టేటప్పుడు, రైలు పట్టాలు వేసేటప్పుడు శ్రామికులు పాటలు పాడుతుంటారు. వ్యవసాయ కూలీలకంటే కార్మికుల జీవితం కొంత మెరుగని చెప్పవచ్చు.

## స్తంభాల పాటలు :

పెద్ద పెద్ద వంతెనలను కట్టేటప్పుడు స్తంభాలను మోయవలసి వస్తుంది. రైలు పట్టాలు వేసేటప్పుడు, విద్యుత్ స్తంభాలు వేసేటప్పుడు అవి చాలా బరువుగా వుంటాయి. అందువల్ల వారు పడుతున్న శ్రమను మర్చిపోవటానికి పాటలు పాడుతుంటారు. ఈ పాటల్లో ఒకరే పాట చరణాన్ని పాడుతుంటే మిగతావారు 'ఇసా' అనే పదం అందుకుంటారు. "ఇసా" అనగానే వారికి ఊపువచ్చి బరువును పైకి లేపుతారు. కృష్ణా జిల్లా ప్రాంతంలో స్తంభాలు వేసేటప్పుడు

సేకరించబడిన పాటను వివరిస్తాను.

ఆయా ............ ఓయా ----
అదిగో చూడు ... ఇసా
స్తంభం చూడు ... ఇసా
దాన్ని పట్టు .... ఇసా
గట్టిగ పట్టు ---- ఇసా
అత్రై ---- ఆయా ...
అదిగో చూడు ----- ఇసా
చూస్తుంది చూడు ---.. ఇసా
సూరం పల్లి ---- ఇసా
చుక్కల కోక ...... ఇసా
చిన్నా దాన్ని .... ఇసా
చూసి పట్టు ----- ఇసా
అలాయి ---- ఓయా
అదిగో చూడు .... ఇసా
నల్ల పిల్ల ---- ఇసా
తన్నె పిల్ల ------ ఇసా
చూస్తుంది చూడు ---- ఇసా
దాన్ని చూసి --- ఇసా

పట్టురా బాబు ----- ఇసా

మామకూతురు ---- ఇసా

మల్లె మొగ్గ --- ఇసా

పిల్లా పిల్లా ..... ఇసా

అరె ఏమి పిల్లా ---- ఇసా

ఎర్రా పిల్లా ---- ఇసా

దాని సళ్ళు ---- ఇసా

నిమ్మ పళ్ళు --- ఇసా

దాని బాడీ --- ఇసా

ఎంతో తెడి -- ఇసా

దాని లంగ ---- ఇసా

నాకు బెంగ ----- ఇసా

నడక చూడు ---- ఇసా

నా బూకు చూడు ---- ఇసా

ఎత్తర ఎత్తు ---- ఇసా

బాగా ఎత్తు ---- ఇసా" [1]

ఈ పాటలో ఒక అమ్మాయి గురించిన శృంగార వర్ణన వివరించబడింది. ఆ అమ్మాయి రంగు వేట్టుకున్న దుస్తులు ఆవిడ అవయవ సౌష్టవములు. నడిచే

నటన, నటనలో నాజూకుతనం మొదలైనవి వారిని ఆకర్షిం
చి పిచ్చివాళ్ళను చేస్తున్నాయి. వారు ప్రేమను మర్చిపోవ
డానికి, ప్రేమను మరిపించే విధంగా వుంది.

మరొక పాటను గమనిద్దాం:

కొత్తమ్మ చెప్పిన కారణాలేమి
దానమ్మ నోచిన నోము బలమేమిరో

చీర కట్టిందిరా చిందులా సందిరా
రైకా తొడిగిందిరా రంబలా సుందిరా
అన్ని చెట్టిందిరా రంబలా సుందిరా

బొట్టు పెట్టిందిరా బొమ్మలా సుందిరా
కడియాలు పెట్టిందిరా కన్నెలా సుందిరా
పట్టాలు పెట్టిందిరా పడుచులా సుందిరా
అన్ని పెట్టిందిరా రంబలా సుందిరా

చెలకటూరి పేట కాడ కన్నె కొట్టిందిరా
కొత్తమ్మ చెప్పిన కారణాలేమి
దానమ్మ నోచిన నోము బలమేమిరో . 2

స్తంభాలను మోస్తూ పాడిన పై పాట ఒక స్త్రీ అందచందాలను, కట్టుబొట్టును వర్ణిస్తుంది. ఒక స్త్రీ తనకు కన్నుకొట్టినట్లుగా భావిస్తూ శ్రామికులు పాడిన పాట.

మరొక పాటను ఈ క్రింది పొందుపరుస్తున్నాను:

"ఒలె సుబ్బప్పో సూరప్పో నా మొగుడు కైదు కెళ్ళాడు
నేనేమి చేతునమ్మో నేనెందుల్లో పడుదునమ్మో

మావా ఎల్లినోడెళుతున్నావు కైదుకీ ఒహో కైదుకీ ఒహో
రెండు జాకెట్లు పంపించు ఇంటికి
ఒలె ఒలె నీ బాధలు పడలేను జానకీ ఒహో జానకి ఒహో
నాకు ట్రైన్ కింద మరణమే జానకి

వెళ్ళినోడు వెళుతున్నావు కైదుకి ఒహో కైదుకి ఒహో
రెండు లంగాలు పంపించు ఇంటికి
ఒలె ఒలె నీ బాధలు పడలేను జానకీ ఒహో జానకి ఒహో
నాకు ట్రైన్ కింద మరణమే జానకి

వెళ్ళినోడు వెళుతున్నావు కైదుకి ఒహో కైదుకి ఒహో
రెండు చీరలైన పంపించు ఇంటికి.

బతె బతె నీ బాధలు పడలేను జానకి బహొ జానకి బహొ
నాకు ట్రైన్ కింద మరణామె జానకి

వెళ్ళినోడు వెళుతున్నావు ఖైదుకి బహొ ఖైదుకి బహొ
నాకు గాజులైన పంపించు ఇంటికి
బతె బతె నీ బాధలు పడలేను జానకి బహొ జానకి బహొ
నాకు ట్రైను కింద మరణామె జానకి." 3

జానకి భర్త జైలు కెళుతున్నాడు ఆన భర్త జైలు కెళుతున్నాడనే విషయాన్ని జానకి చుట్టుపక్కలున్న అమ్మలక్కలకు చెపుతుంది. భర్త జైలు కెళుతున్నాడని అంతరంగంలో సంతోషిస్తూ పైకి బాధను నటిస్తూ నేనేమి చెయ్యాలి, నా భర్త లేకపోతే నేనెందుకు లోపడిలంటుంది. ఇంత బాధ నటిస్తూ భర్తతో నువ్వు జైలు కెళుతున్నావు కదా రెండు జాకెట్లు, రెండు లంగాలు, రెండు చీరలు, గాజులు పంపించమని అడుగుతుంది. ఈ విడ బాధలు పడలేనని అతను రైలు కింద పడి చనిపోతానంటాడు.

## బస్తాలు మోసే పాటలు :

కృష్ణా జిల్లా విజయవాడ ప్రాంతం గన్నవరం గ్రామంలో పశువుల దాణా మిశ్రమ కర్మాగారం ఉంది. ఈ కర్మా

గారంలో తయారైన పశువ్వుల దాణాను బస్తాల లో నింపి, భుజములపై వేసుకొని మోసుకెళ్ళి లారీలలో వేస్తుంటారు. ఈ సమయంలో వీరు పాటలు పాడుతుంటారు. వారు పాడే పాటల్లో ప్రసిద్ధి కెక్కిన పాట:

" బావయ్యంటే బలకవురా
బావయ్యోరి బావ
బస్తాల మోత కెళ్ళకురా
బావయ్యోరి బావ
నిన్ను చూసి రాలేదుర
బావయ్యోరి బావ
నీ పని చూసొచ్చారా
బావయ్యోరి బావ
బస్తాల మోత కెళ్ళకురా
బావయ్యోరి బావ
బసింగా కోతరా
బావయ్యోరి బావ
బస్తాల మోత కెళ్ళకురా
నువ్వు లేకపోతే బావయ్యోరి బావ
నేను బతకలేనురా
బావయ్యోరి బావ

బస్తాల మోత కెళ్ళకురా
బావయ్యోరి బావ " 4

ఈ పాటలో మరదలు బావయ్యను బస్తాలు మొయ్యటానికి వెళ్ళ వద్దంటుంది. మొదట నిన్ను చూసి రాలేదు నేను నీ పని చూసి వచ్చానని చెప్తుంది. బసిం గి కోలకోనారు. అయితే నువ్వు వారి బస్తాలు మోయటానికి వెళ్ళ వద్దని చెప్తుంది. నువ్వు లేకపోతే నేను బతక లేనంటుంది. దీని వెంబటికి కారణం బస్తాలు మోయటం వల్ల ఆరోగ్యం పాడవుతుందనే బాధ వ్యక్తమవుతుంది.

## కంకర పాటలు:

పెద్ద రాళ్ళను పగలగొట్టి చిన్నచిన్న కంకర రాళ్ళుగా తయారు చేస్తారు. ఈ కంకరను రోడ్లు వేయటానికి ఉపయోగిస్తారు. కంకరను తారులో కలిపి రోడ్లు వేసేటప్పుడు ఆడ, మగ వారు కలిసి పాటలు పాడుతుంటారు.

నువ్వు కొట్టే కంకర్లలో చిన్నోడా
నా దండ పోయిందిరో "
నా దండ నాకివ్వరా "
నే వెళ్ళి పోతానురా "

నీ దండ నీకివ్వనే    చినదానా
నిన్ను నే పోనివ్వనే    "
నా యమ్మ చేయించెరో    చిన్నోడా
నాల్గు పేట్ల దండరా    "
బుగ్గనా మచ్చున్నదీ    చినదానా
బుద్ధి నీకు దున్నది    "
నీ దండ నీ కివ్వనే    "
నిన్ను నే పోనివ్వనే    "
బాయి కాడిల్లంటివో    చిన్నోడా
బజారు మొత్తంటివో    "
బాయికాడిల్లేది బజారుమొత్తేది
నా దండ నా కివ్వరా    "
నే నెల్లి పోతాను రో    "
నీ దండ నీ కివ్వనే    చినదానా
నిన్ను నే పోనివ్వనే    "
లోదొడన మచ్చున్నదే    "
లోకాని కెరుకాయెనే    "
పడమట ఇల్లంటివో    చిన్నోడా
పండు మంచ మంటివో    "

పడమట ఇల్లేది వండు మంచమేది
నా దండ నాకివ్వరా చిన్నోడా
నేనెల్లి పోతానురో ,,
నీ దండ నీకివ్వనే చినదాన
నిన్ను నే పోనివ్వనే ,,
ఊరు చుట్టిల్లంటివో చిన్నోడా
ఊళ్ళోని ఇల్లంటివోయి ,,
ఊరుచుట్టిల్లేది ఊళ్ళోని ఇల్లేది
నా దండ నాకివ్వరా చిన్నోడా
నేనెల్లి పోతానురో ,,
బండ మీదిల్లంటివోయి ,,
.బంగారపు ఉయలంటివో ,,
బండ మీదిల్లేది బంగార్పు ఉయలేది
నా దండ నాకివ్వరా చిన్నోడా
నేనెల్లి పోతానురో ,,
నీ దండ నీకివ్వనే చినదానా
నిన్ను నే పోనిద్దునా ,, 5

చిన్నవాడు తెంపర కొడుతున్నాడు. అలాడు కొట్టే తెంపరలో పిత చిన్నది తన దండ పోగొట్టుకొంటుంది.

ఆమె పోగొట్టుకొన్న దండ తన ప్రియుడికి (చిన్నోడికి) దొరుకుతుంది. దండ ఇవ్వమని అడుగుతుంది. కాని చిన్నోడు దండ ఇవ్వను, నిన్ను కూడ పోనివ్వనంటాడు. చిన్నదానికి బుగ్గన మచ్చుంటది మచ్చచూసి బుద్ధి నీమదన్నది నిన్ను నేను పోనివ్వనంటాడు. పడమట ఇల్లు ఉందని, మంచం ఉందని చెప్తావు పడమట ఇల్లేది పండ మంచ మేదని అడుగుతుంది. చుట్టిల్లు ఉందని ఆ ఇల్లు ఊళ్ళో ఉందని చెప్తావు, ఊరు చుట్టిల్లేది, ఊళ్ళోని ఇల్లేదని ప్రశ్నిస్తుంది లేని విషయాలను గొప్పగా చెప్పుకొని చిన్నదాన్ని తన వైపుకు తిప్పుకోవటాన్కి ప్రయత్నిస్తున్నట్లు ఈ పాట లో తెలుస్తుంది. అతనికి ఏమీ లేదని తెలిసి నా దండ నాకిచ్చెయ్యి నేను వెళ్ళిపోతానంటుంది.

## రోడ్ల పాటలు:

రోడ్డు పని చేస్తూ కార్మికులు పాటలు పాడుతుంటారు. వీరు పాడే పాటల్లో కొన్ని మరీ హుషారుగా, తమాషాగా ఉంటాయి. ఉత్సాహం కలుగజేసేవిగా ఉంటాయి.

" కోడలు పిల్లో కోడలు పిల్లా
నిన్నెవరే మన్నారె కోడలు పిల్లా
ఆదివారం నాడు వస్తాం పిల్లా

నీకు అద్దం దువ్వెన తెస్తాం పిల్లా
సోమవారం నాడు వస్తాం పిల్లా
నీకు సొగసైన రవికె తెస్తాం పిల్లా
మంగళ వారం నాడు వస్తాం పిల్లా
నీకు మల్లెపూలు తెస్తాం పిల్లా
బుధ వారం నాడు వస్తాం పిల్లా
నీకు బొట్టూ కాటుక తెస్తాం పిల్లా
గురువారం నాడు వస్తాం పిల్లా
నీకు గురుగులు కూడ తెస్తాం పిల్లా
శుక్రవారం నాడు వస్తాం పిల్లా
నీకు చుక్కల చీర తెస్తాం పిల్లా
శనివారం నాడు వస్తాం పిల్లా
చక్కని ముద్దులు ఇస్తాం పిల్లా" 6

ఆడ వారికి ఆభరణాలంటే ఎక్కువ మక్కువ. అందుకే ఈ పాటలో కోడలు పిల్ల కోసం ఆవిడ మామయ్యలు ఆదివారం నాడు వస్తూ అద్దం దువ్వెన తెస్తామని, సోమవారం సొగసైన రవికె, మంగళవారం నాడు వస్తూ మల్లెపూలు, బుధ వారం నాడు బొట్టూ కాటుక, గురువారం గురుగులు, శుక్రవారం వస్తూ చుక్కల చీర తీసుకొని

వచ్చి శనివారం నాడు వచ్చి చకోరిని ముద్దులు ఇచ్చి వెళ్తూ ఉంటున్నారు. స్త్రీలకు ఇవన్నీ ఇష్టమైన వస్తువులు.

శ్రామిక గేయాలలో కార్మిక గేయాలకు ప్రత్యేక స్థానముంది. స్తంభాల పాటలు, బస్తాల పాటలు, కంకర పాటలు, రోడ్డు పాటలను క్లుప్తంగా వివరించాను. ఇక శ్రామికుల సాంఘిక జీవనం గురించి తర్వాత అధ్యాయంలో తెలుసుకొందాము.

# అధస్సూచికలు

1. కొమర వల్లి దాసు : వయస్సు: 23 సం.
   ఆరు వీధుల రవికుమార్, వయస్సు: 19 సం..
   ఆరు వీధి చిట్టిబాబు: వయస్సు: 22 సం.. విజ
   యవాడ అర్బన్
2. గద్దం పెదకోటయ్య: వయస్సు 44 సం.. ఎడివాడ
3. కొలకంటి గాంధి : వయస్సు 38 సం.. ప్రొద్దుటూరు.
   ఉయ్యూరు మండలం
4. మంతెన రాజబాబు. వయస్సు, 45 సం.. నిడమానూరు
5. కొమర వల్లి ప్రసాద్: వయస్సు, 25 సం..
   నందిపాముల రత్నకుమారి : వయస్సు: 19 సం.. యనమలకుదురు
6. ఆరివీది అంజయ్య, అజరయ్య: నాగేశ్వరరావు. గన్నవరం.

# బాల గేయాలు

# బాల గేయాలు

తెలుగు జానపద గేయాల్లో పిల్లల పాటలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. పిల్లలు పెదవి విప్పితే పాట. కాళ్ళు కదిపితే ఆట. మానవుని జీవిత కాలంలో బాల్యదశ ఆనందమయం. పిల్లలకు కల్లాకపటం ఉండదు. పసి పిల్లల హృదయాలు సున్నితం. పాపం పుణ్యం తెలియని పసిడి మనస్సులు వాళ్ళవి. ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపే కాలమది. పిల్లల పాటల్లో ప్రత్యేకించి కథావస్తువంటూ ఉండదు. పిల్లల పాటలకు ప్రయోజనం వినోదం.

మొట్టమొదట తెలుగులో బాలగేయాల్ని సేకరించి ప్రచురించిన వాళ్ళలో ఎం.ఎస్. వెంకటస్వామి గారు పేర్కొనదగినవారు. వీరు సేకరించిన ఆరు గేయాల్ని 1906 లో "The Indian Antiquary" అనే పత్రికలో ప్రకటించారు. అవి తెలుగు లిపిలో కాకుండా రోమన్ లిపిలో ముద్రించబడినవి. ఆతడు పిల్లల పాటల్ని ఇంగ్లీషులో A Lullaby, A Nursery Rhyme, A Nursery Game అని పేర్కొన్నారు. ఆ తర్వాత వేటూరి ప్రభాకర శాస్త్రి గారు తాను సేకరించిన బాలగేయాలు "బాల భాష" అనే పేరుతో ప్రచురించారు. బి.వి. రంగయ్యశెట్టి గారు 1916 లో "బాలికా భూషణము" అనే పేరుతో బాలగేయాల్ని

అచ్చు వేశారు. టేకుమళ్ళ రాజగోపాలరావు సేకరించిన బాల గేయాలు 1927 లో Telugu Nursery Rhymes అనే పేరుతో అచ్చు వేయించారు. కేతవరపు రామకృష్ణశాస్త్రి గారు 1929 లో "బాలగేయాంజలి" అనే పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. అందులో వారు సేకరించిన పదమూడు (13) గేయాలున్నాయి. శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు సేకరించిన బాలగేయాల్ని "బాల గీతావళి" పేరుతో 1938 లో అచ్చువేశారు. టేకుమళ్ళ కామేశ్వరరావు గారు బాలగేయాల్ని "సాంప్రదాయక విజ్ఞానం. మొదటి భాగం" (పాత పాటలు) పుస్తక రూపంలో 1941 లో నవ్య పరిషత్తు ప్రచురించింది. ఇందులో ఎక్కువగా బాలగేయాలకే ప్రాధాన్యత ఇవ్వబడినది. నేదునూరి గంగాధరం గారి "సెలయేరు" 1955 లోను, దేశీయ క్రీడలు 1965 లోను ప్రచురించబడ్డాయి. గొల్లపాటి వెంకట సుబ్బయ్య గారి "నవ్వులు పువ్వులు" 1942 లో ముద్రింపబడినవి.

వేదుల సత్యనారాయణ శర్మ, కాళహస్తి వీరభద్రస్వామి గార్లు సేకరించిన గేయాలు 1949 లో "పిల్లల పాటలు" అనే గ్రంథంలో చోటు చేసుకున్నాయి. కోట సోదర కవులు పిల్లల ఆటపాటల్ని కొన్నింటిని సేకరించి వాటిని "బొమ్మరిల్లు" అనే పేరుతో 1952 లో ప్రచురించారు. అందులో 37 బాలగేయాలు ఉన్నాయి.

చింతా దీక్షితులు సేకరించిన కొన్ని బాలగేయాలు "ప్రజా వాఙ్మయం" పేరుతో 1955లో వెలువడ్డాయి. ఇందులో బాలగేయాల ప్రాముఖ్యాన్ని తెలుపుతున్న ఒక వ్యాసం కూడా ఉంది. ఇల్లిందల సరస్వతీ దేవిగారు "పిల్లల పాటలు" అనే గ్రంథాన్ని 1954లో ప్రచురించారు.

వల్లూరా గారు తన జానపద గేయాల రెండవ సంపుటి (1959)లో ముప్పై బాలగేయాల్ని, "మధుర కవితలు" (1961) అనే గ్రంథంలో ఇరవై ఐదు బాలగేయాల్ని ప్రచురించారు. ఆచార్య బి. రామరాజు గారు ప్రచురించిన "తెలంగాణా పల్లె పాటలు" (మొదటి భాగం 1968)లో పది వరకు బాల గేయాలున్నాయి.

డా॥ ఎం.కె. దేవకి గారు "తెలుగు బాల గేయ సాహిత్యం - సవిమర్శక సమీక్ష" అనే సిద్ధాంత వ్యాసంలో (1978) బాలగేయాల వర్గీకరణ సోదాహరణంగా ప్రతిపాదించబడింది. డా॥ పల్లెంట రఘురామారెడ్డి గారి "పల్లెపదాల్లో ప్రజా జీవనం" (పరిశోధక గ్రంథం) 1979లో ప్రచురింపబడింది. ఇందులో పిల్లల ఆట పాటలు ప్రస్తావించారు. డా॥ ఆర్.వి.యస్. సుందరం గారి "తెలుగు కన్నడ జానపద గేయాలు" (1979) అనే గ్రంథంలో ఒక ప్రత్యేక విభాగం లోను, ఆంధ్ర జానపద విజ్ఞానం (1983) అనే గ్రంథంలో

ఒక శీర్షికలోను పిల్లల పాటలు గురించి చర్చించారు.

## బాల గేయాలు - వర్గీకరణ

ఆచార్య బి. రామరాజు గారు బాలగేయాల్ని "బాలుర కొరకై పెద్దలచే రచింపబడి తరతరములు నుండి వచ్చునవి. బాలుర చేతనే రచింపబడి ఒక తరమునుండి మరియొక తరము వారి నోటికందేవని"[1] అని రెండు రకాలుగా విభజించారు. డా॥ ఆర్.వి.యస్ సుందరం గారు పిల్లల పాటల్ని మూడు విధాలుగా విభజించారు. పిల్లలకోసం పెద్దలు పాడే లాలి పాటలు, జోల పాటలు; పిల్లలకోసం పెద్దలు రచించి పిల్లలు పాడే గేయాలు; పిల్లలే కల్పించుకొని పాడుకునే పాటలు.

డా॥ ఎం.కె. దేవకి గారు కూడా బాలగేయాల్ని రెండు ప్రధాన విభాగాలుగా విభజించారు.

1. పిల్లలకోసం పెద్దలు పాడే పాటలు: పిల్లలకోసం పెద్దలు పాడే పాటల్లో లాలిపాటలు లేదా జోలపాటలు, (పేర్కొన్నారు) ఆడించే పాటలు, నేర్పించే పాటలు అని మూడు రకాలుగా పేర్కొన్నారు.

2. పిల్లలు పాడుకునే పాటలు: వీటిల్లో ఆట విడుపు పాటలు, పండుగ పాటలు, ఎగతాళి పాటలు, పొడుపు కథలు చేర్చారు.

---

1. తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట 525, 1978.

"పిల్లలను లాలించుటకు పాడెడు లాలి పాటలను, నిద్ర పుచ్చుటకు పాడెడు జోల పాటలను ఒకటేరువి. పిల్లలనే వస్తువుగా గ్రహించియో, ఏదేని కథా విషయములలో, ప్రపంచమందలి మనోహరమగు విషయములనో గ్రహించి పిల్లలకు ఆనందము గూర్చుటకై ఆటలాడుటకై రచింపబడినవి. ఇంకొక తీరు పాటలు. ఈ లాలి జోలపాటల భావములు పిల్లలెంత మాత్రము అనుభవింపరు. కేవలము ఆ సంగీతము మాత్రము వారిని నిద్ర పుచ్చుటకో ఏడుపు మాన్పుటకో ఉపకరించును. వీటి ఆవిర్భావానికి బిడ్డలు నిమిత్త మాత్రులే. వీటికి శ్రోతలు మాత్రము కారు. అందువల్ల జోరుగా సాగే స్వరాలు తప్ప లాలి పాటలలో పిల్లల కోసము ఉద్దేశించిన వేవీ ఉండవు. తొట్టిలలో పడుకొనే శిశువులు లాలపు దెబ్బల్ని కూడా అనుకరించలేరు." 1

## I. పిల్లల కోసం పెద్దలు పాడే పాటలు

"శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః" అని లోకోక్తి. సంగీతం శిశువుల్ని, పాముల్ని సయితం అలరిస్తుంది. ఇందులో మొదట శిశువుల్ని పేర్కొనడం గమనించదగినది. బిడ్డ పుట్టి కళ్ళు తెరచినప్పటి నుండి పెరుగు తున్నపుడు,

---

1. తెలుగు జానపద గేయ సాహిత్యము పుటలు 525-526
ఆచార్య బి. రామరాజు.

ఉగ్గు పోసేటప్పుడు, ఉయ్యాల ఊపేటప్పుడు, లాలించేటప్పుడు, మాటలు నేర్పించేటప్పుడు బిడ్డకోసం తల్లి పాటలు పాడడం నాగరిక, అనాగరిక సమాజాలన్నింటిలో సహజంగా కన్పిస్తుంది. పిల్లలకోసం పెద్దలు పాడే పాటలలో లాలి పాటలను గమనిద్దాం.

(i) **లాలి పాటలు** :- ఆచార్య యస్వీ. జోగారావు గారన్నట్లు "భాష పుట్టుక, మాట పుట్టుక ఎంత ప్రాచీనమో ఈ లాలిపాటల పుట్టుక అంత ప్రాచీనమైనదని చెప్పవచ్చును."[1]

సాధారణంగా పసి పిల్లలకు ఆకలయినప్పుడు, నిద్ర వచ్చినప్పుడూ ఏడుస్తుంటారు. అప్పుడు తల్లి తన బిడ్డకు పాలిచ్చి, ఉయ్యాల్లో పడుకోబెట్టి ఊపుతూ పాట పాడుతుంది. ఉయ్యాల లేనప్పుడు బిడ్డను ప్రక్కన పడుకోబెట్టుకొని రాగం తీస్తూ, దానికి లయబద్ధంగా బిడ్డ పొట్టమీద తన అరచేతిని తడుతూ నిద్ర పుచ్చుతుంది. తల్లి పాడే పాటలోని అర్థం బిడ్డకు తెలియదు. కాని పాట మాధుర్యానికి నిద్రను స్వీకరించే విషయాన్ని "శంకర్ సేన్ గుప్త"

" Through babies can not undeastand the meaning they are lulled to sleep by the

1. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర.

rhythemic beat and music of these songs" [1] అని పేర్కొన్నారు.

ఈ పాటల పల్లవులలో 'లాలి' లేదా 'జోజో' అనే పదాలు వుంటాయి. అందుకే వీటిని లాలి పాటలు, జోల పాటలుగా కూడా వ్యవహరిస్తారు.

లాలి అంటే లాలించటం. జోల అంటే జోకొట్టడం లేదా నిద్రపుచ్చడం. ఏడుస్తున్న బిడ్డను తల్లి తన రెండు కాళ్ళపైన లేదా రెండు చేతుల పైన పడుకో బెట్టుకొని ఊపుతూ జో..జో... అంటూ లాలిస్తుంది.

అన్ని దేశాలలో కూడా ఊయల పైబడిన పిల్లలు పెద్దయ్యాక వాళ్ళకు పళ్ళు, బొమ్మలు, మిఠాయిలు. బట్టలు, బూట్లు తెస్తామంటూ ఏడ్పు మాన్పించటానికి ప్రయత్నిస్తారు. ఇతర దేశాలలో కూడా పిల్లల్ని లాలిస్తూ పాడే పాటల్లో కొన్ని వస్తువుల్ని ఇస్తామంటారు.

"Baby Bunting in the English Lullaby is promissed a rabbit-skin to wrap the Baby Bunting in A Dinish and Nowegian Cradle song says papa will bring new shoes with shining buckless fo

1. Sankarsen Gupta (Ed) studies in Indian Folk culture, p-58

baby. A French standby says the white hen on the branch will lay an egg. One of the Greek cradle songs with a nani, nani refrain promises the city of Alexandria in Sugar, Cairo in rice, and Constantnople to rule. In Japan the rewards may be toy drums, paplemache dogs and other toys. In Chaina, one lullaby promises a bamboo flute for the baby to play. A Norwegian song tells about fishing and distributes one of the catch to the father, one to the mother, one for sister, one for brother, and one for him whom pulled the fish, the baby. In Brittany the baby is bribed with the cake the mother is baking and the boat the father is building. An American example of the bribe offer, extended for stanza upon stanza, is the familiar "Hush little baby, don't say a word / Mama's gonna buy you a mockin bird. If that mockin bird don't sing / Mamas gonna buy you a diamond ring.

If that diamond ring turns brass / Mamas gonna buy you a look in glass",[1] etc. Another American favourite, All the pretty Little Horses, is also full of promises".

సాధారణంగా పల్లెప్రజలందరు స్వయం కష్టంతో జీవించేవాళ్ళే. కూలీ నాలీ చేసుకొని జీవించే పేదవాళ్ళకు నిద్రపుచ్చుటానికి ఉయ్యాల, ఆడించటానికి గిలకలు, బొమ్మలు వంటి వస్తువులు ఉండవు. ఒక పాత చీరనో, ఒక దుప్పటినో దూలానికి గాని, చెట్టుకు గాని వ్రేలాడదీసి దానిలో బిడ్డను పడుకోబెట్టి ఉయ్యాలలూగా ఊపుతూ ఏకధాటిగా లాలిస్తుంటారు. ఈ క్రింది పాటలో గమనించవచ్చు.

"లాలి లాలమ్మ లాలీ
లాలమ్మ లాలి లాలీ
ఏడవకు ఏడవకురా ... నా చిట్టి కృష్ణా
ఏడిస్తే నీకనులు నీలాలు కారూ
నీలాలు కారితే నే చూడలేను.
ఏడిస్తే నిన్నెవరు ఎత్తేటి వారెవ్వరూ

1. Maria Leach. Editor. Standard Dictionary of Folk lore Mythology and Legend, p. 653-54.

లాలి లాలమ్మ లాలి
లాలమ్మ లాలి లాలి".

(పాడిన వారు: ముళ్లంగి బాయమ్మ, గన్నవరం మండలం,
కృష్ణాజిల్లా. వయస్సు 45 సం॥.)

వెనుకా ముందు ఎవరూ లేని శ్రామిక జనం తమ పిల్లలను ఏ పాత చీర బట్టనో, రుమాలు గుడ్డనో ఊయలగా చెట్టుకు వేలాడదీసి, అందులో పడుకోబెట్టి తమ పనులకు తాము వెళుతుంటారు. ఆ చిరంజీవికి కాపుల్లప్పు అలాగే ఎలుకలు, పంది కొక్కులు, ఉడుతలే ఆధారం. శిశువు మంచి చెడ్డలు చూసేవి అవే. అదే విషయం ఈ క్రింది గేయంలో వినవస్తుంది.

"ఊడుగ చెట్టుకు ఉయ్యాల గట్టి
ఊగుమని మీయమ్మ ఊళ్ళకే పోయె.
పందికొక్కు రావే పాలబువ్వ పోవే
ఉడుతమ్మా నీవు రావే ఊకొంటి పోవే
ఎలుకమ్మ నీవు రావే ఎత్తుకొని పోవే

(ii) **జోల పాటలు** :

జోల అంటే జోకొట్టడం లేదా నిద్రపుచ్చడం. పసి చిన్న బిడ్డను తల్లి తన రెండు కాళ్ళపైన లేదా రెండు చేతులపైన

పడుకోబెట్టుకొని ఊపుతూ "జో... హాయీ..." అంటూ లాలిస్తుంది
సాధారణంగా పసి పిల్లలకు సంగీతమంటే చాలా ఇష్టం. అది
తెలుసుకొని తల్లి తన మధురమైన కంఠముతో పాటలు పాడి
తన పిల్లలను ఊరడిస్తుంది. ఏ సాహిత్యం తెలియని పసి బిడ్డ
సైతము తల్లి జోలపాట వినగానే మైమరచి నిదురపోవును.
ఇలయ క్రియవంటిది. లయకు తగినట్లు తల ఊపుటయు
ప్రతిక్రియ. పాటను పాడటంలో రాగం ప్రాధాన్యత వహిస్తుంది
పాటలో ఉన్నటువంటి చివరి అక్షరాలను సాగదీయటం వల్ల
లాలి, జోల పాటలకు రాగం పోసినట్లుగా ఉంటుంది. లాలి, జోజో
అను ఊత పదములలో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ లాలి, జోల పాటలు పాడుతున్నప్పుడు తల్లి
తన బిడ్డను రామునిగనో, కృష్ణునిగనో భావించి ఆనందంతో
పిల్లలను ఊయల నందుంచి ఊపుతూ పాడతారు.

"జో అచ్యుతానంద - జోజో ముకుందా
రార పరమానంద - రామ గోవిందా
ఏడవకు ఏడవకు - ఏడ్చినా తండ్రీ
ఏడిస్తే నీకనులు - నీలాలు గారు
నీలాలు గారితే - నే జూడలేను
పాలైన గారవే - బంగారు కనులు. ॥జో.జో॥

(పాడిన వారు: బంగారు లక్ష్మి, బందరుగూడెం, కృష్ణాజిల్లా)

నిజానికి ఈ పిల్లవాడు అచ్యుతుడు, ఆనందుడు గోవిందుడు, ముకుందుడు, రాముడు, భీముడు కానే కాడు. ఇప్పుడు కాడు కానీ రేపు కావాలనే ఆ తల్లి కోరిక. ఈ పాట లాంటి పరమార్థం కూడా ఉంది. అందుకే ఈ పాటలో రావణా సురుణ్ణి, కుంభకర్ణుణ్ణి, దుర్యోధనుణ్ణి, దుశ్శాసనుణ్ణి స్మరించలేదు. తన పిల్లవాడు వారిలా కావాలని ఏ తల్లీ కోరుకోదు.

కొంతమంది తల్లులు తమ శిశువులను అవతార పురుషులుగా, చరిత్ర పురుషులుగా అభివర్ణించి సంతోషపడు తుంటారు. జోల పాటకు సంబంధించిన మరొక పాటను గమనిద్దాం.

"కస్తూరి రంగ రంగా -- నాయన్న కావేటి రంగ రంగా
నిను చూచి ఎల్లు -- నెమను చుందురా

1. కంసుణ్ణి సంహరింప -- సద్గురుడు అవతారమెత్తినపుడు
కృష్ణావతారుడవై -- జన్మించినపుడు ॥కస్తూరి॥

2. ఏడు రాత్రులు, పగలూ -- రాత్రిళ్ళు ఏకరాత్రిక చేసినా
ఆదివారము నందునూ -- అష్టమిదినమందు జన్మించెనూ ॥క॥

3. తలతోటి పటనమైతే -- తనకు బహుమోసమ్ము వచ్చునని చెబులా
ఎదురు కాళ్ళను పుట్టినా -- పదుగురు దాదులను చంపినా ॥క॥

4. వసుదేవ తనయుడమ్మా -- ఈ బిడ్డ వైకుంఠ వాసుడమ్మా
నవనీత చోరుడమ్మా -- ఈ బిడ్డ దేవకీ పుత్రుడమ్మా ॥క॥
(పాడినవారు : జయ. కిరీటమ్మ (వయస్సు 52సం॥లు) జగ్గయ్యపేట)

పై పాటలో తల్లి తన బిడ్డను కృష్ణుడుగా ఊహించుకుంటూ జోల పాట పాడుతుంది.

మరొక జోల పాటను గమనిద్దాం.

“ఊరికే ఉయ్యాల అమ్మ వచ్చినవే
కొడుకులా గన్నతల్లి కావరే ఉయ్యాల
ఏం చెట్టువే గాంధు వెండి ఉయ్యాలా
పాదివేలు పోసి పైడి ఉయ్యాలా
నిద్ర[1] బో నా తండ్రి నిద్ర బోవయ్యా
నిద్రబో బలభద్ర రామ తమ్ముడ
నిద్రాకు నూరేండ్లు నీకు పద్నేండ్లు
నిన్ను గన్న తండ్రికి నిండు నూరేండ్లు”

1 నిద్దుర.

(పాడినవారు: దాసం జీవమ్మ (వయస్సు 32సం॥లు) మొద్దుల సూడెం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా).

పై పాటలో చిన్నారులకు వారి తల్లిదండ్రి ఆర్థిక స్థితిని బట్టి వస్తువులమరుతుంటారు. కనీసం తన పాపకు

ఊయల కొనలేని తల్లి తన కాళ్ళపై శిశువును పడుకో బెట్టుకొని ఊపుతూ పాట పాడి, లాలిస్తూనూ వానిని నిదుర పుచ్చుటను పై పాటలో గమనించ గలము.

(iii) <u>పిల్లల్ని ఆడించే పాటలు</u> :-

చిలిపి చేష్టలు చేసే చిన్నారుల చిరునవ్వులు ఇంటిల్లిపాదికి దీపపు వెలుగులు. నలుగురైదుగురు పిల్లలను ఒకచోట చేర్చి పెద్దలు పిల్లలచే ఆటలు ఆడిస్తుంటారు. ఉదాహరణకు ఒక పాటను గమనిద్దాం.

వీరి వీరి గుమ్మడి పండు } ఇది పలుమారు
వీడి పేరేమిటి } పునరావృతమవుతుంది.
వీడి పేరు రాముడు }
వీరి వీరి గుమ్మడి పండు
వీడి పేరేమిటి ..
వీడి పేరు పండు ..

(పాడినవారు : మున్నంగి బుజ్జులు, వయస్సు 8 సం॥లు
విజయవాడ)

పై పాటలో పెద్దవారు నలుగురైదుగురు పిల్లల్ని నిలబెట్టి, ఒక పిల్లవాణ్ణి కూర్చోబెట్టి, ఆవిధంగా కూర్చో బెట్టిన పిల్లవాడి రెండు కళ్ళను పెద్దవాళ్ళు చేయి అడ్డుపెట్టి

కళ్ళు కనిపించకుండా చేసి వేలు చూపెడుతూ నిలబడిన చిన్న బాలుర పేర్లు అడుగుతుంటారు. కళ్ళు మూసిన పిల్లవాడు వారి పేర్లను చెప్తుంటారు. ఒకరి పేరు కూడా కరెక్టుగా చెప్పడు వాళ్ళ పేర్లు చెప్పగానే పెద్దవాళ్ళు వాళ్ళను వెళ్ళి దాక్కొనమని చెప్తుంటారు. ఆ విధంగా పిల్లలందరూ కలిసి మిగతా పిల్లలు ఎక్కడ దాక్కున్నారో తెలుసుకోవాలి. మొదటగా ఎవరు కనిపిస్తే వాళ్ళే మరలా "దొంగ"గా వ్యవహరిస్తుంటారు. ఈ విధంగా పెద్దలు పిల్లల్ని ఆడిస్తూ వుంటారు.

తమ బిడ్డలు తప్పటడుగులు వేస్తుంటే తల్లి దండ్రులకు చెప్పలేనంత ఆనందం. చిన్న పిల్లలకు స్నానం చేయించాలన్నా, తలదువ్వి బొట్టు పెట్టాలన్నా, బట్టలు వేయాలన్నా, బువ్వ తినిపించాలన్నా కొంచెం కష్టమే. ఆడుకుంటూ తిరుగాడే అల్లరి పిల్లలు వాటికి ఇష్టపడరు. కాబట్టి తల్లి నయానా, భయానా బుజ్జగించి చందమామను చూపుతూ

"చందమామ రావే
జాబిల్లి రావే
కొండెక్కి రావే
గోగుపూలు తేవే
తేరు మీద రావే

తేనే పట్టు తేవే
బండి మీద రావే
బంతి పూలు తేవే
పల్లకిలో రావే
పాలు పెరుగు తేవే
అన్నిటిని తేవే
అబ్బాయికియ్యవే"

"రావె రావె చందమామ
గోలకొండ కాడాం
గొర్రెను తెల్దాం[1]
పాలకను చీల్దాం[2]
నడింట్లేల్దాం
పీసోరని అందాం." అని పాడుతూ

తమ బిడ్డకు గోరు ముద్దలు తినిపిస్తుంది. ఈ చందమామ పాటలు ఒక్క కృష్ణాజిల్లాలోనే కాదు, ఆంధ్రదేశమంతటా ప్రసిద్ధం.

పిల్లలకు ఎక్కువగా "దాగు" గాను ఆటలంటే ఇష్టపడుతుంటారు. "దాగు" గాను ఆటకు సంబంధించిన ఒక పాటను గమనిద్దాం.

"దాగుడు మూత దండాకోర్

1. తెద్దాము , 2. చీద్దాము.

పిల్లి వచ్చె ఎలుక దాగె
ఎక్కడి దొంగలు అక్కడనే
గప్ చుప్ సంబారు బుడ్డి"

దొంగగా నిర్ణయించబడినవారిని వెనుక ప్రక్కనుండి పెద్దతను తన రెండు చేతుల్తో కళ్ళు మూస్తాడు. మిగిలిన పిల్లల్ని దాక్కోమని పై పాట పాడుతూ కళ్ళమీద చేతుల్ని తీసేస్తాడు. దొంగ దాక్కున్న వాళ్ళలో ఎవరినో ఒకరిని పట్టుకోవాలి. దాక్కున్న వాళ్ళు దొంగకు దొరకకుండా కళ్ళుమూసిన పెద్దతన్ని తాకితే ముందు దొంగగా వున్నవారే మళ్ళీ దొంగగా పెద్దతని చేత కళ్ళు మూయించుకుంటారు. అలా దాక్కున్న వాళ్ళల్లో ఎవరైనా పట్టుబడితే వాళ్ళు దొంగగా నిర్ణయింపబడి ఆట కొనసాగుతుంది.

సాధారణంగా పిల్లలకు గోరుముద్దలు పెట్టిన తర్వాత తల్లి లేదా తండ్రి వెల్లకిలా పడుకోని కాళ్ళు ముడుచుకోని, మోకాళ్ళ పైన బిడ్డను పడుకోబెట్టుకొని బిడ్డ రెండు చేతుల్ని తమ రెండు చేతుల్తో పట్టుకుంటారు. మోకాళ్ళను ఆడిస్తూ ఈ క్రింది పాటను పాడుతారు.

" ఉయ్యాలా - జంపాలా
పాలమీద - మల్లెచెట్టు

అటు బోయిన పిల్లలారా

ఇటు రండోయ్.

( పాడిన వారు: మల్లేశ్వరి, వయస్సు 28 సం॥లు. సనుపల్లి వారిగూడెం. )

ఈ విధంగా పాడుతూ కాళ్ళతో బిడ్డను పైకెత్తి తాము నవ్వుతూ బిడ్డను నవ్విస్తారు.

## II. పిల్లలు పాడుకునే పాటలు

పిల్లలు పాడుకునే పాటలకు ఒక సమయమంటూ ఉండదు. వాళ్ళు నిద్రలేచినప్పటినుంచి తిరిగి నిద్రపోయేంత వరకు ఆడుతూ పాడుతూనే ఉంటారు. పిల్లల పాటలు వారి వారి మాటలతో చిన్నవిగా ఉంటాయి. ఈ క్రింది పాటను పరిశీలిద్దాం.

" చిట్టి చిలకమ్మ
అమ్మ కొట్టిందా
తోట కెళ్ళావా
పండు తెచ్చావా
గూట్లో పెట్టావా
గుటుకున మింగావా "

( పాడిన వారు: ముల్లంగి అంజలీదేవి, వయస్సు 6 సం॥లు, గన్నవరం)

పై పాటలో చిలకమ్మను (పక్షిని) అమ్మాయిలు పిల్లలుగా భావించి, చిలకమ్మ తోటలోకెళ్ళి పండుతెచ్చుకొని తను తింటలే అన్నదని, అందుకు పెట్టలేదనే భావనతో ఈ పాటను పాడుతుంటారు. మరొక పాటను పరిశీలిద్దాం.

"చిట్టి చిట్టి మిరియాలు
చెట్టు కింద పోసి
పుట్ట మన్ను తెచ్చి
బొమ్మరిల్లు కట్టి
అల్లువారింటికి మజ్జకెళితే
అల్లువారి కుక్క భౌభౌమన్నది
నా కాళ్ళ గజ్జెలు ఘల్ ఘల్ మన్నవి
సంకలో పాప క్యార్ క్యార్ మన్నది
బుట్టలో పాము బుస్ బుస్ మన్నది."

(పాడిన వారు: జంగం సులోచన, వయస్సు 9 సం॥లు కొలకలూరు)

చిన్న పిల్లలు ఆడుకొనేటప్పుడు బొమ్మరిల్లు కట్టుకొని ఆడుకుంటూ పాడుతారు. మరొక పాటను గమనిద్దాం.

చింత చెట్టు తొర్ర[1]లోన
చిలక ఉన్నది

బొర్ర[2] లోన బుర్ర[3]పైన
పిలక ఉన్నది
బొర్ర లోన కాలజోడు[4]
కిర్రు మన్నది
బొంక బొర్రలోని పిలక
తుర్రు[5] మన్నది.

1. రంధ్రం 2. కడుపు 3. తల 4. చెప్పులు 5. ఎగిరిపోవటం.

(పాడినవారు: ప్రతాప్ కుమార్, వయస్సు: 8 సం॥లు, వీరవల్లి).

పై పాటలో బొంత చెట్టు రంధ్రంలో చిలక ఉన్నదనీ, బొజ్జ లోపల తలపైన పిలక ఉన్నదని, ఆ లోపల కాల చెప్పులు కిర్రుమనగానే రంధ్రంలో ఉన్న చిలక ఎగిరిపోయినదని పిల్లలు హాయిగా పాడుతూ నవ్వుకుంటూ ఉంటారు.

పిల్లలు తమంత తామే పాటలు కల్పించగలరనడానికి ఈ క్రింది పాటలు దృష్టాంతంగా చెప్పవచ్చు.

"బుడ్డోడండి బుడ్డ సైకిల్ కొన్నాడండి
కొండ మీద కెళ్ళాడండి కాలుజారి పడ్డాడండి.
ఆస్పత్రికెళ్ళాడండి ఆరు బిళ్ళలు మింగాడండి
ఇంటికేసి సైకిలు గిరాటేసాడండి."

(పాడినవారు: బొడ్డపాటి శాంతిశ్రీ, విజయవాడ)

ఈ విధంగా బుడ్డోడిని ఎగతాళి చేస్తూ పాడుతారు. దీనికి సంబంధించినదే మరొక పాటను గమనిద్దాం.

" చెట్టు కింద దయ్యం
నాకేమి భయ్యం
అర్ధసేరు బియ్యం
నేనే అంటా
అప్పులోళ్ళు[1] వస్తే
చెప్పెట్టి అంటా
పోలీసోళ్ళు వస్తే
పొయ్యిలో పెడతా
డాక్టరమ్మ వస్తే
దల్లో పెడతా
కానిస్టేబుల్ వస్తే
కాలువలో పెడతా

1 ఋణము ఇచ్చిన వారు

సాధారణంగా పిల్లలు ధైర్యాం కనబరుస్తూ ఉంటారు. అప్పులోళ్ళు, పోలీసోళ్ళు, డాక్టరమ్మ వారంటే ఎవరికేమీ భయం లేదని పై పాట ద్వారా తెలుస్తోంది. ఈ విధంగా చిన్న పిల్లలు చలాకీగా ముద్దు ముద్దుగా పాడుతుంటే మరలా మరలా వినాలనిపిస్తుంది.

## 1. ఎగతాళి పాటలు :-

ఇతరుల్ని ఎగతాళి చేస్తూ పాడే పాటలు కాబట్టి వీటిని ఎగతాళి పాటలంటారు.

ముసలివాళ్ళను చూస్తే పిల్లలకి ఎంతో సరదా. వాళ్ళ టకట దవడలు, వణుకుతూ వచ్చే మాటలు, వంగిన నడుం ఇవన్నీ పిల్లలకి వింతగానే తోస్తాయి. ముసలివాళ్ళ ఏమరుపాటుతో ఉన్నప్పుడు వాళ్ళ జుట్టు లాగి అల్లరి చేస్తారు. వాళ్ళు విసుక్కుంటే ఆనందపడతారు. ముసలివాళ్ళకు ఆసరాగా ఉండే దుడ్డు కర్రల్ని లాగి వాళ్ళు కసురుకుంటే కేరింతలు కొడుతూ నవ్వుతారు. ఆ సమయంలో ముసలివాళ్ళను ఎగతాళి చేస్తూ పాడే పాటను గమనిద్దాం.

"తాతా తాతా తై
తాత సద్దలో పియ్
ఏరేసి తియ్.
వానొచ్చి వంక దొర్లె
గుమ్మొచ్చి పడ్డ పిట్టె
తాతొచ్చి తొంగి చూసె"

(పాడినవారు: సంతోష్, వయస్సు: 11సం||లు, ఉంపాపురం)

తాతను ఎగతాళి చేస్తూ పాడే మరొక పాటను పరిశీలిద్దాం.

"ఎ.బి.సి.డి.ఎఫ్

బాల ముక్కటుఫ్" అని ఎగతాళి చేస్తూ పాడతారు.
బావగారిని చూస్తే బాలబాలికలకు ఎంతో ఆనందం.
సరదా కూడా. పండుగ పబ్బాలకు అల్లుళ్ళు అత్త వారింటికి
వస్తుంటారు. బావగారిని చూస్తే మరదళ్ళకు ఎల్లలులేని సిగ్గు.
ఎట్లయినా బావగార్ని ఎగతాళి చేయాలని వారి తపన.
పండుగకు వచ్చిన బావగారిని మరదలు పిల్ల ఎలా గేలి
చేస్తుందో క్రింది గేయంలో చూడవచ్చు.

"ఎల్లెల్లె రాము చిలక
గుడ్డు పెట్టింది.
గుడ్డుకు తూటా యెవరేస్తారు
బావగారండి
నీ బడా మొంతండి
ఏకరా చేయిలండి
మూడాందలు వ్రాయండి
ఎకరా తెలవకపోతే
మాయింట నడగండి
మాయింటి పేరండి "సుప్పనాలండి"[1]
మా నాన్న పేరండి చక్రవర్తండి

మాయమ్మ పేరంటి మల్లెమొగ్గంటి
నా పేరంటి జామ పండంటి !"

1 ఎవరికైనా ప్రవర్తనాన్ని ఇష్టపడనివాళ్లను సుప్పనాతి అంటారు.

(పాడినవారు: కరుణశ్రీ; వయస్సు; 12 సం॥లు చుట్టుగుంట)

పై పాటలో మరదలు తన బావగారిని ఎగతాళిగా బావగారూ నీ బడాయి ఎంత అని పరోక్షంగా ఒకరూపాయి ఇవ్వు, మా అక్క చూస్తే ఊరుకోదు, మా అక్క సుప్పనాతియని ఎగతాళి చేస్తూ ఉంటారు.

బావగారిని చూస్తే బాలికలకు మహా సరదాగా ఉంటుంది. బావగారు కొంచెం అమాయకుడైతే అతని చుట్టూ ఇద్దరు ముగ్గురు పిల్లలు చేరి చేతులతో చప్పట్లు కొడుతూ ఈ క్రింది పాటను పాడుతారు.

" బావా బావా పన్నీరు
బావని పట్టుక తన్నేరు
వీధివీధి తిప్పేరు
వీసెడు గంధం పూసేరూ
చావడి గుంజకు కట్టేరు
చప్పిడి గుద్దులు గుద్దేరు"

ఈ విధంగా పాడుతూ బావగారిని ముప్పు తిప్పలు

పెట్టి ఎగతాళి చేస్తుంటారు. మరొక పాటను గమనిద్దాం.

"పొద్దున్నే[1] లేచాడు మా బావ
పొద్దు మొఖము చూసాడు మా బావ
పనస కాయ కోశాడు మా బావ
అందరికీ పంచిపెట్టాడు మా బావ
నాకే పంచి పెట్టలేదు"

1 సూర్యోదయం

(పాడినవారు: ప్రతిభ, వయస్సు 8 సం॥లు కొత్తపల్లి)

ఉదయాన్నే నిద్ర లేవగానే ఎవరైనా ఇష్టదైవముతో కాక ఇష్టమైన వ్యక్తుల ముఖమో చూడటం ఆచారంగా ఉంటుంది. ఉదయాన్నే లేచి దేవుని ముఖము చూస్తే రోజంతా మంచి జరుగుతుందని జానపదుల నమ్మకము. పై పాటలో వాళ్ళ బావగారు పొద్దున్నే లేచి పొద్దు ముఖము (సూర్యోదయం) చూసాడని, పనసకాయ కోసి అందరికీ పంచిపెట్టి, తనకు పెట్టలేదని ఒక మరదలు పాడుతుంది.

## 2. ఆటపాటలు :-

ఏ దేశంలోనైనా పిల్లలు ఆటపాటలకు లోటు వుండదు. పిల్లల ఆటపాటల్ని గురించి మన ప్రాచీన కావ్యాలు కూడా పేర్కొన్నాయి. ముఖ్యంగా ధూర్జటి "శ్రీ కాళహస్తీశ్వర

మహాత్మ్యం"లో పిల్లలకు సంబంధించిన క్రీడల పట్టికనే ఇచ్చాడు.

సీ॥ చిట్లపొట్లకాయ సిరిసింగణావత్తు
గుడుగుడు గుంచాలు కుందేనగుడి
దాగిలి ముచ్చులాటలు గచ్చకాయలు
వెన్నెలకుప్పలు ఉప్పుబట్ట
బోరెము బొంగరాలు గీరము గింజలు
పిల్లదీవాలంకి బిళ్ళగోడు
గుడుగుడూ వలపోటి చెండుగట్టున బాది
అల్లియప్పర బిల్లిలప్పలాలు
గీ॥ చికిలనా బిల్లలాటల్లు బిందరాది
మైన శైశవ క్రీడా విహార సరణి
గంచు కొమరుల తోడ నుద్దించు కాడు
అన్నదాభినవ బాల్య సంపన్నుడగుచు" 1

పై పద్యాలలో పేర్కొన్న ఆటపాటలు చాలావరకు నేడు కనుమరుగైపోయాయి. కొన్ని నామావశిష్టంగాను, మరికొన్ని వేరు రూపంలోను ప్రచారంలో ఉన్నాయి.

కృష్ణాజిల్లాలోని పిల్లల ఆటపాటల్ని మూడు రకాలుగా

1. శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం - ఆశ్వాసం-3, పద్యం-33)

విభజించవచ్చు. A. బాలబాలికల ఆట పాటలు

B. బాలుర ఆట పాటలు

C. బాలికల ఆట పాటలు

## A. బాలబాలికల ఆట పాటలు :-

బాలబాలికలు పాడుకునే పాటల్లో దాగుడు మూతలు వెన్నెల కుప్పలు, బొమ్మల పెళ్ళి ముఖ్యమైనవి.

(i) దాగుడు మూతలు: వెన్నెల రాత్రులలో పిల్లలంతా ఒకచోట చేరి ఎక్కువ వయస్సున్న వారిని పెద్దగా ఎన్నుకుంటారు. ఆ పెద్ద బాలుడైనా లేదా బాలికైనా కావచ్చు. అందర్ని వలయంగా ఒంగా నిలబెట్టి పెద్దగా పిలువబడిన బాలుడు తన దగ్గర నుండి చూపుడు వేలితో వరుసగా

"కాళ్ళ గజ్జ కంకాలమ్మ
వేగుచుక్క వెలగా మొగ్గ
మొగ్గకాదు మోదుగ నీరు
నీరు కాదు నిమ్మల బావి
బావి కాదు బాయింటి కూర" అనేపదం ఎవరి

దగ్గర నిలుస్తుందో వారు దొంగగా నిర్ణయింపబడతారు. దొంగగా నిర్ణయించబడిన వ్యక్తిని ప్రంటూరు ముందు పెద్దగా ఎన్నుకున్న బాలుడు లేదా బాలిక వెనుక ప్రక్క నుండి రెండు

చేతులతో దొంగ కళ్ళుమూసి ఒక్కొక్కరి పిల్లను దాక్కోవ మని చెప్పి ఈ క్రింది విధంగా పాడతారు.

"దాగుడు మూతా దండాకోర్
పిల్లీ వచ్చె - ఎలుకా భద్రం
ఎక్కడి దొంగలు అక్కడనే
గప్‌చుప్ - సంబారబుడ్డీ"

(పాడినవారు: ప్రసాదు, వయస్సు 9 సం॥లు మల్లవల్లి)

ఈ విధంగా పాడుతూ పెద్దగా ఎన్నుకోబడినవారు దొంగ కళ్ళ మీద చేతుల్ని తీసేస్తారు. దొంగ దాగొన్నవాళ్ళను ఎవరినో ఒకరిని పట్టుకోవాలి. దాగొన్నవాళ్ళు దొంగను దొరక కుండా పెద్దలన్ని తాకితే ముందు దొంగగా వున్నవారే మళ్ళ దొంగగా 'పెద్దలను' చేత కళ్ళు మూయించుకుంటారు. అలా కాక దాక్కున్న వాళ్ళల్లో ఎవరైనా పట్టుబడితే వాళ్ళు దొంగగా నిర్ణయించబడి మరలా ఆట కొనసాగుతుంది.

(ii) <u>కళ్ళ గంతలు</u> :-

కళ్ళకు ఒక గుడ్డను కట్టడాన్ని 'కళ్ళగంతలు' అంటారు. కళ్ళగంతల ఆటలో పిల్లల్ని వలయాకారంగా కూర్చోబెట్టి అందరి కాళ్ళను ముందుకు చాపమని పెద్దగా ఎన్నుకొన్న బాలుడు లేదా బాలిక తన చూపుడు వ్రేలితో ఈ క్రింది

విధంగా పాడేవారు.

" అగ్గిపెట్టె

సిగ్గుపెట్టె

కాజ

కొంగ

రంగ

ఫిరంగ

పిల్ల

పిటుక్' అని కాళ్లను లెక్క పెట్టేటప్పుడు 'పిటుక్' అనే పదం ఎవరి దగ్గర నిలుస్తుందో వారే దొంగగా నిర్ణయించబడతారు.

ఈ విధంగా దొంగగా నిర్ణయించబడిన వారి కళ్లకు గంతలు కట్టి మిగిలిన వాళ్లు ఎవరికి వారు పాటలు పాడుతూ తమను పట్టుకోమని ఉడికిస్తారు. కళ్లకు గంతలు కట్టబడిన వారు చాకచక్యంతో ఎవరినో ఒకరిని పట్టుకోవాలి. అలా పట్టుబడిన వారిని 'దొంగ' అంటారు. దొంగ అయిన వారిని మళ్ళీ కళ్లకు గంతలు కట్టి ఎవరినో ఒకరిని పట్టుకోమంటారు. ఈ విధంగా ఆట సాగుతుంది.

(1. పాడిన వారు: ప్రవీణ్, వయస్సు 8 సం॥లు, మల్లవల్లి)

(iii) వెన్నెల కుప్పలు:-

వెన్నెల రాత్రుల్లో పిల్లలు ఆడుకునే ప్రత్యేకమైన ఆట వెన్నెల కుప్పలు. ఒక నిర్ణీత ప్రదేశంలో బాల బాలికలు రెండు జట్లుగా విడిపోతారు. ఒక జట్టును అక్కడే ఉంచి రెండో జట్టు వాళ్ళు మొదటి జట్టుకు తెలియకుండా ఇండ్ల సందుల్లోనూ, పెరట్లోనూ, పిట్టగోడల మాటునో పాటి మట్టితో చిన్నచిన్న కుప్పలు పోస్తారు. ఆ కుప్పలే "వెన్నెల కుప్పలని అంటారు. ఆ కుప్పలు పోయడం పూర్తయిన తర్వాత వారు పాటని [illegible] ఈ క్రింది విధంగా పాడుతారు.

"ఒప్పుల కుప్పా - ఒయ్యారి భామా
మినపా పప్పు - మెంతీ పిండీ
తాటి బెల్లం - తవ్వెడు నెయ్యీ
గుప్పెడు తింటే - కులుకు లాడీ
నడుము గట్టీ - నా మాట బట్టీ
ఒప్పుల కుప్పా - ఒయ్యారి భామా
సన్నా బియ్యం - చాయా పప్పు
మినపా పప్పు - మెరిగా బియ్యం
పాలా నెయ్యాడి - పాకేసి వండు

నీ మొగుడు అంటే - ఆనందమంటే"

1. ఒక కోడికి మరొక అరిసెల కలిపితే 'అప్పేడు'

2. పాలు, బెల్లం, బియ్యం కలిపి వండిన దాన్ని 'పాశం' అంటారు.

(పాడినవారు: దాసరిలక్ష్మి, వయస్సు 12 సంగలు, అరుగాలను)

పై పాటలో మినపపప్పు, మెంతిపిండి, లాటు బెల్లం, అప్పేడు నెయ్యి అంటే అమ్మాయిల ఆరోగ్యం బాగుంటుందని, సన్న బియ్యం, చాయపప్పు, మినప పప్పు, పాలు నెయ్యి లతో పాశం వండి భర్తకు పెడితే ఆనందంగా ఉంటుందని అబ్బాయి ఆరోగ్యాన్ని గురించి చెప్పిందంటారు. ఈ వెన్నెల రాత్రులకు సంబంధించిన మరొక పాటను గమనిద్దాం.

"వెన్నియ్యాలో వెన్నియ్యాలో
చెట్టు చెట్టు మొలసింది
ఏం చెట్టు మొలసింది
రాజు గారి తోటలో
జామ చెట్టు మొలసింది
ఆనాటి అక్కల్లారా, చంద్రగిరి భామల్లారా ॥వెన్న॥
వెన్నియలో వెన్నియలో
చెట్టు చెట్టు పెరిగింది
ఏం చెట్టు పెరిగింది.

రాజుగారి తోటలో
జామ చెట్టు పెరిగింది
ఆనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా
వెన్నెయలో -- వెన్నెయలో
పూత పూత పూసింది
ఏం పూత పూసింది
రాజుగారి తోటలో
జామ పూత పూసింది
ఆనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా
వెన్నెయలో వెన్నెయలో
పిందె పిందె వేసింది
ఏం పిందె వేసింది
రాజుగారి తోటలో
జామ పిందె వేసింది
ఆనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా
వెన్నెయలో వెన్నెయలో
పండు పండు పండింది
ఏం పండు పండింది
రాజుగారి తోటలో

జామ పండు పండింది

ఆనాటి ఆకుల్లారా చంద్రగిరి భామల్లారా
వెన్నియలో వెన్నియలో
కాయ కాయ కాసారు
ఏం కాయ కాసారు
రాజు గారి తోటలో
జామ కాయ కాసారు.
ఆనాటి ఆకుల్లారా చంద్రగిరి భామల్లారా
వెన్నియలో వెన్నియలో
చెట్టు చెట్టు నరికారు
ఏం చెట్టు నరికారు
రాజు గారి తోటలో
జామ చెట్టు నరికారు
ఆనాటి ఆకుల్లారా చంద్రగిరి భామల్లారా
వెన్నియలో వెన్నియలో !!

(పాడినవారు: శాంతిశ్రీ, వయస్సు 12 సం॥లు. చుట్టుగుంట)

పై పాటలో రాజుగారి తోటలో జామ చెట్టు మొలచి, పెద్దదై, పూలుపూసి, కాయకాసి, పండిన పండును కోసారని, చివరకు చెట్టు కూడా నరికివేశారని అబ్బాయి,

అమ్మాయిలు కలిసి వెన్నెల రాత్రులలో వలయాకారంగా తిరుగుతూ పై పాటను పాడుతుంటారు.

(iv) <u>బొమ్మల పెళ్లి</u> :-

పల్లెల్లో జరిగే పెళ్లి తంతులు చూసిన బాల బాలికలు అదే విధంగా బొమ్మలకు పెళ్ళి చేయటానికి ప్రయత్నిస్తారు. బాలికలంతా పెళ్లి కూతురు వాళ్ళ పక్షంగా .. బాలురంతా పెళ్లి కొడుకు వాళ్ళ పక్షంగా విడిపోతారు. బాలికలు ఒక తాటి ఆకు ఈనెలతో బొమ్మను తయారుచేసి, ఆ బొమ్మకు చీర పేలికను చుట్టి బాగా అలంకరిస్తారు. బాలురు కూడా మరొక బొమ్మను తయారు చేసి దానికి పంచె పీలికను చుట్టడమే కాకుండా తలపాగాను కూడా కట్టి బాగా ముస్తాబు చేస్తారు. బాల బాలికలు బొమ్మలకు పెళ్ళి చేస్తున్నప్పుడు పాడే పాటను గమనిద్దాం.

మట్టి సద్దెసలు రెండు – మట్టి పిసికి నాయిరా
ఓ... మట్టి పిసికి నాయిరా – ఆ... మట్టి పిసికి నాయిరా
ఇసుక దొందులు రెండు – అల్లలికి నాయిరా
ఓ... అల్లలికి నాయిరా – ఆ... అల్లలికి నాయిరా
కుంకుమ బావెలు రెండు – ముగ్గులేసి నాయిరా
ఓ... ముగ్గులేసి నాయిరా – ఆ... ముగ్గులేచి నాయిరా

పిట్ట పరిగెలు రెండు - పీటలేసి నాయిరా

2--- పీటలేసి నాయిరా - 4--- పీటలేసినాయిరా

నల్ల పిల్లలు రెండు - నలుగే పెట్టంగ

2--- నలుగే పెట్టంగ - 4--- నలుగే పెట్టంగ

పిల్ల పిల్లలు రెండు - పిండి కొట్టి నాయిరో

2--- పిండి కొట్టినాయిరో - 4--- పిండి కొట్టినాయిరో

పాము పిల్లలు రెండు - పాకం పట్టినాయిరా

2--- పాకం పట్టినాయిరా 4--- పాకం పట్టినాయిరా

కప్ప పిల్లలు రెండు - పప్పులొండినాయిరా

2--- పప్పులొండి నాయిరా - 4--- పప్పులొండినాయిరా

ఉప్పు చాపలు రెండు - ఉక్కిరేసి నాయిరా

2--- ఉక్కిరేసినాయిరా - 4--- ఉక్కిరేసినాయిరా

మట్టి దొంతులు రెండు - మద్దెల కొట్టంగా

2--- మద్దెల కొట్టంగా - 4--- మద్దెల కొట్టంగా

బాపేలు నాథుడు - గొర్రెను కోయంగా

2--- గొర్రెను కోయంగా - 4--- గొర్రెను కోయంగా

పులి పిల్లలు రెండు - పెళ్లి చేయంగా

2--- పెళ్లి చేయంగా - 4--- పెళ్లి చేయంగా

బావురు కప్పలు రెండు - బాజనం చేయంగా

L... బాలసం చేయంగా - ll... బాలసం చేయంగా

ఎలకా పిల్లలు రెండు - శోభనం పాడంగా

L... శోభనం పాడంగా - ll... శోభనం పాడంగా

(పాడినవారు: కలపాల శ్రీరాములు, వయస్సు 12 సంllలు, మరియు

దాసు, వయస్సు 11సంll, పెండెల బుజ్జి, 10సంllలు, చంద్రమ్మ, 10సంll

పెళ్లపాడు, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా)

పై పాటలో పెళ్లి వ్యవహారంలో జరిగే విధి అంశాల్ని కుటుంబ పరంగా చెప్పడం పిల్లల కాస్త ప్రయత్నానికే చక్కని నిదర్శనం.

ఈ బొమ్మల పెండ్లి ప్రస్తావన నన్నెచోడుని కుమార సంభవంలోను, ఆంధ్ర భారతంలోను కన్పిస్తుంది. పిల్లలు ఆట లాడుకునేటప్పుడు ఆటలకు సంబంధించిన పాటలే కాకుండా ఋతురతి) వంటి పాటలు పాడుకుంటారు. వాహనాలు, జంతు వులు, పక్షులు సహితం వాళ్ళ పాటల్లో చోటు చేసు కుంటాయి.

## B. బాలుర ఆటపాటలు:-

కృష్ణాజిల్లాలో బాలురు ఆడుకొనే ఆటల్లో కబడ్డీ, బిల్లంగోడి, గోలీలు, బొంగరాలు, కోతికొమ్మచ్చి మొదలైనవి ఎన్నో ప్రచారంలో ఉన్నాయి. ఈ ఆటలన్నింటిలోనూ

పాటలున్న ఆటలకంటే పాటలు లేని ఆటలే ఎక్కువ. వాటిలో శారీరక వ్యాయామమే ప్రధానం.

పక్షుల సంబంధి బాలురు పాడుకునే ఓ పాటను పరిశీలిద్దాం.

"కాకి కాకి కలవర కాకి
కాకి నోట్లో[1] దీపం పెడితే
దీపం తీసుకొని దిబ్బకిస్తే
దిబ్బ నాకు గరికా[2] ఇచ్చె
గరికా తీసుకొని ఆవుకిస్తే
ఆవు నాకు పాలూ ఇచ్చె
పాలూ తీసుకొని పంతులుకిస్తే
పంతులు నాకు పద్యం చెప్పె
పద్యం తీసుకొని మామకు చెబితే
మామ నాకు పిల్లనిచ్చె
పిల్ల పేరు మల్లెమొగ్గ
నాపేరు జమీందార్".

(పాడినవారు: టి. రవికుమార్, వయస్సు 9 సం॥లు, ఓగిరాల)

1. నోటిలో 2. పచ్చని గడ్డి

పై పాటలో గరిక తీసుకొని ఆవుకి ఇస్తే, ఆవు

పాలు త్రవ్వడం, ఆ పాలను తీసుకొని పంతులకి ఇస్తే, పంతులు పద్యం చెప్పడం, ఆ పద్యాన్ని మామగారికి వినిపిస్తే మామగారు తనకు పిల్లను ఇస్తాడనే సామాజిక విషయాన్ని గేయంగా అల్లుకోవడం పిల్లల సృజనాత్మక రచనకు చక్కని నిదర్శనం. బాలురకు సంబంధించిన మరొక పాటను గమనిద్దాం.

"చుక్ చుక్ రైలు వస్తుంది
దూరం దూరం జరగండి
ఆగినాక ఎక్కండి
జోజో పాప ఏడవకూ
లడ్డూ మిఠాయి కొనిపిస్తా
సల్లని కాఫీ తాగిస్తా"

(పాడినవారు: సుకుమార్, కమస్సి శనగాలు, అప్పనసంటు)

పై పాటలో ఇద్దరు ముగ్గురు పిల్లలు కలిసి ఒకరి వెంబడి ఒకరు నడుస్తూ రైలు పెట్టెలు మాదిరిగా "చుక్ చుక్ రైలు వస్తుంది తప్పుకోండి" అని పాడుకుంటూ ఉంటారు.

మరొక పాటను గమనిద్దాం.

" పిల్లి కాకి పల్లెకు పోయి
పల్లెకు పోయి పనులు చేసి
పనులు చేసి బుట్టల్లో దెబ్బ

బుట్టల్లో దెబ్బిన బూచోడ రారా
బుట్టలో బాలుడ్ని ఎత్తుకు పోరా"

(పాడినవారు: కిషోర్ కుమార్; వయస్సు 7 సంగలు, ఊరు గాలను)

పై పాటలో పిల్లకాకి పట్నము వెళ్ళ పనులు చేసి పని చేయగా వచ్చిన డబ్బులతో బుట్టలు కొన్నట్టు బాలురు పాడుకుంటూ ఆటలాడుకుంటూరు.

కబాడి (చెడుగుడు) ఆటలో కూత పట్టడం ప్రధానం బాలురు కబాడి ఆట ఆడేటప్పుడు "కబాడి, కబాడి, కబాడి" అని గాని "చెడుగుడు..గుడు..గుడు" అనిగాని గుక్క విడవకుండా ఎదుటి పక్షంలో ఉండే ఆటగాళ్ళను తాకడానికి ప్రయత్నిస్తారు. ఆడే పిల్లలు చెడుగుడు ఆడేటప్పుడు చాలాసేపు గుక్కపట్టే శక్తి వాళ్ళకు ఉండదు. అందువల్ల గుక్క పడుతూ విడుస్తూ ఎదుటి పక్షంలోని ఆటగాళ్ళను ఔట్ చేయడానికి ప్రయత్నిస్తారు. పిల్లలు గుక్కపట్టి పలికే పదాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

" ఆకు - అంటాకు
పన్నెండు కొమ్మల పారాకు:
ఆకు - అంటాకు
పన్నెండు కొమ్మల పారాకు } ఇదే పునరుక్తమయి యుంది.

ఈ విధముగా సరిగపట్టే పాటలు కొన్నింటిని రాసాని వెంకట్రామయ్యగారి లఘు సిద్ధాంత వ్యాసంలో ఇలా పేర్కొన్నారు.

1. అప్పచ్చి, లాలాస – జింగ్ జింగ్ జానాకి
2. అంగుసు, బుంగుసు – సుద్దెల ఘుటుంగను
3. పొద్దు, కాల్లు, సూది, సుల్ల
4. నిమ్మ, శిరు, నీయమ్మ బలకావే
5. ఎంగిటి, బుంగిటి, ఏడు మద్దుల సంగటి" 1

పెద్దాళ్లు ఉచ్చంస్తూ బాలురు ఈ ఆటను గాన పాడిస్తారు. ప్రత్యేకంగా కృష్ణాజిల్లాలో బిళ్ళంగోడి, గోలీలాట మొదలైన ఆటల్లో బాలురు ఆడుతుంటారు.

## C. బాలికల ఆటపాటలు:-

ఇద్దరు లేదా నలుగురు అమ్మాయిలు ఎదురెదురుగా నిలబడి ముందుకొకసారి వెనుకకొకసారి లయాత్మకంగా చేతులు తడుతూ ఆడుతుంటారు. దీనినే "చెమ్మ-చెక్క" ఆట అంటారు. ఈ చెమ్మ చెక్క ఆటకు సంబంధించిన ఒక పాటను గమనిద్దాం.

"చెమ్మ చెక్క చేరడేసి మొగ్గ

1 చిత్తూరు జిల్లాలోని వేడుక పాటలు, పుట 162

అట్లు పొయ్యంగ
ఆరగించంగా
ముత్యాల చెమ్మచెక్క
ముగ్గు వెయ్యంగా
రత్నాల చెమ్మచెక్క
రంగు వెయ్యంగా
పగడాల చెమ్మచెక్క
పందిరేయంగా
సుబ్బారాయుడి పెండ్లి
చూసి వద్దాము రండి
మా ఇంట్లో పెండ్లి
మళ్ళీ వద్దాము రండి "

(పాడినవారు: అనూరాధ, వయస్సు 12 సం॥లు, లక్ష్మి, వయస్సు 9సం॥లు
బుద్ధవరం)

బాలికల ఆటపాటలకు సంబంధించిన మరొక పాటను గమనిద్దాం.

"కాలికిగిందమ్మ - కలబందేసి కట్టు
ఉట్టిమీద ఊరగాయ్ - అందుకోవే సెల్లెలా[1]
పెట్టెలో నగలు - పెట్టుకో సెల్లెలా

1. సెల్లెలా - చెల్లెలా

పొయ్యిమీద నీళ్ళు - పోసుకో సెల్లెలా
రోట్లో రూపాయ్ - నీ మొగుడు సిపాయ్.
(పాడినవారు: కమల, వయస్సు 11 సం॥లు. ఉయ్యూరు, గన్నవరం)

పై పాటలో ఇద్దరు బాలికలు ఎదురెదురుగా నిలబడి కుడిచేతికి ఎడమ చేయి, ఎడమ చేతికి కుడి చేయి పట్టుకొని గిరగిరా తిరుగుతూ కొన్ని మాటల్ని పాటలా ఉచ్చరిస్తారు. వాళ్ళు తిరుగుతున్న వేగానికి తగ్గట్టుగా ఉచ్చరించే మాటలు వుంటాయి. ఈ ఆటలో పాడే మాటలు ఒకే పాదంగా కన్పించినా అవి రెండు భాగాలుగా వుంటాయి. మొదటి భాగాన్ని ఒక బాలిక పాడితే రెండవభాగాన్ని మరొక బాలిక పాడుతుంది. ఈవిధంగా ఆట పాట కొనసాగుతాయి.

సాహిత్యం సమాజం నుండి, సమాజం కొరకు సృష్టించబడుతుంది. ఈ సాహిత్యం ప్రయోజనాన్ని బట్టి భిన్నమైన పేర్లతో పిలవబడుతుంది. ఆయా వయస్సులలో మానవులకు కలిగే విశ్వాసాలు, అభిప్రాయ భేదాలు, పరివర్తనలను ప్రతిబింబించే సాహిత్యాలు ఆయా భేదాలతో సృష్టించబడతాయి. అట్లే వయస్సు ననుసరించి సాహిత్యం ఉపయోగ

పడే సాహిత్యానికి రకరకాల పేర్లు

బాలసాహిత్యం అట్లాంటి భేదాల్లో ఒకటి. అన్ని ప్రక్రియల్లోనూ బాల సాహిత్యం దాని ప్రాధాన్యాలనూ, అవసరాన్ని ఎంతగానో కలిగివుంది. జానపద సాహిత్యంలో బాల సాహిత్యం ప్రత్యేకతను సంతరించుకొన్నది.

ఈ బాల గేయాల్ని సంప్రదాయ గేయాలుగా, క్రీడా వినోద గేయాలుగా, సంస్కార గేయాలుగా, ప్రశ్నోత్తర గేయాలుగా, పండుగ పాటలుగా, ప్రకృతి గేయాలుగా, అస్పష్ట గేయాలుగా విభజించుకొని పరిశీలించే అవకాశమున్నది.

# శృంగార గేయాలు

3. ప్రలోభ శృంగారం.
4. వంచక శృంగారం.
5. విటువిటి శృంగారం.
6. వదినా మరుదుల శృంగారం.
7. వియోగ శృంగారం.

## ప్రేయసీ ప్రియుల శృంగారం

ప్రేమికుల ప్రేమకు పరాకాష్ఠ శృంగారం.

శిష్ట సాహిత్యంలో పురుషులే మొట్టమొదట స్త్రీలను వలచి పలకరించినట్లుగా పెక్కు కావ్యాల్లో కన్పిస్తుంది. కాని జానపద సాహిత్యంలో అలాకాక స్త్రీ పురుషులిరువురూ పరస్పరం పలకరించుకొనే శృంగారగేయాలు ఎన్నో కన్పిస్తాయి. భావ వ్యక్తీకరణ, కలయిక విషయాల్లో పల్లీయులకు, పట్టణవాసులకు ఎంతో తేడా ఉంది. సాధారణంగా పట్టణవాసులైన ప్రేమికులు తమ ప్రేమ కలాపాల్ని ఉత్తర ప్రత్యుత్తరాల ద్వార తెలుపుకుంటూ సినిమాహాళ్ళలోనూ పార్కుల్లోనూ కలుసుకుంటుంటారు. పల్లెల్లో అలాకాదు. మాటల ద్వారానో, పాటల ద్వారానో తమ అనురాగాన్ని పరస్పరం తెలియజేసుకుంటూ పొలాల్లోనో, బావుల దగ్గరనో, తోపుల దగ్గరనో కలుసుకుంటుంటారు.

ఈ పాటల్లో కన్పించే శృంగారం కేవలం మెరుపు లాంటిదే. కుటుంబంలో నూతన వధూవరుల మధ్య జరిగిన సంభాషణ ఎక్కువగా ఈ గీతాల్లోనూ కన్పిస్తుంది. పెళ్ళి కావల్సిన వారిలోనూ ఈ భావం కన్పిస్తుంది. ప్రధానంగా యువత మనస్తత్వాన్ని ఈ గీతాలు ప్రతిబింబిస్తాయి. దీనికి సంబంధించిన పాటలను గమనిద్దాం.

కత్తి కత్తి పోయెనుగాని ... వేటే కత్తి పోయెనుగాని
విడువను పిల్లో నిన్నిడువనే ... తెలగోరి పిల్లా రాములమ్మా
ఆకు తేని అడవిలోన ... అంతర్ మొగ్గ మిరప తోట
మిరపా తోటా చాటుకు రాలో ... పోలీస్ పెట్టి కిష్టప్పరెడ్డి
కత్తి కత్తి పోయెను గాని ... వేటే కత్తి పోయెను గాని
విడువను పిల్లో నిన్నిడువనే ... తెలగోరి పిల్లా రాములమ్మా
ఆకూ తేని అడవిలోన ... అంతర మొగ్గ చెరుకూ తోట
చెరుకూ తోటా చాటుకు రాలో ... పోలీస్ పెట్టి కిష్టప్పరెడ్డి
విడువను పిల్లో నిన్నిడువనే ... వెలగోరి పిల్లో రాములమ్మా
ఆకు తేని అడవిలోన ... అంతర్ మొగ్గ మిరపతోట
మిరప తోటా చాటుకు రాలో ... పోలీస్ పెట్టి కిష్టప్పరెడ్డి
విడువను పిల్లో నిన్నిడువనే ... వెలమోరి పిల్లో రాములమ్మా

ఆకూ తేనే అలవిలేనా ... అంతర్ మొగ్గా వంగతోటా

వంగా తోటా చాటుకు రాంరో... పోలీస్ సెట్టి కిష్టప్పరెడ్డి

[పాడిన వారు: బంగారు లక్ష్మయ్య; వయస్సు: 45 సంవత్సరాలు;

తెంపెల్లి, గన్నవరం మండలం.

జానపద ప్రేమికులు పొలాల దగ్గరా తోపుల దగ్గరా, తోటల దగ్గరా కలుసుకుంటారనడానికి పై గేయం చక్కని నిదర్శనం. పై గేయంలో యువతీ యువకుల సంభాషణ భావగర్భితమైంది. తెలగ వారి పిల్ల రాములమ్మ కిష్టప్పరెడ్డి అనే యువకుణ్ణి మిరప చెరుకు వంగతోటల చాటుకు రమ్మని పిలుస్తోంది. మరొక పాటను పరిశీలిద్దాం.

'అబ్బ వాడు ఎంత సక్కనోడె'
నా కంట్లోకెంత నచ్చినాడె
చికారటి సక్కనోడు
ఈ వూరు వచ్చెనే
ఏ దాడి కింద ఈ ఊరు వచ్చెనే
ఆడిని చూసి మనసంతా
సంబరాలు --- సంబరాలు
ఆయిరే ... ఆయిరాయిరే
ఆయిరే ... ఆయిరాయిరే ॥అబ్బవాడు॥

కొప్పులోన పువ్వులెట్టి³
చుక్కలక్ష్మి చూపెట్టి
కోరి కోరి వచ్చానంటాడె
సకారటి చెయ్యి వట్టి⁴
సన్నాటి గాజులెట్టి
చూడు చక్కగున్న వంటడె
కొప్పులోన పువ్వెడితె
కొప్పు చురుకుమనె
సన్నాటి గాజులొత్తి
చెయ్యి సురుకుమనె
అయ్యి చూసి నవ్వెంటా
సంబరాలు ... సంబరాలు
అబ్బివాడు ఎంత సక్కనోడె
నా కండ్లకెంత నచ్చినాడె
ఆయిరే .. ఆయిరాయిరే.

1. అందమైన వాడు 2. కళ్ళు 3. పెట్టి 4. పట్టుకొని.

[పాడినవారు: పోడిమెళ్ళ రాజ్యలక్ష్మి; వయస్సు: 25 సంవత్సరాలు
వేతేరు, బాపుల పాడు మండలం.]

జానపదులు కపటం లేని వారు. మనసు లోని మాట మరుగు లేకుండా బయట పెట్టే స్వభావం కలవారు. వారిలో ఏర్పడే ఏ భావమైనా ఆవేశంతో కలిసి అందమైన పాటగా ఆవిర్భవించి అలరింపజేస్తుంది. పై గేయంలో తమ గ్రామాల్లో కూలిపనులు దొరకనపుడు పరగ్రామాలకు వెళ్ళి పని చేసుకోవడం జానపదులకు పరిపాటి. ఆవిధంగా కూలి పని కోసం గ్రామానికి వెళ్ళిన యువతికి ఒక అందమైన యువకుడు కన్పిస్తాడు. ఆ అందమైన యువకుడిని చూసి అతనిపై మోజు పడుతుందని ఈ పాట ద్వార తెలుస్తుంది.

ప్రియుడు ప్రియురాలి యొక్క అందచందాలు, అతని యొక్క భావవ్యక్తీకరణ ఈ క్రింది గేయం తెలుపుతుంది.

'ఘల్లు ఘల్లు కాలిగజ్జె కట్టింది పిల్లా
నవ్వుల నవ్వుల మల్లెజడలు పెట్టింది పిల్లా
రంగూ రంగూల పిల్ల రామా సక్కాని పిల్లా
కోల్ కోల్ కోలే కోలమ్మ కోల్
ఏ కొమ్మకు పూసిందో ఏ చెట్టుకు కాసిందో
ఏ తోట్లనో యాడ పెరిగిందో
మనిషి ముద్దపూవు మనసు వెన్న ముద్ద

మాట తేనె సరగ ముఖము సందమామ[2]

ముటుకుంటే మాసి పోయె ముప్పాతె ముంజేయి

కోలె కోల్ కోలే కోలమ్మ కోల్

ఘల్లు ఘల్లు కాలిగజ్జె కట్టింది పిల్లా

గవ్వల గవ్వల మల్లెజెడలు బెట్టింది[1] పిల్లా

అద్దేసే పలకల్లు తెల్లహంసల వల్లు

అరికాలు అచ్చం అరిటాకు వలె

నీ అరికాలు అచ్చం అరిటాకు వలె

తెల్లచీర కడితె సల్లటి ఎన్నెల్లవలె

పచ్చచీర కడితె పచ్చా చిలకల్లె

పటుకూ బంగారమైన పసుపు సింగారం

కోలె కోలె కోలే కోలమ్మ కోల్

కొమ్మ కోసిన బొమ్మ పాలరాయి గుమ్మ

ముకుర మూలి యందం[3] పెరిగనట్టె

బురద లేని కమలం మచ్చ లేని మాణిక్యం

కోలె కోలె కోలే కోలమ్మ కోల్

ఘల్లు ఘల్లు కాలిగజ్జె కట్టింది పిల్లా'

1. పెట్టింది 2. చందమామ 3. అందము.

[పాడినవారు : కొల్లి అప్పారావు ; వయస్సు : 36 సంవత్సరాలు; విజయవాడ.]

ఆన ప్రేయసి కటాక్షం నిమిత్తం ప్రియుడు పడే పాట్లు పై పాటలో కన్పిస్తాయి. మరొక పాటను గమనిద్దాం.

'పదారేళ్ళ చిన్నది ... పదును మీదున్నది.
చిటికేసి రమ్మంటే ... కన్నేసి పదమాని "2 సార్లు"
ఇంటివారు చూస్తారని ఇంటెనకలగుండా వెళితె
ఇరుగు పొరుగు వారు చూసి వాసాల పెట్టారే
పదారేళ్ళ చిన్నది ... పదును మీదున్నది
చిటికేసి రమ్మంటె ... కన్నేసి పదమాని
లిరిరి లిరిరి అలిసిపోయె ఆ జంట
మల్లయ్య కుంటకాడ మంచినీళ్ళకెళితె
కుంటకాడ నల్లయ్య నికిరి నికిరి చూడగ
ఆ వేళ వయసు జంటకె సిగ్గేమొ అనిపించె
పదారేళ్ళ చిన్నది ... పదును మీదున్నది
చిటికేసి రమ్మంటె ... కన్నేసి పదమాని'

[పాడినవారు: నిడమర్తి నాగేశ్వర రావు ; వయస్సు: 37 సంవత్సరాలు వెల్లపాడు, ఉంగుటూరు మండలం.]

ప్రేమ మాధుర్యాన్ని చవిచూసిన ఆ ప్రేమికుల జంట సంజ్ఞలు చేసుకొని పొలాల దగ్గరా, తోపుల దగ్గరా

బావుల దగ్గరా, చెరువుల దగ్గరా కలుసుకుంటారనడానికి పైగేయం చక్కని నిదర్శనం. మరొక పాటను పరిశీలిద్దాం.

'రంగి వ్రాసె తలపు కొత్తె
పొంగె మనసె చిత్తరంగ
పొంగి పొంగి పరువులెత్తె
ఏరులా గోదారిలా "రంగి"

చూపులివి తొలిచూపులివి
తియ్య తియ్యని ఊహలివి
నింగి నేల రంగి కాదా
పొంగె మనసె చిత్తరంగ "రంగి"

రంగి కన్నుల జాలువారిన
ప్రేమ లీన తానమాడి'
మొగ్గ తొడిగెను సిగ్గు చిరువులు
రంగి బుగ్గలు చిత్తరంగ "రంగి"

1. స్నానము చేసి

[పాడిన వారు: వెంట్రప్రగడ రాంబాబు; వయస్సు: 29 సంవత్సరాలు ఎలికి పాడు, ఉంగుటూరు మండలం.]

పై గేయంలో తన మానసికస్థితిని బహిర్గతం చేసి మనోభారాన్ని దించుకొంటాడు జానపదుడు.

దానికుపయోగపడే చక్కని సాధనే స్వచ్ఛమైన వలపు పాటలు.

## భార్య భర్తల శృంగారం

భార్యాభర్తల మధ్య అప్పుడప్పుడూ చిలిపి తగాదాలు రావడం సర్వసామాన్యం. ఆ కారణంగా వాళ్ళిద్దరిలో ఒకరు అలక సాగించడం మరొకరు అలక తీర్చడమనేది కూడ సహజమే. ఇలాంటి తగాదాలు అలకలు జానపదుల్లో మరీ ఎక్కువ. కొత్తగా పెళ్ళైన భార్యాభర్తల మధ్య సాగిన శృంగార సంభాషణను జానపదులు ఎంత సున్నితంగా చిత్రించారో ఈ క్రింది గేయంలో పరిశీలించవచ్చు.

'కోడి కూత పెడుతాందిరా మావా
నా గుండె గుబులు మంటాందిరా మావా
ఆ కోడికూత తెల్లారిన గురుతే పిల్లా
నీ గుండె గుబులు తీరుతాది రాత్రికి మల్లీ
నాది గంటీల జోడు మావయ్యో
అది తేదయ్యా వెంకయ్య మావా
నీది గంటీల జోడు కాదే పిల్లా
నీ కాంటకే తగులు కాని ఉందే "కోడి"
ముక్కాడి ముక్కెర చూడు మావో
అదితేదయ్యా వెంకయ్య మావా

నీ ముకుఱది ముత్తెఱరంటె పిల్లా
అది దుప్పట్లో దాకొని వుండే పిల్లా
కొత్తాది ... నాది కొత్తాది జడపువ్వు మావో
అరె ఎందుకల్లరి పెడతావె పిల్లా
నీ కిందనె ఉన్నాది పిల్లా
తలగడ కిందనె ఉన్నాదిపిల్లా "కోడిమాట"
కాళ్ళ కడియాలు చూడు మావో
అది వేదయ్య వియ్యన్న మావో
కాళ్ళ కడియాలు చూడు పిల్లా
అవి కాళ్ళ వైపే ఉన్నాయి పిల్లా
అవి నీ కాళ్ళ వైపే ఉన్నాయి పిల్లా' 'కోడిమాట'

[పాడినవారు: జంపన సరోజిని; వయస్సు: 33 సంవత్సరాలు.
కైకలూరు మండలం.]

పై గేయంలో భార్యాభర్తల నిత్య జీవితంలో ముడిపడి వుండేవే వాళ్ళ ఉపమానాలు. అవి భావుకతకు, వాస్తవిక దృక్పథానికి, చక్కని ఉదాహరణగా పేర్కొనవచ్చు. పల్లె జీవితాన్ని ఇవి కళ్ళముందుంచుతాయి. పదం పదంలో జనజీవనం ఉట్టిపడటమే కాక వాస్తవ జీవితం తొంగిచూస్తుంది.

దీనికి సంబంధించినదే మరొక గేయం.

పూలా పూలాలకాదు పూలా మావిళ్ళకాదు
పున్య మాడి పుస్తె కట్టినాడే నేనెట్టా
నేనెట్టా మరుద్దునే సాంబనేనెట్టా

1. కాలా కాలాల కాదు కాలా మావిళ్ళ కాదు
కాంతనె కాలు దాకినాడే నేనెట్టా
నేనెట్టా మరుద్దునే సాంబ నేనెట్టా

2. కళ్ళకాటిక కెట్టుకొని కన్నెలాగ నేనెళితే
కల వచ్చి కన్ను గొడతాడె నేనెట్టా
నేనెట్టా మరుద్దునే సాంబ నేనెట్టా

3. ఎర్ర చీర కట్టుకొని ఏటికాడ కెళ్ళుతుంటె
ఎదురొచ్చి ఈల తేస్తాడే నేనెట్టా
నేనెట్టా మరుద్దునే సాంబనేనెట్టా

4. సిలకాచీర కట్టుకొని సినిమాకు నేనెళితే
సినిమాలో చెంగు లాగుతాడే నేనెట్టా
నేనెట్టా మరుద్దునే సాంబనేనెట్టా

5. పచ్చ చీర కట్టుకొని పదిమంది లో కెళుతుంటె
మద్య కొచ్చి మాట కలుపుతాడె నేనెట్టా
నేనెట్టా మరుద్దునే సాంబ నేనెట్టా

[పాడినవారు : సాంగా మల్లేశ్వరి ; వయస్సు : 34 సంవత్సరాలు
రమణక్క పేట , ముసునూరు మండలం]

పై గేయంలో తన భర్త చేసిన చిలిపి చేష్టలను భార్య తన స్నేహితురాలైన సాంబతో ఏ విధంగా వెళ్ళబోసుకుంటుందో చూడవచ్చు.

# ప్రలోభ శృంగారం

ప్రలోభ పెట్టడం అంటే ఆశపెట్టడం.

వలచిన స్త్రీకి కమ్మలు , కడియాలు చేయిస్తానని చీర, రవికలు తెచ్చిస్తానని , ధన ధాన్యాలు ఇస్తానని రకరకాలుగా ఆశలు పెట్టి వాళ్ళను లొంగదీసుకోవడానికి కొందరు ప్రయత్నిస్తారు. ఈ క్రింది గేయంలో ఒక పురుషుడు స్త్రీని తనతో రమ్మని చెబుతూ ఎలాంటి ఆశలు చూపిస్తాడో చూడండి.

"ఏమే రెడిదాన ఏమంటావంటే
మాపటికి' మా వాడ్కి రమ్మంటావంటే
కాళ్ళకు పట్టాలు పెడతా రమ్మంటావంటే
చేతుకు గాజులు పెడతా రమ్మంటావంటే
ముక్కుకు బేసరి పెడతా రమ్మంటావంటే
నడుముకు వడ్డాణం పెడతా రమ్మంటావంటే

ఏమే రెడిదాన ఏమంటావంటే
మాపటికి మావాడ్ని రమ్మంటావంటే
చెవులకు జోడు పెడతారమ్మంటావంటే
వేలికి ఉంగరం పెడతా రమ్మంటావంటే
పట్టుచీరలు పెడతా రమ్మంటావంటే
ఏమే రెడిదాన ఏమంటావంటే
మాపటికి మావాడ్ని రమ్మంటావంటే"

1. రాత్రికి.

[పాడినవారు: వెంకట సుబ్బయ్య; వయస్సు: 52 సంవత్సరాలు నందిగామ.]

పై పాటలో ఒక స్త్రీకి కమ్మలు, కడియాలు చేయిస్తానని, పట్టుచీరలు, ముక్కుకు బేసరిలు తెస్తానని రకరకాలుగా ఆశలు పెట్టి ఆవిడను లొంగదీసుకోవడానికి ప్రయత్ని-స్తున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించినదే మరొక పాట

ఓసే ఒకసారి రావె... మాపాటి మీదకి
నేరాను పోరా బాబు... మీపాటి మీదకి
1. ఒక్కసారికి వందిస్తాను... రేటు బాగా వుంటుంది
నేరాను పోరా బాబు... మీపాటి మీదకి

2. సన్న బియ్యం కొనిస్తా ... సకరాంగ ని చూస్తా
నే రాను పోరా బాబు ... మీ పాటి మీదకి

3. కాళ్ళకు చెప్పులు తెస్తా .. చేతికి గాజులు ఇస్తా
నే రాను పోరా బాబు .... మీ పాటి మీదకి

4. తెల్లచీర తెప్పిస్తా ... మల్లెపూలు ఇప్పిస్తా
నే రాను పోరా బాబు ... మీ పాటి మీదకి

5. కూటికి నే జరిపిస్తా ... పై ఖర్చులు ఇప్పిస్తా
నే రాను పోరా బాబు ... మీ పాటి మీదకి'

[పాడిన వారు : లరివీధి చిట్టిబాబు ; వయస్సు : 42 సంవత్సరాలు వేర్లపాడు.]

పై గేయం లోని యువతీ యువకుల సంభాషణ భావగర్భితమైంది. పల్లెల్లో ఒక యువకుని దగ్గర ఒక యువతి ఏదైనా తీసుకున్నా లేదా యిచ్చినా అతని పై ఆమెకు మోజున్నట్లుగా జానపదులు భావిస్తారు. అందువల్లే పై గేయం లోని ఆ యువతి అతను ఏది ఇస్తానన్నా తిరస్కరిస్తుంది. ఏదైనా ఒక పని చేసే ముందు దూరదృష్టితో ముందు వెనకలు ఆలోచించగల జ్ఞానం కలిగివుంటారని చెప్పడానికి పై గేయం చక్కని నిదర్శనం. దీనికి సంబంధించినదే మరొక పాట -

'వాడు వస్తాడని వన్నె సీరగట్టుకుంటిని
వాడు రాకపోతే సింగారి పొయ్యిలు వెట్టుకుంటిని
వాడు వస్తాడని సుకరబొట్టు పెట్టుకుంటిని
వాడు రాకపోతే నవ్వుకుంట తుడుసుకుంటిని
వాడు వస్తాడని కండ్లకు కాటుక పెట్టుకుంటిని
వాడు రాకపోతే కండ్ల కాటుక తుడుసుకుంటిని
వాడు వస్తాడని సేతులాకు[1] గాజుల వేసుకుంటిని
వాడు ం కపోతే సేతు లిరగ్గొట్టుకుంటిని
వాడు వస్తాడని పోలెడు బియ్యం వండుకుంటిని
వాడు రాకపోతే మాడ్సుకాని అంటదింటిని'

1. చేతులకు.

[పాడినవారు : వెంకాయమ్మ ; వయస్సు : 49 సంవత్సరాలు
తిరువూరు]

మాట తప్పినప్పుడు ప్రియుని మీద ఎంతో కోపం వస్తుంది. తన కొరకే అతని కొరకే చేసుకున్న అలంకరణాల్ని చెరిపివేసుకు పెట్టుబుద్ధి పుడుతుందని పై గేయం ద్వార తెలుస్తుంది.

మరొక పాటను పరిశీలిద్దాం.

యెన్నియల్లో... యెన్నియల్లో
ఈ సల్లాటి... యెన్నియల్లో
యెన్నియల్లో... యెన్నియల్లో
ఏది నచ్చి తెచ్చినా యెన్నియల్లో
వద్దు వద్దు అంటావు యెన్నియల్లో
ఏది నచ్చి తెచ్చినా వద్దంటావు
మరి ఎందుకో... ఎందుకో...చెప్పుకో
యెన్నియల్లో .... యెన్నియల్లో
ఈ సల్లాటి ... యెన్నియల్లో
మడియాల సంతలోన యెన్నియల్లో
మల్లెపూలు కొనుక్కొచ్చి యెన్నియల్లో
మంచి నీళ్ళ బావికాడ యెన్నియల్లో
మాల అల్లి తెచ్చి ఇచ్చె యెన్నియల్లో
అన్నవరం అంగడిలోని యెన్నియల్లో
సన్న వుండునాలు దెచ్చి యెన్నియల్లో
ఓ కళ్ళు మర్రి కాడ యెన్నియల్లో
ఆశపడి కోకిత్తే యెన్నియల్లో

మల్లె పూల దండ దెత్తె వుండ నంటావు
సన్న వుండునాల దెత్తె వుండ నంటారు
మరి... ఎందుకో... ఎందుకో... చెప్పుకో
సగ్గూరు జాతరలో యెన్నియల్లో
సిటి పూల చీరదెచ్చి యెన్నియల్లో
నల్లనయ్య సట్టకాడ యెన్నియల్లో
చూడంగ నీకిత్తె యెన్నియల్లో
జగ్గయ్య పేట సెంటరులో యెన్నియల్లో
జరీ అంచు రైక దెచ్చి యెన్నియల్లో
కొండా గట్టు కాడా యెన్నియల్లో
బండల చాటు కిచ్చె యెన్నియల్లో
చిటి పూల సీరదెత్తె సిగ్గులయావు
జరీ అంచురైక దెత్తె జారుకుంటావు
మరి ఎందుకో... ఎందుకో చెప్పవే
మల్ల వల్లి జాతర్లో యెన్నియల్లో
మట్టేల జేపిచ్చి యెన్నియల్లో
కంది చేను కాడా యెన్నియల్లో
కాళ్ళకు చెట్టుబోతే యెన్నియల్లో

కంకి పాడు కాడా యెన్నియల్లో
కడియాలు జేపిస్తి యెన్నియల్లో
కప్పంటి చేతులకు యెన్నియల్లో
కాలి మట్టె పెట్టబోతే కాదంటావు
కడియాలు పెట్టబోతే చికరనంటావు
మరి ఎందుకో... ఎందుకో... చెప్పవే
ఏది కానిచ్చినా యెన్నియల్లో
ఎందుకెందుకంటావు యెన్నియల్లో
ఏది నచ్చి ఇచ్చినా యెన్నియల్లో
వద్దు వద్దు అంటావు యెన్నియల్లో
మరి ఎందుకో... ఎందుకో... చెప్పవే'

[పాడిన వారు : చాట్ల దేవదానం, వయస్సు : 46 సంవత్సరాలు
పునాది పాడు, కంకి పాడు మండలం.]

పై గేయంలో యువకుడు తన ప్రియురాలికి ఏది ఇద్దామన్నా అన్నింటికి వద్దని తిరస్కరిస్తుంది. అతను ఆమెపై మోజుపడి మల్లెపూలు, చీర, కడియాలు, మెట్టెలు తీసుకొచ్చి ఇస్తుంటే వాటన్నిటికి వద్దని తిరస్కరిస్తుంది.

# వంచక శృంగారం

జానపద శృంగార జీవితానికి సంబంధించిన జానపద గేయాల్లో స్త్రీ, పురుషుల మధ్య నయవంచనలతో కూడిన గేయాలు కన్పిస్తాయి. స్త్రీల ఆకర్షణ అయస్కాంతం లాంటిది. కొందరు పురుషులు రకరకాల కానుకలిచ్చి యువతులను లొంగదీసుకొంటారు. మరి కొందరు ఏమి లేక పోయినా తమకెంతో ఆస్తి పాస్తులున్నాయని, మభ్య పెట్టి లొంగ దీసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. సరిగ్గా ఆ కోవకు చెందిన ఒక శృంగార గేయాన్ని పరిశీలిద్దాం.

'నాల్గు కట్ల దండలో చిన్నోడా
నలపాయి బండిటలో చిన్నోడా
నా దండ నాకివ్వరా చిన్నోడా
నేవెళ్ళి పోతాను రో చిన్నోడా
నీ దండ నీకివ్వనే చినదానా
బుగ్గనా ముచ్చున్నదే చినదానా
బుద్ధి నీ మీదున్నదే చినదానా
నాయమ్మ చేయించెరో చిన్నోడా
నాల్గుకట్లదండరా చిన్నోడా

వెములి పువ్వుల దండరా చిన్నోడా
నా దండ నాకివ్వరా చిన్నోడా
నే నెల్లి పోతానురో చిన్నోడా
బాయికాడిల్లంటివా చిన్నోడా
బజారు మొత్తంటివా చిన్నోడా
బాయికాడిల్లేది బజారు మొత్తేది
నా దండ నాకివ్వరా చిన్నోడా
నే నెల్లి పోతానురో చిన్నోడా
పడమటా ఇల్లంటివా చిన్నోడా
పండు మంచ మంటివా చిన్నోడా
పడమటా ఇల్లేది పండు మంచమేది
నా దండ నాకివ్వరో చిన్నోడా
నే నెల్లి పోతానురో చిన్నోడా
ఊరు చుట్టిల్లంటివా చిన్నోడా
ఊళ్లోన ఇల్లంటివా చిన్నోడా
ఊరు చుట్టిల్లేది ఊళ్లోన ఇల్లేది
నా దండ నాకివ్వరో చిన్నోడా
నే నెల్లి పోతానురో చిన్నోడా

నీ దండ నీకివ్వనే చినదానా
నిన్ను నే పోనివ్వనే చినదానా
బండ మీదిల్లంటి వాయి చిన్నోడా
బంగారపు తలుపంటి వాని చిన్నోడా
బండమీదిల్లేది బంగారు తలుపేది
నా దండ నాకివ్వరా చిన్నోడా
నే వెళ్ళి పోతానురో చిన్నోడా
నీ దండ నీకివ్వనే చినదానా
నిన్ను నే పోనివ్వనే చినదానా
ఈ తాకు ఇల్లంటి వాని చిన్నోడా
తాటాకు దళ్ళంటి వాని చిన్నోడా
ఈతాకు ఇల్లేది తాటాకు దళ్ళేవి
నా దండ నాకివ్వరో చిన్నోడా
నే వెళ్ళి పోతానురో చిన్నోడా
నీ దండ నీకివ్వనే చినదానా
నిన్ను నే పోనివ్వనే చినదానా
లకర మేడ లంటివాని చిన్నోడా
ఏకర మెట్లంటి వాని చిన్నోడా

లోకమేడలేవి ఎకాల మెట్లేవి
నా దండ నాకివ్వరా చిన్నోడా
నే నెల్లి పోతాను రో చిన్నోడా
కట్ట చీరలంటివిరో చిన్నోడా
పెట్టె సొమ్ములంటివిరో చిన్నోడా
కట్టా చీరలేవి పెట్టా సొమ్ములేవి
నా దండ నాకివ్వరో చిన్నోడా
నే నెల్లి పోతాను రో చిన్నోడా
ఏడు గాడ్ల పాడంటివిరో చిన్నోడా
ఎవ్వరూ లేరంటివిరో చిన్నోడా
ఏడు గాడ్ల పాడేది ఎవ్వరూ లేరేమి
నా దండ నాకివ్వరో చిన్నోడా
నే నెల్లి పోతానురో చిన్నోడా
పాటిమీద చేనంటివిరో చిన్నోడా
పంట బాగుందంటివిరో చిన్నోడా
పాటిమీద చేనేది పంట బాగేది
నా దండ నాకివ్వరో చిన్నోడా
నే నెల్లి పోతాను రో చిన్నోడా'

[పాడినవారు: అద్దంకి రాములు; వయస్సు: 49 సంవత్సరాలు
తుర్లపాడు, నందిగామ మండలం.]

పై గేయంలో ఒక యువకుడు ఒక అందమైన పల్లెపడుచును ఎట్లైనా తన దానిగా చేసుకోవాలను కుంటాడు. తనకు పొలం పుట్రా ఉందని, కూటికి గుడ్డకు లోటు లేదని ఆ యువతికి ఎన్నో మాయమాటలు చెప్పి కాసులపేరుతో సహా ఆమెను లేపుకు పోతాడు. వాడికి ఇల్లు, వాకిలి, పొలం, పుట్రా ఏమి లేదని ఒక పూట కూడా తిండి పెట్టలేని దరిద్రుడని గ్రహిస్తుంది. ఆ సమయంలో అతని మాటలు నమ్మి మోసపోయిన ఆ మగువ తన కాసుల పేరిమ్మని నిలదీసి అడిగే విధానం ఈ గేయంలో గమనించవచ్చు. మరొక పాటను పరిశీలిద్దాం.

'ధిల్లెం దిల్లెమ్మో... ఎంకి మామొచ్చాడంట
సోకు చేసుకొస్తానని సోమారం చెప్పిండు
బాయికాడి కొస్తానని బాసచేసి పోయిండు
ఇతని సోకు చూద్దామని సంబర పడుతూ
బాయికాడికి పరుగున పోతిని
సోమారం ఎల్లె పోయె... బాయికాడకి రాకనే పోయె
ధిల్లెం... దిల్లెమ్మో... ఎంకి మామొచ్చాడంట.

మల్లెపూలు తెల్తానని ... మంగళ వారం చెప్పిండు
మంచికాడు కొల్తానని ... మాట ఇచ్చి పోయిండు
మల్లెపూలు తెల్తాడని ... ముద్దుగ సిగను ముడుసుకొంటిని
మంగళ వారం ఎల్లెపోయె ... మంచికాడుకి రాకనే పోయె
డిల్లెం... డిల్లెమ్మో ... ఎంకి మామొచ్చాడంట
బొంగరైక తెల్తానని ... బుదారం చెప్పిండు
బుర్రికాడు కొల్తానని ... బుంగమూతి పెట్టిండు
బుంగరైక తెల్తాడని ... బువ్వలినక నేనెదురుచూస్తిని
బుదారం ఎల్లెపోయె... బుర్రికాడుకి రాకనె పోయె
ఢిల్లెం ... డిల్లెమ్మో ... ఎంకి మామొచ్చాడంట
పట్టు చీర తెల్తానని ... బేస్తారం చెప్పిండు
చింత తోపు కొల్తానని ... చిత్రంగ చెప్పిండు
పట్టు చీర తెల్తాడని ... పీట సంకన పెట్టుకొని పోతిని
బేస్తారం ఎల్లెపోయె ... చింతతోపుకు రాకనె పోయె
ఢిల్లెం ... డిల్లెమ్మో ... ఎంకి మామొచ్చాడంట
చుక్కల చీర తెల్తానని ... శుక్రారం చెప్పిండు
సూరికింద కొల్తానని ... సూపెట్టి పెట్టిండు
శుక్రారం ఎల్లెపోయె ... సూరి కూడా చులక నైతిని

ఢిల్లెం ... ఢిల్లెమ్మో ... ఎంకి మామొచ్చాడంట
చెవులకమ్మలు తెత్తానని ... శనివారం చెప్పిండు
చెరువు కాడి కొత్తానని ... చెవిలొ చెప్పిపోయిండు
చెవుల కమ్మలు తెత్తాడని ... చెంపలు నున్నగరుద్దుకపోతిని
శనివారం ఎల్లెపోయె ... చెరువుకాడకి రాకనె పోయె
ఢిల్లెం ... ఢిల్లెమ్మో ... ఎంకి మామొచ్చాడంట
అత్తరు సీసా తెత్తానని ... ఆదివారం చెప్పిండు
అర్ధరాతిరి కొత్తానని ... అరవొద్దని చెప్పిండు
అత్తరు సీసా తెత్తాడని ... కొత్తగ వేసం మార్చుకుంటిని
ఆదివారం ఎల్లెపోయె ... అర్ధరాతిరి రాకనె పోయె"

1. సోమవారం.

[పాడినవారు : బుజ్జవరపు జయమ్మ, సోమవరం, చట్రాయి మండలం ; వయస్సు : 36 సంవత్సరాలు.]

పై గేయంలో ఆయువకుడు తనకు చెప్పిన సమయానికి, చెప్పిన స్థలానికి రాకపోయేసరికి ఆయువతి ఏ విధంగా మగవాని వంచనకు లోనయ్యిందో ఈ పాటలో వ్యక్తం చేస్తుంది. ఆస్తి, పాస్తి, నగ, నట్రా ఎరచూపి లొంగదీసు కోవడమే కాకుండా, మాయమాటలు చెప్పి ఆశచూపి మగువల్ని

మోసం చేసే కొందరు మగాళ్ళు కూడ జానపదుల్లో కన్పిస్తారు.

మరొక పాటను పరిశీలిద్దాం.

నమ్మేను నమ్మేను నమ్మేను-అరె కాలేజి కుర్రాణ్ణి
వాడు నమ్మించి మోసమె చేశాడురా ఏలూరు చిన్నోడు
నడుం కట్టు చూసి నచ్చుకున్నాను
కోరమీసం జూసి కోరుకున్నాను "నమ్మేను"
ఏలూరు టేషన్ లో ఎక్కాడు బండి
గుంటూరు టేసన్ లో దిగాడు బండి
గిలకాల మంచమే తాను కొన్నాడు "నమ్మేను.
గిలకాల మంచమే తాను కొన్నాడు
మేనత్త ఇంటికి తరలి వెళ్ళాడు
మేనత్త కూతుర్ని పెండ్లాడినాడు
నమ్మేను నమ్మేను నమ్మేను-అరె కాలేజి కుర్రోణ్ణి
వాడు నమ్మించి మోసమె చేశాడురా ఏలూరు చిన్నోడు

[పాడిన వారు : పెండ్యాల బుజ్జి ; వయస్సు : 3 సంవత్సరాలు
వెల్లిపాడు, ఉంగుటూరు మండలం.]

పై పాటలో ఒక యువతి ఒక కాలేజి అబ్బాయిని చూసి మనసు పడుతుంది. అతని వొంకర నొక్కుల జుట్టు,

కోరమీసము చూసి ఇష్టపడుతుంది. ఆ కుర్రాడు మాత్రం
ఆ యువతిని నమ్మించి మోసం చేసి మేనత్త కూతుర్ని పెళ్ళి చేసుకున్నాడు.

# విటు విటీ శృంగారం

ఒకరి భర్త ఇంకొకరి భార్యతో కాని,
ఒకరి భార్య ఇంకొకరి భర్తతో కాని కామకలాపాలు సాగిస్తే
అది అక్రమ సంబంధం అవుతుంది. పరపురుషునితో సంబంధం
ఉన్న స్త్రీకి భర్త అల్లంగాను ప్రియుడు బెల్లంగాను కనిపిస్తారు.
అలాంటి ప్రియుణ్ని చేరటానికి ఎలాంటి త్యాగం చేయడానికైనా
సిద్ధపడుతుంది స్త్రీ.

క్రింది గేయంలో భర్తను వదిలి ప్రియునితో
వెళ్ళటానికి సిద్ధమవుతుంది.

ఎలిపోతుందో ఎలిపోతుందో ఎలిపోతుంది
అన సూర్ప యమకాలుడమ్మటి

1. చేతిగ్గాజులు లేక (2 సార్లు) ఎలిపోతుందన సూర్ప
ఎలిపోతుందో ఎలిపోతుందో ఎలిపోతుంది.
అన సూర్ప యమకాలుడమ్మటి

2. కాలి పట్టాలు లేక ఎలిపోతుందన సూర్ప
వేళ్ళకు మెట్టెలు లేక ఎలిపోతుందన సూర్ప.

కట్టా చీరలు లేక ఎలిపోతుందన సూర్య

తొడగ రైకెలు లేక ఎలిపోతుందన సూర్య

ఎలిపోతుందో ఎలిపోతుందో ఎలిపోతుంది

అన సూర్య యమునారాణిచమ్మటి

3. పెట్టా నగలు లేక ఎలిపోతుందన సూర్య

పకాల పాపిడి లేక ఎలిపోతుందన సూర్య

తలకేమో నూనె లేక ఎలిపోతుందన సూర్య

ముక్కుల బేసరి లేక ఎలిపోతుందన సూర్య

ఎలిపోతుందో ఎలిపోతుందో ఎలిపోతుంది

అన సూర్య యమునారాణిచమ్మటి

4. తినటానికి తిండి లేక ఎలిపోతుందన సూర్య

లోన లంగాలు లేక ఎలిపోతుందన సూర్య

మొగుడు మంచోడు కాక ఎలిపోతుందన సూర్య.

ఉండటానికి ఇల్లు లేక ఎలిపోతుందన సూర్య

ఎలిపోతుందో ఎలిపోతుందో ఎలిపోతుంది

అన సూర్య యమునారాణిచమ్మటి

[పాడినవారు : లక్ష్మయ్య ; వయసు : 42 సంవత్సరాలు.

తెంపెల్లి.]

పై పాటలో ఒక స్త్రీ తన భర్తను కాదని మరొక పురుషునితో సంబంధం పెట్టుకొని వెళ్ళిపోవటానికి సిద్ధపడుతుంది. తన భర్త పేదవాడని తన అవసరాలు తీర్చలేడని తెలుసుకొని పరపురుషునితో వెళ్ళిపోతుంది. తాను మనసుపడ్డ మగవాడి పొందుకోసం ఎన్నో మార్గాలను అన్వేషిస్తుంది ఆడది. దీనికి సంబంధించిందే మరొక పాటను గమనిద్దాం.

ఇవ్వాలన్నా రారా కృష్ణా ... ఇవ్వవద్దు నాకేమన్నా
కల్లాన కూడి వస్తే వెయ్యి వరహాలు ఇద్దు
రారా మా ఇంటి దాకా ... గోపాల కృష్ణా
రారా మా ఇంటి దాకా ... గోపాల కృష్ణా
చిన్నదాన్ని కాదు కృష్ణా ... కన్నెత్తి నన్ను జూడు
రావి చెట్టు రంబల వలె ... రావుల్లాంటి చిన్నదాన్ని
రారా మా ఇంటి దాకా ... గోపాల కృష్ణా
రారా మా ఇంటి దాకా ... గోపాల కృష్ణా
చల్లాలకు మాయత్త ... చల్లలమ్మ బోయినాది
మధ్యాన్నం తిరిగొత్తె ... మాట్లాడి పంపెదను
రారా మా ఇంటి దాకా ... గోపాల కృష్ణా
రారా మా ఇంటి దాకా ... గోపాల కృష్ణా

బోగం దాని మేడ మానవే "ఓ సార్వ"

ఆమె: సిగిరెట్లు మానరా సిటిపేక మానరా
దారి తప్పి దాన్ని మానరా నా రాజా
బోగం దాన్ని మేడ మానరా

అతడు: సిగిరెట్లు మానవె సిటిపేక మానవె
దారి తప్పి దాన్ని మానరా నా రాణి
బోగం దాన్ని మేడ మానవె

ఆమె: షికార్లు మానరా సినిమాలు మానరా
దారి తప్పి దాన్ని మానరా నా రాజా
బోగం దాని మేడ మానరా

అతడు: షికార్లు మానవె సినిమాలు మానవె
దారి తప్పి దాన్ని మానవె నా రాణి
బోగం దాని మేడ మానవె'

[పాడిన వారు: రాచేటి ప్రసన్న ; వయస్సు : 37 సంవత్సరాలు
పెదన మండలం]

పురుషులు ఎక్కువగా మరల వాళ్లను లోనవుతూ ఉంటారు. సంభాషణా రూపంలో సాగిన పై గేయంలో స్త్రీనే కాకుండా పురుషులు కూడా అక్రమ సంబంధాలు కలిగి

ఉంటారనటానికి పై పాట చక్కని ఉదాహరణ. సంభాషణా రూపంలో సాగిన మరొక పాటను గమనిద్దాం.

'ఏమంటయ్యో కాపూ మాయింటికెల్లెరావా
నా చేతిలో డబ్బుల్లేవే నీ ముఖం చూడలేనే
నీ లోలాకి అమ్మరాదా నా చేతికియ్యరాదా
నా చేతిలో డబ్బుల్లేవే నీ ముఖం చూడలేనే
నీ బస్సమ్మరాదా నా చేతికివ్వరాదా
నా చేతిలో డబ్బుల్లేవే నీ ముఖం చూడలేనే
నీ సూరటరమ్మరాదా నా చేతికివ్వరాదా'

[పాడినవారు: జంగం సుబ్బులు: వయస్సు: 47 సంవత్సరాలు, పెనుగంచిప్రోలు మండలం]

పై పాటలో ఒక యువతి కాపుకులస్థుడిని తన ఇంటికి రమ్మని పిలుస్తుంది. అందుకు బదులుగా ఆ కాపతను తన దగ్గర డబ్బులు లేవని, ఆ కారణం చేత నీ దగ్గరకు రాలేక పోతున్నానని తెలియజేస్తాడు.

## వదినా మరుదుల శృంగారం.

వదినా మరుదుల మధ్య సంబంధం తల్లీ బిడ్డల వంటి సంబంధం. కాని ఈ భావన లోపించిన కొన్నిచోట్ల

వదినా మరుదుల మధ్య అక్రమ సంబంధాలు కూడ లేక పోలేదు. వాళ్ళు వావివరుసలు కాని సమాజపు కట్టుబాట్లు కాని పట్టించుకోరు. కేవలం వారు ఆశించేది తమ ఆనందం మాత్రమే. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచటం పోయి వాళ్ళే అప్పుడప్పుడు ఆనంద పారవశ్యంలో పాటల ద్వార ఏ విధంగా వెల్లడి చేసుకుంటారో ఈ క్రింది కేయుంటి గమనించవచ్చు.

పుట్టుగుంట సంతంటా "2 సార్లు"
పూలసీరా సరసమంటా
నాకు ఒకట సీర దేరాదా
నా సిన్ని మరిది నాకు ఒకా సెందు దేరాదా "పుట్ట"
అంగటారు సంతంటా
అరటి పండ్లు సరసమంటా
నాకు ఒకాడజను దేరాదా
నా సిన్ని మరిది నాకు ఒకా సెందు దేరాదా "పుట్ట"
పల్లెరిది సంతంటా
పచ్చి మిరపకాయలు సరసమంటా
నాకు ఒకా వీసె దేరాదా
నా సిన్ని మరిది నాకొకా వీసె దేరాదా

పుంగనూరు సంతంటా
పువ్వులా బలె సరసమంటా
నాకు బొట్టు సేరు దేరాదా
నా సిన్ని మరిదీ నాకు బొట్టుసెందు దేరాదా'

[పాడిన వారు : లౌనకమ్మ ; వయస్సు : 48 సంవత్సరాలు
విజయవాడ రూరల్ మండలం.]

కృష్ణా జిల్లాలో చిన్న చిన్న పల్లెల్లో సంతలు జరుగుతూ ఉంటాయి. పై పాటలో ఆ సంతల్లో సరసంగా దొరికే వస్తువుల నుద్దేశించి పాట సాగుతుంది. ఏపని చేస్తున్నా వదినకు మరిది మీదే లోకం. మరిదికి కూడ అంతే. వీరిద్దరి మధ్య నున్న శారీరక సంబంధమే వాళ్ళ కోరికలకు కారణం.

## వియోగ శృంగారం

'పరస్పర దర్శన స్పర్శ నాదులచే పరమానంద జీవితము గడిపెడి నాయికా నాయకులు ఏదో కారణమున విముఖులై, పునస్సంయోగ వాంఛ చే వ్యథ పడుట విప్రలంభ శృంగారము'[1]. దీన్నే వియోగ శృంగారం అని కూడ అంటారు.

1. లక్ష్మీకాంతం, పింగళి, సాహిత్య శిల్ప సమీక్ష, పుట - 169.

అఖిల సాహిత్యం లోనే గాక జానపద సాహిత్యంలో కూడా స్త్రీ పురుషుల కలుసుకోవడం, విడిపోవడం సహజమే. ఇలా విడిపోయిన ప్రేయసీ ప్రియులు గాని, భార్యా భర్తలు గాని మళ్ళీ కలుసుకోవడానికి వాళ్ళు పడే తపన, బాధ ఎలాంటిదో క్రింది గేయాల్లో గమనించ వచ్చు.

మరిసి నెంత దూరాన నున్న
మనసు లోన నిన్ను దాచి
పొంగి పోతా గోదారల్లె
తలచి తలచి నా సిరిమల్లె
గల గల పారే ఏరు
నీ గొంతు తురమెత్తే
అడింటు నే నౌలా
గాలి పూజపై రెక్కై ॥ మరిసి ॥
అదేటని నేనేడున్నా
నీ తలపు నా తోడవుతాది
ప్రతి క్షణమూ... నీ వూసులో
ప్రపంచమే నిండిపోతాది
మరిసి నెంత దూరాన్నున్న

మనసులోన నిన్ను దాచి

[పాడినవారు : కోట జార్జి ; వయస్సు : 32 సంవత్సరాలు
మల్లి బోయిన పల్లి , ఆ 28 పల్లి మండలం]

పై గేయంలో పెళ్ళి కాని యువకులు తాము ప్రేమించిన యువతుల కోసం మనసులో తలుచుకొంటూ వారి యొక్క ప్రేమ సల్లాపాలను గుర్తు చేసుకొంటూ విరహాన్ని అనుభవించడం చూడవచ్చు. దీనికి సంబంధించినదే మరొక పాట-

ఓహో దుబాయ్ మెరుగు నువ్వెప్పుడొత్తవురో
ఓహో దుబాయ్ మెరుగు నువ్వెప్పుడొత్తవురో
నువ్వు సక్కనోడివి నీ గుణం సక్కనైనది
నీ కంటె ఈసమంత నాది గూడ సక్కనిదె "ఓహో"
రెండేండ్లే యుంటివి మూడో ఏడు నడువబట్టె
మూడేండ్లు చూసి చూసి కండ్లు కాయలు గట్టె
మూడో యేడు కూడ దాటె నాలుగోది గా బట్టె "ఓహో"
మూడు నెల్ల కొకసారి సిరాకులు పంపిత్తివి
ఆరు నెల్ల కొకసారి నచ్చిన నగ పంపిత్తివి
నువ్వు తోడు లేని నాడు అవ్వెందుకు గంగలోపడ "ఓహో"
ఆ పోరడు అడుగే బట్టె నువ్వెప్పుడు వత్తవని

ఈ పోరడు కేసర బట్టి వాడెకడు వత్తడని
నువ్వు రానన్న చెప్పు కేనేట్లని నన్న దూకెద „ఓహో„
కష్టం లేసుకుందమని సైకిలైతే పోయుంటివి
మంది కండ్ల పడకుండ మర్యాదగనే ఉంటి
ఆళ్ళ కంట్లని మన్ను పడ ఏవేవో అంటుండ్రు „ఓహో„
పక్కసేను పీక బట్టి మామకేమో గులక బట్టి
పాసి బోన్ల కడగ బోతె అత్తయేమో అలగ బట్టి
ఆళ్ళ ఈళ్ళ జగడ మెలుద్దు సరిసగమని చేసిందా „ఓహో„

[పాడిన వారు : చౌటుపల్లి వీరమ్మ, వయస్సు : 42 సంవత్సరాలు
ఈదర, ఆగిరిపల్లి మండలం.]

పల్లెల్లో భర్త లేని ఆడదంటే అందరికీ అలుసు. అర్థాంతరంగా తన్ను వదిలి దుబాయ్ వెళ్ళిన తన భర్త కోసం ఎదురు చూస్తున్న ఆ విరహిణి భావవ్యక్తీకరణ పై గేయం ద్వార తెలియజేయబడుతోంది. తన్ను విడిచి వెళ్ళిపోయిన భర్త ధైర్య సాహసాల్ని తలుచుకుంటూ తన దగ్గరకు ఎప్పుడు వస్తాడో చెప్పమని ఆవనిత ఏ విధంగా తపిస్తుందో ఈ గేయంలో పరిశీలించవచ్చు.

మరోగేయంలో ఒక యువతి తన ప్రియుడ్ని రాకుమారునిగా ఊహించుకుంటుంది. ఆరునెలల కొకసారి అతనితో కలిసినా తన జీవితం ధన్యమనుకొంటుంది. బాగ ముస్తాబై ప్రియుని కోసం ఎదురు చూసే ఆయువతికి ఎదురయ్యే విచిత్రాలివి.

రాజు కాదు కా రాకపోతేవా
ఆరు నెల్ల కొకటి దినము
అందగాడని నిక్కి కోరితి
సుకట బొట్టు పెట్టు కొని
సందు దోవన నేను బోతే
వాడు సూసే సూపులాకు
సుకట బొట్టే సున్నమాయా "రాజు"
అద్ద బొట్టు పెట్టు కోని
ఆకులడగను నేను బోతే
వాడు చూసే చూపులాకు
అద్ద బొట్టు ఆకు అడినే "రాజు"
సలవ చీర గట్టుకోని
సందులోకి నేను బోతే

వాడు చూసే చూపులాకు

సలవ చేరా మాసిపోయా "రాజు"

[పాడినవారు : బండెల సుగుణమ్మ ; వయస్సు : 47 సంవత్సరాలు
పోతవరప్పాడు, ఆగిరిపల్లి మండలం.

పై గేయంలో చూపులకే చుక్కల బొట్టు సున్నమవడం అద్దబొట్టు ఆకు అడగడం సలవచేర మాసిపోవడం జానపదుల విచిత్ర కల్పనకు చక్కని నిదర్శనం. దీనికి సంబంధిం-చిందే మరొక పాటను గమనిద్దాం.

"నిన్ను నేను మరువ జాలను ఓ వాలు కన్నుల
వొంపు సొంపుల వరుసకు మామ
నిన్ను నేను మరువ జాలను

1. కోతకని నువే రారా కొడవలి తేసుకొని నేనే వత్తా
నా కోత నీ కోత నేనే కోత్తా
ఓరకంట నా వంకే చూడు "నిన్ను"

2. పుల్లలకు అని నువే రారా కొమ్మలకని నేనె వత్తా
నీ పుల్లలు నా పుల్లలు నేనే వేర్తాను
ఓరకంట నా వంకే చూడు "నిన్ను"

3. కావిడేసుకొని నువ్వే రారా

కడవ దీసుకొని నేనే వస్తా
నీ నీళ్ళు నా నీళ్ళు నేనే తోడ్తా
ఓరకంట నావంకే చూడు " నిన్ను "

4. తోటకూర నువ్వే తేరా
కొనటానికి నేనే వస్తా
చేటకొమ్మల చేరి ముత్యాలు పోసి
ఓరకంట నావంకే చూడు " నిన్ను "

[పాడిన వారు: బత్తిన సుజాత ; వయస్సు : 27 సంవత్సరాలు
నూజివీడు మండలం.]

పై గేయంలో ప్రేమికులు వారి వియోగాన్ని భరించలేక ఆ యువతి యువకుడికి కొన్ని సంజ్ఞలు చెప్పిరమ్మంటుంది. ఈ విధంగా పల్లెల్లో ప్రేమికులు పొలాల దగ్గరో, చెరువుల దగ్గరో, తోపుల దగ్గరో కలుసుకొంటూవుంటారు. వారి మనోభావాలను ఈ శృంగార గేయాలు అద్దం పడుతున్నాయి.

# హాస్యగేయాలు

# హాస్య గేయాలు

మానవుని సహజ ప్రవృత్తులలో హాస్యం ఒకటి. సుఖదుఃఖాల ప్రతి క్రియలే నవ్వు, ఏడుపు.

హాస్యాన్ని గురించి విశ్వనాథుడు తన సాహిత్య దర్పణంలో "వికృతాకార వాగ్వేష చేష్టాదేః కుహకాద్భవేత్ హాసోహాస స్థాయీభావ"[1] అని నిర్వచించారు. వికృతమైన ఆకారం, మాటలు, వేషం, చేష్టలు మొదలైన వాటి వినోదం వల్ల హాస్యం జనిస్తుందని విశ్వనాథుని అభిప్రాయం.

"హాస్యం మానవీయ లక్షణం, విశ్వజనీనం. హాస ప్రవృత్తి ప్రతి మానవుడికీ నాగరికుడైనా, ఆటవికుడైనా సహజం. ఏ సమాజంలోనైనా నవ్వని మానవుడు ఉండడు. ఉన్నట్లయితే అతడొక వింత వ్యక్తి. "నవ్వడమే కాదు, నవ్వించాలన్నది కూడా మానవీయ లక్షణం".[2].

వికృతంగా మాట్లాడటం, వికృతాకారము ఉండటం, వికృత వేషం ధరించడం, వికృత చేష్టలుండటం, వీటన్నింటి వల్ల లేదా కొన్నింటి వల్ల

---

1. విశ్వనాథ కవిరాజు "సాహిత్య దర్పణము" పుట. 283.
2. రామకృష్ణప్ప. ఎమ్మన్నెల, "తెలుగులో హాస్యనవలలు" పుట-2.

కృష్ణాజిల్లాలో సేకరించిన హాస్య గేయాల్ని ఏడు విధాలుగా వర్గీకరించడమైనది.

1. పెళ్ళి పాటల్లో హాస్యం.
2. అత్త కోడళ్ళ మధ్య హాస్యం
3. భార్యాభర్తల మధ్య హాస్యం
4. అతిశయోక్తుల వల్ల హాస్యం.
5. ప్రగల్భోక్తుల వల్ల హాస్యం
6. అశ్లీల పద ప్రయోగాల వల్ల హాస్యం
7. గూఢార్థ ప్రయోగాల వల్ల హాస్యం

## పెళ్ళి పాటల్లో హాస్యం

పెళ్ళిపందిళ్ళు పరిహాసాలకు నిలయాలు. నవ్వు తెప్పించే అంశాల్లో పరిహాసం ఒకటి. పరిహాసంలో గేలి, ఎగతాళి, అపహాసం, సమ్మిళితమై ఉంటాయి. సాధారణంగా పెళ్ళిళ్ళలో పాల్గొనే స్త్రీలు రెండు వర్గాలుగా ఉంటారు. ఒకటి మగపెళ్ళివాళ్ళ వర్గం, రెండు ఆడపెళ్ళివాళ్ళ వర్గం. అందులో మగపెళ్ళివాళ్ళ స్త్రీల అధికారమే పైచేయి.

పెళ్ళికూతురు ఎంత అందంగా ఉన్నా ఆమెకు లేనిపోని లోపాలు అంటుపెట్టి ఒక ఆడపడపడుచు వదినగారిని ఏవిధంగా గేలిచేస్తారో క్రింది పెళ్ళిపాటలో చూడవచ్చు.

"అకరోడువేసిన లట్టు - ఇకరోడు వేసిన లట్టు
గోడకేసిన లట్టు - - - - పేడలట్టూ
వడ్రోడు తెల్లాడు - పన్నాకాయలట్టూ
పెళ్ళికూతురు మొగము - పేడలట్టూ
మంగళం - - - మంగళం - - వారికి
జయ మంగళం - - - మంగళం.

అని పెళ్ళికొడుకు వర్గం వారు పెళ్ళికూతురిని గేలిచేయుచుండగా పెళ్ళికూతురు వర్గం వాళ్ళు

ఉత్తరానొక సుక్క దచ్చినా[1]నొకసుక్క
నట్టనడి మద్దినా నల్ల సుక్క
అన్ని సుక్కల కన్నా వేటుమ్మల లాసుక్క
ఓసెమ్మ నీమొగుడు రేసు సుక్క
మంగళం - - - మంగళం - - - వారికి
జయ మంగళం - - - మంగళం.

పెళ్ళికొడుకు వర్గం వాళ్ళు -

వస్తుంది మావదిన -- వాటగ రెబ్బెల్లె
సెడపిద కొత్తెల్లె -- గంధప్పు చెక్కెల్లె
పుల్లవేరుకుంటు -- బుడుగు వేరుకుంటూ
నార చిల్చుకుంటు -- వ్రంద చుట్టుకుంటు
ఆసంక నాకపిల్ల -- ఈసంక నాకపిల్ల
కడుపులో నాకపిల్లా -- కదలాడగా
ఇరుచేట్లయున్నావు -- మూడుచేట్లు మద్దపట్టు
చాలకామూవదిన -- చట్టినాకింది
మంగళం --- మంగళం --- వారికి
జియమంగళం --- మంగళం.

1. దక్షిణాన
(పాడినవారు: సత్తెవ్వ, రాజవ్వ, వయస్సు = 43 సం॥
ఉంగుటూరు)

పై విధంగా పెళ్ళికొడుక్కి, పెళ్ళికూతురికి వారలులెతేటప్పుడు కూడా వరాచవాలు, హాస్యాలు కనిపిస్తాయి.

# అత్త - అల్లుళ్ళ మధ్య హాస్యం

అత్తా, అల్లుళ్ళమధ్య హాస్యం చాలా విచిత్రంగా ఉంటుంది. అత్తగారింటికి కొత్త అల్లుడు

పండుగలకో, పబ్బాలకో వెళ్తాడు. ఇంటికి వచ్చిన అల్లుణ్ణి ఆటపట్టించడం అత్తకు కూడా సరదాగానే ఉంటుంది. కొత్త అల్లుణ్ణి ఒక్క అత్తగారే కాదు, మరదలు కూడా పరిహాసిస్తుంది.

దీనికి సంబంధించిన విషయం పరిశీలిద్దాం:

" అత్తవారింటికి -- కొత్త అల్లుడొచ్చాడు
కొత్త సున్నము బెట్టి -- వత్తుదామా
కొత్త సున్నము బెట్టి -- వత్తనియ్యకపోతే
గన్నేరు పువ్వు బెట్టి -- గదుముదామా
గన్నేరు పువ్వు బెట్టి -- గదమనియ్యకపోతే
నత్తగుల్ల బెట్టి -- వత్తుదామా
నత్త గుల్ల బెట్టి --- వత్తనియ్యకపోతే
ఆవచిప్ప బెట్టి --- ఉదుముదామా
ఆవచిప్ప బెట్టి --- ఉదమనియ్యకపోతే
పచ్చేరుకాయలో --- పాముదామా
పచ్చేరుకాయలో ---- పామనియ్యకపోతే
దురదగుంటు మండలో --- దులిపివెడదామా.

(పాడినవారు: సొంగా. జయమ్మ, వయసు 36 సం॥
లాడెపల్లి).

అత్తగారింటికి పండక్కి వచ్చిన కొత్త అల్లుడు తనకు మర్యాదలు ఘనంగా ఉంటాయని భావించుకుంటాడు. అతని ఊహను తలక్రిందులు చేస్తూ ఆ ఇంట్లోని అత్త, మరదళ్లు అతన్ని ఎన్ని విధాలుగా వేళాకోళం చేస్తారో పై పాటలో గమనించవచ్చు.

దీనికి సంబంధించిన మరొక పాటను గమనిద్దాం:

అత్తగారింటికి అల్లుడువచ్చాడని
అల్లుడొచ్చాడని అరిసెలు వండితే
అరిసెలు తిని అత్తను మరిగాడే
గోవిందమ్మో . గోడమీద బావమ్మో
నాయకురాలో నారంచారవ్వో
కడుపులో నాపాపచ్చి కల్లంలో పడుకుంటే
కరెంటు తీగొచ్చి కాటుకెట్టిందే
వంకాయల కూరంటు పళ్లెమూ దురదంటు
ఆడుకున్న పెళ్లంటు కాపురమెసుల్ల

(పాడినవారు: సాదిమెక్క. ఉయ్యూరమ్మ, వయస్సు 29 సం॥లు, శివపల్లె, బూర్పులపాడు మండలం)

పై పాటలో అత్తగారింటికి పండక్కి

వచ్చిన కొత్త అల్లుడికి అత్తగారు అరిసెలు వండి పెడితే, అల్లుడు అరిసెలు తిని అత్తను మరిగాడని తెలుస్తుంది. పండుగకు వచ్చిన కొత్త అల్లుళ్ళకు అరిసెలు వండిపెట్టడం ఆనవాయితీ.

## భార్యా భర్తల మధ్య హాస్యం

భార్యా, భర్తలు ఒకరినొకరు పరిహాస మాడుకోవడం కూడా సాధారణంగా జరుగుతుంటుంది. ఇది జానపదుల్లోనే ఎక్కువగా కన్పిస్తుంది.

దీనికి సంబంధించిన పాటను పరిశీలిద్దాం:

నాగాచ్చారం పండుగనను గాలోడు దారికాడు
నేనేమి చేసేదమ్మో -- దద్దమ్మ దారికాడు
అందరు మొగుళ్ళు బందరుపోయి బిందెలు తెచ్చారో
నామొగుడు బందరుపోయి బొడీలు తెచ్చాడు
నేనేమి చేసేదమ్మో --- దద్దమ్మ దారికాడు
అందరు మొగుళ్ళు చీరాలెళ్ళి సినిమాలుచూశారూ
నామొగుడు చీరాలెళ్ళి చిందులు వేశాడో
నేనేమి చేసేదమ్మో --- దద్దమ్మ దారికాడా
అందరిమొగుళ్ళు గుళ్ళోకెళ్ళి పళ్ళిచ్చొచ్చారూ
నామొగుడు గుళ్ళోకెళ్ళి పళ్ళికిలించాడో

(పాడినవారు: తాడంకి. సుగుణ, వయసు - 37 సం॥
పెనగంచిప్రోలు)

పైపాటలో తానూహించుకున్న విధంగా తనభర్తలేడని చెప్పే భార్య అంతరంగం చిత్రించబడింది. మరొక పాటను గమనిద్దాం:

లఘో... లఘో... లచజనక
పూలమయా సోకులో
లఘో... లఘో... లచజనక
మాబావ పైసలన్ని జమాచేశాడే
అంగడికి పోయినాడే... విడ్డు కొన్నాడే
దున్నరాకపోతే... బురదలో పడ్డాడే
లఘో... లఘో... లచజనక
పూలమయా... సోకులో
మాబావ పైసలన్ని జమాచేశాడే
అంగడికి పోయినాడే... రేడియోకొన్నాడే
పెట్టరాకపోతే... విసిరి కొట్టాడే.

(పాడినవారు: ధనలక్ష్మి, వయసు 14 సం॥లు, చిల్లకల్లు జగ్గయ్యపేట మండలం)

పైపాటలో భర్త డబ్బులు కూడబెట్టి దున్నపోతులను కొని పొలము దున్నటము రాక బురదలో పడ్డాడని, రేడియో కొని పెట్టడం తెలియక

విసిరి కొట్టాడని ఆభార్య భర్తయొక్క మనస్తత్వాన్ని సున్నిత స్వభావాన్ని తెలియజేస్తుంది.

మరొక పాటను గమనిద్దాం:

బోడి సుంకాసిన్న ... బోడెయ్యన్నేమంటె
బోడెకడ్డంగా ... ఊంగున్నాడమ్మో
విడి విడదం దానికి ... ఓలబ్బా
సోగ్గాడి ఉందానికి

1. డేగ మెబ్బిబెరాడ్ని ... దారెయన్నే మంటే
దారికడ్డంగా ... ఊంగున్నాడమ్మో
విడి విడందానికి ... ఓలబ్బా
సోగ్గాడి ఉందానికి

2. కంచెయన్నే లేదు ... బిసదియన్నే లేదు
కంచెకడ్డంగా ... ఊంగున్నాడమ్మో
విడివిడందానికి ... ఓలబ్బా
సోగ్గాడి ఉందానికి

3. పెద్ద పండగనాడు ... గుద్దాడి సుద్దాడి
ముద్దకే చెడ్డాడు ... వెలద్దు మొగమో[1]ండూ
విడి విడందానికి ... ఓలబ్బా
సోగ్గాడి ఉందానికి

4. ముద్దుకే చెడ్డాడు ... ముద్దు పెండ్లివాడూ
పప్పులకు చెడ్డాడు ... పాచిపళ్ళోడు
వీడి వీడందానికి ... ఓలబ్బొ
సొగ్గాడి ఉందానికి .

1. పెండ్లిము.

(పాడినవారు: జయలక్ష్మి , వయసు, 29సం॥ నాగాయలంక)

కొంతమంది ఆడవాళ్ళకు ఇష్టము లేకుండా వివాహము చేసుకుంటారు. ఈ విధంగా వివాహం చేసుకున్న ఆడవాళ్ళకి తన భర్త అంటే అసహ్యమని పిస్తుంది. ఈ విషయాన్ని పైపాటయంలో ఆభావనే లెక్క రూపంలో వ్యక్తపరుస్తుంది

భార్యాభర్తల సంభాషణకు సంబంధించిందే

మరొక పాట:

పెద్దల్లోదాన్ని పయానం[1] చెయ్యనే
చిన్నల్లో దాన్ని పయానం చెయ్యనే
కూడు వండేకాడ కూలదోసి తంతాడే
పెద్దవెక్కె నేను పోనే పోనే పోనే
చిన్నవెక్కె నేను పోనే పోనే
॥ పెద్దల్లో॥

పడుకున్న చోట పడదోసి తంతాడే
పెద్దపెళ్లా నేను పోనే పోనే
చిన్నపెళ్లా నేను పోనే పోనే

॥ పెద్దల్లో ॥

నీలతొట్టె కాడ నీలదోసి తంతాడే
పెద్దపెళ్లా నేను పోనే పోనే
చిన్నపెళ్లా నేను పోనే పోనే

॥ పెద్దల్లో ॥

పాలపిడత కాడ పడదోసి తంతాడే
పెద్దపెళ్లా నేను పోనే... పోనే
చిన్నపెళ్లా నేను పోనే... పోనే

॥ పెద్దల్లో ॥

కూరటికుక్కి[2] కాడ కూలదోసి తంతాడే
పెద్దపెళ్లా నేను పోనే... పోనే
చిన్నపెళ్లా నేను పోనే... పోనే

1. ప్రయాణం, 2. ఆహారపదార్థాలు వండిపెట్టిన కుండలు.

(పాడినవారు: చెంగల-రాయుడు, వయస్సు - 43 సం॥లు
బండారు గూడెం, బాత్రుల పాడు మండలం)

భార్యా భర్తల సంభాషణగా పాడిన,

పై ప్రయోగం ద్వారా వారి మమత బలపడటాన్ని గమనించవచ్చు. అలిగి ఇంటికొచ్చిన భార్యని, భర్త వారి అత్తగార్లతో ప్రయాణం చేయించమని కోరుతాడు. అందుకు ఆ అమ్మాయి భర్త దగ్గరకు కాపురానికి నేను వెళ్ళనంటుంది. దానికి కారణాలు తెలియజేస్తుంది. అతడు పడుకున్న చోట పడవోని ఉంటాడని, నీళ్ళతొట్టె దగ్గర నిలవోని ఉంటాడని, కూటికుండ దగ్గర కూలవోని ఉంటాడని కారణాలు పెద్దమ్మకు చిన్నమ్మకు చెప్తుంది. ఈ ప్రయోగాలన్నీ కృష్ణా జిల్లాలో భార్యాభర్తల హాస్య ప్రయోగంగా వాడుతుంటారు.

## అతిశయోక్తుల వల్ల హాస్యం

అసంభవమైన విషయాల్ని సంభవాలుగా వ్యక్తీకరించేటప్పుడు, సాధారణ విషయాలను అసాధారణ విషయాలుగా వర్ణించి చెప్పేటప్పుడు అతిశయోక్తులు వాడుతుంటారు. అతిశయోక్తుల వల్ల తెప్పించే హాస్యం సహజంగా ఉంటుంది.

దీనికి సంబంధించిన ఒక పాటను పరిశీలిద్దాం:

మట్టీ బోడుగెలు[1] రెండూ ... మట్టిలోకొగ్గినారాయలారా

ఆ ... మట్టిలోకొగ్గినారాయలారా .. ఓ .. మట్టిలోకొగ్గినారాయలారా

ఇసుక వాందులు రెండూ .. ఇల్లులోకి నారాయలారా

ఆ ... ఇల్లులోకినారాయలారా .. ఓ .. ఇల్లులోకినారాయలారా

ముక్కిడి బాయలు రెండూ ... ముగ్గపెట్టినారాయలారా

ఆ ... ముగ్గపెట్టినారాయలారా .. ఓ .. ముగ్గపెట్టినారాయలారా

చెదుపక్షిలు రెండూ ... చెరిపేసినారాయలారా

ఆ ... చెరిపేసినారాయలారా ... ఓ .. చెరిపేసినారాయలారా

పిల్లపిల్లలు రెండూ .. పిండిదంచినారాయలారా

ఆ ... పిండిదంచినారాయలారా .. ఓ ... పిండిదంచినారా

పాముపిల్లలు రెండు ... పాకంపట్టినారాయలారా

ఆ ... పాకంపట్టినారాయలారా .. ఓ .. పాకంపట్టినారాయలారా

ఉప్పుచేపలు రెండూ .. ఉక్కిరేసినారాయలారా

ఆ .. ఉక్కిరేసినారాయలారా .. ఓ .. ఉక్కిరేడినారాయలారా

బావురూ కప్పలు రెండు ... బొక్కిసి[2]నారాయలారా

ఆ ... బొక్కిసినారాయలారా .. ఓ .. బొక్కిసినారాయలారా

1. చేపలు , 2. తినటం.

(పాడినవారు: కలపాల. శ్రీరాములు, వయస్సు. 26 సం॥లు

వెల్లపాడు, ఉంగుటూరు మండలం.)

పై శ్లోకంలో వర్ణించబడిన విషయాలన్నీ అసంభవాలు. ఈ అసంభవాల్ని సంభవాలుగా వర్ణించడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి అతిశయోక్తి వల్లనే ఉత్తమ హాస్యం జనిస్తుంది. పై శ్లోకంలో మానవకార్యాలను జంతువులు నిర్వర్తించినట్లు అతిశయంగా చెప్పబడినది.

## ప్రగల్భోక్తుల వల్ల హాస్యం

అసమర్థుడు సమర్థుడుగా సమర్థించుకోవడానికి పలికే ఆడంబరమైన మాటే ప్రగల్భోక్తి. చేయలేకపోయినా కార్యాన్ని చేసినట్లు చెప్పినా, సాధ్యమైన పనిని అసాధ్యమైన పనిగా వర్ణించి ప్రగల్భాలు పలికినా ఎవరికైనా నవ్వొస్తుంది.

దీనికి సంబంధించిన పాటను పరిశీలిద్దాం:

మేము కోమటోళ్ళం .. కోడిమాంసం తినము
పక్కింటి కోడి వస్తే! .. వదిలి పెట్టము
ఓ రంగిడో ....మరాంగిడో
రాంగిడికి ... మాలు కలవా
మాలు...మాలు.. సురాంగి నీకావలుల కలవా
మేము ఊరా వన్నెలం?.. కోడి గుడ్డులు తినము

అమ్మకానికి వత్తె .. వదిలిపెట్టుము

రాంగినీ ... సురాంగినీ ... సురాంగినీకి

మాలు .. మాలు .. సురాంగినికి మాలుకలవా

1. వస్త్ర 2. బ్రాహ్మణులు

(పాడినవారు: వెంకటేశు, వయసు: 33 సం॥లు, పునాదిపాడు, కంకిపాడు మండలం)

పై గేయంలో కోమటోళ్ళు, బ్రాహ్మణులు మాంసాహారము తినమని ప్రగల్భాలు పలుకుతుండడం గమనించవచ్చు.

దీనికి సంబంధించిందే మరో గేయం:

నా తల్లి నీలమ్మ చీరె కట్టంగ
చీరమీదాడింది పాము
చీరంచు మీదాడింది పాము.
నా తల్లి నీలమ్మ బొట్టు పెట్టంగ
బొట్టు మీదాడింది పాము
బొట్టంచు మీదాడింది పాము
నా తల్లి నీలమ్మ కాటుకె పెట్టంగ
కాటుక మీదాడింది పాము
నా తల్లి నీలమ్మ గాజులేసుకోనంగ

గాజులమీదాడింది పాము

గాజుంచుల మీదాడింది పాము

(పాడినవారు: కాడవల. సుబ్బమ్మ, వయస్సు: 47 సం॥లు మంతెన)

పైగేయంలో వర్ణించబడిన విషయాలన్నీ అసంభవాలు. పాము చీరంచుమీద, బొట్టుంచుమీద, కాటుక అంచుమీద, గాజుల అంచుల మీద ఆడటం అనేది అసంభవం. ఈ అసంభవాల్ని సంభవాలుగా వర్ణించడంలో అతిశయోక్తి కనవస్తుంది.

## అశ్లీల పదప్రయోగాల వల్ల హాస్యం

వాడకూడని బూతుపదాల్ని ఉపయోగించి నవ్వు తెప్పించడం అశ్లీలపదప్రయోగం. జానపద గేయాలలో ఎక్కువగా శృంగారం ఉంటుంది. ఈ శృంగారంలో ఎక్కువగా బూతు ప్రయోగాలు గమనించవచ్చు.

దీనికి సంబంధించిన ఒక పాటను పరిశీలిద్దాం:

ఏమిటేమిటుందమురో... లంజాకొడుకో
నీకు వెర్ర[1] చాకల్దియుందమురో.. లంజాకొడుకో
వెర్రిచాకల్దియుందమురో ... లంజాకొడుకో

నీకు వెర్రి ముండ యందమునో .. లంజాకొడుకో

ఏమిటేమిటందమునో ... లంజాకొడుకో

నీకు పక్క పాపిడందమునో .. లంజాకొడుకో

1. విరుపు

(పాడినవారు: దుర్గాంబ, వయసు: 29 సం॥, ముదునూరు)

పై పాటలో "లంజాకొడుకో" అనే పదం కొంత అసభ్యతను సూచించినా కేవలం నవ్వు పుట్టించడానికోసమే వాడినట్లు తెలుస్తుంది. ఇలాంటి అశ్లీల పదాల్ని ప్రయోగించి నవ్వు తెప్పించడమే అశ్లీల పద ప్రయోగం.

## గూఢార్థ పదప్రయోగాల వల్ల హాస్యం

గూఢార్థం అంటే చమత్కారంతో కూడినది. ఒకే మాటకున్న రెండర్థాలలో మొదటి అర్థం వల్ల అపార్థం, రెండవ అర్థం వల్ల విస్మయం కలిగిస్తే అటువంటి చమత్కారం హాస్య స్ఫోరకమవుతుంది. దీనికి సంబంధించినవి ప్రశ్నోత్తరాల పద్ధతిలో సాగే గేయాల్లో అనేకచోట్ల చూడవచ్చు. దీనికి సంబంధించిన గేయాన్ని పరిశీలించి చూద్దాం:

స్త్రీ: ఒకరికి చేతులనిచ్చి ఇంకొకరికి కాళ్ళనిచ్చి
మరొకర్ని పట్టుకొని పోతున్నా[1]నోయీ బావా ॥2 సార్లు॥
పు: ఓలమ్మో, నాభార్యో... ఓయమ్మో నాసఖియా
ఎవరికి చేతులిచ్చి... ఎవరికి నువ్వు కాళ్ళనిచ్చి
ఎవర్ని పట్టుకొని పోతున్నావే భామా
స్త్రీ: ఓరి తెలివి తక్కువ నామొగుడా...
బడాయికోరు నామొగుడా
డొక్కు చెవుల నామొగుడా.. డోలు కడుపు నామొగుడా
గాజులకు చేతులనిచ్చి... కడియాలకు కాళ్ళనిచ్చి
డబ్బులు పట్టుకొని పోతున్నానోయీ బావా

ఒకర్ని కిందెట్టి... ఇంకొకర్ని పైనెట్టి
మరొకర్ని చూసుకుంటూ నవ్వుతున్నానోయీ బావా
॥2 సార్లు॥
పు: ఓలమ్మో నాభార్యో... ఓయమ్మో నాసఖియా
ఎవర్ని కిందెట్టి... ఇంకెవర్ని పైనెట్టి
ఎవరొంక చూసుకుంటూ నవ్వుతున్నావే భామా
స్త్రీ: ఓరి తెలివి తక్కువ నామొగుడా.. బడాయికోరు నామొగుడా
ముంత మూతి నామొగుడా.. ముడిగాళ్ళ నామొగుడా

కాటుక కిందెట్టి.. బొట్టు పైనెట్టాను
అద్దం పట్టుకొని నవ్వేటున్నానోయీ బావా ॥2సార్లు॥
ఒకళ్ళ చూరేసి ఇంకొకళ్ళ వాల్చేసి
ఒకరికి చెంగిసిరి పడుకున్నానోయి బావా

పు: ఎవళ్ళ చూరేసి ఇంకెవళ్ళ వాల్చేసి
ఎవరికి చెంగిసిరి పడుకున్నావే భామా ॥2సార్లు॥

స్త్రీ: ఓరి తెలివితక్కువ నామొగుడా... బడాయికోరు నామొగుడా
డొక్కచెవులు నామొగుడా.. డొల్లు కడుపు నామొగుడా
తలుపును చూరేసి.. మంచమైన వాల్చేసి
దీపానికి చెంగిసిరి పడుకున్నానోయి బావా ॥2సార్లు॥
ఒకళ్ళ చీలగొట్టి.. ఇంకొకళ్ళ చుట్టుముట్టి
ఆసపైనోడి కొరకు.. ఎదురుచూస్తున్నానోయి బావా

పు: ఎవళ్ళ చీలగొట్టి... ఇంకెవళ్ళ చుట్టుముట్టి
ఆసపైనోడెవడు... ఎందుకెదురు చూస్తున్నావే

స్త్రీ: ఓరి తెలివితక్కువ నామొగుడా... వడిగొల్ల నా మొగుడా
డొక్కచెవులు నామొగుడా.. డొల్లుకడుపు నామొగుడా
వక్కను చీలగొట్టి.. ఆకును చుట్టుముట్టి
ఆసలోడెవరంటె.. నువ్వేకద నా బావా
నీకోసం నేను ఎదురుచూస్తున్నానోయి బావా

1. పొగవడం.

(పాడినవారు: చుట్టూరి. వజ్రమ్మ, 39సం॥, ఈడుపుగల్లు
కంకిపాడు మండలం)

సుందరార్థాలైన మాటల్ని ఏర్చి కూర్చిన ఈ గేయాలు సాధారణంగా ప్రశ్నోత్తరాల పద్ధతిలోనూ, పొడుపు కథల రూపంలోనూ, ఉంటాయి. పై పాటలో మొదటి చరణాలు వినగానే ఏ మగాడికైనా ఏమిట్రా దానర్థం? అనే సందేహం కలుగక పోదు. ఆ సందేహం కూడా శృంగార భావాన్ని స్ఫురింపజేస్తుంది. ఆ ఉద్దేశంలోనే అతడు రెండవ చరణంలో ప్రశ్నిస్తాడు. రెండవసారి ఆస్త్రీ చెప్పిన సమాధానం వల్ల అతని సందేహం తొలగి అతడాశించిన సమాధానం రాక చప్పని సమాధానం వచ్చి వికటం పుట్టి నవ్వొస్తుంది.

ఈ విధంగా మనిషికి ఆహ్లాదాన్ని కలిగిస్తూ అశ్లీల పద ప్రయోగంలో సాగుతుంటాయి హాస్య గేయాలు.

# ఉపసంహారం

# ఉప సంహారం

కృష్ణాజిల్లా జానపద గేయాలను వేడుక పాటలు, స్త్రీలపాటలు, శ్రామిక గేయాలు, బాలగేయాలు, శృంగారగేయాలు హాస్యగేయాలుగా వర్గీకరించుకొని ఇంతవరకు వివిధ అధ్యాయాల్లో పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలన వల్ల తెలిన సాంఘిక సాంస్కృతిక అంశాల్ని మరోసారి క్రోడీకరించుకుంటే కృష్ణాజిల్లా సాంఘిక, సాంస్కృతిక రూపచిత్రం స్పష్టమవుతుంది. గేయాలవల్ల వ్యక్తమైన అంశాలేకాక గేయసేకరణకు వెళ్ళినప్పుడు విన్నట్టి, కన్నట్టి విశేషాల్ని కూడా చేరిస్తే సాంఘిక, సాంస్కృతిక స్వరూపం మరింత మెరుగ్గా వుంటుందని భావించవచ్చు.

సమర్త, పెళ్ళి, సీమంతం కూడా జానపదులకు వేడుకలే. ఆడపిల్ల రజస్వల కాంగానే కొన్ని వర్గాలలో తాటిచెట్టు ఆకులను (తాటిఆకులు) మేనమామలతో తెప్పించి, అతని చేతనే ఆకులను క్రింద పరిపిస్తారు. ఈవిధంగా క్రిందపరిచిన తాటి ఆకులమీద ఈ రజస్వల అయిన అమ్మాయిని తొమ్మిది రోజులుగాని, పదకొండు రోజులుగాని కూర్చోబెడతారు.

బంధువులు ఆరోజుల్లో నెయ్యి, పాలు, పాలతాలికలు పప్పు, గారెలు, బూరెలు, అరిసెలు, మొదలైన అనేక రకాల పిండివంటలు రజస్వల అయిన అమ్మాయికి పెట్టిపెట్టే ఆచారం కృష్ణాజిల్లా ప్రాంతంలో ఉంది. దీనినే "వండుకు రావడం" అంటారు. చివరి రోజున తెల్లవారు జామున ఆ అమ్మాయికి మంగళ స్నానం చేయించి శక్తికి వస్త్రాలు కట్టుపెట్టి మేళతాళాలతో ఆమెను ఇంట్లో కూర్చోబెడతారు. ఆరోజున బంధు, మిత్రులందరిని పిలపించుకొని విందు భోజనాలు చేస్తారు. అదేరోజున మేనమామ వరస అయిన వాళ్ళు అంటే అమ్మాయిని తమ ఇంటి కోడలుగా తీసుకొని వెళ్ళేవారు "కావిడి"[1] చేసుకొని వస్తారు. కృష్ణాజిల్లా ఏరియాలో సహజంగా "ఎవరైతే కావిడి తీసుకొస్తారో ఆ అమ్మాయి వారి ఇంటి కోడలవుతుంది." అంటే రజస్వల అయినప్పుడే పెళ్ళి సంబంధాలు కుదుర్చుకునే ఆచారం కృష్ణాజిల్లాలో ఉంది.

1. 'కావిడి' – అంటే ఒక చెక్క బద్దకు రెండు కొసలకు రెండు తొట్టెలు లాంటివి ఉంటాయి. వాటిలో రెండు బిందెలుంటాయి, ఆ రెండు బిందెల నిండా పిండివంటలు నింపి మేనమామ భుజాన పెట్టుకొని వస్తాడు.

వివాహ కార్యక్రమానికి పెళ్ళిచూపులు

ప్రథమ ఘట్టం. పెళ్ళికొడుకుకి సంబంధించినవారు మొదట పెళ్ళి కూతుర్ని చూడ్డానికి వెళ్తారు. అమ్మాయి నచ్చిందంటే ఆమె గుణగణాలు, వాళ్ళ సంప్రదాయం, పుట్టుపూర్వోత్తరాలు మొదలైన విషయాల్ని ఇరుగు పొరుగు వారిని అడిగి తెలుసుకుంటారు. అన్నీ నచ్చాక పెళ్ళి కూతురు వాళ్ళను తమ ఇంటికి రమ్మని చెప్పివెళ్తారు. పెళ్ళి కూతురు వాళ్ళు పెళ్ళి కొడుకు ఇంటికి వెళ్ళి వాళ్ళకు సంబంధించిన అన్ని విషయాల్ని ఇరుగు పొరుగు వాళ్ళద్వారా తెలుసుకుంటారు. ఇరు వర్గాలూ నచ్చిందంటే ఫలానారోజు తాంబూలాలు పుచ్చుకుందాం అనుకుంటారు. ఆరోజున మగపెళ్ళివాళ్ళు, ఆడపెళ్ళి వారింటికి వెళతారు. ఆడపెళ్ళివాళ్ళు కూడా బంధు మిత్రులతో సిద్ధంగా ఉంటారు.

ఇంతకు ముందు ఆడపెళ్ళివాళ్ళు మగ పెళ్ళివాళ్ళను "ఓలి"[1] అడిగేవాళ్ళు. నాగరికత పెరిగే కొద్దీ చాలా కులాల్లో ఇది అంతరించి దీని స్థానంలో వరకట్నం చోటుచేసుకుంది.

1. కన్యాశుల్కం.

అయితే పల్లెటూళ్ళలో కొన్ని నిమ్నకులాల్లో మాత్రం ఇది ఇప్పటికీ చెక్కు చెదరని స్థితిలో వుంది. మగపెళ్ళివాళ్ళు ఆడపెళ్ళివాళ్ళకు 'ముడుపు' పంపించే ఆచారం ఉంది. దీన్నే కొన్ని నిమ్నకులాల్లో "ప్రదానం మాట" అంటారు. ఈ ముడుపు లో కొబ్బరి చిప్పలు, మిఠాయిలు, పసుపు, కుంకుమ, తమలపాకులు, వక్కలు, పెళ్ళికూతురికి మగపెళ్ళివారు పెట్టే ఆభరణాలు, చీర, రవిక మరియు పేరంటాళ్ళకు పంచిపెట్టే జాకెట్టు ముక్కలు ఉంటాయి. ఈ ముడుపును ముహూర్తం ముందురోజున పెళ్ళికుమారుడి బంధువులు పెళ్ళికుమార్తె ఇంటికి తీసుకొస్తారు. ఈ ఆచారం కృష్ణాజిల్లాలో ఇప్పటికీ కొన్ని నిమ్నకులాల్లో అక్కడక్కడ వుండటం గమనార్హం. కట్నకానుకల సంగతి తేలిన తర్వాత అమ్మాయిని ఇస్తామని ఆడపెళ్ళివాళ్ళు, తీసుకుంటామని మగపెళ్ళివాళ్ళు తాంబూలాలు మార్చుకుంటారు. పెళ్ళిముహూర్తం కూడా అప్పుడే నిశ్చయించుకుంటారు.

మన తెలుగువారిలో మొదటినుండీ మేనరికాల ఆచారముంది. అన్నగారి కూతుర్ని చెల్లెలి కొడుకిచ్చి ఇవ్వటం మేనరికం. అన్నగారి కొడుకికి చెల్లెలి కూతుర్నివ్వటం ఎదురు మేనరికమవుతుంది. మేనమామను వివాహం చేసుకోవటం కూడా ఆ ఆచారమే అయింది. పెళ్ళిసందర్భంగా పెళ్ళికొడుకికి, పెళ్ళికూతురికి వాళ్ళ, వాళ్ళ మేనమామలు చెప్పులు కాలిమెట్టెలు పెట్టే ఆచారం వుంది. కొన్ని నిమ్న జాతుల్లో పెళ్ళికుమార్తెకు మేనమామ చెప్పులు, వడిసంటి గిన్నె, చీర, రవిక, తీసుకొనివచ్చే ఆచారం ఇప్పటికీ ఉంది.

దశాబ్దానికి ముందు జానపదుల పెళ్ళి పందిట్లో నాలుగు స్తంభాలకు పాల కంబాలు కట్టి అయిరేని కుండలు పెట్టేవాళ్ళు. బాసికాలు కట్టుకోవటం వాళ్ళ ముఖ్యమైన ఆచారం. ఇప్పుడీ ఆచారాలు చాలా అరుదుగానే కనిపిస్తున్నాయి. సాధారణంగా వివాహం అనేది "పసుపు దంచడంతో" ప్రారంభమవుతుంది. ప్రతి శుభకార్యానికి పసుపు కుంకుమలే

ముందు కావలసినవి. గడపకు పసుపు రాయకుండా ఉంటేలో ఏశుభకార్యమూ జరగదు. పసుపు శుభానికి, సౌభాగ్యానికి గుర్తు.

పెళ్లివేడుకల్లో నలుగుపెట్టడం, ఉంగరములు పట్టడం, పూబంతులాడడం (చూ.పు 88) భోజనం చేయడం మొదలైనవి సజీవ జానపద సంస్కృతికి ప్రతిబింబాలు. ఈజిల్లాలో జానపదులకు కూడా కష్టాలు, కన్నీళ్లు సుపరిచితాలే. ఇవి అనేక సందర్భాల్లో అనేక రకాలుగా కలిగి ఉంటాయి. పెళ్ళయిన తరువాత అత్తవారింటికి పంపేటప్పుడు, తమవాళ్ళు ఎవరైనా తమనుంచి విడిపోయేటప్పుడు, జానపదుల హృదయం ద్రవిస్తుంది. అప్పగింతల సమయంలో ఆడపిల్ల తల్లిదండ్రుల వేదన చూడలేము. కొందరికి అనుకువలు, జాగ్రత్తలు నేర్పిస్తారు.

పై అంశాల్ని తెలిపే జానపదగేయాలు వేడుకపాటల్లో చోటుచేసుకున్నాయి. ఈ పాటల వల్ల ఈ జిల్లాలోని స్త్రీ, పురుషుల వస్త్ర భాషణాలంకరణలు కొంతవరకు వ్యక్తమవుతాయి. పూర్వపు స్త్రీలు

వడ్డాణం, కంఠాభరణం, బులాకి, ముక్కెర మొదలైన ఆభరణాలు ధరించేవాళ్ళు. అలాగే పురుషులు కూడా చెవ్వులకు కాండలు, చేతులకు కడియాలు పెట్టుకొనేవాళ్ళు. కాలానుగుణంగా స్త్రీలలోను, పురుషుల్లోను పైన చెప్పిన ఆభరణాలు కనుమరుగైనాయి.

కృష్ణాజిల్లాలో చేసుకునే పండుగలు ఆ జిల్లా సంస్కృతికి అద్దం పడుతున్నాయి. ఇక్కడ వినాయకచవితి తో పండగలు ప్రారంభమవుతాయి. దసరా, దీపావళి, కార్తీకపండుగ, అట్లతద్ది, కృష్ణాష్టమి, సంక్రాంతి, శివరాత్రి, మొదలైన పండుగలు జరుపుకుంటారు. క్రైస్తవులు, ముస్లింలు తమ తమ పండుగల్ని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. కొన్ని ముఖ్యమైన పండుగలప్పుడు కోడిపందాలు లాంటి వినోదములు చోటుచేసుకుంటాయి. జానపదులు ఈ పండుగ సందర్భాలలో గొబ్బి, కోలాటం, భజనలు (చూ.పు.117) వంటి దర్శనీయ ప్రక్రియలతో వినోదిస్తుంటారు. ఉత్సవాలు, ఊరేగింపులు సందర్భాలలో కూడా తరచూ ఇవి చోటు చేసుకుంటాయి. కృష్ణాజిల్లాలో తిరుపతమ్మకి,

రంగమాపేరంటాళ్ళు మొదలైన దేవతలకు తిరునాళ్ళు జరిపిస్తుంటారు. ఈతిరునాళ్ళ సమయంలో కోలాటం, భజనలు వంటివి ప్రదర్శిస్తుంటారు. వ్యవసాయ కార్యక్రమాలు ముగిసిన తర్వాత తీరిక సమయాల్లో ఈవిధమైన టువంటి వినోదాలు జరుగుతుంటాయి.

జానపదుల స్త్రీలకు భక్తిభావం కూడా హెచ్చు. వీరికి పూజాక్రమం తెలియకపోయినా తమకు తోచిన విధంగా నిర్మలమైన మనసుతో భక్తి శ్రద్ధలతో పూజచేస్తారు. తులసి, (చూ.పు.35) రావి, వేప మొదలైన చెట్లను కూడా జానపదస్త్రీలు పూజిస్తారు. నాగరాజ పూజ చేస్తారు (చూ.పు.32) నాగపూజసమయంలో పుట్టలో పాలు, గుడ్లు, పండ్లు మొ॥వి వదులుతారు. నాగదేవత వాటిని ఆరగిస్తుందని వారి నమ్మకం. నాగరికత పెరిగిన స్త్రీలు స్థానిక దేవుళ్ళని దేవతల్ని కొనియాడుతూ ప్రార్థనాగేయాల్ని పాడుకొంటారు. (చూ.పు 20) దేవతల్ని పూజించటం, ప్రార్థించటం, సత్ఫల ప్రాప్తికి మూలహేతువులని జానపదుల నమ్మకం. ఇలాంటివే మరెన్నో విశ్వాసాలు జానపద జనజీవనంలో కలగాపులగంగా కలసిపోయాయి.

కృష్ణాజిల్లాలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా బ్రతికేవాళ్ళు, భూస్వాములు, వ్యవసాయ కూలీలు, బరువులు మోయడం వంటి ఇతర పనులలో పొట్ట పోసుకునేవాళ్ళు వున్నారు. గాజులు అమ్మి, బట్టలు ఉతికి, బట్టలునేసి, పాములుపట్టి, కల్లుతీస్తూ, స్తంభాలు మోసేవాళ్ళు, బస్తాలు కంకర మోసేవాళ్ళు, తోడ్లువేసేవాళ్ళు రకరకాలుగా జీవించేవాళ్ళు కన్పిస్తారు.

పసిబిడ్డలనుద్దేశించి పెద్దలు పాడేపాటల్లో తమబిడ్డలు రాముడు, కృష్ణుడు, అంతగొప్పవాళ్ళుకావాలనుకోవడమే కాక దీర్ఘాయుష్మంతులు కావాలనే ఆకాంక్ష ధ్వనిస్తుంది (చూ. పు. 253) పిల్లలు పెద్దల ఎగతాళి చేస్తూ పాడే పాటల్లో ఆనందమే పరమ ప్రయోజనంగా కన్పిస్తుంది. పిల్లల ఆటపాటలన్నీ కృష్ణాజిల్లా జానపద సంస్కృతిలో ఒక భాగంగా నేటికీ నిలిచాయి.

కృష్ణా జిల్లా జానపదులు ఎంతశ్రమజీవులో అంత శృంగార ప్రియులు. ఈ ప్రాంతంలో అన్నిరకాల శృంగారాలకూ స్థానముంది. ఇక్కడ దొరికిన గేయాలలో ఆర్తిల, అలకమొక్కుల, గూఢార్థ శృంగారానికి చెందడం విశేషం. (చూ. పు 321)

హాస్యం అన్నికాల బాధల్ని పరిహరించి మనసుల్ని మురిపిస్తుంది. జానపదులకీ విషయం బాగా తెలుసు. అందుకే వాళ్ళు హాస్యానికి అగ్రస్థానమిస్తారు. ఈ జిల్లా జానపదులు కూడా హాస్య ప్రియులే. వాళ్ళు ఏచిన్న అవకాశం వచ్చినా వదులుకోరు. వివాహాది శుభకార్యాలలో వరుసైన వారు హాస్యాన్ని పండించి అలరిస్తారు.

జానపదులకు శకునాల మీద నమ్మకం ఎక్కువ శుభకార్యానికి వెళ్ళేటప్పుడు కొత్తకుండలు, విధవ, ఒంటి బ్రాహ్మణుడు, మంగలి, కంసాలి, కట్టెలమోపు, చాకలివాడు, గాజులు, పంది, పిల్లి, ఎదురురావడం ఒక తుమ్ము తుమ్మడం స్త్రీలకు కుడికన్ను అదరడం వంటివి అశుభసూచకాలుగా భావిస్తారు. ముత్తైదువులు, నీళ్ళబిందె ఒంటి మాదిగవాడు సన్యాసులు స్త్రీకి ఎడమకన్ను అదరడం, వాయసం ఎడమవైపునుండి కుడివైపుకు వెళ్ళడం శుభశకునాలుగా విశ్వసిస్తారు.

శకునాలే కాకుండా జానపదుల నమ్మకాలు కూడా కొన్ని ఆసక్తికరంగా ఉన్నాయి. కప్పలు ఎక్కువగా అరిస్తే తూనీగలు గుంపులు గుంపులుగా విహరిస్తే

వర్షాలు వస్తాయని కృష్ణాజిల్లా జానపదులు నమ్ముతారు. ఉడుము ఇంట్లోకి వచ్చినా, గుడ్లగూబ ఇంటి మీద వాలినా ఆయింటికి కీడని భావిస్తారు. కలలోదేవుడు కన్పించి పూలు, పండ్లు ప్రసాదిస్తే సంతానం కలుగుతుందని విశ్వసిస్తారు. కలలో నాగుపాము తరిమితే దరిద్రమని, కాటువేసి నెత్తురు వస్తే అదృష్టమని చెబుతారు. రాత్రి పూట కుక్కలు తూర్పుదిక్కుకు తిరిగి ఏడిస్తే ఆయింట్లో ఎవరైనా మరణిస్తారని కొందరి నమ్మకం. కాకి ఇంటి ప్రాంగణంలో అరిస్తే చుట్టాలు వస్తారని వీళ్ళవిశ్వాసం. అరికాలిలో దురదపుడితే ప్రయాణం చేయవలసి వస్తుందని గట్టినమ్మకం. కృష్ణాజిల్లా జానపదులు నిరాడంబరులు అమాయకులు కాబట్టి వీరి సంస్కృతి స్రవంతి ఉధృతంగా ప్రవహించే నదిలాగా సాగుతుంది.

ఈ సిద్ధాంత వ్యాసానికి అవసరమైన గేయాలను కృష్ణాజిల్లాలో సేకరించడం జరిగింది. ఇంకా ఎన్నోరకాల గేయాలు, పొడుపుకథలు, సామెతలు, జానపదుల వ్యవహారంలో ఉన్నాయి. వాటినన్నింటిని సేకరించి పరిశోధించి విజ్ఞానాన్ని వెలికి తీయవలసిన బాధ్యత తెలుగు జానపద విజ్ఞాన పరిశోధకుల మీద ఎంతైనా ఉంది.

# భాషా విశేషాలు

జానపద గేయాలను పాడినవారు సహజ కవులని తెలుస్తుంది. అయితే ఈ పాటలను కూర్చిన వారు ఒక ఊరికిగాని ఒక ప్రాంతానికి గాని చెందిన వారు కావచ్చు, కాకపోవచ్చు. ఒక ప్రాంతానికి చెందిన ప్రజలు కూర్చిన గేయాలలో ఆప్రాంతానికి చెందిన, ప్రత్యేక వాడుకలో ఉన్న పదాలను, నుడికారాలను, వ్యవహారిక భాషను వాడటం జరిగేది. ఆ గేయాలు మరో ప్రాంతం ప్రజల నోళ్ళలో పడినప్పుడు, వారు, తమ ప్రాంతపు వ్యవహారిక పదాలను అందులో చొప్పించటం, ఒకోసారి పదాలనే మార్చటం కూడ జరుగు తుండేది. దీనికి కారణం లేకపోలేదు. ఈ జానపద గేయాలు ఏ గేయ లక్షణాలనో చదివి వ్రాసినవి కావు. ఎన్ని లక్షణాలను చెప్పినా, అవి అన్నీ ఒక గేయానికి సరిపోవు. కొన్ని లక్షణాలను మాత్రమే చెప్పవచ్చు.[1]

"జానపదుల వాక్కు అసంస్కృతము. ఛందో వ్యాకరణాలు వారిని అనుసరించవలసిందే గాని వారు వాటి గిరులలో యిమడరు".[2] సహజ కవులైన

---

1. జానపద సాహిత్య స్వరూపం; ఆర్వియస్. సుందరం; P. 15
2. జానపద గేయ వాఙ్మయపరిచయం; హరి ఆదిశేషువు; పరిచయం.

వేరు వారి భాష కృత్రిమ అలంకారాలను గాని అతిశయోక్తులను గాని తగిలించుకోక సహజ సుందరమైందిగా ఉంటుంది. శిష్టభాషలో మార్పులు అనివార్యాలు. నిత్య వ్యవహారంలో నలిగే భాషలోని పదాల్లోనే రూప భేదాలు కనబడుతుంటాయి. కృష్ణాజిల్లాలోని ప్రజల భాషలో హ్రస్వాలు, దీర్ఘాలు అంతగా ఉండవు. తావాన్లలో పుస్తకాలలో నాడు ఈ భాషనే వాడటం జరుగుయున్నది.

గేయాలలో వినిపించే లయబద్ధమైన సంగీతం, సహజమైన పదాలు, వారి వింత పలుకుబడులు, వారి అంతమైన ఊహాశక్తి వయిందు లోపాలంటగా కనిపించవు. ఈ జానపద గేయాలలో ఒక నాడు వాడుకలో ఉండి నేడు మారు మూలకు చేరిన పదాలు ఎన్నో వున్నాయి. నలుగురి నోళ్లలోపడి, అర్థాలు మారి పోయిన పదాలు, అర్థంలేని పదాలు, నోరు తిరగనివారు, అర్థం చేసుకుని పాడలేనివారు కల్పించిన క్రొత్త క్రొత్త మాటలు ఎన్నో వున్నాయి. వీటన్నిటిని పరిశీలించడమే ఈ గేయాల ద్వారా ఆనాటి భాషా స్వరూపాన్ని పరిశీలించవచ్చుతుంది. జనుల సంస్కారాలకే దగ్గరగా

ఉన్న లరవా పాటలలో ఈ భాషాస్వరూపాన్ని బాగా గమనించవచ్చు.

కృష్ణాజిల్లా జానపదుల భాషను పరిశీలించిన, వారు ప్రయోగించిన పదాలను తీసుకొన్నా అందలి ధ్వనుల మార్పులను, పదాది సంయుక్త రేఫలోపాలను, పదాదిలో 'అ' కారం ఉన్నచోట్ల "హ" కారంగా ఉచ్చరించడాన్ని, పదాదిలో 'హ" కారం ఉన్నచోట 'అ' కారంగా ఉచ్చరించడాన్ని, పదాది 'చ' కారం 'స' కారంగా మారడాన్ని, లోప పరిహార దీర్ఘాలు రావడాన్ని, అల్ప ప్రాణాలు మహాప్రాణాలుగా మారడం, మహాప్రాణాలు అల్పప్రాణాలుగా మారడం, పదాది 'వ' కారం కొన్నిచోట్ల లోపించి 'ఒ' కారంగా రావడాన్ని, పదాది, పదమధ్య, పదాంత 'వ' కారస్థానంలో 'య' కారం ఆదేశంగా రావటం, పదాది, పదమధ్య, శ్వాసాక్షరాలు నాదాక్షరాలుగా మారడం, పదాది, పదమధ్య, పదాంత "క్ష" కారం 'చ' కారంగా ఉచ్చరించటం ఈ జానపదగేయాలందు గుర్తించవచ్చు. ఈ భాషాభేదం కనపడటానికి కారణం జానపదులలో ఉండే నిరక్షరాస్యతలో, శబ్దజ్ఞానం లేకపోవటం, తప్పుగా ఉచ్చరిస్తున్నామనే ఆలోచన లేకపోవటం.

# తప్పొప్పుల పట్టిక

నాసామి — నాస్వామి

శిచ్చ — శిక్ష

భాధల — బాధల

కుప — కృప

పాండువేసన — పాండువేషణ

దారకాపురి — ద్వారకాపురి

కిష్ణా — కృష్ణా

పచ్చులు — పక్షులు

చందురు — చంద్రు

గంగోటిరి — గంగోత్రి

వత్రి — వస్త్రి

పరుగు — వరుగు

లోత్రించి — ప్రోత్రించి

మోచ్చమియుమ్మ — మోక్షమియ్యమ్మ

చేత్రే — చేస్తే

పలము — ఫలము

లాతురు — శ్రాతురు

వెట్టి — పెట్టి

సెంబు — చెంబు

ముగ్గెట్టి — ముగ్గుపెట్టి

సుట్టినాకే — చుట్టినాకే

ప్రాలత్కాలము — ప్రాతఃకాలము

వెగ్రముతో — వేగముతో

మోచ్చముతో — మోక్షముతో

పరిమితో — ప్రేమతో

గాన — జ్ఞాన

లచ్చి — లక్ష్మి

రచ్చితంబు — రక్షితంబు

కిసింద — కిష్కింద

ఉగ్గెట్టు — ఉగ్గుపెట్టు

లచ్చుమయ్యన — లక్ష్మయ్యన

దిగల్తోనే — తెగలతోనె

బొట్రేలు — బొటనవ్రేలు

బనిమించా — బహిరించుటు

సకీ — సఖీ

పాననాసుడా — ప్రాణనాథుడా

గెందము — గంధము

పటిగాలు — పగగాలు

సేతుల్లో — చేతుల్లో

వత్రావంగి — వస్త్రావంగి

లచ్చిమి — లక్ష్మి

విత్రర్లో — విస్త్రాకులో

చందఆరము — చంద్రహారము

సచ్చితం — నక్షత్రం

ఆరతి — హారతి

టంబము — స్తంభము

బాయి — బావి

నీయాలు — నీళాలు

ఇళ్ళు — ఇల్లు

మళ్ళోని — మదిలో

పిసికి — పిచ్చుక

చంద్రగెహంబు — చంద్రగ్రహణము

సూర్యగెహంబు — సూర్యగ్రహణము

యిప్పుడు — ఇప్పుడు

వెంకటేసు — వెంకటేశు

సపనము — స్వప్నము

పఖ్ఖులు — పక్షులు

సాంషి — సాక్షి

యువనవు — యువ్వనము

విశావయాన్ — వైశావయాన్

కేస్నె — కేన్స

కారలీక — కార్తీకే

సత్రంగ — చత్రగ

ఇస్త్రాతు — విస్తరాతు

యూరుప్పు — యూర్పు

దచ్ఛిన — దక్షిణ

సందమామ — చందమామ

నిద్ర — నిద్దుర

నోట్లో — నోటిలో

సెల్లెలా — చెల్లెలు

సిపాంయ్ — సిపాయి

లెట్టె — పెట్టె

తంప్పు — తప్పు

వెట్టె — పెట్టె

యందం — అందము

బెట్టు — పెట్టు

సోమారం — సోమవారం

వత్తావని — వస్తావని

జెప్పు — చెప్పు

బోతే — పోతే

పెళ్ళిళ్ళ — పెళ్ళిళ్ళలో

ఫయానం — ప్రయాణం

బ్రామ్నలు — బ్రాహ్మణులు

వేల్రు — వ్రేలు

# ఉపయుక్తగ్రంథాలు

# ఉపయుక్తగ్రంథాలు


1. ఆంధ్రప్రదేశ్ వార్షిక దర్శిని : సెటూమ్యాన్స్ ఫీచర్స్ ప్రచురణ హైదరాబాద్, 1991.

2. ఆంధ్రమహాభారతము : అరణ్య పర్వము – V. 346

3. ఆదిశేషువు, మారి : జానపద గేయ వాఙ్మయ పరిచయము, మహోదయా ప్రెస్, శ్రీకాకుళం, 1954.

4. ఎల్లోరా : జానపద సాహిత్యం, దీప్తి పబ్లికేషన్స్, హైదరాబాదు, 1982.

5. కామేశ్వరరావు, టేకుమళ్ళ : ఆంధ్ర జానపద వాఙ్మయ చరిత్ర, మొదటి భాగం, చిత్తూరు.

6. " : పాటపాటలు, నవ్యసాహిత్య పరిషత్తు, గుంటూరు, 1941.

7. కృష్ణకుమారి, నాయని : తెలుగు జానపద గేయగాథలు హైదరాబాద్, ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1977.

8. కృష్ణశ్రీ : స్త్రీల పౌరాణిక పాటలు, ఆంధ్రసారస్వత పరిషత్తు, హైదరాబాదు; 1963.

9. గంగాధరం, వేదునూరి : మన్నేరు (జానపద గాయ రత్నావళి) ప్రాచీన గ్రంథావళి, రాజమండ్రి, 1968.

10. " : జానపద గేయ వాఙ్మయ వ్యాసావళి, విశ్వసాహిత్యమాల, రాజమండ్రి, 1961.

11. గంగప్ప, యస్ : జానపద గేయాలు, జయంతి పబ్లికేషన్స్, విజయవాడ - 2.

12. ఝాన్సీరాణి, ముల్లంగి : కృష్ణాజిల్లా గ్రామీణ గేయాలు ఎం.ఫిల్. సిద్ధాంతవ్యాసం (ఆముద్రితము) కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాదు, 1993.

13. దీక్షితులు, చింతా : ప్రజావాఙ్మయము, విశాలాంధ్ర ప్రచురణలు, విజయవాడ -1955.

14. దేవకి, అరుం. 3 : తెలుగులో బాలగేయ సాహిత్యం-
సవిమర్శక పరిశీలన,
పి.హెచ్.డి; సిద్ధాంత వ్యాసం,
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం,
తిరుపతి – 1978.

15. దొణప్ప, తూమాటి : జానపద కళా సంపద (ప్రథమ
సంపుటం) నిర్మలా పబ్లికేషన్స్,
విశాఖపట్నం - 1975.

16. నన్నె చోడుడు : కుమార సంభవము,
వావిళ్ళ రామస్వామి శాస్త్రులు
అండ్ సన్స్, చెన్నపురి, ద్వి.ము.
1953.

17. నరసింహారెడ్డి, పి. : తెలుగు సామెతలు జనజీవనం,
ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి
బహుమతి పొందిన గ్రంథం.

18. నారాయణరెడ్డి, సి : ఆధునికాంధ్ర కవిత్వము —
సంప్రదాయములు, ప్రయోగములు,
సికింద్రాబాదు, ద్వి. ము.
1977.

19. ప్రతాపరెడ్డి, సురవరం : హిందువుల - పండుగలు, గోలకొండ ముద్రణ, హైదరాబాదు, క్రీ.శ. 1937.

20. ప్రేమలత, రావి : తెలుగు జానపద సాహిత్యము, పురాగాథలు, హైదరాబాదు - 500044.

21. పోతన, బమ్మెర : ఆంధ్రమహా భాగవతము, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు - 1926.

22. మునిరత్నం, కవిరపల్లె : చిత్తూరు జిల్లా జానపదగేయాలు సాంఘిక, సాంస్కృతిక పరిశీలన పిహెచ్.డి; సిద్ధాంతవ్యాసం, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి - 1992.

23. మోహన్ : జానపద విజ్ఞాన వ్యాసావళి, శ్రీనివాస పబ్లికేషన్స్ మలయనూరు, అనంతపురం జిల్లా - 1981.

24. మోహన్, జి.యస్ : స్త్రీలపాటలు (అనంతపురం మండలం) శ్రీనివాసా పబ్లికేషన్స్, ములయూరు, అనంతపురం జిల్లా - 1982.

25. మస్తాన్‌రావు, జి : ప్రకాశం జిల్లా పనిపాటలు - పరిశీలన ఎం.ఫిల్. సిద్ధాంతవ్యాసం (అముద్రితం)

26. రామరాజు, బిరుదురాజు : తెలుగు జానపదగేయ సాహిత్యము, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాదు, ద్వి.ము - 1978.

27. రామరాజు, బి మరియు కృష్ణకుమారి, నాయని : జానపదగేయాలు - సాంఘిక చరిత్ర, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు - 4.

28. లింగారెడ్డి, గోపు : తెలంగాణా శ్రామిక గేయాలు, కరీంనగర్ సుషమా పబ్లికేషన్స్, 1982.

29. లక్ష్మీనరసమ్మ, కె : స్త్రీలపెళ్ళిపాటలు - ఆచారాలు సంప్రదాయాలు, ఎం.ఫిల్. సిద్ధాంతవ్యాసం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, 1982.

30. విశ్వనాథ రెడ్డి, కేతు (సంపా) : రాయలసీమ రాగాలు, తెలుగు అకాడమి, హైదరాబాదు- 1992.

31. వసుంధరా రెడ్డి, చింతపల్లి : తెలుగు జానపద సాహిత్యం- స్త్రీల గేయాలలో సంప్రదాయము, హైదరాబాదు - 1984.

32. శ్రీనివాసులు రెడ్డి, పేట : చిత్తూరు జిల్లా జానపద గేయాల్లో శృంగార దృష్టి, పి హెచ్.డి; సిద్ధాంత వ్యాసం, తిరుపతి - 1987.

33. సాంబశివరావు, యు : జానపద గేయాలు - జీవన పాటలు (పరిశీలనా వ్యాసాలు) మైత్రీ బుక్ హౌస్, విజయవాడ - 1983.

4. సుందరం, ఆర్.వి.యస్ : తెలుగు - కన్నడ జానపదగేయాలు అరవిందా ప్రింటర్స్, మైసూరు - 1979.

: ఆంధ్రుల జానపద విజ్ఞానం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు -4.

35. Dundas, Alan : The study of Folk Lore, university of california, Englewood cliffs, printed in USA.

36. District census Hand BOOK : Krishna, published by the Govt of Andhra Pradesh-1991.

37. Gupta, Sankarsen : studies in Indian Folk culture, Indian publication, calcutta-6, Folk Lore series -3, 1964.

38. Gummere, F.B : The popular Balled

39. Linga Reddy, Gopu : A note on the Folk Lore of Andhra Pradesh, some work songs and origin of the poetry, Sankarsen Gupta (Ed) Folk Lore, vol. 24, 1983.

40. Richard M Dorson : Folk Lore and Folk life (An introduction) The university of chicago press, Chicago and London, 1972.